మూర్తిత్రయోపాఖ్యానము

(దంతులూరిబాపకవి ప్రణీతము)


3613-84

పరిష్కర్త :

డాక్టర్ తిమ్మావజ్ఝల కోదండరామయ్య

ఎమ్.ఏ., పిహెచ్.డి.

659/RDP







ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి
కళాభవన్ - సైఫాబాదు,
హైదరాబాదు-4

Telugu Classics-Popular Edition Series

మూర్తిత్రయోపాఖ్యానము

(దంతులూరిబాపకవి ప్రణీతము)

పరిష్కర్త :

డాక్టర్ తిమ్మావజ్ఝల కోదండరామయ్య

ఎమ్.ఎ., పిహెచ్.డి.



ప్రచురణ

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి

కళాభవనము, సైఫాబాదు, హైదరాబాదు-4.

MOORTHITRAYOPAKHYANAM-A Telugu classic of 17th Century by Dantuluri Bapa Kavi, edited by Prof T.Kodanda Ramaiah, Head, Departmet of Telugu, Madurai Kamaraj University, Madurai, Tamilnadu.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి
హైదరాబాద్ – 500 004

ప్రచురణ : 317
ప్రథమ ముద్రణ : 1981
ప్రతులు : 2,000

వెల రూ. 6-00

ప్రతులకు :
ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి
కళాభవన్, సైఫాబాద్, హైదరాబాద్-500 004.

ముద్రణ :
తరణి ప్రెస్,
మహంకాళి స్ట్రీట్, సికింద్రాబాద్.

Paper used for the Printing of this book was made available by the Government of India at Concessional rate.

తొలిపలుకు

పలునాళ్లక్రితం వెలువడి ఇప్పుడు అలభ్యంగా ఉన్న ఉత్తమకావ్యాలను ప్రచురించి కావ్య రసికులకు పరిశోధకులకు అధ్యయనపరులకు అందించాలని ఉద్దేశము.

1915లో తొలిసారిగా పుస్తకరూపంలో అవతరించిన దంతులూరి బాపకవి మూర్తిత్రయోపాఖ్యానాన్ని ఇప్పుడు పాఠకలోకానికి అందిస్తున్నాము.

17వ శతాబ్ది పూర్వార్ధంలో వెలసిన దంతులూరి బాపకవి ప్రణీతమైన ఈ ప్రబంధం సంస్కృత కావ్యానికి కాని పురాణానికికాని అనువాదంకాదు. అనుకరణం అంతకంటెకాదు. వివిధపురాణాల్లో నుంచి సృష్టి స్థితి లయకర్తలైన త్రిమూర్తులకు సంబంధించిన కథలను ఒక పద్ధతిలో మంచి కవి ఈ ప్రబంధానికి రూపకల్పన చేసినాడు. సంస్కృత వాక్యములను తెలుగు ఛందస్సుల్లో కుదించి దేవతా స్తోత్రము చేసినాడీకవి. అపూర్వమైన వర్ణనలు చక్కని, తెలుగుశైలి, సముచితమైన సంస్కృత శైలి ఈ కావ్యంలో దర్శనమిస్తాయి. ఇది ఒక రసవత్కావ్యము.

మధురై కామరాజ్ విశ్వవిద్యాలయంలో ఆంధ్రశాఖకు ఆచార్యులుగా ఉన్న డాక్టర్ తిమ్మావజ్ఝల కోదండ రామయ్యగారు ఈ కావ్యాన్ని పరిష్కరించి ప్రమాణబద్ధమైన పీఠికతో సమలంకరించి అకాడమీకి అందజేసినారు. గ్రంథ పరిష్కరణలో శ్రద్ధాసక్తులున్న డా॥ కోదండ రామయ్యగారు సహృదయులకూ, పరిశోధకులకూ అత్యంతోపయుక్తమైన పీఠికను జతపరచినారు. ఆచార్య తిమ్మావజ్ఝల కోదండ రామయ్యగారికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి పక్షాన కృతజ్ఞతాభివందనములు.

హైదరాబాదు.

తేది. 15-1-1981

ఇరివెంటి కృష్ణమూర్తి

కార్యదర్శి

విషయసూచిక

ప్రథమాశ్వాసము

		పుట.
1	ఇష్టదేవతాస్తుతి	1
2	గురుస్తుతి	2
3	పూర్వకవిస్తుతి	3
4	కుకవినింద	5
5	కావ్యరచనాప్రశంస	5
6	వంశావతారిక	10
7	షష్ఠ్యంతములు	53
8	కథాప్రారంభము	54
9	సూతునకును శౌనకాదిమహామునులకును నడుమ జరగినసంభాషణము	54
10	జగదుత్పత్తి ప్రకారము	57
11	సూతుఁడు పరబ్రహ్మము నెఱుఁగఁగలయధికారినిగూర్చి తెలుపుట	62

ద్వితీయాశ్వాసము

12	విరాట్స్వరూప వర్ణనము	67
13	త్రిమూర్తులకథ	74
14	బ్రహ్మచరితము	75
15	యజ్ఞవరాహావతరణము	92

తృతీయాశ్వాసము

16	విష్ణుచరిత్రము	103
17	మధుకైటభులవధ	106
18	మత్స్యావతారకథనము	110

19 కూర్మావతారకథనము 115
20 వరాహావతారవర్ణనము 118
21 నృసింహావతార వర్ణనము 121
22 పరశురామావతారవర్ణనము 131
23 రామావతారవర్ణనము 132

చతుర్థాశ్వాసము

24 బలరామ కృష్ణావతార వర్ణనము 141
25 యోగమాయజననము 146
26 శ్రీకృష్ణ జననము 147
27 పూతనాసంహరణము 149
28 శకటాసురభంజనము 149
29 శ్రీకృష్ణుని బాల్యక్రీడలు 150
30 యమళార్జున భంజనము 151
31 వత్సాసుర భంజనము 152
32 బకాసురవధ 152
33 అఘాసురమర్దనము 152
34 బ్రహ్మగర్వ భంగము 154
35 కాళియ మర్దనము 157
36 దవానలముఁద్రావి నందాదుల రక్షించుట 158
37 ప్రలంబాసురవధము 158
38 గోపికావస్త్రాపహరణము 162
39 గోవర్ధనోద్ధరణము 164
40 నందోద్ధరణము 165
41 శంఖచూడునివృత్తాంతము 166
42 కేశిభంజనము 167
43 శ్రీకృష్ణుఁడు మయాసురునిఁ జంపుట 167
44 శ్రీకృష్ణుఁడు మధురఁజేరుట 167
45 రజకునిఁజంపుట 168

46 కుబ్జావృత్తాంతము 168
47 శ్రీకృష్ణుఁడు కంసుని వధించుట 169
48 శ్రీకృష్ణుఁ డుపనీతుఁడగుట 170
49 శ్రీకృష్ణుఁడు గురుపుత్రుని బ్రదికించుట 170
50 మాగధుని పరాజయము 170
51 కాలయవనుని వధించుట 171
52 ద్వారకాపురమును నిర్మించుట 172
53 రుక్మిణీపరిణయము 176
54 ప్రద్యుమ్న జననము 180
55 జాంబవతీ సత్యభామలఁ బెండ్లియాడుట 181
56 దుర్యోధనుని గదాభ్యాసము 181
57 కాళిందీపరిణయము 182
58 మిత్రవిందావివాహము 182
59 నాగ్నజితీపరిణయము 183
60 భద్రావివాహము 183
61 లక్షణాపరిణయము 183
62 నరకాసురవధ 183
63 ఉషాకల్యాణము 184
64 బలరాముని పరాక్రమాభివర్ణనము 185
65 బుద్ధకల్క్యవతారములు 186

పంచమాశ్వాసము

66 శివపారమ్యకథనము 192
67 కైలాసవర్ణనము 193
68 సతీదేవిజననము 195
69 శివుఁడు కొలువుఁదీర్చియుండుట 196
70 దక్షుఁడు శివునికొలువుఁ బ్రవేశించుట 197
71 గర్వితుఁడయినదక్షుఁడు శివునిసభవీడిపోవుట 198
72 దక్షుఁడవమానభరమునఁ బరితపించుట 198

73 దక్షుని యాగసంకల్పము 199

74 సకలవిబుధులు దక్షుని యాగమునకేఁగుట 200

75 శివుఁడు సతీదేవి నివారించుట 201

76 సతీదేవి దక్షయాగమున కేఁగ శివుఁడంగీకరించుట 202

77 దక్షుని యజ్ఞవాటిక 203

78 సతీదేవి యవమానిత యై తండ్రిని తూలనాడుట 204

79 సతీదేవి యోగాగ్నిదగ్ధయగుట 209

80 వీరభద్రుని జననము 212

81 దక్షాధ్వరధ్వంసము 213

82 ఇంద్రాదులు కైలాసమున కేఁగుట 222

83 ఇంద్రాదులు శివునిస్తుతించుట 223

84 శివుడు దేవతల ననుగ్రహించుట 226

85 దేవతలు దక్షుని బ్రతికింపఁగోరుట 226

షష్ఠాశ్వాసము

86 పార్వతిజననము 230

87 పార్వతిబాల్యము 231

88 నారదాగమనము 233

89 పార్వతి శివునకు శుశ్రూష చేయుట 234

90 తారకాసుర వృత్తాంతము 235

91 ఇంద్రుఁడు మన్మథుని బ్రార్థించుట 237

92 మన్మథుఁడు శివతపోభంగముఁగావింపఁ బూనుట 237

93 మన్మథుఁడతనుఁడగుట 239

94 పార్వతి తపశ్చర్య 240

95 శివుఁడు బ్రహ్మచారివేషమునఁ బార్వతికడ కరుదెంచుట 242

96 మాయావటుఁడు శివుని దూషించుట 242

97 శివుఁడు సాక్షాత్కరించుట 246

98 సప్తఋషులను శివుఁడుహిమవంతునికడకుఁబంపుట 247

99 పార్వతీపరిణయము 250

100 దేవకాంతలు శివు నలంకరించుట 251
101 హిమవంతుఁడు పార్వతీపరమేశ్వరులసాఁగనంపుట 257
102 కుమారోదయము 257
103 శివుఁడు కాలకంధరుఁడగుట 258
104 త్రిపురసంహారకథనము 264

పీ ఠి క

మూర్తిత్రయోపాఖ్యానము బ్రహ్మవిష్ణుమహేశ్వరు లను త్రిమూర్తుల మహి మాదికము నభివర్ణించెడి యొక రసవత్తరప్రబంధము. ఇదియే సంస్కృతపురాణమునకుఁ గాని, కావ్యమునకుఁగాని యనువాదము కాదు, అనుకరణమును కాదు. ఇది యొక స్వతంత్రప్రబంధము. వివిధపురాణ గ్రంథములనుండి త్రిమూర్తులకు సంబంధించిన కథలను గ్రహించి, వాని నెల్లనొక సూత్రమునఁ గ్రుచ్చి కవి యీగ్రంథమును రచించినట్లు కాననగును. ఈప్రబంధమునకుఁ బురాణత్వగౌరవము కల్పించుటకుఁ గాంబోలు కవియిందలి కథల నెల్ల నైమిశారణ్యమునందు సూతుఁడు శౌనకాదిమహామునులకు వివరించినట్లుగ రచించెను. నైమిశారణ్యమునందు దీర్ఘ సత్రమొండు ప్రవర్తిల్లుచుండెను. అందు సమావిష్టు లయిన శౌనకాదిమహామునులు యజ్ఞదీక్షితుఁడయిన సూతునివలనఁ బుణ్యకరములయిన పూర్వేతిహాసములను వినియుఁదనియక యతనితో నిట్లనిరి.

సీ. జగములు సృజియింప సంరక్షణము సేయ
విలయ మొందింపనేవిభుఁడొనర్చె
వీనికిఁ గర్తలు వేత్వేఱనున్నారొ
యన్నికార్యములకు నాథుఁడొకఁడొ
పవనభూసలిలసూర్యాచంద్రమఃపవ
నాదు లేదేవునియాజ్ఞచేతఁ
దమతమమర్యాదఁదప్పక వర్తింతు
రేమహాత్మునిమాయ లెఱుఁగలేరు

బ్రహ్మశక్రాదిదివిజు, లేపరమపురుష
మహిమ వర్ణింపఁజాల దామ్నాయగణము
నతనిచరితంబుఁ దత్త్వరూపనాంశములును
మాకుఁ దెలియంగఁ బల్కుమో మౌనితిలక!

వారిసంప్రశ్నములకు సమాధానముగ సూతుఁడు బ్రహ్మవిష్ణుమహేశ్వరు లను త్రిమూర్తుల యొక్క మహిమాధికము నభివర్ణించును. గ్రంథాంతమునందు, ఈ క్రమంబునఁ బరబ్రహ్మం బలిజ్ఞాతుండై గుణత్రయంబు నావేశించి మూర్తి త్రయంబనన్ జనించు..........ననియు, అతిసత్త్వజ్ఞా సుధారసోదయకృతం బైనట్టినీ ప్రేరణన్ బ్రకృతివిజ్ఞాతనుత త్రిమూర్తికథచే శోభిల్లుచున్నట్టి యీకృతి పూర్ణత్వముగాంచె ననియుఁ గలదు దీనిఁబట్టి నిర్గుణుఁడయినపరబ్రహ్మము సత్త్వ రజస్తమస్సులనెడి గుణత్రయము నావేశించి బ్రహ్మవిష్ణుమహేశ్వరులను పేర మూర్తిత్రయముగఁ బరంచిన వివిధకథల నీప్రబంధము వివరించునని తెలియు చున్నది.

కృతి ప్రణేత

మూర్తిత్రయోపాఖ్యాన మను నీప్రబంధమునకుఁ గర్త దంతులూరి బాప రాజకవి. అతఁడు ధనంజయగోత్రుఁడు. ఆతని తండ్రి దంతులూరి వెంకటరాజు. తల్లి కోనమాంబ. శ్రీమదనగోపాల కృపాప్రసాదలబ్ధకవిత్వ చాతుర్యుఁడు. కృతి ప్రణేతకు సంబంధించిన యీవిషయము లీగ్రంథమునందలి యాశ్వాసాంత గద్యల వలనఁ దెలియవచ్చుచున్నవి. ప్రథమా శ్వాసాంతమునందలి యీక్రిందిగద్యను చూడుఁడు.

‘ఇది శ్రీమదన గోపాల కృపాప్రసాద లబ్ధకవిత్వచాతుర్య దంతులూరివంశ్య వర్య ధనంజయ గోత్ర పవిత్ర వేంకటరాజపుత్త్ర సకలసుకవిగణగేయ బాపక్ష్మానాథనామధేయ ప్రణీతం బయిన మూర్తిత్రయోపాఖ్యానంబను నీమహాప్రబంధం బునందుఁ బ్రథమాశ్వాసము!

దంతులూరిబాపరాజకవికి సంబంధించిన మఱికొన్ని వివరము లిందలి వంశావతారము (1-50-237) వలనఁ దెలియవచ్చుచున్నవి ఇతని వంశకర్త దంతులూరి గన్నరాజు. అతఁడు శ్రీనాథునిచే ‘ధనంజయవిజయ’ మనుకావ్యమును గృతిఁ గొంచెనవాఁడు. అతని యన్వయమున జనించిన దంతులూరి కొండరాజునకు రామరాజు, బుస్సమరాజు, నాగరాజు అని ముగ్గురు కుమారులు వారిలో రామ రాజునకు అక్కమదేవియను భార్యవలన కొండరాజు, చిట్టరాజు, అచ్యుతరాజు అని

ముగ్గురు కుమారులు కలిగిరి. వారిలోఁ జివరివాఁ డయిన అచ్యుతరాజు శాఖకుఁ జెందినవాఁడు దంతులూరి బాపరాజకవి. ఈదంతులూరి అచ్యుతరాజుయొక్క నాలుగవకుమారుఁడు దంతులూరి వేంకటరాజు. అతనికి కోనమాంబయను భార్య వలన పెదకృష్ణరాజు, సింగరాజు, జగ్గరాజు, బాపరాజు అని నలుగురు కుమారులు కలిగిరి. వారిలోఁ గడగొట్టుకుమారుఁ డయిన దంతులూరి బాపరాజు మూర్తిత్రయో పాఖ్యాన మను నీప్రబంధమునకుఁగర్త.

'ఇవ్విధంబున నుత్తరోత్తరాభివృద్ధి నలరు దంతులూరి వంశరత్నాకరంబు లనందగు రాజకుమారు లందఱు బహూకరింప నలరు సద్గుణంబులకు నాశ్రయం బైన వేంకటరాజ శిఖామణి కుమార తిలకంబులలోన నవరయిండైననేను........' (1-237) అనుటనుబట్టియితఁడు వేంకటరాజుకుమారులలోఁ గడగొట్టువాఁడని రూఢి యగుచున్నది.

కావ్యరచనా ప్రశంస

దంతులూరి బాపరా జొకకావ్యమును రచింప సంకల్పించి యొకనాఁడు 'ఆప్తమహీజానిసుత బుధకవీంద్రుల'తో నిష్టాలాపకథల దొరకొని యుండెను. నానాపురాణపుణ్య ప్రసంగములతో నొడకొంతకాలము జరగెను. అంతసభ్యజను లలో నొకప్రస్తావమురాఁగా బాపరాజు మహోత్సాహభరము పూనివారితోనిట్లనెను. రాజులకు నేధర్మముచేతఁ గీర్తిసుకృతములు కలుగును? మదీయపూర్వులయిన ధర్మజాదులు దేనిచేధన్యతఁ గాంచిరి! ఆప్రకారమును వచింపుఁడు.' అందులకు సమాధానముగా వారు సప్తసంతానప్రశంసగావించి, యందుఁగావ్యము యొక్క మహత్త్వమును దెలిపిరి. వారిచేఁ బ్రబోధితుఁడై బాపరాజు సప్తసంతానములలోఁ గృతియే ప్రశస్తమయినదని తెలిసి, యట్టికృతి నొకదానిని వెలయింప మదిని దలఁచి యుంకఁగా నొక్కనాఁడతని యగ్రసోదరులు కొలువు దీరియాతనిరావించి యతనితో నిట్లుపలికిరి. 'గురు దేవతలకు నంతరము లేదని బుధులు తెలుపుదురు. కాని ప్రత్యక్షనిజమూర్తులగుటచేత దైవతముకన్నను గురువులే యుత్తములు. ఆ గురువులలోఁ గూడ జననీజనకులు పూజ్యతములు, వారిలో జనని యుత్తమురాలు. ఆమెయనుజ్ఞ యిచ్చినకార్యమును నెలవేర్పుము' అనిరి. అందులకు మిగుల సంతో షించి బాపరాజు తనజననికడకేఁగి, యామెపాదముల కభివాదన మాచరించి, తన

ఁప్రగసోదరుల యానతి(గూర్చి తెలిపెను. ఆమెయు మిగుల సంతసించి, సప్తసంతానముల నొనర్పవలసినదని యాదేశించెను. ఆమెయభీష్టప్రకారము బాపరాజు సప్తసంతానములు సేయ నుపక్రమించి, వానిలోఁ దటాకప్రతిష్ఠాదనమును, నారామస్థాపనమును నెఱవేర్చెను. పిదపఁదన మనోవాంఛిత మయిన యొకకావ్యమును విరచించి, తనకులదైవత మయిన శ్రీమదన గోపాలస్వామి కంకితము సేయువాఁడై యిట్లాలోచించెను.

తొల్లిటి పుణ్యపూరుషుల తోరపుఁగీర్తులు సత్కవీశ్వరుల్
సల్లలితంబు లౌకృతులజాతులఁ బల్కిరి తద్వివేకమున్
గల్లనరాదు గాని త్రిజగత్పతి యౌపరమాత్మసత్కథల్
తెల్లము గాఁగఁగావ్యమునఁ దెల్పుట భద్రముమాకుఁ జూడఁగన్. (1-45)

గీ. ఏమహాత్మునివలన బ్రహ్మేంద్రముఖులు
జననమందిరి తత్కథాసరణిమాని
యితరదుర్గాథ వచియించు టెంచిచూడ
మరుమరీచికిఁ బరువెత్తుకరణి గాదె? (1-46)

గీ. అనుచునిశ్చయించి యాదిమపూరుషు
చరితయతని త్రిగుణసంశ్రయమునఁ
గీర్తితంబు లైన మూర్తులమహిమంబు
నేవచింతు నధికనిపుణరీతి. (1-47)

ఇట్లుగా సంకల్పించి రచించిన ప్రబంధమే మూర్తిత్రయోపాఖ్యానము.

సప్త సంతానముల ప్రతిష్ఠ

దంతులూరి బాపరాజకవి సప్తసంతానములలోఁ బ్రముఖము లగు దేవాలయోద్యానవన తటాకప్రతిష్ఠలుగావించి, తనయిష్టదైవమయిన శ్రీమదనగోపాలస్వామిని దనియింపఁ జేసినట్లు 'వంశావతారము' లోని యీక్రిందిపద్యముల వలనఁ దెలియవచ్చుచున్నది.

క॥ శ్రీమహీశాహృదయేశుఁడు
తామరసవిలోచనుండు దైవతలోక
గ్రామణి శ్రీగోపాల
స్వామియు నాయందు మీవుల సదయుండగుచున్.

చ॥ తనకొకనవ్యమౌక్తిక సుధాధవళీకృత మైనమందిరం
బును, వనముం, దటాకమును, బుణ్యయశోవిభవాభివృద్ధికై
యనుపమలీల నిల్పు మని యానతి యిచ్చిననట్లు చేసితిన్
జనులు తదీయవైభవము సన్నుతి సేయఁగనిర్విధంబునన్

సీ॥ భాసురముక్తాసుధాసుధావళ్యంబు
బహుళపక్షపురేలఁ బరిహాసింప
శిఖరోపరిస్థితాంచితహేమకుంభముల్
సురవధూకుచభరస్ఫురణఁగేరఁ
జిత్రరూపాతివిచిత్రీకరస్ఫూర్తి
యింద్రచాపంబులహేల చూప
విలసితప్రాకార విపులప్రకారంబు
వలయాచలంబుతోఁ జెలిమిసేయఁ

గీ. గరము కల్యాణలక్ష్మి కాకరమునంద
శాశ్వతంబయియుండు నీజగతియందు
వర్ణితవిలాసకల్పనోదీర్ణతార
మందిరం బైన గోపాలమందిరంబు.

సీ. లలితచూతాగ్రపల్లవఖాదీనామోద
కలితకోకిలరాజకలకలంబు
వికచపుష్పామోదమకరందరసపాన
మత్తాలిఝుంక్రియామంజులంబు

సంతతఫలరసాస్వాదసాదరకీర
కులమృదులాలాపగుంఫితంబు
వరలతామందిరాంతరచరత్కిన్నరీ
వీణాగుణక్వాణ విలసితంబు

గీ. చారుమాధవలక్ష్మీ విహారభూమి
యనఁదగ నుపట్టునిమ్మహోద్యానవనము
జగతి గోపాలదేవతాచక్రవర్తి
చిత్త మెప్పుడు రంజిల్లఁ జేయుచుండు.

సీ. అనుదినంబును రాజహంసాభిరామమై
యసురారినేత్రద్వయంబురీతి
సంతతంబు రథాంగసాంగత్యశాలియై
పన్నగేశ్వరశాయిపాణికరణిఁ
బ్రకటవిలాసవత్పద్మాధివాసమై
దర్పకగురుభుజాంతరముపోల్కి
నాతతభువన పూర్ణామేయమూర్తి యై
హరిత్రివిక్రమమహోద్యమమువగిది

గీ. బాసిలుచు నున్న దౌర! గోపాలదేవ
నలఘుకృపచేత నిర్మితంబయ్యె ననుచు
సుజను లెన్నంగ ఘనయశస్స్ఫూర్తి నమ్మ
హాతటాకంబు శాశ్వతంబగుచునుండు. (1-200-204)

వంశావతారము

కృతిప్రణేత యగు దంతులూరి బావరాజ కవివంశాభివర్ణన మీప్రబంధమునందు మిక్కిలి విపులముగా నభివర్ణింపఁబడినది. (1-50-237) పయి వంశావతారమునందుఁ దెలుపఁబడిన యంశములు సుబోధమునకై యీ క్రిందిపట్టికలయందుఁ బ్రదర్శింపఁబడినవి.

వంశావతారము

అత్రి

|

చంద్రుఁడు

|

బుధుఁడు

|

పురూరవుఁడు

|

నహుషుఁడు

|

యయాతి

|

భరతుఁడు (పూరునియన్వయమున)


|

ధర్మజాదులు (కులోద్ధారులు)

|


విష్ణువర్ధనుఁడు (అన్వయోద్భవుఁడు)

|




(అతనిసంతతిలో) హరిసీమకృష్ణుడు
(అతనికులాబ్ధిలో) భీమరాజు
(దంతులూరి) గన్నరాజు
వె(ఎ)న్నరాజు
సింగవిభుడు
(శ్రీనాథునిచే ధనంజయవిజయమను
కావ్యమును కృతిపొందినవాడు)
(అతనియన్వయమున) కొండరాజు
4
5
రామరాజు
(భార్య లక్కపదేవి)
బుస్సమరాజు
నాగరాజు
1
2
3
కొండరాజు
(భార్య లక్ష్మీదేవి)
చిట్టరాజు
(భార్య అచ్చమాంబ)
అచ్యుతరాజు


1. కొండరాజుశాఖ



కొండరాజు (భార్యలక్ష్మి)
లింగరాజు (భార్యకొండమాంబ)
తిమ్మరాజు (పిఘుడు) (భార్య జగ్గమాంబ)
పేరరాజు (భార్య ఎఱ్ఱమాంబ)
వేంకటరాజు (భార్య కొండమాంబ)
లింగరాజు
(శ్రీ) రామ (భద్ర) రాజు (భార్య తిరుమలాంబ)
లచ్చభూజాని (భార్య సింగాంబ)
పెదరామరాజు (భార్య లక్ష్మి)
కృష్ణరాజు
పినరామరాజు (భార్య సూరమాంబ)
పెద్దరాజు
నారాయణరాజు
పేరరాజు
వెంకటరాజు
రామభద్రరాజు

2. చిట్టరాజుశాఖ



చిట్టరాజు (భార్య అక్కమాంబ)
వెంకటరాజు
అప్పరాజు
(భార్యలు పెద్దగోపమాంబ, పినగోపమాంబ)
(పినగోపమాంబ వలన) బాపరాజు (భార్య అప్పలాంబ)
బాపరాజు
అప్పరాజు
రామభద్రరాజు
నరసరాజు
సూరరాజు

3. అచ్యుతరాజుశాఖ



అచ్యుతరాజు (భార్య రామాంబ)
సింగరాజు (భార్య వేంకటాంబ)
బాపరాజు (భార్య సింగమాంబ)
చిట్టరాజు (భార్య గంగమాంబ)
వేంకటరాజు (భార్య కోనమాంబ)
అచ్యుతరాజు (భార్య పెద్దాంబ)
చిన్నికృష్ణరాజు (భార్య లక్ష్మిలేక లచ్చమాంబ)
లింగరాజు
రామరాజు
రంగరాజు
జగ్గరాజు
వేంకటాద్రి రాజు
నరసరాజు
పెదకృష్ణరాజు (భార్య నరసమాంబ)
సింగరాజు (భార్య పేరమాంబ)
జగ్గరాజు (భార్యమాదవ దేవి)
బాపరాజు (మూర్తిత్రయోపాఖ్యాన కృతిప్రణేత)


రంగరాజు
వెంకటాద్రి రాజు
నారాయణ రాజు
తిమ్మరాజు
(శ్రీ)కృష్ణరాజు
గోపరాజు
దేవరాజు
వేంకటపతి రాజు
పద్మనాభరాజు
దేవనరాజు
ఆదినారాయణ రాజు
కోనరాజు


4. బుస్స (మ) రాజుశాఖ



బుస్స (మ) రాజు
(భార్య సింగప)
రామరాజు
నరసింహ (నరస) రాజు
(భార్యలు ఎఱ్ఱమాంబ, నరసాంబ)
(ఎఱ్ఱమాంబవలన) పేరరాజు
(భార్యలు లక్కపదేవి పెద్దప్ప)
(నరసమాంబవలన)
చిన్న నరసరాజు
నరసరాజు
(భార్య లక్ష్మి)
(యాచ?) ఏచరాజు
బుస్సరాజు
(భార్యసురమాంబ)
పేరరాజు


తిమ్మరాజు
(భార్య సర్వపదేవి)
సింగరాజు (భార్య సర్వమ)
నరసరాజు
(భార్య అచ్చప)
పెద్దరాజు
(భార్యగంగన)
నరసరాజు
(భార్యలక్ష్మి)
చిన్ననృసింహ
రాజు
కృష్ణరాజు
పెద్దరాజు
తిమ్మరాజు
కృష్ణరాజు
పేరరాజు
నరసరాజు
జగన్నాథరాజు
వేంకటాద్రిరాజు
నారాయణరాజు

5. నాగరాజుశాఖ


నాగరాజు
లింగరాజు
సూరరాజు
నాగరాజు

అసలుకవి

గ్రంథస్థాధారములనుబట్టి మూర్తిత్రయోపాఖ్యాన మను నీప్రబంధమును దంతులూరి బాపరాజకవి యను నొకక్షత్రియ వంశ్యుఁడు రచించినట్లు తెలియవచ్చుచున్నను నిజమునకిది క్రొత్తలంక మృత్యుంజయకవి యనుకవీశ్వరునిచేత రచింపఁబడినట్లు దీని ప్రథమ ముద్రణమున కుపోద్ఘాతమును రచించిన శ్రీశృంగారకవి సర్వారాయఁడుగారు తెలుపుచున్నారు. దానికి వారు చూపినయుపపత్తులివి.

1. శృంగారకవి సర్వారాయఁడుగారి పూర్వనివాసము వింజరము క్రొత్తలంక మృత్యుంజయ కవి గ్రామ మగు మురమళ్ల యీవింజరమునకు బహుసమీపమందుఁ గలదు. కృతిప్రణేత యనిపేర్కొనఁబడిన దంతులూరి బాపరాజుగారిది వింజరమునకు అరమైలు దూరములోఁగల ఉప్పాంగల. కనుక శృంగారకవి సర్వారాయఁడగారి పూర్వులు వీరి పూర్వోత్తరసందర్భములను జక్కఁగా నెఱిఁగి యుండి యావిషయములను వీరికిఁ జెప్పియుండుట.

2. ఈప్రబంధముయొక్క ప్రథమముద్రణమునకు మాతృక యైనతాళపత్రప్రతిని ఉప్పాంగల నివాసులును, దంతులూరి బాపరాజ వంశ్యులునునగు దంతులూరి సుబ్బరాజుగారి యొద్దనుండి శృంగారకవి సర్వారాయఁడుగారు సంపాదించిరి. ఆతాళపత్ర గ్రంథము తుద తద్గ్రంథ లేఖకుఁడయిన అల్లమరాజు రంగధామకవి వ్రాసిన యీక్రింది సీసపద్యము కానవచ్చుచున్నదఁట!

సీ॥ శ్రీలీల మదనగోపాలమూర్తిఁ గృతీంద్రుఁ
గా దంతులూరి బాపమేదినీంద్రుఁ
గవిగా నొనర్చి సత్కవిరాజు మృత్యుంజ
యాఖ్యుఁడు విరచించినట్టి దైన
మూర్తిత్రయచరిత్రముద మొప్పశాలివా
హనశకవర్షంబు లజగుణాద్రి
చంద్రసంఖ్య నెసఁగ జరగు నీశ్వరశరత్
సహితాదిమాసశుద్ధహరిదివస

గీ. భృగుదినంబున లిఖియించి పేర్మిమీఱ
దంతులూరి పద్మరాజభూకాంతమణికి
నొసఁగె నల్లమరాజ వంశోద్భవుండు
రంగధాముఁడు ముదితాంతరంగుఁడగుచు.

పయిపద్యమునందు మూర్తిత్రయోపాఖ్యానమును మృత్యుంజయకవి దంతులూరి బాపరాజు పేరుమీఁదుగా రచించి మదన గోపాలస్వామికి నంకితము గావించినట్లు కంఠోక్తిగాఁ దెలుపఁబడియున్నది.

3. క్రొత్తలంక మృత్యుంజయకవి మూర్తిత్రయోపాఖ్యానమును దంతులూరి బాపరాజ ప్రణీతముగా రచించుట మాత్రమేకాక మఱికొన్ని గ్రంథములను గూడ రచించి, యిట్లేయితర ప్రణీతములుగా వెలయించియుండుట దీనికి సమర్థకముగా నున్నది. ఇతఁడు షట్చక్రవర్తి చరిత్రమును రచించి బిక్కనవోలి మల్లారెడ్డికిని, శ్రీకృష్ణ విజయమును రచించి విజయనగరాధీశ్వరుఁ డయిన పూసపాటి తమ్మ భూపాలునికిని, ధరాత్మజాపరిణయ మనుద్వ్యర్థి కావ్యమును రచించి అల్లూరి అప్పరాజుగారికిని, నిరోష్ఠ్యనలచరిత్ర మను, చిత్రకావ్యమును రచించి బోడిపాకల వారికిని ప్రణీతకృతులుగా నిచ్చిబహూకృతుల నందెను.

వీనిలో ధరాత్మజాపరిణయము నాలుగాశ్వాసముల ద్వ్యర్థికావ్యము. ఇందు సీతాపార్వతుల వివాహకథ లభివర్ణింపఁబడినవి. ఇందలి గ్రంథావతారికలో అల్లూరి అప్పల రాజనుక్షత్రియుఁడు దానిని రచించినట్లు చెప్పఁబడి యున్నను, గొన్ని యాశ్వాసముల తుదిగద్యయందు మఱచియో, మఱేమోకాని అప్పలరాజప్రణీత మనక మృత్యుంజయకవి ప్రణీత మనినట్లు తాళపత్రప్రతులందుఁగానవచ్చును.

ఇతని నిరోష్ఠ్యనల చరిత్రము అయిదాశ్వాసముల చిత్రకావ్యము. అదియంతర్వేది క్షేత్రములోని నరసింహస్వామి కంకితము. దీనికి సంబంధించిన కొన్ని వ్రాఁతప్రతులందలి గద్యలలో నీయది రుద్రరాజు తిరుమలరాజు రచించినట్లు పేర్కొనఁబడి యున్నది. దీనిని బట్టిమృత్యుంజయకవియే దీనిని రచించి, రుద్రరాజు తిరుమలరాజుపేరు పెట్టి యుండవచ్చునని యూహింపఁబడుచున్నది.

విజయనగరాధీశ్వరుఁ డయిన పూసపాటి తమ్మభూపాల ప్రణీతముగా రచింపఁబడిన శ్రీకృష్ణవిజయమును రాజసభాస్థలిలో వినిపించు సందర్భమున నందలి-

'ఏదేవుకందోయి హిమధామసోదరి కుటికాకవాటంబుకుంచెకోల'

యనుసీసపాదమును విన్నంతనే యందలిసభాసదు లాపాదము కవిజాతిని జెప్పకయే చెప్పుచున్న దని ప్రశంసించినట్లు వినికి. క్రొత్తలంక మృత్యుంజయకవి శివాలయమునఁ బూజాదికములను నిర్వర్తించెడి తంబళిజాతికిఁ జెందిన వాఁడు. విష్ణుదేవునికందోయి లక్ష్మీదేవి యొక్క కుటికాకవాటమునుదె అచట కుపయోగించు కుంచెకోలగాఁ బయిసీసపాదమునం దభివర్ణించి యుండుటచే తంబళిజాతివారు దేవాలయద్వారమును కుంచెకోలతోఁదె అచుజ్ఞాపకము చేఁగవి స్ఫూర్తి పొందియుండె ననుట సంభావ్యమేయగును.

4. పయిని బేర్కొనఁబడినషట్చక్రవర్తి చరిత్రము, శ్రీకృష్ణవిజయము, ధరాత్మజా పరిణయము, నిరోష్ఠ్యనలచరిత్రము, మూర్తిత్రయోపాఖ్యానము అను ప్రబంధము లన్నియు నొకేవిధమయిన శైలిని కలిగియున్నవి. అందుచేనివి వివిధకవిప్రణీతములుగా రచింపఁబడినను, నిజమున కవి యేక కవికర్తృకములే యనుట రూఢియగుచున్నది.

పయి చూపినహేతువులనుబట్టి మూర్తిత్రయోపాఖ్యానమును రచించిన అసలుకవి, క్రొత్తలంక మృత్యుంజయకవియని తేలుచున్నది.

క్రొత్తలంక మృత్యుంజయకవి

ఇతఁడు శైవబ్రాహ్మణుఁడు, భారద్వాజ గోత్రుఁడు. విశ్వనాథునిపుత్త్రుఁడు ఈతనినివాసము గోదావరిజిల్లాలో కౌశికీనదీతీరమున నున్న కొమరగిరి గ్రామమని తెలియుచున్నది. కాని శృంగారకవి సర్వారాయఁడుగారీ గ్రంథమునకు రచించిన యుపోద్ఘాతములో గోదావరీతీరము నందలి మురమళ్లయను గ్రామ మీతని నివాస స్థానముగాఁ బేర్కొనిరి, అట్లు పేర్కొనుట కాధారములనువా రొసఁగి యుండలేదు,

మొత్తముమీఁద నీతఁడు గోదావరీతీరవాస్తవ్యుఁడనుట మాత్రము నిశ్చయము. ఇతఁడు 'విచిత్రచరిత్రుఁ డని ప్రతీతి' యనుచు శ్రీశృంగారకవి సుబ్బారాయఁడు గారు తమయుపోద్ఘాతములో నీతనికి సంబంధించిన వృత్తాంతమును గొంత తెలిపిరి. అది యిట్టిది.

'చిన్నతనమున బండ యై చదువు సంధ్యలులేక తల్లిదండ్రులకు దుఃఖ ప్రదుండై యుండ నొకప్పుడు చెప్పినట్లు వినలేదన్నకోపానఁ గఠినశిక్ష సేసిరి. ఆదండనము పడలేకయితఁడు చెప్పకుండ లేచిపోయెను. వారు వెదకి వేసరి నిరాశ చేసికొనిరి. ఇతఁడుఁచావునకుఁ దెగించియు నేటంబడఁ బోయిపడ లేకయొడ్డునఁబట్టి కోళ్లనక పోళ్లనక రాళ్లనక మళ్లనక వెళ్లి వెళ్లి పూర్వపుణ్య వశంబున నొక్కచోఁ దపించుచున్న యొక్కసిద్ధమునిని సందర్శించెను. అతఁడు నీవెవరని ప్రశ్నించెను తనవృత్తాంత మాద్యంత మొక్కింత దాఁపక నిక్కము వక్కాణించెను. ఆమాటలు వినఁగానే సిద్ధునికి దయపుట్టి 'నీకు వచ్చిన భయములేదు. నావద్ద నుండుము. నీకు మేలు చేసెద'నని యభయంబొసంగెను. మంచిదని యంగీకరించి తత్సేవ చేయుచుండఁ గొన్నాళ్లుకడచెను. అంతట సిద్ధునికిఁగాల మాసన్న మయినది. కాలజ్ఞుఁడాతఁడీతనిఁ బిల్చి 'నాకు దేవునిసెలవైనది. నేడు నాల్గుగడియల ప్రొద్దువేళదేహము చాలించెద, నన్నింతదనుక గనిపెట్టుకొనియున్న నీకింత యుపకృతి సేయ నయింది. కానిమ్ము. నీకొకయుపాయము చెప్పెద. నాయుత్క్రమణసమయమున నోటినుండి పొంగుఁశ్లేష్మము సందేహింపక మ్రింగితివా నీవీభూమండలిలో నఖండపండితుండ వగుదువు. నిశ్చయము. నాదేహమిందే సమాధి సేయింపు మని చెప్పెను. మృత్యుంజయుం డట్లుకనిపెట్టి యుండి గురునానతి చెల్లించి కృతార్థుండై బయలుదేరి కొన్నాళ్లకిలుసేరెను. మృతుఁడయినవాఁడు పునరాగతుఁడయినట్లు తల్లిదండ్రు లీతనిఁగని యుల్లసిల్లిరి. తనసంచారసమాచార మామూలాగ్రముగా వివరింప విన్నవారందఱు వెఱఁగుపడిరి. కవిత్వతత్త్వ మహత్వంబున లోకోత్తరుండని బ్రహ్మరథంబు బట్టిరట?—

ఈవృత్తాంతమునందు సత్యమెంతయున్నదో తెలియదుకాని క్రొత్తలంక మృత్యుంజయకవికవిత్వము మిక్కిలి మహనీయ మనుట మాత్రము సత్యదూరముకాదు.

ఇతఁడు బృహన్నారదీయము, ధరాత్మజాపరిణయము, నిరోష్ఠ్యనల చరిత్రము, శ్రీకృష్ణవిజయము, షట్చక్రవర్తి చరిత్రము, మూర్తిత్రయోపాఖ్యానము నను పద్యకావ్యములను విరచించెను. వీనిలోఁగొన్ని ప్రణీతకృతులుగాఁ గాన వచ్చును. ఇతని బృహన్నారదీయపురాణ మాఱాశ్వాసముల పద్యకావ్యము ధరాత్మజాపరిణయము నాలుగాశ్వాసముల ద్వ్యర్థికావ్యము నిరోష్ఠ్యనల చరిత్ర అయిదాశ్వాసముల చిత్రకావ్యము తక్కినవి పద్యకావ్యములు, వీనిలో ధరాత్మజాపరిణయము నితఁడు తనకాశ్రయుఁడయిన అల్లూరి అప్పలరాజు రచించిన ట్లవతారికలోఁ జెప్పినను, నాశ్వాసాంతగద్యమున మాత్రము తనపేరే వేసికొని యున్నాఁడు. ఇట్లే అంతర్వేది నృసింహస్వామి కంకితము చేయఁబడిన నిరోష్ఠ్యనల చరిత్రమునకు సంబంధించిన కొన్ని వ్రాఁతప్రతులలోని గద్య క్రొత్తలంకమృత్యుంజయ కవిపేరను, మఱికొన్నిట నతనికాశ్రయదాతయయినరుద్రరాజు తిరుమలరాజు పేరను గాన వచ్చును.

ప్రణీతకృతి

దీనిని ప్రణీతకృతి యను నొకకృతి భేదముగాఁ జెప్పుచు ప్రథమ ముద్రణ పీఠికా కర్తలు శ్రీశృంగారకవి సర్వారాయఁడుగా రిట్లు వ్రాసిరి. 'లోకములోని కృతులు ద్వివిధములు ఒకటి - కృతిపతిపేరు కృతికర్తపేరు గలవి. ఇవనేకములు మనము కనివినియున్నవే. రెండు - కవితనపేరు చెప్పక కృతిపతి పేరనే వ్రాసి యిచ్చినవి - ప్రణీతకృతులు. ఇవియరుదు. మూర్తిత్రయోపాఖ్యానమీ ప్రణీతకృతులలోఁ జేరినది'. ఈప్రణీతకృతి భేదమును మన ప్రాచీనలాక్షణికు లెవ్వరును జెప్పియుండ లేదు. ఒకకవి తా నొకసందర్భమున వ్రాసిన పద్యము నదే గ్రంథమున మఱొకసందర్భమునం దొకానొక ప్రయోజనము నుద్దేశించివాడు కొనిన సందర్భము కలదు. ఒకకవి గ్రంథములోని యొకపద్యపాదమునో, పూర్తి పద్యమునోమఱొకకవి తన గ్రంథమునం దుట్టంకించుకొనిన సందర్భములు కూడ మన కనుభవములోనివే. ఇతరకవుల గ్రంథములలోని వర్ణనాదికములు గల భాగములను యథాతథముగా స్వీకరించి, వానిని సందర్భానుసారముగా

... సం[ప్రదాయము కూడఁ గలదు. [ప్రబంధ ... అట్లుకాక పూర్తికావ్యమునే కవితనపేరు చెప్పక ... [పదాత యై తనకు ధనకనక వాహనాది ... లౌకిక [ప్రయోజనఫలము నుద్దేశించి ... [ప్రణీతకృతి యగును. ఇట్టి సందర్భములు ... రానవచ్చుచున్నను వానికిఁ [బణీత కృతులను ... కృతులకుఁ [బణీతకృతులని తొలుత పేరు ... గారే, ఇతర దాక్షిణాత్యభాషలయందిట్టి ... కృతిభేద [ప్రతిపత్తిగాని యున్నట్లుకానరాదు. ... [ప్రణీతకృతియనఁగా Ghost Wri- ... Ghost Writer అగును. ఒకరికై ... నాకాంక్షించి కావ్యమునో, రచనమునో చేసి ... [ప్రాచీనకాలము నుండి కూడ నాచారముగా వచ్చు ... వారి రచితములుగానే లోకమునఁ [బచారము ... దాయా కావ్యములను [వ్రాసిన యసలు ... యనుద్దేశ పూర్వకముగానో తమకర్తృత్వమును ... [ప్రకటించుకొనుట కూడఁ గలదు. లేదా కొన్ని ... పేరు మీఁదుగానే రచించు కొని తమ అసలు కర్తృ ... తాపత్రయపడిన సందర్భములు కూడ లేక ... [పణీత కృతియని చెప్పవలసి యున్నది. దీని ... మృత్యుంజయకవి దీనినేకాక, మఱికొన్ని [గంథ ... లోకమున వెలయించిన ఒక [ప్రణీతకవి - Ghost Writer - ... డేలును.

కాలము

... [గంథరచనా కాలమునుగూర్చి కాని నిర్ణయించు ... [గంథమునం దెచ్చటను లభించుట లేదు.

కనుక, బాహిరములగు నితరాధారములనుబట్టియే కవికాలమునుగాని, గ్రంథరచనా కాలమునుగాని నిర్ణయింప వలసి యున్నది. దీని ప్రథమముద్రణమున కుపోద్ఘాత మును వెలయించిన శ్రీశృంగారకవి సర్వారాయఁడుగా రితనికాలమును గూర్చి వ్రాయుచు 'కవి యీగ్రంథమునందెందేని కాల నిర్ణయము సేయకున్నను, గ్రంథ కర్తలని పేర్కొనఁ బడినవారిలో మల్లారెడ్డి ప్రభృతుల కాలమునుబట్టి యిప్పటికి సుమారు నూటపాతికి యేండ్లక్రిందటివాఁడని తేట పడుచున్నది.' అని వ్రాసిరి. దీని ప్రథమముద్రణము క్రీ.శ. 1915లో జరగి యుండుటచేనిది యిప్పటికి నూట తొంబదియేండ్ల క్రిందట, అనఁగా క్రీ.శ. 1790 ప్రాంతముల రచింపఁబడియుండ వలయును. ఈతని ముని మనుమ లేఁబది యేండ్లక్రిందట నుండి యుండినందున- ఈకవి నూఱుసంవత్సరముల క్రిందట నుండి యుండునని శ్రీకందుకూరి వీరేశలిం గము పంతులుగారు తమ 'ఆంధ్రకవులచరిత్రము - మూఁడవభాగము' (పుట 233) లో వ్రాసియున్నారు. ఆంధ్రకవుల చరిత్ర వర్తమాన శతాబ్ది తొలిదశక ములలో రచింపఁబడుటచే వీరు తెలిపినకాలము కూడ పయిని తెలిపిన కాలమునకే యించుమించుగా సరిపోవుచున్నది. కాని, యీకాల నిర్ణయము సమంజసముగా నున్నట్లుతోఁచదు. ఇతని కాలము నితరాధారములచే నిర్ణయింప వలసి యున్నది.

1. దీని ప్రథమ ముద్రణమునకు దంతులూరి బాపరాజు వంశజుల యొద్ద నుండి తెప్పించిన తాళపత్రప్రతితుద ప్రతివిలేఖకుఁ డయిన అల్లమరాజు రంగధా మకవి వ్రాసియున్న పూర్వోదాహృత సీసపద్యమున నాప్రతిని విలిఖించిన కాలము తెలుపఁబడియున్నది. అది శాలివాహనశకము 1739 వసంవత్సరము ఈశ్వరనామ సంవత్సరము శరదృతువు ఆశ్వయుజమాసము శుక్లకక్షము ఏకాదశి శుక్రవారము. ఈదినమున దంతులూరి పద్మరాజునకు అల్లమరాజ రంగధామకవి యీ కావ్యము యొక్క ప్రతిని తాళపత్రముల యందు విలిఖించి సమర్పించెను. అది క్రీ.శ. 1817 సంవత్సరమునకు సరిపోవుచున్నది. కనుక, నీ మూర్తిత్రయోపాఖ్యానకర్త, యతఁ డెవఁడయినను, నిశ్చయముగా నాకాలమునకు ముందువాఁడు కావలయును. ఎంత ముందువాఁడనుట నిర్ణయింప వలసియున్నది.

2. కృతిప్రణేతయగు దంతులూరి బాపరాజు పూర్వులలోఁ బ్రముఖుఁడు, వంశకర్త దంతులూరి గన్నరాజు అతఁడు శ్రీనాథ కవిసార్వభౌమునిచే ధనంజయ విజయ మను కావ్యమును గృతిపొందినవాఁడు. దంతులూరి బాపరాజు ఆగన్నరాజు నకు అయిదునకుఁ బై పడిన తరమువాఁ డగుచున్నాఁడు. (అతని యన్వయంబున - అనుటచే. చూ. వంశావ తారము). శ్రీనాథుఁడు క్రీ.శ 15 వశతాబ్దమునకుఁ జెంది నవాఁడగుటచే, తరమునకు ఇరువది యైదు సంవత్సరములచొప్పున గణించినచో - అతనికి అయిదుకు మించిన తరమునకుఁ జెందిన దంతులూరి బాపరాజు ఇంచు మించుగా క్రీశ. 17వ శతాబ్దిపూర్వార్థమునకుఁ జెందిన వాఁడుగానుండఁ దగు నని యూహింపనగును.

3. క్రొత్తలంక మృత్యుంజయకవి సమకాలికులలో కామినేని మల్లారెడ్డి యొకఁడు. ఇతఁడు మెదకుజిల్లాలోని బిక్కనవోలు గ్రామమున నుండినవాఁడు దోమకొండ సంస్థానమున కితఁడు ప్రభువు. క్రొత్తలంక మృత్యుంజయకవి యీ ప్రభువుపేరనే షట్చక్రవర్తిచరిత్రమును ప్రణీత కృతిగా రచించి యొసఁగెనని ప్రతీతి. ఈ మల్లారెడ్డి గోలకొండ నవాబగు మాలిక్ ఇబ్రహీం (మల్కిభరా ముఁడు) సోదరుఁడును, కుతుబ్‌షాహీ వంశీయుఁడు నయిన సుల్తాన్ మహమ్మదు పాదుషాకు సమకాలికుఁడయి యతని రాజ్యకాలమున నుండినవాఁడు. అతఁడు మాలిక్ ఇబ్రహీం అనంతరము క్రీ.శ 1580 నుండి 1602 దాఁక రాజ్యపరిపాల నము గావించెను. అందుచే నతనికి సమకాలికుఁ డగుమల్లారెడ్డి పేరఁ గృతిరచించి యిచ్చిన యీక్రొత్తలంక మృత్యుంజయకవి క్రీ.శ 17 వ శతాబ్ది పూర్వార్థమున జీవించి యుండునని యూహించుటలోఁ దప్పులేదు.

4. పూసపాటి తమ్మభూపాలుఁడు కూడ నితనికి సమకాలికుఁడు. ఇతఁ డతనిపేర 'శ్రీకృష్ణవిజయ' మను కావ్యమును బ్రణీతకృతిగా రచించియిచ్చెనని ప్రతీతి. పూసపాటి తమ్మభూపాలుఁడు సూర్యవంశక్షత్రియుఁడు విజయనగరము నేలిన ప్రౌఢదేవరాయల కాలములో నుండిన పూసపాటి రాచిరాజు వంశములోని వాఁడు. అతనికితఁ డాఱుతరములవాఁ డయి నందున నీతఁడు క్రీ శ 1640 ప్రాంతమున నుండి యుండును. ఈతమ్మభూపాలునికి సమకాలికుఁ డయినందున నితఁడును నించుమించుగా నాకాలముననే చెందినవాఁ డయియుండును.

పయిఁ జూపిన యుపపత్తులనుబట్టి దంతులూరి బాపరాజ కవియు, నతనికి సమకాలికుఁ డయిన క్రొత్తలంక మృత్యుంజయ కవియు క్రీ.శ. 17 వ శతాబ్ది పూర్వార్ధమున జీవించి యుండినవా రని భావింపఁదగియున్నది.

కావ్యవిషయము

మూర్త్రిత్రయోపాఖ్యాన మను నీప్రబంధమునం దాఱా శ్వాసములు కలవు. బ్రహ్మ విష్ణుమహేశ్వర్తు లను త్రిమూర్తులయొక్క మహిమాభివర్ణనమే యిందలి యితివృత్తము. ఈకావ్యమునందలి ప్రథమాశ్వాసమున 297 గద్య పద్యములు, ద్వితీయాశ్వాసమున 165 గద్య పద్యములు, తృతీయాశ్వాసమున 198 గద్య పద్యములు, చతుర్థాశ్వాసమున 237 గద్య పద్యములు, పంచమాశ్వాసమున 168 గద్య పద్యములు, షష్ఠాశ్వాసమున 188 గద్య పద్యములు - మొత్తము 1253 గద్యపద్యములు కలవు. ఇందలి ప్రథమాశ్వాసమున సూతునకును, శౌనకాది మహామునులకును నడుమ జరగిన సంభాషణము, జగదుత్పత్తిప్రకారము సూతుఁడు పరబ్రహ్మము నెఱుఁగఁగల యధికారిని గూర్చి తెలుపుటయను నంశములు కలవు. ద్వితీయాశ్వాసము విరాట్స్వరూప వర్ణనముతోఁ బ్రారంభమై బ్రహ్మచరితము నభివర్ణించును. తృతీయచతుర్థాశ్వాసములయందు మూర్తిత్రయములో ద్వితీయుఁడగు విష్ణుదేవుని చరిత్రము మిక్కిలి విపులముగాఁ బ్రపంచింపఁ బడినది. తృతీయాశ్వాసమునందలి విష్ణుచరిత్రము మధుకైటభులవధతో నుపక్రమించి, యాతని దశావతారములలో మత్స్యావతారము మొదలుకొని రామావతారము దాఁకఁగల యవ తారకథలను వివరించును చతుర్థాశ్వాసము దాదాపు పూర్తిగా బలరామకృష్ణావతారముల వర్ణనమునకు వినియోగింపఁబడినది. ముఖ్యముగా శ్రీకృష్ణావతారమునకు సంబంధించిన వివిధ ఘట్టములు మిక్కిలి విపులముగా, మనోహరముగా నిందభివర్ణిపఁబడినవి. ఆశ్వాసము చివర బుద్ధకల్క్యవతారములు కూడ సంగ్రహముగా నభివర్ణింపఁబడినవి. ఇందలి పంచమషష్ఠాశ్వాసములు మూర్తిత్రయముతోఁ జివరవాఁ డయిన పరమేశ్వరునికి సంబంధించిన కథ లభివర్ణించుటకు వినియోగింపఁబడినవి. పంచమాశ్వాసమున దక్షాధ్వరధ్వంసమును, షష్ఠాశ్వాసమునఁ గుమార సంభవకథయు మిక్కిలి విపులముగా నభివర్ణింపఁబడినవి.

ఇట్లు షష్ఠాశ్వాసపరిమిత మయిన యీరసవత్తర ప్రబంధమునందు బ్రహ్మవిష్ణు మహేశ్వరులను త్రిమూర్తుల యవతారలీలాభి వర్ణనము సకల విషయ సంపన్న ముగా, సంగ్రహమనోజ్ఞముగాఁ గావింపఁబడి, యణువులో బ్రహ్మాండమును జూపి నట్టి నైపుణ్యముతో వెలారుచున్నది.

కవిత్వము

ఇందలి కవిత్వగుణములను బ్రశంసించుచు దీని ప్రథమ ముద్రణ పీఠికా కారులగు శ్రీశృంగార కవి సర్వారాయఁడుగారిట్లు వ్రాసిరి. కవిత్వము సంస్కృత పదభూయిష్ఠమయ్యు మృదుమధురము. ధోరణి ధారాళము. రసము చిప్పిలుచుండు. కల్పనములనల్పములు స్ఖాలిత్యములు గానరావు. వేయేల? సకలగుణాలంకార సంకలిత మనఁదనరారు' శ్రీమదన గోపాల కృపాప్రసాదలబ్ధకవిత్వ చాతుర్యుఁ డయిన యితనికిఁ గథ నతివేగముగా నడపుటయందుఁ గలచాతుర్యము, శ్రద్ధ మిక్కిలి ప్రశంసనీయము. ఏపద్యము నయినను నితఁడవలీలగా నిర్వహించును. సందర్భానుసారముగా విశేషవృత్తములను బ్రయోగించుటయం దితనికి మక్కు వెక్కువ. అతఁడాయా సందర్భములయందు రచించిన విశేషవృత్తములవివరము క్రింది పట్టికయందుఁ బ్రదర్శింపఁబడినవి.

1. పంచచామరము:

1-86, 2-51, 2-131, 2-165, 3-138,
3-169, 4-13, 4-63, 4-145, 4-157,
4-237, 6-164, 6-165, 6-168 (14 పద్యములు)

2. మత్తకోకిల:

2-28, 3-46, 3-107, 4-10, 4-98,
5-53, 5-151, 6-100 (8 పద్యములు)

---

3. లయగ్రాహి:

4-61, 5-103, 5-133, 5-145 (4 పద్యములు)

4. మానిని:

2-130, 3-65, 6-143 (3 పద్యములు)

5. మాలిని:

1-297, 5-168 (2 పద్యములు)

6. వనమయూరము:

3-137 (1 పద్యము)

7. తరలము:

3-158 (1 పద్యము)

దీనిఁబట్టి యితనికి పంచచామరము, మత్తకోకిల, లయగ్రాహి, మానిని, మాలిని, వనమయూరము, తరలము నను విశేషవృత్తములను రచించుట యందుఁ గలయాదరము యథాక్రమముగాఁ బ్రదర్శిత మగుచున్నది.

కొన్నియెడల సంస్కృత వాక్యములలోనే పద్యము నెల్ల నితఁడు నిర్వహించును. ఇట్టివి రచించుటకు సీస పద్యములను, కంద పద్యములను మాత్రమే యాతఁ డుపయోగించెను. ఈక్రింది పద్యములు చూడుఁడు—

సీ॥ ముకురాయతే కురుకుకుర ఘూర్జరధరి
త్రీనాథకాంతాజనాననేషు
నవమౌక్తికాయతే ద్రవిడమత్స్యవిదర్భ
నారీనికాయవక్షోరుహేషు
కుందాయతే కాశకోసలటెంకణ
కామినీసముదాయకచభరేషు

హీరభూషాయతే సూరసేనకళింగ
శకవికచాంబుజాస్యాతసూషు

గీ॥ తవ యశోమహిమేతివాదముల సకల
సుకవులు నుతింపఁ బ్రబలు నస్తోకసమర
రంగసంగతదుర్మదారాతిజాత
శిక్షకుం డైన యచ్యుతక్షితివరుండు. 1-153

సీ॥ ఆజ్యప్రవాహోఽయ మద్భుతంవితనుతే
సూపస్య సౌవర్ణరూప మస్తి
శాకాన్నమీచీనపాకాన్నమానతే
భక్ష్యాణి శర్కరాపరిచితాని
పాయసమాధురీపరమేశ్వరోవేద
జయతి రసావళీసౌష్ఠవేన
శాల్యన్నధవళిమా శక్యతే న గదితుం
దధి సుధామాధురీ మధికరోతి

గీ. యనుచు సకలదిగంతరాయాతవిప్రు
లాడుచు భుజింత్రు శ్రీహరి కర్పితముగ
వేంకటాధీశుసింగ పృథ్వీవరుండు
రమణ నర్పించునన్న సత్రములయందు. 1-186

సీ॥ గానంన కార్యమిదానీం సుఖేనవి
శ్రమ్యతాం గంధర్వసముదయేన
నాట్యప్రసంగాయ నహిసమయౌచితీ
ప్రాచల్యతా మప్సరోగణేన
పాపఠ్యతాం నైవ పరమార్థజిజ్ఞాస
యాద్యవేదాంతిసమాజకేన
పరిచితాన్యోన్యజల్పై రలం స్థీయతాం
మౌనేన దేవతామండలేన

గీ॥ భారతీరమణో౽ధునా పరమపురుష
భావనాపావన సుధానుభవవశేన
చిర మను క్రీడతే యంచుఁ దిరుగుచుందు
రజునిసభయందు వేత్రహస్తాగ్రసరులు. 2-154

సీ॥ వనమాలినే నతావనదయాశాలినే
దానవోన్మీలినే తే నమో౽స్తు
ఖగసాదినే భక్తకలుషవిచ్ఛేదినే
త్రిగుణవినోదినే తే నమో౽స్తు
వ్రజచారిణే సురవ్రజసౌఖ్యకారిణే
ధృతభయదారిణే తేనమో౽స్తు
దరహాసినే మునీశ్వరమనోవాసినే
దివ్యద్విలాసినే తే నమో౽స్తు

గీ॥ త్రిభువనామేయమాయినే తే నమో౽స్తు
దీప్తభుజగేంద్రశాయినే తే నమో౽స్తు
దీనరక్షానురాగిణే తే నమో౽స్తు
శ్రీనిరంతరయోగినే తే నమో౽స్తు. 4-82

క॥ వం దేకరుణాన్వితభా
వం దేవారాతిభయదవరశంఖారా
వం దేవకీతనుప్రభ
వం దేవం త్వాంమనోజ్ఞవనజదళాక్షా. 4-81

క॥ భవతే భవశైలపవీ
భవతేభవ విలయతిమిరపటలపతంగీ
భవతే నమో౽స్తు విజయీ
భవ తే మునిహృదయపద్మభవనవిభవతే. 5-143

పయి పద్యముల నవలోకింపఁగా వానిని సంస్కృతవాక్యములతో రచించుటయం దొకఁడౌచితి గోచరించును. బ్రహ్మలోకవాసులయినవేత్రహస్తులమాటలు

బ్రాహ్మణుల సంభాషణము, దేవతాస్తోత్రము సంస్కృతముతోనేనిర్వహించుట యుచితమనుట కవియభిప్రేతము కానోవు.

శ్రీకృష్ణ చరిత్రమునందు పోతన భాగవతచ్ఛాయలును, దక్షాధ్వరధ్వంసఘట్టమునందు నన్నిచోడుని కుమారసంభవచ్ఛాయలును, కుమార సంభవమునఁ కాళిదాసు కుమార సంభవచ్ఛాయలును గోచరించును. స్వకపోలకల్పితము లయిన మనోజ్ఞవర్ణనము లిందుఁ బెక్కుగలవు. వాని నెల్లవివరించుట కిందవకాశము చాలదు. సంస్కృతపదభూయిష్ఠ మయిన శైలినితఁ డెంత సౌలభ్యముతో నిర్వహించునో అచ్చ తెలుఁగు శైలిని కూడ నితఁడంతే సౌలభ్యముతో నిర్వహించును. మొత్తము మీఁద నీకావ్యమునందలి కలిత్వము మిక్కిలి మనోజ్ఞమై సహృదయరంజకమై యలరారును.

గ్రంథముద్రణము

ఈ మూర్త్రిత్రయోపాఖ్యానమునకు మాతృక యైనతాళ పత్రప్రతిని ఉప్పాంగల నివాసులును, కృతిప్రణేతయగు దంతులూరి బాపరాజు వంశ్యులునగు శ్రీ దంతులూరి సుబ్బరాజు గారి యొద్దనుండఁగా శ్రీశ్రీ శృంగారకవి సర్వారాయఁడుగారు దానిని దెప్పించి, లేఖకప్రమాదములు సవరించి, పరిష్కరించి తొలుతగా కాకినాడనుండి యానాఁడు వెలువడుచుండిన 'మనోరంజని' యను మాసపత్రికలో ధారావాహికముగాఁ బ్రకటింపఁ జేసిరి. 'మనోరంజని' పత్రికాధిపతులు చదువరులకు రుచింపదేమో యని యెంచి కాఁబోలు తొలుత దీనియందలి కృత్యాది భాగమును మాని, కథారంభమునుండి యారంభించి తక్కిన కావ్యభాగమును వరుసగాఁ బ్రకటించిరి. అది తుద ముట్టినపిదప నందే కృత్యాది భాగమును కూడ ముద్రించి యాకొఱఁతను బూరించిరి. పిదప కాకినాడలోని జి. వెంకన్న బ్రదర్సు వారు క్రీ.శ. 1915లో దీనిని 'మనోరంజని' నుండి యుద్ధరించి గ్రంథ రూపమున ముద్రించి ప్రకటించిరి. అందలి ముఖపత్ర మిట్లు కలదు.

శ్రీ

మూర్తిత్రయోపాఖ్యానము

ఇది

ఆశ్వాసముల ప్రబంధము

దంతులూరి బాపరాజ ప్రణీతము

———

మనోరంజనీ పత్రిక నుండి

పునర్ముద్రితము
జి. వెంకన్న బ్రదర్సువారిచే

ప్రకటితము

1 9 1 5

కా కి నా డ

వెల రు. 0-8-0 లు

1915లోఁ బ్రకటింపఁబడిన యాగ్రంథమే ప్రస్తుత ముద్రణమునకు మూలము. 1915లోఁ బ్రకటింపఁబడినపిదపనిది మరల ముద్రణ భాగ్యమునకు నోఁచుకొన లేదు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీవారు ముద్రితములై, యను పలబ్ధములగు చున్న యమూల్యములగు ప్రాచీనాంధ్ర గ్రంథములను గొన్నిటిని పండితులచేఁ బరిష్కరింపఁ జేసి ప్రకటింప వలయుననెడి యొక ప్రణాళికను చేపట్టి, యందులో భాగముగా దంతులూరి బాపరాజకవి ప్రణీతమగు నీమూర్తి త్రయోపాఖ్యాన మనెడిప్రబంధమును బరిష్కరించి, యందలి వివిధవిషయవిలసిత మయిన యొక పీఠికను రచించి యొసఁగ వలసినదిగా నన్నాదేశించిరి. వారి యాదేశముమేరకు దీనిని యథాశక్తి, యథామతిఁ బరిష్కరించి పీఠికను సంత రించితిని. దీని పరిష్కరణములోఁ బూర్వముద్రణము నందు దొరలి యుండిన పెక్కు దోషములు తొలఁగింపఁబడినవి. పాఠకుల సౌలభ్యమునకై, సౌకర్యము నకై విరామచిహ్నముల నుంచి, పద్యములకు సంఖ్యల నొసఁగితిని. గ్రంథ భాగమున నాయాయి విషయానుకూలముగా నుపశీర్షికల నొసఁగితిని. ఇది పూర్వ ముద్రణమునందు లేదు. పాఠకుల యనుకూలమునకై విషయ సూచికను జేర్చితిని. దుష్టములై, యర్థావగతి కవరోధములుగా నుండిన పాఠములను అర్థానుగుణముగా సవరించితిని. అట్లు సవరించిన సాధుపాఠముల నెల్ల నొక పట్టికగాఁ గూర్చి యొసఁగఁ దలఁచితినిగాని స్థలాభావమున నాప్రయత్నమును మానితిని. విశేషించి దాని వలన నెట్టి ప్రయోజనము కూడ నుండఁబోదు. దీని పూర్వ ముద్రణప్రతులు లభింపకుండుటచే నందలి పాఠములతో సరిచూచుప్రసక్తి లేదు. ఈ ప్రణాళిక యొక్క యుద్దేశమే సాధు పాఠములతోఁడి పరిష్కరణముల యొక్క ప్రకటనము మాత్రమే యగుటచే నేను దాని జోలికిఁబోలేదు.

గ్రంథ పరిష్కరణము నాకుఁగర మభిప్రేత మయినకార్యము. ఈగంథము యొక్క పరిష్కరణ కార్యమును నాకప్పగించి, నాయందాదరముఁ జూపి, నాచే నీవిధముగా సరస్వతీ సమారాధనము గావింపఁజేసిన ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీవారికి నాకృతజ్ఞతలు తెలుపుకొనుచున్నాఁడను. ముఖ్యముగా ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ అధ్యక్షులు, సరసహృదయులు, సాహిత్యబంధువులు నయిన డాక్టరు శ్రీబెజవాడ గోపాలరెడ్డిగారికి, సాహిత్య అకాడమీ కార్యదర్శులు మాత్రమే కాక కార్యశూరులు కూడ నయిన మిత్రులు డాక్టరు ఇరివెంటి కృష

మూర్తిగారికి నేను నాహృదయ పూర్వక మయిన కృతజ్ఞతను దెలుపుకొన వలసి యున్నది.

ఈ గ్రంథమును బరిష్కరించుటలో నాకు విశేషముగాఁ దోడ్పడినవారు నా కాప్తమిత్రులు, సంస్కృతాంధ్రద్రావిడాది బహుభాషా విద్వాంసులు శ్రీ తిరుమల పంచాంగం భాష్యకారాచార్యులుగారు ఈపరిష్కరణము వెలుఁగు చూడక ముందే వారు హఠాత్తుగాఁ గీర్తిశేషులగుట మిక్కిలి విచారకరము. దీనికిఁ జక్కని యొక శుద్ధప్రతిని దయారుచేయుటలో విశేషముగా శ్రమించిన మావిశ్వవిద్యాలయము లోని పరిశోధక విద్యార్థి చిరంజీవి సౌభాగ్యవతి శ్రీమతి అల్లాడి లక్ష్మినారాయణి గారిని, నాసహోద్యోగి శ్రీ టి. యస్. గిరిప్రకాశ్ గారిని అభినందించుచున్నాఁడను.

ఇందలి బాగోగులు నిర్ణయించుటకు సహృదయులే ప్రమాణము.

తిమ్మావఝ్ఝల కోదండరామయ్య

మదురై
తమిళనాడు
నవంబరు, 1980

శ్రీరస్తు

మూర్తిత్రయోపాఖ్యానము

ప్రథమాశ్వాసము

ఇష్ట దేవతాస్తుతి

శ్రీలక్ష్మిజలజాక్షియంశములచేఁ జెల్వొందువారం బదా
ర్వాణిం స్త్రీల ననేకరూపములచే శ్రీ మీఱ నుద్వాహ మై
యాలోలాక్షుల నేకరూప మగుసౌహార్దంబుతో నేలుగో
పాలుం డెప్డు వసించు మామకమనఃపద్మాంతరాళంబునన్.   1

శా. శ్రీల న్మీఱుజటాభరంబునడుమం జెల్వొందుబాలేందురే
ఖాలంకారము పల్లవాంతరలతాంతావాప్తిఁ దెల్పన్ శివా
బాలావల్లికతోఁ బెనంగుశివకల్పక్ష్మాజరాజంబు సు
శ్రీలాలిత్య మొసంగుఁ గావుతఁ గృపాస్థేమానుభావంబునన్   2

చ. కరిరథవాజిముఖ్యములు గాక మరాళము మీకు యాన మై
పరఁగుట కేమి హేతు వన భారతి! నీగమనంబు దీనికిం
దొరగుట మాకు నిచ్చలు ననూనము ప్రే మని పల్కుధాత యా
దరమున నిచ్చుఁ గాక నిరతంబు మదీయమనోరథార్థముల్   3

సీ. కస్తూరితిలకసంకలితాననాబ్జంబు
జాయమానశశాంకశంక నీన
నవరాగయోగదృశ్యాధరాధరసీమ
మహితప్రవాళసామగ్రి చూప
నతికృశోదరభాగగతవళీనిచయంబు
సలిలవీచీవిలాసంబుఁ గూర్ప
రదకాంతిమిళితావిరళమందహాసంబు
సముదీర్ణఫేనవిభ్రమముఁ బెంపఁ

బితృసమాత్మస్వరూప యై యతులభాగ్య
లక్షణముఁ గన్న శ్రీమహాలక్ష్మి కమల
నేత్రవక్షస్స్థలీనిత్యనిలయ యెపుడుఁ
దిరముగ వసించు మద్గృహాంతరమునందు. 4

ఉ. గాంగపయోరుహోత్పలముఁ గన్గొని మౌళినిగూఢ యైనయ
న్యాంగననేత్రలక్ష్మి యని యల్గిన నీశుఁడు తావకీనదృ
క్పృంగవికీర్ణకాంతి యిది సత్యము కన్నులు మూయు మాయు నాఁ
బొంగుచు నట్ల చేసి నగు భూధరకన్యక నన్నుఁ బ్రోచుతన్. 5

ఉ. అంబుధికిం జలాంజలి సమర్పణఁ జేసినరీతిఁ బండితౌ
ఘంబు తను న్నుతింపఁగ నఖండకృపానయనాంచలానుభా
వంబున వారిఁ బ్రోచునతివత్సల భారతి మామకీనవ
క్త్రాంబురుహాంతరంబున నిరంతరముఁ వసియించుఁగావుతన్. 6

ఉ. ఏకకళావతంస మిది యేటికిఁ బూర్ణసుధామయాఖుఁడే
గాక యటంచుఁ దుండమునఁ గ్రక్కునఁ జంద్రునిఁ బట్టి నీకళం
కాకరచంద్రుఁ డేల యని యంబ నివారణ మాచరింపఁగాఁ
గైకొని తన్ముఖాంబుజముఁ గన్గొనుబాలగణేశుఁ గొల్చెదన్. 7

గురుస్తుతి

క. సేనాపతికులవర్యుల
నానతరక్షకుల వేంకటాచార్యుల స
న్మానవహృదయజ్ఞానత
మోనీరజహితులఁ దలఁచి మ్రొక్కెద మఱియున్. 8

గీ. అమ్మహాత్మునిసుతులఁ బాదాశ్రయులకుఁ
గరుణ ధర్మార్థకామమోక్షము లొసంగ
నాల్గువిధములఁ గనుపట్టునలిననాభ
మూర్తు లన మీఱుఘనుల సత్కీర్తిఖనుల. 9

ఉ. ఆర్యనికాయవర్ణితగుణాశ్రయపావనచర్యు వేంకటా
చార్యుని, సింగరయ్య, నతిశాంతివిలాసుని శ్రీనివాసు, నౌ
దార్యవివేకలోకవినుతప్రతిభానయధుర్యు రంగనా
థార్యునిఁ బ్రస్తుతింతు వినయాన్వితభక్తిరసోదయంబునన్. 10

గీ. వారిలోపల నాయం దవార్య మైన
కృప ప్రసాదించి మనువ సంగీకరించి
యలరెడుమహానుభావుఁ బ్రత్యక్షవాసు
దేవు శేషాహిసమవాఙ్మతిప్రభావు. 11

సీ. విబుధస్తుతోభయవేదాంతమార్గప్ర
తిష్ఠాపనాకరోదీర్ణబుద్ధి
రామానుజాచార్యరచితభాష్యగ్రంథ
సంసిద్ధరాద్ధాంతచక్రవర్తి
మానితాష్టాక్షరీ మంత్రాధిరాజర
హస్యానవద్యవిద్యావినోది
వరవాసుదేవాంఘ్రి సరసీరుహద్వయ
ధ్యానపావననిజమానసాబ్జుఁ

జరణసన్నుతపాలనాపరమతిప్ర
పన్ను సేనాపతికులాఖ్యజలధిపారి
జాత మైనట్టిరంగపాచార్యవర్యు
నాత్మఁ దలఁచి యొనర్తు సాష్టాంగవినతి. 12

పూ ర్వ క వి స్తు తి

క. శ్లోకంబు రామభద్ర
శ్లోకంబును నిజమనోజ్ఞసూక్తులచేతన్
లోకుల కెఱిఁగించినవా
ల్మీకికవీంద్రుని నుతింతు మృదుమధురోక్తిన్. 13

సీ. శాఖ లేర్పఱచె నేశ్లాఘనీయుండు వి
ఖ్యాతిగా వేదభూజాతమునకుఁ
బలికె నేధన్యుండు పరతత్త్వవిజ్ఞాన
సాధనం బైనష్టిశాస్త్ర మెలమిఁ
దెలిపె నేశేముషీకలితుఁ డష్టాధిక
దశపురాణములందు ధర్మసరణి
వఠియించె నేమౌని వసుధ నైదవవేద
మై రూఢి గను మహాభారతంబు

సతనిఁ బ్రత్యక్షనారాయణాంశ మైన
ఘనుఁ బరాశరసూను నగణ్యపుణ్య
కలితు సత్యవతీసతీగర్భశుక్తి
జనితముక్తాయమాను నే సంస్తుతింతు. 14

గీ. ఉపమచే విలసిల్లియు నుర్వలోన
ననుపమము లైనయట్టికావ్యములు చెప్పి
కీర్తిఁ గాంచినయాజగత్కీర్తనీయ
చరితుఁ డగు కాళిదాసు నే సంస్తుతింతు. 15

ఉ. వాణి నిజాననాంబుజనివాసమున న్నటియింప సత్కృతి
శ్రేణు లొనర్చి ధారుణిఁ బ్రసిద్ధి వహించినప్రౌఢవాణులన్
బాణమయూరచోర శివభద్రధనంజయమల్హణాది గీ
ర్వాణవచఃప్రవీణకవివర్యుల నార్యులఁ బ్రస్తుతించెదన్. 16

ఉ. నన్నయభట్టు భీమకవి నాచనసోముని నెఱ్ఱప్రగ్గడన్
సన్నుతభారతార్థఘటనాచణుఁ దిక్కనసోమయాజి వి
ద్వన్నుత దివ్యభాగవతవాక్పటు బమ్మెరపోతధీమణిన్
సన్నుతిఁ జేసి యాధునికసత్కవిరాజిఁ బ్రశంసచేసెదన్. 17

కుకవినింద

గీ: మహితవిశ్రమపదనియమం బెఱుఁగక
శబ్దరూపంబులందు సౌష్ఠవము లేక
నుదరవివరైకపూర్తికై యొదిగి తిరుగు
కవులు వివరించి చూచినఁ గవులు గారె? 18

వ. అని జగత్ప్రధానదేవతాగురునమస్కరణంబును, పురాతనాధునాతనమహా
కవిబహూకరణంబును, గుకవితిరస్కరణంబును గావించి. 19

కావ్య రచనాప్రశంస

ఉ: మిత్రసమానతేజుఁ డయి మీఱినయచ్యుతరాజమౌళికిం
బౌత్రుఁడ వేంకటేంద్రునకు భవ్యగుణోన్నత కోనమాంబకుం
బుత్రుఁడ రుక్మిణీరమణభూరికృపాపరిపూర్ణదృష్టికిం
బాత్రుఁడ నైనదంతులురిబాపనృపాలకనామధేయుఁడన్. 20

క. ఏ నొకకృతి రచియింపఁగ
మానసమునఁ దలఁచి యొక్కనాఁ డాప్తమహీ
జానినుతబుధకవీంద్రుల
తో నిష్టాలాపకథల దొరకొని యున్నన్. 21

గీ: అంత నానాపురాణపుణ్యప్రసంగ
సరణి నొకకొంత సమయంబు జరుగుచుండ
సభ్యజనులందు నొక్కప్రస్తావ మైనఁ
బలికితిని నే మహోత్సాహభరము పూని. 22

ఉ: నిర్మలధర్మమార్గకృతనిశ్చయసాధునృపాలకోటికే
ధర్మముచేతఁ గీర్తిసుకృతంబులు గల్గు? మదీయపూర్వులా
ధర్మజముఖ్యు లేమిటను ధన్యత గాంచిరి? తత్ప్రకారముం
గూర్మి వచింపుఁ డన్న బుధకుంజరు లిట్లని రాసభాస్థలిన్. 23

గీ. ధనము నిక్షేప మొనరించి తనయుఁ గాంచి
చెఱువుఁ ద్రవ్వించి గుడి గట్టి ధరణిసురని
వాస మొనరించి కృతి యంది వనము నిల్పి
ఘనుఁ డయిన సప్తసంతానకర్త యండ్రు. 24

చ. అతులితరుక్మిణీశకరుణాశ్రయ! బాపనృపాల! వీనిలోఁ
గతిపయలాభ మైన నది గా ధన రాదు యశస్కరం బగున్
క్షితి నతిశాశ్వతంబ యొకకీర్తి వహింపఁగఁ గోరువారి కూ
ర్జితఫలహేతు వైనకృతి సేయుటకన్న నుపాయ మున్నదే? 25

క. ప్రాచేతసముఖసత్కవి
వాచాగతి నిలిచెఁ గాక వసుధాస్థలిపైఁ
బ్రాచీననృపులకీర్తులు
చూచినవా రొకరు గలరె? సుజనవతంసా! 26

గీ. అనుచు సభ్యులు కావ్యమహత్త్వ మపుడు
వర్ణనము సేయ నిఖిలదిక్పూర్ణ మైన
కీర్తిమహిమంబు వెలయింపఁ గృతి యమూల్య
మౌ ననుచు నిశ్చయముఁ జేసి యాత్మలోన. 27

క. సంతస మందుచు నుండఁగ
నంతట నొకనాఁడు మేదురౌదార్యశ్రీ
మంతులు మదగ్రజులు శ్రీ
కాంతాహృదయేశభక్తికలితస్వాంతుల్. 28

ఉ. కీర్తిపరాయణుండు పెదకృష్ణనృపాలుఁడు రాజమాన్యస
ద్వర్తనుఁ డైనసింగజనవల్లభుఁడున్ నయశాలి జగ్గభూ
భర్తయునుం బ్రసిద్ధు లగుపావనచర్యులు ముమ్మరుం దయా
మూర్తులు ధీరచిత్తులు ప్రమోదము మీఱి సభాంతరంబునన్. 29

గీ. ఆప్తబంధుజనసహాయు లై కూర్చుండి
యట్టివేళ నన్నుఁ బ్రియానుజన్ముఁ

బిలువఁ బంపి మిమ్ములఁ బ్రేమతో లాలించి
పలికె రిట్లు మృదులభాషణములు. 30

క. ధరణీధూర్వహనాదిక
గురుకార్యములందు నీవు కుశలుఁడ వైనన్
వరగుణ ! మా కధికప్రియ
తర మగునని యొకటి నీకుఁ దగు నెఱిఁగింపన్. 31

గీ. ధరణి గురుదేవతలకు నంతరము లేమి
పుణ్యనిధు లైనబుధులు దెల్పుదురు గాన
నరయఁ బ్రత్యక్షనిజమూర్తు లగుటఁజేసి
దైవతముకన్న గురువు లుత్తములు సుమ్ము 32

క. ఘను లగునగ్గురువులలో
జను లెన్నఁగఁ బూజ్యతములు జననీజనకుల్
జనకునికన్నను నుత్తమ
జనని యగున్విబుధలోకసమ్మతి దెలియన్. 33

క. కావున జననీసేవయ
కావించినవారి కెపుడుఁ గల్గు శుభంబుల్
ధీవర్య! యింతకన్నను
పావనతర మొకటి కలదె భావించిచోన్. 34

గీ. అటులు గావున నీవును నస్మదీయ
జననిపరిచర్య సేయుమా చతురమతిని
భవ్యవినయైక భక్తితాత్పర్యయుక్తి
నింతకన్నను బ్రియము మా కెందుఁ గలదు? 35

క. ఆయమ యనుజ్ఞ యిచ్చిన
యేయేకార్యములు గలవు హితమతితో నీ

వాయాయత్నము చేయు చి
రాయుశ్శ్రేయోభివృద్ధి యయ్యెడు నీకున్. 36

వ. అని యనివారితనిర్మలధర్మలక్షణతావిచక్షణతా విజితపాండవాగ్రసంభవు లగునగ్రసంభవు లానతిచ్చినవాక్యంబుల కేను బరమానందభరితాంతఃకరణుండ నై వారితో ని ట్లని విన్నవించితి. 37

గీ. చారుతరశర్కరావిమిశ్రంబు లైన
పాలు ద్రావు మటంచును బాలుఁ బిలిచి
యనునయించినచంద మోయనఘులార!
యిట్టికార్యంబు మీ రానతిచ్చు టెల్ల. 38

గీ. అనుచు వారియాజ్ఞ యౌఁదల ధరియించి
జననిపాదములకు సాఁగి మ్రొక్కి
నిలిచి యగ్రజాతనియమితకార్యంబు
వినయయుక్తి మీఱ విన్నవించి. 39

క. మీకుం బ్రియ మగుకార్యము
నా కానతి యిండు నే నొనర్చెద నన్నం
గై కొని ప్రమోదవతి యై
యాకరుణాపూర్ణనయన యనియెన్నాతోన్. 40

గీ. అన్న! మీయన్న లిచ్చినయాజ్ఞచేత
మత్ప్రియోచిత కృత్యముల్ మది నొనర్పఁ
దలఁచు టిది లెస్స మివుల నుత్తమము లైన
కీర్తిసుకృతంబు లార్జించుఁ గేవలంబు. 41

గీ. సుతనిధితటాకదేవతాయతనకావ్య
వనమహీలోకనిర్జరోద్వాహము లన
ధరణి నుతిఁ గాంచుసప్తసంతానజాత
మనఘ! యొనరింపు మస్మత్ప్రియంబు గాఁగ. 42

గీ. మఱియు దేవమహీదేవమాన్యసంత
తాన్నపానీయదానాదు లైనయట్టి
ధర్మములు చేసి సౌభ్రాత్రధర్మ మమర
నుత్తరోత్తరవృద్ధిఁ జెల్వొందు దనిన. 43

వ. నాతలంపున కిది యనురూపం బయ్యె నని తలంచి సప్తసంతానంబులుఁ జేయ నుపక్రమించి తటాకప్రతిష్ఠాపనంబు నారామస్థాపనంబు నొనరించి మదీయమనోవాంఛితం బైనయొక్కకావ్యంబు పురాణపుణ్యకథా ప్రథనీయంబుగ రచించి సకలదేవతాచక్రవర్తియు నాశ్రితజనమనోరథప్రదాన ప్రత్యక్షకల్పవృక్షంబు నస్మత్కులదైవతంబు నైనశ్రీమదనగోపాలస్వామి కంకితంబుగాఁ జేయువాఁడ నై యి ట్లని యాలోచనంబుఁ జేసితి. 44

ఉ. తొల్లిటిపుణ్యపూరుషులతోరపుఁగీర్తులు సత్కవీశ్వరుల్
సల్లలితంబు లేకృతులజాతులఁ బల్కిరి తద్వివేకమున్
గ ల్లన రాదు గాని త్రిజగత్పతి యాపరమాత్మ సత్కథల్
తెల్లము గాఁగఁ గావ్యమునఁ దెల్పుట భద్రము మాకుఁ జూడఁగన్ 45

గీ. ఏమహాత్మునివలన బ్రహ్మేంద్రముఖులు
జనన మందిరి తత్కథాసరణి మాని
యితరదుర్గాథ వచియించు టెంచి చూడ
మరుమరీచికిఁ బరువెత్తుకరణి గాదె ? 46

ఆ.వె. అనుచు నిశ్చయించి యాదిమపూరుషు
చరిత యతనిత్రిగుణసంశ్రయమునఁ
గీర్తితంబు లైనమూలర్తుమహిమంబు
నే వచింతు నధికనిపుణరీతి 47

క. వార్తలకుం బని లే దను
వర్తితసన్మార్గు లైనవారల కెల్లం
గీర్తించినఁ దగ విన్నను
మూర్తిత్రయచరిత భుక్తిముక్తుల నొసఁగున్. 48

క. అని బ్రహ్మవిష్ణుశంకర
వినుతకథాప్రథితకావ్యవిరచనకై నే
ననుమతి చేసి తదాదిన్
వినుపింతు మదీయవంశవిస్తారంబున్. 49

వంశావతారిక

సీ. కరతలామలకంబుగతిఁ బరతత్త్వంబు
జూచె నేబ్రహ్మవిద్యాచణుండు
వరము లొసంగి రెవ్వనికిఁ బ్రత్యక్షమై
చతురాననముకుందచంద్రధరులు
త్రైలోక్యసాధ్వీవతంస మౌ ననసూయ
గృహిణి యేతాపసాగ్రేసరునకు
విహరించు నక్షత్రవీథి నేసత్కీర్తి
ధనుఁడు సప్తర్షిమధ్యంబునందు

నతఁడు నుతి సేయఁ దగు బహుయాగసముదయ
హుతహవిర్దానసంతోషయుతశతాధ్వ
రాదిసంస్తూయమానగుణాధికుండు
పృథుచిదానందశాలి యత్రిమునిమౌళి. 50

క. అమ్మునిచూడామణికిని
దమ్మిని జంద్రుఁడు జనించెఁ దనఘనరాజ
త్వ మ్ములర దానలీలా
సమ్మానితనిఖిలవిబుధసముదాయుండై. 51

క. అతనికి బుధుఁ డాగుణవి
శ్రుతునకును బురూరవుండు సుతుఁ డావిభవో
న్నతునకు నహుషుం డాయ
ద్భుతచరితునకున్ యయాతి పుత్రుం డయ్యెన్ 52

ఉ. పూరుఁడు గల్గె నాతనికి భూరిగుణుండు తదన్వయంబునన్
దూరితకల్మషుండు భరతుండు జనించెఁ దదాఖ్యచేఁ గదా
భారతవంశ మై జగతిఁ బ్రస్తుతకీర్తి వహించెఁ దత్కులో
ద్ధారులు ధర్మజాదివసుధారమణుల్ ప్రభవించి రంతటన్. 53

ఉ. వారలయన్వయోద్భవుఁడు బంధురశౌర్యుఁ డు విష్ణువర్ధన
క్ష్మారమణీమనోహరుఁడు సప్తపయోధిపరీతధారుణీ
భారము పూనె నాదికిటిపన్నగపుంగవకూర్మరాజది
గ్వారణసంభృతశ్రమనివారణకారణబాహుపీఠికన్. 54

క. ఆతనిసంతతిఁ గల్గె వి
భీతనృపవ్రాతమకుటపృథుమణిజాత
ద్యోతాలంకృత పదకం
జాతుఁడు హరిసీమకృష్ణజనవిభుఁ డనఁగన్. 55

మ. కురియించెన్ బహుధాన్యవర్ష మఖిలక్షోణీప్రదేశంబులన్
హరియించెన్ విమతాంధకారములు బాహాత్తాసిసూర్యప్రభన్
సిరి మించెన్ నృపవర్యు లెంచ ఘనుఁ డై శ్రీధాన్యవాటీపురీ
చిరసామ్రాజ్యరమాసమాశ్రయమహాసింహాసనాసీనుఁ డై. 56

ఉ. ఆహరిసీమకృష్ణునికులాబ్ధి జనించెను భీమరాజు ఘో
రాహవరంగసంగతమదాహితమోహితనిర్జరాంగనా
వ్యూహమహావివాహసమయోచితమేదురతూర్యనాదసం
దేహదభేరిభాంకరణధిక్కృతవైరిమనోభిమానుఁ డై 57

క. ఆభీమరాజమణికిన్
బ్రాభవనిధి గన్న మనుజపతియును నెన్న
క్ష్మాభర్త సింగవిభుఁడును
భూభుజులు జనించి రమితపుణ్యోదయు లై. 58

వ. అం దగ్రజుండు. 59

సీ. అహితదుర్గాధ్యక్షు లందఱు భయ మందఁ
బ్రగ్గడికై వడి నిల్చెఁ దాడివాడ
నక్షుద్రదానవిద్యాశాస్త్రములచేతఁ
బ్రతి యెవ్వరును లేక ప్రతిభఁ గాంచెఁ
దనకీర్తిదశదిగంతరగీయమాన మై
కనుపట్ట ధర్మమార్గంబు నెఱపె
శ్రీనాథసుకవీంద్రుచే ధనంజయవిజ
యం బనుసత్కావ్య మంది వెలసె

నృపతిమాత్రుండె నిజపాదనీరజాత
ఘటితకోటీరవైరిభూకాంతమాన
సాంతరభయాపహారి శ్రీదంతులూరి
గన్నభూపాలమౌళి దోర్గర్వశాలి. 60

క. ఆరాజునన్వయంబున
వీరాహితగర్వతిమిరవిదళనకరవి
స్ఫారప్రతాపసూర్యుఁ డు
దారుం డగుకొండధరణిధవుఁడు జనించెన్. 61

ఉ. దానమునం బ్రతాపమున ధర్మగుణంబున నీతికార్యసం
ధానమునం బదాబ్జబహుధానమదుద్యదరాతిలోకర
క్షానుపమానమానితదయారసభవ్యత మీఱుకొండభూ
జానికి సాటి వత్తురె? విశారదు లైన నృపాలనందనుల్ 62

గీ. నీతిబలశాలి యా కొండనృపతిమౌళి
సుతుల ముప్వురఁ గాంచె విశ్రుతగుణాఢ్యు
రామభూజాని బుస్సమరాజఘనుని
నాగనృపచక్రవర్తి నున్నతసుకీర్తి. 63

క. అం దగ్రసంభవుండు పు
రందరసమభోగశాలి రసికశ్రవణా

నందకరకీర్తిఖని చెలు
వందున్ శ్రీరామమానవాధిపుఁ డవనిన్. 64

చ. భరతునివర్తనంబు శిబిపద్ధతి వైన్యునిరీతి రాఘవే
శ్వరుచరితంబు హైహయునివాసి యయాతిగుణంబు రంతిభా
స్వరమహిమంబు ధర్మజుయశంబు భగీరథుభాగ్యచర్యయున్
వరసుతుఁడై నరామనరనాథుడు కాంచెను మేదినీస్థలిన్. 65

క. ఆవసుధావిభుకాంత కృ
పావిభవవివేకనీతిపాతివ్రత్య
శ్రీవిపులకీర్తి లక్కప
దేవి యనన్ వినుతిఁ గాంచె ధీశాలిని యై. 66

ఉ. భూమితరంబు లక్ష్మి యెన భూధరకన్యక యీడు శారదా
భామిని జోడు దేవపతిపట్టపురాణియె పోల్కి గాక యే
రాములు సాటి వత్తురు ధరామహీయుని దంతులూరిశ్రీ
రామనృపాలుకాంత కభిరామగుణాఢ్యకు లక్కమాంబకున్. 67

ఉ. అక్కటినారిహారిబలహారిఘనుం డగురామశౌరి శ్రీ
లక్కపుదేవులందు సుతులం గనియెన్ భుజవిక్రమక్రియా
ధిక్కృతవైరి కొండజగతీపతి భూభరదైకదక్షతా
దిక్కరిరాజుఁ జిట్టవిభు ధీనిధి నచ్యుతరాజశేఖరున్. 68

క. చండాహితనృపకాండవి
ఖండనపాండిత్యభుజయుగపరాక్రమవే
దండారి యనఁగ మీఱెం
గొండమహీజాని సుకవికోటి నుతింపన్. 69

ఉ. కొండలరాజు మించి ఫణికుండలిపాండిమమున్ హసించి వే
ధండవిధారి ధూర్జటి యల తారల మీఱి హిమాంశుఁ గేరి యా

ఖండలదంతికాంతి వస గా దని నవ్వును దంతులూరి శ్రీ
కొండనృపాలుకీ_ర్తి బుధకోటివచస్_స్తవనీయమూ_ర్తి యై 70

ఉ. కుండలిరాజుపాశమునకుం గడు లోఁకువ యైనకొండయున్
ఖండశశాంకమౌళికరకంజకృతానతి యైనకొండయున్
జండతుషారపూరములచాటునఁ గన్పడనట్టికొండయున్
గొండనృపాలుధైర్యమునకున్ నరి వచ్చునె యెంచి చూచినన్. 71

గీ. కొండనృపశౌరి సర్వసద్గుణవిహారి
యఖిలగుణవరె లక్ష్మిసమాఖ్య యైన
యంగనామణిఁ బరిణయం బై చెలంగె
విబుధసంఘంబు లెల్లను వినుతి సేయ. 72

గీ. కమలపాణి యౌటఁ గవిలోకవర్ణిత
శ్రీసమాఖ్య యౌట శ్రితనికాయ
పాలనాఢ్య యౌట భావింపఁ గొండభూ
లలనుభార్య లక్ష్మి లక్ష్మి గాదె. 73

గీ. శ్రీనిలయుఁ డైనకొండభూజానివనిత
లలితసద్గుణలక్ష్మి యౌలక్ష్మి గాంచె
ననమశరములచే జయ మందఁ జాలు
రాజకందర్పుఁ డగు లింగరాజవరుని. 74

ఉ. సంగరరంగరంగదరిజై_త్రుఁడు కొండనృపాలులింగరా
ట్పుంగవుఁ డొప్పె వంగకురుఘోటమరాటవరాటలాటకా
ళింగశకాంధ్రఘూర్జరపుళిందయుగంధరసింధురాజసా
రంగవిలోచనాకచభరస్ఫుటమౌ_క్తికతుల్యకీర్తులన్. 75

ఉ. అంగజుఁ డంగనామణుల కాశ్రితరాజికిఁ గల్పకంబుసా.
రంగధరుండు చూపర కరాతుల కర్జునుఁ డర్థికోటకిన్

ముంగిట పెన్నిధానము సమున్నతతేజుఁడు దంతులూరి శ్రీ
లింగనృపాలుసద్గుణము లే నుతియింపఁ దగున్ సభాస్థలిన్. 76

క. అయవనీపతిశేఖరు
జాయారత్నంబు సకలసాధ్వీగుణసం
స్థాయము కవిబాంధవసము
దాయస్తవనీయ కొండమాంబ చెలంగెన్. 77

చ. సిరులకుఁ బట్టుఁగొమ్మ నయశీలముతావు వివేకలక్ష్మికిన్
శరణము సూనృతంబునకు నంశ్రయభూమి కృపావిభూతిమం
దిరము వితీర్ణికి న్నెలవు ధీరతకున్ సదనంబు లింగభూ
వరుసతి కొండమాంబ కెన వత్తురె? యన్యవధూలలామముల్. 78

గీ. మఱవ దెన్నఁడుఁ బతిభక్తి మానసమున
నాడ దెన్నఁడుఁ గలలోన నన్ృతభాష
చేర్ప దెన్నఁడుఁ బరనింద జిహ్వయందు
గుణవినుత లింగభూపాలు కొండమాంబ. 79

గీ. రాజశేఖరవిఖ్యాతిఁ దేజరిల్ల
ధీరతాఖని లింగధాత్రీతలేశుఁ
డార్య యనఁ దగుశ్రీకొండమాంబయుం దు
దారుఁ దగుతిమ్మవిభునిఁ గుమారుఁ గాంచె. 80

ఉ. బొంకనిధర్మజుండు రఘుపుంగవుశాతశరోత్కరంబులన్
జంకనివాహినీవిభుడు శాతవిధుంతుదదంతసంతతిం
గొంకనిశర్వరీశ్వరుఁ డకుంఠితధర్మగభీరతానిధి
శ్శంకవదాన్యతాగుణవిశాలుఁడు తిమ్మనృపాలుఁ డెన్నఁగన్ 81

సీ. అనుగతార్జునకీర్తి యయ్యుఁ గర్ణానంద
కరగుణోత్కరములఁ బరఁగువాఁడు

జనలోకవినుతపావనచర్యుఁ డయ్యును
ఘనపాలనోద్యు_క్తిఁ దనరువాఁడు
భావింప నారూఢపద్మాక్షుఁ డయ్యును
శివగుణసంయుక్తిఁ జెలఁగువాఁడు
విజితబలారి యై వెలయుచుండియును గో
త్రావనప్రజ్ఞచే నలరువాఁడు

ధన్యుఁ డవనీశలోకమూర్ధన్యుఁ డతివ
దాన్యుఁ డన్యనృపాలకజన్యవిజయ
సైన్యుఁ డెన్నఁగఁ దగు లింగజనవరేణ్యు
తనయమణి యైనతిమ్మభూధరవరుండు. 82

ఉ. అప్పుల కాని వేఱొకపదార్థ మొసంగఁగ లేఁడు మేఘుఁ డే
చొప్పున నైనఁ బత్రములు చూపక యియ్యదు కల్పకంబు వీ
రొప్పనిదాత లంచు మది నూహ యొనర్చుచు నేర్పు మీఱఁ దా
రెప్పుడు తిమ్మభూపతిమహేంద్రుని వేఁడుదు రర్థిసంఘముల్. 83

గీ. కనకగిరిధీరుఁ డాతిమ్మజనవిభుండు
పరిణయం బయ్యె వైభవస్ఫురణ మీఱ
శౌరిపాదాబ్జయుగళసంచారబంభ
రాకృతిస్వాంత జగ్గమాఖ్యాకకాంత. 84

సీ. హృదయ మ్మెప్పుడు ప్రాణేశ్వరచరణాంబు
జాతసంగతభృంగశాబకంబు
కరము లెప్పుడును గమనీయషడ్రస
కలితాన్నదానైకకౌశలములు
మాట లెప్పుడు సుమాధుర్యమాధుర్య
నిత్యసత్యాచారనిశ్చలములు
చెయ్వు లెప్పుడు నాశ్రితదీనసముదాయ
పోషణలీలావిభూషణములు

గుణము లేప్రొద్దు సౌశీల్యగుంభితములు
భావ మేప్రొద్దు దాక్షిణ్యబంధురంబు
దంతులూరి తిమ్మధారుణీధవవరేణ్యు
నంగనామణి యగు జగ్గమాంబ కెపుడు. 85

పంచచామరము :

పతివ్రతామహత్త్వలీల భవ్యశాంతవర్తనం
బతిప్రియోక్తి బంధుపోషణానురక్తి యాచకా
శ్రితాశిఁ బ్రోచునత్కృపావిశేషమున్ వివేకమున్
సతీలలామ దంతులూరి జగ్గమాంబకే తగున్. 86

శా. ఆ తిమ్మప్రభు జగ్గమాంబ పరిలూనామిత్రులన్ బుత్రులన్
భీతారాతిశరణ్యులన్ గనియె శ్రీపేరక్షమానాథునిన్
నీతిప్రాజ్ఞుని వేంకటప్రభుమణిన్ నిర్ణిద్రవాక్పండిత
వ్రాతస్తుత్యుని లింగభూవరుని శ్రీరామక్షమానాథునిన్. 87

ఉ. వారలలోన నగ్రజుఁ డవారితపౌరుషశాలి వైరిదు
ర్వారయశశ్శశాంకరుచివారతిరస్కరణైక పండిత
స్ఫారనిజప్రతాపమయభానువికాసితధారుణీప్రజా
పీరజుఁ డైనపేరధరణీవిభుఁ డొప్పె నుదారతేజుఁ డై. 88

సీ. కఠినాహితాకుంఠకంఠకోటరకుండి
కాసక్తరక్తాంబు వాచమించి
నిర్జరారాతిసందర్భగర్భోపరి
చర్మకౌపీనంబు సంగ్రహించి
దర్పసర్పద్వైరిధమనికానికురుంబ
ధవళయజ్ఞోపవీతములు దాల్చి
కుటిలరూక్షవిపక్షకోటికరోటికా
రచితరుద్రాక్షహారములు పూని

జయరమాకన్యకాపరిణయముఁ గోరి
తపము గావించె నేఁపొద్దు దంతులూరి
తిమ్మవరనాథు పేరధాత్రీతలేశు
కరతలంబున వసియించుఖడ్గవటువు. 89

క. ఆపేరనృపతియనుజుఁడు
కోపాటోపారిరాజకుధరవిదళనో
ద్దీపితభిదురాయితబా
హాపటుశౌర్యుండు వేంకటాధిపుఁ డలరున్. 90

సీ. విక్రమార్కునియంత వీరుండు కదిసిన
శంక నొందనిమహాసాహసంబు
బ్రహ్మాదు లెదురైన భయ మంది శర ణన్న
జనునిఁ జేఁబట్టి వీడనిప్రతిజ్ఞ
వాసుకితోడ వివాదంబు వచ్చిన
స్వాలు గావించు వాగ్వైభవంబు
ఘనరాజ కార్యసంకటములందుఁ జలింప
కున్నటి ధైర్యగుణోదయంబు

నాడి తప్పని పరమసత్యవ్రతంబు
నర్థి వేఁడినవేళ లే దనినమాట
సహజధర్మంబు లయ్యె నిజ్జగతియందుఁ
దిమ్మవిభువేంకటక్షమాధీశ్వరునకు. 91

సీ. కినిసి క్రీఁగంటఁ జూచినచూపు చాలదే
కఠినారిగర్భముల్ గలగఁ జేయఁ
గృతబుద్ధియుక్తిఁ బల్కినపల్కు చాలదే
నృపకార్య మంతయు నిర్వహింప
నిచ్చిన నొకనాఁటియీవియ చాలదే
యర్థుల కొకతరం బనుభవింప

హస్తాంగుళీనఖరాగ్రంబు చాలదే
దారుణీభార మంతయును బూన

నెంత శౌర్యసమున్నతుఁ డెంత వాగ్మి
యెంత వితరణగుణవంతుఁ డెంత దక్షుఁ
డనుచు బుధు లెల్ల నుతి సేయ నవనిఁ బ్రబలె
విపులధైర్యసువర్ణాద్రి వేంకటాద్రి. 92

సీ. స్మరియింపఁ డన్యంబు జలధికన్యామనో
వల్లభశ్రీపదద్వయముకన్నఁ
జరియింపఁ డన్యంబు శాశ్వతధర్మసం
స్థాపనానైపుణోద్యమముకన్న
హరియింపఁ డన్యంబు పరుషభాషణయుత
ప్రతిపక్షరూక్షదర్పంబుకన్న
భరియింపఁ డన్యంబు ఫణికులోత్తమశిరః
పరిధృతశేషభూ [ధరముకన్న]

నతనిహరిభక్తి యతనిధర్మానురక్తి
యతనిఘుజశక్తి యతనిరాజ్యభరయుక్తి
వినుతి సేయంగఁ దరమె భూజనుల కనఁగఁ
బ్రౌఢి వహియించె రామభూపాలమౌళి. 93

సీ. మహితసర్వజ్ఞధర్మము మున్ను భంజించి
సఫల నేఁ డది ప్రకాశంబు సేయ
మును పుణ్యజనకోటులను బీడితులఁ జేసి
నేఁడు వారలఁ గృపానిరతిఁ బ్రోవ
మున్ను విశ్వామిత్రమోదంబుఁ గావించి
క్షితిని నేఁ డది నివారితము సేయఁ
జరణానమద్విభీషణయుక్తి మును గాంచి
నేఁడు ప్రసన్నతానియతిఁ బూన

రాముఁడు సమస్తసుగుణాభిరాముఁ డగుచు
నవని జనియించె ననిబుధు లభినుతింప
ధన్యత వహించె శ్రీతిమ్మధరణిధవుని
తనయమణి యైన రామభద్రప్రభుండు. 94

గీ. అగ్రగజుం డైనపేరధరాధిపతికి
ధర్మజాయావతంస మై పేర్మిఁ దనరెఁ
జక్రధరుఁ డైనదేవతాచక్రవర్తి
కిందిరాకాంతయుం బోలె నెఱ్ఱమాంబ. 95

ఉ. దానము హస్తభూషణము తత్పరతం బతిపాదపంకజ
ధ్యానము చిత్తభూషణ ముదంచితసత్యవచోవిధానసం
ధానము వక్త్రభూషణము ధారుణిలో వివరింపఁ బేరభూ
జానిసతీలలామ యన సంస్తుతిఁ గాంచినయెఱ్ఱమాంబకున్. 96

గీ. పేరధాత్రీకళత్రుండు చారుగుణక
దంబ యైనట్టిశ్రీయెఱ్ఱమాంబయందు
సత్కళాశాలి లచ్చభూజానిఁ గాంచెఁ
గలశవారాశి చంద్రునిఁ గాంచినట్లు. 97

సీ. కలిగె హేమాంబుజోత్పలరేణువాసిత
స్వర్ణదీపరిపూర్ణసలిలకేళి
ప్రాపించె సంఫుల్లపారిజాతావనీ
జాతజాతవిహారసౌఖ్యసరణి
దొరకెఁ గాంచనమహీధరశిరోమణినిర్మి
తాధికోత్సేధసౌధాశ్రయంబు
లభియించె రంభాదిలలనాజనాధరా
ధరబింబమధురసుధారసంబు

తమ కనుచు మెత్తు రుత్తమప్రమద మమర
సమరత వహించి లచ్చనృపాగ్రగణ్యు

కరవిభీకరకరకరవాలఖండితోగ్ర
శాత్రవావనిపతులు తచ్ఛౌర్యమహిమ. 98

శా. ఆలచ్చక్షితినాథమౌళి ఘనభాగ్యశ్రీవిలాసంబుచే
శ్రీలక్ష్మీజలజాయతాక్షి కెన యోసింగాంబయందుం గుణ
శ్రీల న్మీఱెడుపుత్రరత్నముల నర్థిం గాంచె నారాయణున్
బాలామన్మథమూర్తిఁ జేరవిమనిం బ్రత్యుగ్రతేజోనిధిన్. 99

గీ. తిమ్మభూజానిపేరధాత్రీకళత్రు
నవరజుం డైనశ్రీవేంకటాద్రినృపతి
ధర్మసతి యైనసద్గుణోదంచితమణి
పేటి శ్రీకొండమాంబావధూటి వెలయు. 100

శా. పాతివ్రత్యవివేకరూపవినయప్రవ్యక్తవాగ్మాధురీ
చాతుర్యప్రతిభాగభీరిమదయాసౌశీల్యదాక్షిణ్యవి
ఖ్యాతిశ్రీగురుదేవభక్తికలనాత్యౌదార్యశౌర్యక్షమా
నీతిప్రజ్ఞలఁ గొండమాంబ వెలయు న్నిత్యోల్లసత్కీర్తి యై. 011

గీ. అనతారిశరణ్యుఁ డౌనట్టి వేంక
టావనీజాని యాకొండమాంబయందుఁ
బుత్త్రికులఁ గాంచెఁ బెదరామభూతలేశు
రాజవిభుఁ డైనకృష్ణధరాతలేంద్రు. 102

గీ. వారిలో నగ్రజుం డై యవార్యకీర్తి
మెఱయుపెదరామనృపతి లక్ష్మీసమాఖ్య
యగుసతీజనరత్నంబునందుఁ గాంచె
నార్యవినుతుని వెంకటాఖ్యాకసుతుని. 103

గీ. తిమ్మనరనాథువేంకటాద్రిక్షితీశు
నవరజుం డైనరామభద్రావనిపతి

యలఘుగుణవతి యగుతిర్మలాఖ్యసతిని
బరిణయం బయ్యె సజ్జనుల్ ప్రణుతి సేయ. 104

క. రామనృపాలుని తిరుమల
రామారత్నంబు వెలయు రామసతీతు
ల్యామితగుణాభిరామధ
రామరశతవినుతలక్షణాంచితమతి యై. 105

ఉ. రామనృపాలమౌళి యభిరామగుణోన్నత తిర్మలాఖ్య యా
భామినియందుఁ గాంచె గుణపావనుఁ బావనితుల్యశత్రుబా
హామహితోగ్రశాత్రవధరాధిపునిం జినరామభూవరుం
ధీమహిమాఢ్యసత్కవివిధేయునిఁబెద్దనృపాలశేఖరున్ 106

వ. అం దగ్రజుండు. 107

గీ. చిన్నరామనృపతి శ్రీకరగుణవతి
సూరమాంబయం దుదారసుకవి
వారవినుతుఁ డగు కుమారుని గాంచెను
రసికగుణవినిద్రు రామభద్రు. 108

గీ. రామనృపునికొండభూమీశుపుత్రపౌ
త్రాదినృపతిసుతుల యన్వయంబు
వసుధయందు విపుల వర్ధిల్లు నీరీతి
దానశౌర్యగుణనిధాన మగుచు 109

క. ఆరాజవరుని యనుజుఁడు
వీరాగ్రేసరుఁడు కీర్తివిలసితముక్తా
హారాలంకృతదశది
గ్నారీకుచపాళి చిట్టనరపతి యలరున్. 110

ఉ. రామపదాంబుజద్వయనిరంతరభావనపావనత్వమున్
దామరసాప్తసూనుసమదానసదానవరప్రభావమున్
హేమగిరీంద్రధైర్యము సమిద్ధసమిజ్జయధుర్యశౌర్యమున్
రామనృపాలుచిట్టనరనాథునకున్ సహజాతధర్మముల్ 111

క. ఆచిట్టనృపతివనిత స
దాచారవివేకనయదయాగుణవాచా
గోచరవరవితరణవి
ద్యాచాతురిఁ గనినయక్కమాంబ తనర్చెన్. 112

చ. పలుకు సుధారసంబుప్రతిభావము నిర్మలరూప మంతయుం
దలఁపులు ధర్మమూలములు దానము కీర్తికరంబు శాంతికి
న్నిలయము వర్తనంబు గణనీయము ధైర్యము చిట్టధారుణీ
తలపతియక్కమాంబకు నుదంచితధర్మగుణావలంబకున్. 113

గీ. ఆర్యనుత యైన యాయక్కమాంబయందుఁ
దనయులను గాంచెఁ జిట్టభూతలవిభుండు
రణవిజితవైరి వేంకటరాజశౌరి
నీతినిస్తంద్రు నప్పధాత్రీతలేంద్రు 114

వ. అం దగ్రజుండు 115

ఉ. పంకజనేత్రపాదయుగభక్తిసమన్వితమానసుండు మీ
నాంకసమానమూర్తి సముదాహితసంగతసంగత్యాగని
శ్శంకపరాక్రమోదయుఁడు సన్నుతిఁ గాంచెను దంతులూరి శ్రీ
వేంకటరాజశేఖరుఁడు విశ్రుతకీర్తికళావిలాసి యై 116

గీ. అతనియవరజుండు యాచకసురశాఖి
మదవదరిగిరీంద్రభిదురపాణి
జగతిఁ గీర్తిఁ గాంచె సకలసద్గుణగణ
స్థేమ పూని యప్పభూమిజాని 117

సీ, సకలవర్ణితభోగశాలి యయ్యు నశేష
గుణవిలాసంబుచేఁ గొమరు మిగిలి
యధిగతనందనుండయ్యు నిత్యంబు న
పారిజాతఖ్యాతిఁబరిఢవిల్లి
ధనదుఁ డయ్యును నిరంతరవిదూరితకిన్న
రశ్రేణి యై యుదారత వహించి
జైవాతృకుం డయ్యు సంతతమిత్రతన
మాగమంబునఁ జాల నలరుచుండి

తనగుణంబులు మిపులఁ జిత్రములు గాఁగ
ధరణిఁగీర్తి వహించె శ్రీదంతులూరి
చిట్టవరనాథసుతుఁడు దాక్షిణ్యయుతుఁడు
ప్రథితగుణశాలి యవ్విభూపాలమౌళి. 118

గీ. ఆర్యవినుతుఁ డైనయాయవ్వనృపతి యు
ద్వాహ మయ్యె నుచితధర్మసరణిఁ
బెద్దగోపమాంబ చినగోపమాంబయు
ననఁగ వెలయుసతుల నతులమతుల. 119

క. ఆపడఁతులలో విపులమ
హాపాతివ్రత్యసద్గుణాళీనిత్య
ప్రాపితసుకీర్తిచేఁ జిన
గోపమదేవులు దనర్చెఁ గులపావనియై 120

గీ. కాంతి భూకాంత కాంచిని చంద్రరేఖ
వైభవంబున శచి మహాప్రాభవమున
శైలకన్యక యనఁ గీర్తి సంగ్రహించె
నవ్విభుజానిచినగోపమాంబ జగతి.

ఉ. ఖేచరతుల్యదానగుణకీర్తిఘనుం డగునవ్విభూవరుం
డా చినగోపమాంబ యనునంగనయందుఁ గుమారుఁ గాంచె భూ

యాచకలోకగోచరసురావనిజాతము జాతరూపమం
థాచలతుల్యధైర్యమహిమాన్వితు బాపనృపాలశేఖరున్. 122

సీ. హరినామమంత్రసంస్మరణంబుచేత నే
ప్రభుజిహ్వ యత్యంతపావనంబు
సకలధర్మక్రియాసంకల్పయుక్తి నే
నృపమౌళిహృదయంబు నిశ్చలంబు
యాచకవ్రాతవాంఛార్థదానమున నే
రాజుహస్తంబు విరాజితంబు
ఖండనోద్దండారిఖండనంబున నే న
రేశుఖడ్గంబు ప్రకాశితంబు

కీర్తి వహియించె నతఁడు సద్వర్తనమున
నాదిరాజన్యులను బోలి యవనియందు
దంతులూరి యప్పధారుణీధవునిపుత్ర
రత్న మైనట్టిబాపధరావరుండు. 123

ఉ. కప్పు సుమామనోహరునికంఠము కప్పు ఫణీంద్రునేత్రము
ల్గప్పు హిమాంశులోఁ గలకలంకము గప్పును వాణివేణియుం
గప్పు సుధాబ్ధి నీఁదుహరికాయము కప్పును దంతులూరి శ్రీ
యప్పనృపాలుబాపవసుధాధిపచంద్రుని కీర్తిచంద్రికల్. 124

గీ. ఆర్యవినుతుఁ డైనయాబాపభూజాని
యంగనావతంస మప్పలాంబ
ధీరసుగుణవతి పతివ్రతాతిలకంబు
వెలయు సుజను లెల్ల వినుతి సేయ. 125

ఉ. ఐదువలక్షణంబుల ధరాత్మజ సంతతశాంతివర్తనన్
మేదిని యన్నదానగుణనిశ్చలతామతి నన్నపూర్ణ కం
జోదరురాణి భాగ్యవిభవోన్నతిచేతను సాధుగణ్య పు
ణ్యోదయ యప్పలాంబ చెలువొందు సఖీజనతావతంస మై. 126

ఉ. అనఘుఁడైన పాపమనుజాగ్రణి యప్పమదేవులందు స
త్పుత్రులఁ గాంచె నేవురను సూనృతవాక్యకళాప్రవీణులన్
దానసురద్రుమంబు గుణధన్యుని బావనృపాలు నప్పభూ
జానిని రామభద్రు నరసప్రభు సూరధరాతలేశ్వరున్. 127

గీ. కొండభూజానిరామరాట్కుంజరంబు
కొండపకుమారు చిట్టిధాత్రీతలేశు
పుత్రపౌత్రాదులై నట్టిభూపసుతుల
యన్వయం బిట్లు వర్ధిల్లె నవనిలోన. 128

క. అచ్చిన్నృపతితనుజుం
డాచంద్రార్కప్రకాశితార్జునకీర్తిన్
శ్రీచేత వెలయునప్పయ
భూచక్రేశ్వరుఁ డగణ్యపుణ్యోదయుఁడై. 129

సీ. ఉభయపక్షములందు నూర్జితకరయుక్తి
బుధుల కిచ్చి సమృద్ధిఁ బొందె నేని
పురము మాత్రమె కాక ధరణిఁ బ్రత్యక్షమై
జనమనోధనపూర్తి సలిపె నేని
[illegible] మించుక లేక బహురత్ననిచయంబు
విరివి యర్థుల కియ్యఁ గలిగె నేని
సంతతంబును మహేశ్వరహితంబు గా
[illegible]మర్మంబుఁ గనెనె నేని

[illegible]కలధరములు సాటి
యౌనె [illegible] చెప్ప నేయఁ
[illegible] శ్రీరామభద్రనరేంద్రకుమార
రత్న మగునప్పక్షమారమణుతోడ. 130

సీ. అట్టి యప్పయధాత్రీతలాధినాథు
పట్టపుదేవి [illegible]మాంబ తనరుచుండెఁ

గీర్తితం బగుసద్గుణ స్ఫూర్తిచేత
దేవపతికాంత యగుశచీదేవికరణి. 131

గీ. వితరణంబునెలవు వినయనిధానంబు
శాంతవర్తనంబుజన్మభూమి
సత్యమునకు తావు సద్గుణములప్రోవు
రామమాంబ కెనయె రామ లవని? 132

గీ. ధర్మవిశ్రుతు లైనయాదంపతులకు
సంభవించిరి సుతులు సౌజన్యమతులు
జలజనాభునినాల్గుహస్తములుబోలె
భాస్వదరిముఖ్యభయదప్రభావు లగుచు 133

ఉ. సింగఘనుండు బావనృపశేఖరరత్నము చిట్టిభూమిభృ
త్పుంగవమౌళి వేంకటవిభుం డనునంగఁ బ్రసిద్ధు లైనవా
రంగకళింగఘూర్జరశకాంధ్రముఖాఖిలదేశరాట్సభా
రంగనటీభవద్భువనరాజితకీర్తి వహించి రెంతయున్. 134

సీ. మత్తరోలంబ మేమనుజేంద్రుహృదయంబు
హరిపాదపద్మసంచరణమునకు
నవసుధాకల్ప మేనరనాథుమధురోక్తి
సకలవిద్వత్కవిశ్రవణములకు
హర్యక్షనినద మేయవనీశుబిరుద ము
ద్దండారిమత్తవేదండములకుఁ
గల్పభూజాత మేఘనుదాన మర్థార్థి
మానవాభీష్టసంధానమునకుఁ

బూర్ణతరచంద్రబింబవిస్ఫూర్తి యేధ
రారమణమూర్తి నారీచకోరములకు
నతఁడు నుతి సేయఁ దగు నచ్యుతావనీశు
సుతవతంసంబు సింగనక్షోణిజాని. 135

సీ. తన శౌర్యరవిదీప్తి దర్పితాహితగర్వ
        ధూర్వహధ్వాంతసందోహ ముడుపఁ
దన దానవార్ధరు ల్తతవనీపకమహా
        జనసస్యసంఘవర్ధనము సలుపఁ
దన గుణనర్తకుల్ వనధిసంవృతధరా
        ధవసభారంగనర్తన మొనర్పఁ
దన రూపనవవసంతము తరుణీలోక
        మతిలతాపల్లవోద్గతి ఘటింప

దన విశదకీర్తి కౌముదీతతుల దశది
శావధూస్తనవిన్యస్తచందనాంక
శంక యంకురితము సేయ జగతిఁ బ్రబలెఁ
గవికమలహేళి సింగభూకాంతమౌళి. 136

క. ఆయనయనుజవరుం డన
హాయమహాశౌర్యకలియుగార్జునుఁడు ధరా
నాయకసభాగ్రసుకవిగ
జేయగుణుఁడు బావధారుణీపతి యలరున్. 137

సీ. సుందరీమోహకృత్సౌందర్యరతిరాజు
        దివ్యవైభవభోగదివిజరాజు
నిరవద్యదానవినిర్జితశిబిరాజు
        భూరివిద్యాప్రౌఢి భోజరాజు
ఘనధైర్యలీలాప్రకంపితగిరిరాజు
        ధారుణీపాలనధర్మరాజు
విమతగర్వధ్వాంతసముదయగ్రహరాజు
        రాజితార్థసమృద్ధరాజరాజు

మోఘవనధారదక్షతాభుజగరాజు
బంధురగభీరతాగుణసింధురాజు

సత్కళాసారవిజితనక్షత్రరాజు
పరనృపకరీంద్రమృగరాజు బాపరాజు. 138

సీ. అరిమహీవరమనోంతరదరీసంసర
ద్గర్వదుర్వారాంధకార మడఁగెఁ
బ్రతిపక్షరాజన్యభామినీవక్షోజ
ఘటితముక్తాతారకములు జాఱెఁ
గ్రూరవర్తనవైరిధారుణీశ్వరచమూ
పటుతరప్రాలేయపటలి విరిసెఁ
గ్రుద్ధాహితవ్రాతయుద్ధకోపారుణ
దృక్కోకనదపంక్తి తెలివి మాసె

నే పురుషవర్యుబాహుప్రతాపరూప
కమలబంధూదయంబు ప్రకాశితముగ
నతఁడు శ్రీ దంతులూరి వంశాంబురాశి
చంద్రుఁడు తనర్చు బాపభూజనవిభుండు. 139

క. ఆనృపవరుననుజన్ముఁడు
దానపరాభూతకల్పతరుఁడు హరిపద
ధ్యానక్రీడాపావన
మానసుఁడైనట్టిచిట్టమహిపతి వెలయున్. 140

సీ. దుర్దినంబులు చేసె దుర్దమప్రతిపక్ష
వసుధేశ్వరులకుఁ బ్రవాసవేళఁ
దిమిరముల్ కల్పించె సమదశాత్రవమహీ
కాంతశుద్ధాంతగేహాంతరముల
సలిలప్రవాహముల్ సమకూర్చెఁ బ్రతిపక్ష
భామినీలోచనప్రాంతములను
బూరి గల్గఁగఁ జేసె భూరిదర్పవిసర్ప
దరినృపాలకముఖోత్కరములందు

నతని యాహవలీల యద్భుతము గాఁగఁ
బ్రావృడారంభతుల్యమై పరఁగవిల్లె
ననుచు శూరాగ్రగనరు లెల్ల నభినుతింప
రీవిఁ గాంచెను చిట్టధాత్రీవరుండు. 141

సీ. శ్రీరమానాథమందారాంకురమున కే
వసుధేశమతి యాలవాల మయ్యె
నతులిత కల్యాణయుతరాజ్యలక్ష్మి కే
యనఘుగేహము కలశాబ్ధి యయ్యె
సకలయాచకజలజాతజాతమున కే
ప్రభునిగానంబు ప్రభాత మయ్యెఁ
గపటారికదలికాకాండకాండముల కే
ధన్యుఖడ్గంబు వేదండ మయ్యె

నతఁడు నతవైరిభూవరప్రాణదాన
రసికకారుణ్యమయసుధారసలసత్క
టాక్షుఁ డనవద్యవిద్యావిచక్షణుండు
రాజమాత్రుండె చిట్టధరావరుండు. 142

క. ఆచిట్టనృపతియనుజుఁడు
వాచాగోచరగుణాభివర్ణ్యసితయశో
పైచిత్రీకృతనిఖిల
క్ష్మాచక్రుఁడు వేంకటక్షమాపతి యలరున్. 143

సీ. సురశైలరజతభూధరము లైన వ్యయంబు
గావింపఁడే హస్తగతము లైన
నావల బ్రహ్మాదు లడ్డగించిన నైన
శిక్షింపఁడే ప్రతిపక్షి యైన
సంగరావని నెట్టిశత్రువు నైనను
గావఁడే నిజపదాక్రాంతుఁ డైన

నాడినమాట వేదార్థతుల్యంబు గా
వింపఁడే యెటువంటివేళ నైన
నతనిమహిమంబు నుతి సేయ నలవి యగునె
బ్రహ్మ కైనను ఫణికులప్రభున కైన
ధారుణీధవమాత్రుండె దంతులూరి
యచ్యుతనృపాలుశ్రీవేంకటాద్రినృపతి. 144

సీ. అర్థిసంఘంబు కర్ణావతారం బన
నహితధాత్రీనాథు లర్జునుఁ డన
భామాజనంబులు పంచబాణుం డనఁ
బ్రజ్ఞాఘనులు బృహస్పతి యనంగ
ధరణీప్రజాకోటి భరతభూపతి యన
భాషావిచక్షుల్ శేషుఁ డనఁగ
ధీరులు మేరుధాత్రీధరేంద్రం బన
సత్యవంతులు హరిశ్చంద్రుఁ డనఁగ

జగతిలోపల వర్తిల్లెఁ జక్రవాళ
శైలచరదరిమదతమోజాలదళన
చతురతరకీర్తిచంద్రికావృతసమస్త
కువలయుం డైనవేంకటక్షోణిజాని. 145

సీ. ఒకరాజు నరి వచ్చు నకలంకుఁ డై నిత్య
బహుకళాపరిపూర్తిఁ బరఁగె నేని
యొకయినుం డెన గాంచు నుదయంబుఁ గనువేళఁ
గువలయప్రమదంబుఁ గూర్చె నేని
యొకయచలేశ్వరుం డుద్ది యౌ బహుకూట
కాఠిన్యములు వీడఁ గల్గె నేని
యొకసార్వభౌముఁ డీడు కరంబు సాఁచుచు
నాశాపరత్వంబు నందఁ డేని

సత్కళాసారరుచిధైర్యసత్త్వములకు
ధరణిధవు లన్యులేరీతిఁ దరము సేయ
నర్హు లీ దంతులూరి వంశాంబురాశి
చంద్రుఁ డగువేంకటాద్రిధాత్రీంద్రుతోడ. 146

క. వారలలో నగ్రజుఁ డగు
భూరిదయామతికి సింగభూమీపతికిన్
నారీరత్నం బగుచు ను
దారచరిత వేంకటాంబ ధాత్రిని వెలయున్. 147

గీ. విభునిపాదభక్తి విష్ణుసేవాసక్తి
యఖిలబంధుపోషణానురక్తి
దంతులూరి సింగధరణీశచంద్రుని
వనిత వేంకటాంబ తనరుచుండు. 148

ఉ. ఆవిమచక్రవర్తినతి యై తగుచంద్రమతీసమాస్యశా
తోదరిరీతి సత్యవచనోచితధర్మగుణంబులందు న
త్యాదర మొప్ప భర్తకు సహాయతఁ గూర్పఁగ నేర్పు మీఱి యీ
మేదిని వేంకటాంబ యతిమేదురకీర్తులఁ గాంచె నెంతయున్. 149

గీ. ధన్యుఁ డగుసింగధారుణీధరవరేణ్యు
వేంకటాంబ రణాగ్రనిశ్శంకమతుల
సుతుల నిర్వురను గుణవిశ్రుతులఁ గాంచె
నచ్యుతాధిపుఁజిన్ని కృష్ణాఖ్యనృపుని. 150

ఉ. అగ్రియపౌరుషోదయసమగ్రత గాంచినయట్టివారిలో
నగ్రజుఁ డైనయచ్యుతధరాధిపుఁ డొప్పెను సంగరావనీ
జాగ్రదరాతిహృత్ప్రవనచర్వణగర్వితపన్నగీకృత
వ్యాగ్రతరాహవగ్రహకరాగ్రసమర్పితమండలాగ్రుఁడై. 151

సీ. ఒకవేళఁ బ్రకటించు నకలంకహరిపాద
పద్మద్వయధ్యానభక్తిమహిమ

నొకవేళ వివరించు నుభయభాషాసుప్ర
కాశితకావ్యగాథాశయంబు
నొకవేళఁ గావించు నురుపురాణశ్రేణి
కాచారుతరకథాలోచనంబు
నొకవేళ నొనరించు నూర్జితవేదాంత
నిశ్చితపరతత్త్వనిర్ణయంబు

నెంత సత్కృతి యని కృతుల్ సంతతంబు
వినుతి సేయంగ ఘనకీర్తి వెలయఁ జేసె
నౌర! గండరగండవిఖ్యాతబిరుద
శాలి శ్రీ యచ్యుతక్షమాపాలమౌళి. 152

సీ. ముకురాయతే కురుకుకురు ఘూర్జరధరి
త్రీనాథకాంతాజనావనేషు
నవమౌక్తికాయతే ద్రవిడమత్స్యవిదర్భ
నారీనికాయవక్షోరుహేషు
కుందాయతే కాశకోసలటేంకణ
కామినీసముదాయకచభరేషు
హీరభూషాయతే శూరసేనకళింగ
శకవికచాంబుజాస్యాతనూషు

తవ యశోమహిమేతివాదముల సకల
సుకవులు నుతింపఁ బ్రబలు నస్తోకసమర
రంగసంగతదుర్మదారాతిజాత
శిక్షకుం డైనయచ్యుతక్షితివరుండు. 153

ఉ. శుచ్యవనీసురప్రణుతశోభితదానగుణంబునందు ని
ర్వాచ్యమదాంధకారరిపువారణకారణశౌర్యలీలయం
దచ్యుతుఁ డౌటచే నిజసమాఖ్య యథార్థము సేయ నొప్పె నీ
యచ్యుతరాజమౌళి సకలార్థిజనుల్ నుతి సేయుచుండఁగన్. 154

గీ. అమ్మహారాజకాంత పెద్దాంబ తనరు
బంధుజను లన్నపూర్ణ యీభామ యనఁగఁ
గవులు కల్పకవల్లి యీకాంత యనఁగ
భాగ్యయుతు లెల్ల లక్ష్మి యీపడఁతి యనఁగ. 155

సీ. పతి మహీభృద్ధర్మభారదక్షుఁడు గాన
దాను శివాభిఖ్యఁ బూని యుండెఁ
బ్రాణేశ్వరుఁడు కళాపరిపూర్ణుఁ డై యుండఁ
దాను జిత్రాకారధన్య యయ్యె
నాత్మనాథుఁడు కమలాప్తుఁ డై విలసిల్ల
నంచితచ్ఛాయ యై యలరెఁ దాను
జితేశ్వరుఁడు పురుషోత్తమత్వముఁ బూనఁ
దా వసుమతి యన తేవఁ గాంచె

తే.! నిజహృదయేశనిత్యానుసరణ
సకలధర్మంబులను గీర్తి సంగ్రహించె
రమణపాదారవిందమరందలోల
మృదులమానసరోలంబ పెదమాంబ. 156

గీ. అమ్మనుజపాలుఁ డా పెదమాంబయందు
సరసమతు లైనసుతుల నల్వురను గాంచె
నరివరుల గెల్చుచతురుపాయంబులందు
దక్షత వహించినట్టియుద్దామబలుల. 157

సీ. రామాజనమనోభిరామరూపవిలాస
రమణీయరతిరాజు రామరాజు
గంగాజనకపాదసంగతవిమలాంత
రంగసదాచారి రంగశౌరి
వాగ్గేయపవిత్రభాగ్యగురుమణిసార
విజ్ఞానిసిఁ డైనజగ్గవిభుఁడు

శంకావిదూరహృత్పంకజసంగత
విపులధైర్యసురాద్రి వెంకటాద్రి

యనఁగ విఖ్యాతిఁ గన్నవా రంబుజాక్ష
పూర్ణకారుణ్యదృష్టిచేఁ బుత్త్రిమిత్ర
జాతసామ్రాజ్యలక్ష్మీసమేతు లగుచు
శాశ్వతోన్నతిఁ గాంతు రీజగతియందు. 158

గీ. అచ్యుతనృపాలశేఖరుననుజుఁ డైన
చిన్నకృష్ణావనీభర్త సిరులు గాంచె
నార్యు లెన్నంగ రామునియనుజుఁ డైన
లక్ష్మణుఁడు వోలె సౌభ్రాత్రలక్షణమున. 159

సీ. తన మనోరోలంబమునకు శ్రీహృదయేశ
చరణాబ్జములు నివాసములు గాఁగఁ
దన కీర్తికాంత కాతతసప్తకులభూధ
రములు విహారహర్మ్యములు గాఁగఁ
దన కోపదావాగ్ని కనిశగర్వోద్రిక్త
పరభూపతులు శలభములు గాఁగఁ
దన కృపాదృష్టికి వినతధాత్రీనాథ
సముదయంబులు చాతకములు గాఁగఁ

నమరె నమరేంద్రతులితసమగ్రభాగ్య
వైభవాభోగ భోగలీలాభిరామ
భూమభూమహనీయలక్ష్మీమహాక
టాక్షధన్యుండు చిన్నకృష్ణాఖ్యనృపతి. 160

గీ. అతనిధర్మసతీరత్న మార్యనుతస
మగ్రగుణలక్ష్మి లక్ష్మీసమాఖ్య వెలయు
సత్కళాశాలి యగుపూర్ణచంద్రునకును
గాంతిఁ జెలువొందురోహిణీకాంతకరణి. 161

ఉ. ఆడదు కల్లమాటలు సమాశ్రితపోషణబుద్ధి యెన్నఁడుఁ
వీడదు బంధువర్గముల విప్రుల మాన్యులఁ గోపదృష్టిచేఁ
జూడదు సాధ్వి యౌర! యనుచుం జను లెల్లఁ బ్రశంస సేతు రా
క్రీడినమానుఁ డైనచినకృష్ణనృపాలునిలచ్చమాంబికన్. 162

క. చినకృష్ణక్ష్మాపతి య
వ్వనితామణియందుఁ గాంచె వైరిద్విపభం
జనకరచంచత్పంచా
ననసమవిక్రమవిశాలు నరసనృపాలున్. 163

గీ. అచ్యుతనృపాలుసింగధరాధినాథు
వంశ మీరీతిఁ జెలువొందు వసుధయందు
నతనియనుజన్ముఁ డమితబాహాబలప్ర
భావుఁ డైనట్టిబావధాత్రీవరుండు. 164

క. జనవినుతసద్గుణంబుల
ననసూయాదేవి యనఁగ నవనీస్థలిలోఁ
గనుపట్టు సింగమాంబా
వనితారత్నంబుఁ దగ వివాహం బయ్యెన్. 165

సీ. తనమానసము మనోభవపదాంభోజయు
గ్మమునకుఁ జంచరీకంబు గాఁగఁ
దనకరం బర్థార్థిజనమనోరథపూర్తి
కరకల్పతరులతాగ్రంబు గాఁగఁ
దనచరిత్ర మశేషధరణిసాధ్వీకదం
బములకు నుపమానపదము గాఁగఁ
దనకృపాదృష్టి బాంధవమిత్రజనసస్య
సమితికి నమృతవర్షంబు గాఁగఁ

వెలసె నతిశాంతిదాక్షిణ్యవినయసత్య
వచనగాంభీర్యధైర్యానివార్యవిష్ణు

చరణభజనానురాగప్రశస్తసుగుణ
భవ్యమతిపేటి సింగమాంబావధూటి 166

గీ. బాపభాత్రీతలేశుగారాబుతమ్ముఁ
డైనచిట్టభరావధూజాని సుజన
లక్షితానేకసౌభాగ్యలక్షణముల
ధన్య యగుగంగమాంబ నుద్వాహ మయ్యె. 167

సీ. భవునిపాదములు చిత్తమునందు నిల్పుటే
పరమతత్త్వం బైనపాటవంబు
రమణునియాన యేసమయంబునం దైన
జవదాటకుండుటే సద్వ్రతంబు
పతిభావ మీక్షించి పరిచర్య సేయుటే
సకలభూతీర్థసంచరణమహిమ
యాత్మవల్లభునికటాక్షంబు గల్గుటే
ప్రాప్త మైనట్టిసామ్రాజ్యపదవి

గా మనంబున నీయభిరామసుగుణ
వర్తనంబున విలసిల్లె వసుధలోన
దంతులూరికులాబ్ధిమందారమైన
ఘనుని చిట్టనృపాలునిగంగమాంబ. 168

గీ. ఆవిభుండు గంగమాంబాసమాఖ్య యగు
సుదతియందు నొక్కసూనుఁ గాంచె
సకలసుజనలోకసన్మాన్యసద్గుణ
శాలి యైనసింగజనవరేణ్యు. 169

గీ. అతని యనుజుండు వేంకటక్షితితలేశ
వరుఁడు పిన్నమరాజు పర్వతనృపాలు
తనయ వినయైకశీల నుదారచరితఁ
బరిణయం బయ్యెఁ గోనమాంబావధూటి. 170

ఉ. పరిహసితంబులం బరుషభాషలు పల్కదు స్వప్నవేళలన్
మఱవదు ప్రాణనాథుచరణంబులు శత్రువుమీఁద నైనన
ల్పరుణము కాని వే ఱొకప్రకారము పూనదు సాటియౌదురే
తరుణులు వేంకటప్రభునిధర్మసతీమణి కోనమాంబకున్ 171

సీ. ఇష్టదేవతకన్న నెక్కువభక్తిచే
భజియించుఁ బతిపాదపద్మయుగముఁ
దనయులతోన భేదము లేకయుండఁగఁ
బోషించు నాశ్రితభూమిసురులఁ
దన సహోదరులచందమున విలోకించి
తాత్పర్య ముంచు బాంధవుల యందుఁ
దహనీయముఖ్యవిత్తముకన్న మివుల నా
సక్తిఁ గీర్తిధనంబు సంగ్రహించు

ధర్మమార్జించు దీనుల దయఁ దలంచు
వినయము వహించు నతిశాంతవృత్తిఁ గాంచుఁ
బతిపదాంభోజయుగళసంగతమనోన
వినరోలంబ యైనయాకోనమాంబ. 172

సీ. భానుగోత్రసంభవముఁ జెందుటయె కా
దార్యాంచితసమాఖ్య యలవరించె
నార్యాంచితసమాఖ్య యిలవరించుటె కాదు
సర్వజ్ఞుఁ డౌభర్తచనవుఁ గాంచె
సర్వజ్ఞుఁ డౌభర్తచనవుఁ గాంచుటె కాదు
జనవర్ణితకుమారజనని యయ్యె
జనవర్ణితకుమారజనని యౌటయె కాదు
ద్విజరాజభరణసుస్థితి వహించె

నగజ కాఁబోలు నీకాంత యనుచు నిఖిల
జనులు సత్కవివరముల్ ప్రస్తుతింప

గీర్తి వహియించె నిజసతీవర్తనమున
గుణవిదిత వేంకటాధీశుకోనమాంబ. 173

ఉ. ఆనమితారి వేంకటధరాధిపరత్నము కోనమాంబ యన్
మానినియందు నల్వురఁ గుమారులఁ గాంచెను మేరుధీరులన్
శ్రీనిధి పెద్దకృష్ణవిభు సింగనృపాలుని జగ్గధారుణీ
జాని ననున్ రమారమణచారుకృపాశ్రయు బాపనాహ్వయున్. 174

చ. వినయవివేకశాంతిభుజవిక్రమధైర్యగుణాఢ్యులైనయా
తనయులలోన నగ్రజుఁ డుదగ్రతరాగ్రహసంగరాగ్రసం
జనితభయప్రకంపయుతసత్వరగత్వరశత్రుకాండఖం
డనసదయుండు కృష్ణనరనాథుఁడు మిఱు నుదారవైఖరిన్. 175

సీ. కలశాంబునిధిలోలకల్లోలపరిఖేల
దబ్జాక్షతనునైల్య మపనయించి
హంసయానోత్తంసనంసరచ్చారదా
భామినీకచరుచిప్రచయ మడఁచి
నీలకంధరగళాభీలహాలాహల
జ్వాలావినీలిమలీల మాన్చి
పవనభోజనసార్వభౌమధామస్ఫుటాం
బకకదంబరుచి నపహ్నవించి

దివ్యగతి మించి వార్ధు లతిక్రమించి
గిరుల లంఘించి దిక్కులదరుల దాఁటి
సాటి లేక నిరాఘాటసరణి మీఱె
వేంకటాధీశుపెదకృష్ణవిభునికీర్తి. 176

సీ. సంతతాశ్రితలోకసంరక్షణక్రియా
సదయుఁ డౌటన కదా సదయుఁ డితఁడు
నిరతధర్మాధర్మనిర్ణయోభయపక్ష
సముఁ డౌటనే కదా సముఁ డితండు

సమ్యక్పరిజ్ఞాతసకలవిద్యాచమ
త్కృతి యాఁటనే కదా కృతి యితండు
[illegible]తకౌశికనేత్రవిత్రాసకరరవి
ప్రభుఁ డౌటనే కదా ప్రభుఁ డితండు

[illegible]త్రుండె యనుచు ధరాజనములు
ప్రస్తుతింపఁగ సత్కీర్తిఁ బరిఢవిల్లె
[illegible]తుండు వేంకటాధిపసుతుండు
[illegible] పెదకృష్ణనృపతిమౌళి. 177

ఉ. [illegible]గఁ బొల్చి యేకబలయోగముచేతను జిన్నకృష్ణుఁడ
[illegible] మాన్పి సౌఖ్యయుతవర్తనమున్ బెదకృష్ణధారుణీ
[illegible] నేఁ డనేకబలసంయుతుఁ డై గణనాతిగాఘవ
[illegible] బొనర్చె నవురా! ధరయం దిది యుక్తమే కదా!. 178

మ. [illegible]లోకధురంధరోన్నతయుతం బౌకృష్ణభూనాథుఁ డా
[illegible] భోగీంద్రసమాన మై వెలయఁ దద్యోగంబుచే మీఱు ఖ
[illegible] దుష్టశాత్రవచమూకంఠానిలగ్రాస మై
[illegible] వదీయభవ్యచరితాఖ్యాస్తైకవాంఛం బలెన్. 179

తే. [illegible]పెద్దకృష్ణవిభుఁ డు
[illegible]
[illegible]జనమేతఁ
[illegible]వధూటి

సీ. [illegible]వాక్యబంధ
[illegible] యన
[illegible]
[illegible]ధరాకాంత యనఁగ
[illegible]సౌభాగ్య
[illegible] యనఁగ

నవసుధామాధుర్యనవ్యవాక్చాతుర్య
ధీవిలాసముల వాగ్దేవి యనఁగ

నవని నవనీయసుగుణవైభవముచేత
నమరె నమరేంద్రభామినీసమసమగ్ర
భోగవిభ్రమదిక్తటాభోగసృమర
సురుచిరయశఃకదంబ శ్రీనరసమాంబ. 181

క. శ్రీనిధి యగుపెదకృష్ణ
క్ష్మానాథుఁడు నరసమాఖ్యమానినియందున్
సూనుల నల్వురఁ గాంచెను
దానపరాక్రమగుణావధానాన్వితులన్. 182

సీ. భూరివిక్రమభుజాసారదారితమహా
రాతిరాజన్యుఁ డౌరంగరాజు
ధారుణీజనవర్ణితారూఢతరనీతి
విద్యావిదుం డైనవేంకటాద్రి
వితరణక్షాత్రసంభృతశుభ్రకీర్తివ
రాయణుం డైననారాయణుండు
కవియాచకవ్రాత వివిధవాంఛితదాన
ధీవిశారదుఁ డైనతిమ్మవిభుఁడు

ననఁగ విలసిల్లి రారాజతనయమణులు
కల్పవృక్షాంకురంబులగౌరవంబు
బాలరవిబింబములప్రభాపాటవంబు
హరికిశోరంబులగుణంబు ననుసరించి 183

క. ఆకృష్ణనృపతియనుజుఁడు
పాకారిప్రతిమభోగభాగ్యసమగ్ర
శ్రీకలితుఁ డైనసింగ
క్ష్మాకాంతుం డలరు సుకవిజనవర్ణితుఁ డై. 184

సీ. మధురవాఃపూరసమగ్రంబు లై మీఱు
బహుతటాకములు కూపములు నిలిపెఁ
జలిపందిరులు నన్నసత్రముల్ సాఁగించి
తృప్తి గావించె వైదేశికులకు
గురుతరప్రాకారగోపురయుతము లై
యలరఁ గట్టించె దేవాలయములు
పేదవిప్రులకును బెండ్లిండ్లు సేయించె
వనములు వైచె భూజనులు పొగడ

నతఁడు చేసినధర్మంబు లతులితములు
శాశ్వతము లయి వర్తిల్లు జగతియందు
వేంకటాద్రీశతనయుండు విదితనయుఁడు
రాజమాత్యుండె శ్రీసింగరాజమౌళి. 185.

సీ. ఆజ్యప్రవాహోయ మద్భుతం వితనుతే
సూపస్య సౌవర్ణరూప మస్తి
శాకా న్యమీచీనపాకా స్సమానతే
భక్ష్యాణి శర్కరావరిచితాని
పాయసమాధురీ పరమేశ్వరో వేద
జయతి రసావళీసౌష్ఠవేన
శాల్యన్నధవళిమా శక్యతే న గదితుం
దధి సుధామాధురీ మధికరోతి

యనుచు సకలదిగంతరాయాతవిప్రు
లాడుచు భుజింత్రు శ్రీహరి కర్పితముగ
వేంకటాద్రీశసింగపృథ్వీవరుండు
రమణ నర్పించునన్నసత్రమునందు. 186

సీ. పరభామినీసహోదరమహాబిరుదంబు
వహియించె నేమహీవల్లభుండు

నిగమోదితాచారనియమంబు దప్పక
నడపు నేనరలోకనాయకుండు
వర్ణితైకాదశీవ్రతసమాసక్తిచేఁ
జెలువొందు నేరాజశేఖరుండు
హరిపాదపద్మద్వయధ్యానపాండిత్య
ఘనుఁ డయ్యె నేధరాకాంతమౌళి

జగతి నుతి సేయ నతఁడు రాజర్షి గాక
రాజమాత్రుండె వేంకటరాజసుతుఁడు
సకలదేశనృపాలకాస్థానవిదిత
సుజనసన్మాని సింగనక్షోణిజాని. 187

క. ఆసింగధారుణీపతి
వాసవసమభోగశాలి వర్ణితకీర్తి
శ్రీసుగుణరత్నభూషా
భాసుర యగుపేరమాంబఁ బరిణయ మయ్యెన్. 188

సీ. పరిహాసములనైనఁ బరుషంబు లాడదు
కలనైనఁ దలఁపదు కల్లమాట
శత్రువునందైన సలుప దీర్ష్యాబుద్ధి
యలుగ దేయపకారియందు నైన
మాన దొక్కనిమేషమైన హరిధ్యాన
మన్యనింద యొనర్ప దాత్మ నైన
భర్తృశాసన మెంతపని నైన మీఱదు
విడువ దాశ్రితులపై వెలయు కరుణ

యెంత సాధ్వీవతంస మూహించి చూడ
సకలయాచకబాంధవక్ష్మాసురకవి
బృందవర్ణితగుణరత్నపేటి సింగ
భూవరలలామ పేరమాంబావధూటి. 189

సీ. సింగభూజాని యాశ్రితకల్పవృక్షంబు
ధీరుఁ డాపేరమదేవులందు
సుతులఁ గాంచెను సమున్నతభూభరణకార్య
కుశలతాఫణిరాజు గోపరాజు
సతతసౌభాగ్యశాశ్వతవైభవాభినం
దితదేవవిభుఁ డైనదేవవిభుఁ
డతులితౌదార్యసాహసవిలాసైకని
శ్శంకితమతి యైనవేంకటపతి

వీర లన్యోన్యసౌభ్రాత్రవిపులసద్గు
ణోదయంబుల వర్ధిల్లుచుందు రవని
నాయురైశ్వర్యపుత్రపౌత్రాభివృద్ధి
గలిగి యాకల్పకీర్తిప్రకారు లగుచు. 190

గీ. ధన్యుఁ డైనట్టియాసింగధరణిభర్త
యనుజుఁడు తనర్చు జగ్గభూపాగ్రగణ్యుఁ
డన్యరాజన్యబలహారి జన్యవిజయ
జన్యసితకీర్తి నిత్యసౌజన్యమూర్తి. 191

సీ. కుంభీనసేంద్రదిక్కుంభివిక్రమకరా
రంభసంభద్భుజాస్తంభుఁ డగుచు
జృంభితాహితరాజరంభాపరీరంభ
సంభోగకరశౌర్యశాలి యగుచు
మస్తకాగ్రన్యస్తహస్తాదిరక్షావి
చక్షణకరుణాకటాక్షుఁ డగుచు
నర్థిదారిద్ర్యఘోరాంధకారనివార
ణారూఢతారకావైరి యగుచు

జగతి నుతిఁ గాంచెఁ గర్ణఖేచరసమాన
దానతోషితసుకవిలోకానవద్య

గద్యపద్యాదిరచనాప్రకాశితగుణ
రక్నరత్నాకరుఁడు జగ్గరాజవిభుఁడు. 192

క. ఆవిపులకీర్తి జగ్గ
క్ష్మావలయేశ్వరుండు సుజనసాధ్వీగణ్యా
ప్రావీణ్య యైన మాదవ
దేవుల నుద్వాహ మయ్యెఁ దేజము మీఱన్. 193

ఉ. ఈదయ యావిచక్షణత యావినయోన్నతి యావివేక మీ
యైదువలక్షణంబులమహత్త్వము నీనిరతాన్నదానదీ
క్షాదర మేతలోదరుల కబ్బె నటంచు బుధేంద్రు లెన్నఁగా
మాదవసాధ్వి యొప్పును రమారమణీసమసద్గుణంబులన్. 194

గీ. ధార్మికాగ్రేసరుఁడు జగ్గధరణివిభుఁడు
ధీవినుత యైనమాదవదేవులందు
సుతుని శౌర్యవిలాసవిశ్రుతునిఁ గాంచె
నవ్యగుణగేయు శ్రీకృష్ణనామధేయు. 195

క. ఏతాదృశసద్గుణవి
ఖ్యాతకుమారకులతోడ నాచంద్రార్క
ద్యోతితసముదీర్ణయశ
శ్చాతురిఁ జెలఁగిరి మదగ్రజాతమహీశుల్. 196

గీ. వారియనుజుండ నై యనివార్య మైన
హరికృపావీక్షణంబును గురుకటాక్ష
వీక్షణంబును గల్గి సత్వినుతకీర్తిఁ
బ్రబలుదును నేను బాపభూపాలకుఁడను. 197

ఉ. అన్నలినాయతాక్షునికటాక్షముచేతను వర్ధమానశౌ
ర్యోన్నతు లై మదీయతనయుల్ చెలు వొందుదు రెల్లధారుణీ
సన్నుతసద్గుణోదయవిచక్షణతానిధి పద్మనాభుడుం
గొన్నెలసోయగంబుఁ గయికొన్న సుధీరుఁడు దేవనాఖ్యుఁడున్. 198

క. చారుతరభక్తితోషిత
నారాయణుఁ డైనయాదినారాయణుఁడున్
భూరిగుణరత్నవారిధి
పూరుషమణి యైనకోనభూపాలకుఁడున్. 199

క. శ్రీమహిళాహృదయేశుఁడు
తామరసవిలోచనుండు దైవతలోక
గ్రామణి శ్రీగోపాల
స్వామియు నాయందు మీవుల సదయుం డగుచున్. 200

చ. తనకొకనవ్యమౌక్తికసుధాధవళీకృత మైనమందిరం
బును వనముం దటాకమును బుణ్యయశోవిభవాభివృద్ధికై
యనుపమలీల నిల్పు మని యానతి యిచ్చిన నట్లు చేసితిన్
జనులు తదీయవైభవము సన్నుతి సేయఁగ నివ్విధంబునన్. 201

సీ. భాసురముక్తాసుధాసుధావళ్యంబు
బహుళపక్షపురేలఁ బరిహసింప
శిఖరోపరిస్థితాంచితహేమకుంభముల్
సురవధూకుచభరస్ఫురణ గేరఁ
జిత్రరూపాళివిచిత్రీకరస్ఫూర్తి
యింద్రచాపంబుల హేల చూప
విలసితప్రాకారవిపులప్రకారంబు
వలయాచలంబుతోఁ జెలిమి సేయఁ

గరము కల్యాణలక్ష్మి కాకరము నంద
శాశ్వతం బయి యుండు నీజగతియందు
వర్ణితవిలాసకల్పనోదీర్ణతార
మందిరం బైనగోపాలమందిరంబు. 202

సీ. లలితచూతాగ్రపల్లవఖాదనామోద
కలితకోకిలరాజకలకలంబు

వికచపుష్పాదమోమకరందరసపాన
మత్తాలిఝుంక్రియామంజులంబు
సంతతఫలరసాస్వాదసాదరకీర
కులమృదులాలాప గుంభితంబు
వరలతామందిరాంతరచరత్కిన్నరీ
వీణాగుణక్వాణవిలసితంబు

చారుమాధవలక్ష్మీవిహారభూమి
యనఁగఁ గనుపట్టునిమ్మహోద్యానవనము
జగతి గోపాలదేవతాచక్రవర్తి
చిత్త మెప్పుడు రంజిల్లఁ జేయుచుండు. 203

సీ. అనుదినంబును రాజహంసాభిరామ మై
యసురారినేత్రద్వయంబురీతి
సంతతంబు రథాంగసాంగత్యశాలి యై
పన్నగేశ్వరశాయిపాణికరణిఁ
ప్రకటవిలాసవత్పద్మాధివాస మై
దర్పకగురుభుజాంతరముపోల్కి
నాతతఘనవనపూర్ణామేయమూర్తి యై
హరిత్రివిక్రమ మహోద్యమముపగిది

భాసిలుచు నున్న దౌర! గోపాలదేవు
నలఘుకృపచేత నిర్మితం బయ్యె ననుచు
సుజను లెన్నంగ ఘనయశఃస్ఫూర్తి నమ్మ
హాతటాకంబు శాశ్వతం బగుచు నుండు. 204

వ. ఏవంవిధదిగంతవిశ్రాంతకీర్తిసుగంధవిలసితమకరంధాభి రామరాజకుమారక ప్రసవసమగ్ర శ్రీ దంతులూరివంశపారిజాతమహీజాతంబునకుఁ ప్రకాండం బన వెలయుకొండమహీజానికుమారత్రయంబునందు నగ్రజుం డైనరామ రాజచూడామణివంశం బివ్విధంబునం దామరతంప రై వర్ధిల్లుఁ దదను జుండు. 205

శా. నిస్సీమాహవరంగసంగతమదోన్నిద్రారిరాజన్యతే
జస్సంక్షేపకరప్రతాపరవిభాషాపన్నగేంద్రుండు శ్రే
యస్సంవర్ధితధర్మనిర్మలగుణాత్యౌదార్యచర్యుండు శ్రీ
బుస్సత్క్ష్మాపతిశేఖరుం డలరు నంభోరాశిగంభీరుఁ డై. 206

గీ. అతఁడు సింగపనామచంద్రాస్యయందు
సుతుల నిర్వురఁ గాంచె నిస్తుల్యమతుల
రామరాజేంద్రు సుగుణాభిరామకీర్తి
రాజమానుని నరసింహరాజఘనుని 207

వ. వారిలోన. 208

క. నిస్సంశయహరిభక్తిమ
నస్సముదితగర్వవైరినరనాయకహృ
ద్భాస్సముదంచితశక్తిన్
బుస్సప్రఘనసరసన్నృపతిపుంగవుఁ డలరున్. 209

సీ. తిరుగఁ డెన్నఁడును సంగరరంగములయందుఁ
దిరముగా మాటాడి తిరుగనట్లు
చూడఁ డెన్నఁడు నన్యసుదతీమణుల ధరా
సురమాన్యభూములఁ జూడనట్లు
యలుగఁ డెన్నఁడు శరణాగతారాతిపై
నాశ్రితావళియందు నలుగనట్లు
మఱవఁ డెన్నఁడు పరాచరితోపకారంబు
మదిలోన హరిభక్తి మఱవనట్లు

యెంత ధన్యుండు ధాత్రిలో నెంచి చూడ
ననుచు బుధు లెల్ల వినుతింప నవనిఁ బ్రబలు
దంతులూరి బుస్సధారుణీధవునిసుతుఁడు
రణవిజితవైరి నరసింహరాజశౌరి, 210

గీ. రమ్యగుణి యైన నరసింహరాజమణికి
నిర్వురు వధూవతంసంబు లెల్లమాంబ
నరసమాంబయు ననఁ గీర్తిగరిమ గనిరి
శ్రీహరికి భూమినళియు లక్ష్మియు ననంగ. 211

గీ. అగ్రపత్ని యగుచు నలరెడునెల్లవ
దేవులందు నరసభూవరుండు
విబుధలోకవినుత వితరణవిద్యాతి
నిపుణుఁ డైనపేరనృపునిఁ గాంచె. 212

గీ. ఆవిభవశాలి లక్కవదేవులందు
నరసరాజును బుస్సభూవరునిఁ బెద్ద
పాఖ్య యగుకాంతయందు గుణాఢ్యుఁ జిన్న
నరసభూజానిఁ గాంచె నౌన్నత్య మమర. 213

వ. అం దగ్రజుండు. 214

క. నరసింహశౌరి సుగుణా
భరణాన్విత లక్ష్మి యనెడుభార్యామణియం
దురుతర వితరణ విద్యా
కరు నేచనృపాలుఁ గాంచె గాంభీర్యనిధిన్. 215

శా. ఆపేరక్షితినాయకోత్తముఁడు నీలాద్రిన్ జగన్నాథును
శ్రీపాదంబులు గొల్చి తత్కరుణచే సేవించె గంగానదిన్
శ్రీ పెంపొందఁ బితృప్రియంబుగ గయాశీర్షక్రియల్ సేసె నా
యీపుణ్యాత్ముఁడు వంశపావనుఁ డనన్ హేలాభిరామాకృతిన్. 216

క. ఆరాజన్యునియనుజుఁడు
ధీరుం డగుబుస్సశౌరి ధీవిలసిత యా
సూరాఖ్యయందుఁ గాంచెను
పేరక్ష్మానాథచంద్రుఁ బృథుగుణసాంద్రున్. 217

గీ. ఉన్నభూజానినరసభూభుగ్వరుండు
ప్రాభవమునుండు రెండవభార్య యైన
నరసమవభూమియందు నందనులఁ గాంచెఁ
దిమ్మనరనాథు సింగధాత్రీతలేంద్రు. 218

వ. అం దగ్రజుండు. 219

ఉ. నెమ్మదిలో ననారతము నీరజనాభుపదాంబుజంబులే
నమ్మినవాఁడు వైరివరనాయకమానసగర్వలీలవోఁ
గ్రుమ్మినవాఁడు విక్రమవిశేషముచేతను దంతులూర శ్రీ
తిమ్మనృపాలమౌళి వినుతింపఁగఁ గేవలరాజమాత్రుఁడే?. 220

క. దానము హరిపాదయుగ
ధ్యానము మత్తారినిచయదానము నరస
క్ష్మానాథుతిమ్మధాత్రీ
జానికి వివరించి చూడ సహజగుణంబుల్. 221

క. ఆతిమ్మనృపతి నిశ్చం
పాత్రపత్యాగగుణవిభవ సర్వవదే
పీతమునందుఁ గాంచెను
సీతనుజుం డైననరసనృపుఁ బెద్దవిభున్. 222

క. అయినృపునిలో నగ్రజుఁ
డాయతభుజశాలి విక్రమార్కోపమబా
హాయుగశౌర్యగుణైకన
హాయుం డగునరసమానవాధిపుఁ డలరున్. 223

గీ. అనరసశౌరి శాంతగుణాభిరామ
భామహిత యైనచ్చమనామసాధ్విఁ
బెండియుం బయి సత్కవుల్ ప్రణుతి సేయ
ధర్మగుణమున వర్ధిల్లు ధాత్రియందు. 224

ఉ. ఆయనసోదరుండు హృదయాంతరసంస్థితసారసోదరుం
డాయతవైభవుండు విజితామరభూరుహకర్ణఖేచర
శ్రీయుతదానసద్గుణవిశేషజకీర్తివధూవిహారసౌ
ధాయితసత్ప్రభూధరుఁడు ధన్యుఁడు పెద్దనృపాలుఁ డెన్నఁగన్. 225

గీ. అతఁడు గంగపసతియందు సుతులఁ గాంచెఁ
దిమ్మనృపుఁ గృష్ణవిభుఁ జేరధీవరేణ్యు
నరసభూజనపతి జగన్నాథశౌరి
నార్యనుతు వేంకటాద్రి నారాయణాఖ్యు. 226

గీ. తిమ్మధాత్రీతలేంద్రువంశమ్ము మిగుల
జగతి వర్ధిల్లుచుండు నీచందమునను
దదనుజుం డైన సింగభూధవవరుండు
వెలయు సత్కీర్తికన్యకాకలితుఁ డగుచు. 227

ఉ. అంగజుఁ గన్నతండ్రి నిఖిలాశ్రితరక్షణకృద్దయామతిన్
జంగమమేరుభూధర మచంచలధైర్యగుణంబుచేత సా
రంగధరుండు కాంతి నభిరామధరామరవర్ణనీయుఁ డౌ
సింగనృపాలు సద్గుణవిశేషము లెన్నఁ దగుం ధరాస్థలిన్. 228

ఉ. ఆయన సర్వమారమణియందు జనస్తవనీయదానరా
ధేయసమానునిన్ నరసధీమణిఁ జిన్ననృసింహుఁ గృష్ణభూ
నాయకుఁ గాంచె నూనుల ననారతదుర్వహసర్వభారసం
స్థాయివిపక్షరూక్షకదనాంగణశక్రసుతోపమానులన్. 229

వ. అం దగ్రజుండు 230

సీ. భావించు నెప్పుడు పద్మాధిపతిపాద
పద్మంబు లేమనఃపద్మసీమఁ
దలఁచు నెప్పుడు దైవతస్వరూపంబు గా
నాత్మీయగురుని సత్యాదరమునఁ
గావించు ననిశంబు కవిబాంధవాశ్రిత

సంరక్షణము కృపాశాలి యగుచు
హరియించు నిరతంబు నరనరేశవాత్ర
మేదురహృదయగర్వోదయంబు

నెంత గుణవంతుఁ డనుచు వర్ణింతు రెపుడు
సరసు లెల్లను నృపసభాస్థలములందు
దంతులూరి సింగధారుణీధవునిసుతుని
నరసభూపాలమౌళి నున్నతగుణాళి. 231

గీ. ఆనరసశౌరి లక్ష్మీసమాఖ్య యైన
ధర్మసతియందుఁ బుత్రరత్నములఁ గాంచె
బాలచంద్రోపమానవిభ్రాజితరుచిఁ
జెల్వు మీఱెడు పెద్దనక్షితివరేణ్యు. 232

వ ఇవ్విధంబునఁ గొండనృపాలుని రెండవకుమారుం డయినబుస్సనరనాథు
నన్వయం బభివృద్ధి నొందె. 233

క. నాగనృపాలకుఁ డలరును
నాగాహితశౌర్యఘనుఁడు నయశాలి సువ
ర్ణాగసమధైర్యనిరతుఁడు
నాగాధిపశయనభక్తినైపుణితోడన్.

క. ఆనరలోకశిఖామణి
దానక్షాత్రానుగుణధన్యుని లింగ
క్ష్మానాథుఁ గాంచెఁ గలశాం
భోనిధి యలపారిజాతభూజమువోలెన్. 235

క. లింగనృపాలునిసుతులు చె
లంగిరి సత్కీర్తిరతులు లాలితసుమబా
ణాంగుఁడు సూరనృపాలుఁడు
సంగరవిజయుండు నాగజననాథుండున్. 236

వ. ఇవ్విధంబున నుత్తరోత్తరాభివృద్ధి నలరు దంతులూరివంశరత్నాకరంబు లనం దగురాజకుమారు లందఱు బహూకరింప నలరుసద్గుణంబులకు నాశ్రయం బైనవేంకటరాజశిఖామణి కుమారతిలకంబులలోన నవరజుం డయిననేను గుర్వనుజ్ఞాప్రకారంబున. 237

షష్ఠ్యంతములు

క. రాధావధూటికామధు
రాధరరసపానసముదితానందునకున్
గ్రోధయుతయవనపతిసం
బోధితనిద్రానుషక్తముచికుందునకున్. 238

క. లాలితఫణాగ్రనర్తన
హేలాచలదనుసమీరహృతగర్వశ్రీ
కాళియబాలానుతగుణ
బాలునకుఁ బదాగ్రవినతజనపాలునకున్. 239

క. వేణురవాకర్ణనవి
ద్రాణప్రీడాభిమానదర్పితసుమనో
బాణనవఘోషయోషా
శ్రేణీవరరంభరసవిశేషజ్ఞునకున్. 240

క. గోపాలున కేకాంగుళి
కోపరిధృతశైలపరిహృతోపలమయధా
రాపాతశమితహృన్మద
కోపపదాంభోజవినతగోపాలునకున్. 241

క. శకటాసురతనుదళన
ప్రకటీభవదతులమహిమపటుబాల్యునకున్
సకలుషకంసవిదారణ
శకలీకృతసాధుహృదయచాంచల్యునకున్. 242

వ. సమర్పితంబుగ నా యొనర్పం బూనినమూర్తి త్రయోపాఖ్యానం బనుమహా
ప్రబంధమునకుం గథాప్రారంభం బెట్టి దనిన. 243

కథాప్రారంభము

క. శ్రీవెలయుచు మునిజనముల
కావాసం బైననైమిశారణ్యమునం
భావితపరతత్త్వతపః
పావను లగుశౌనకాదివరమమునీంద్రుల్. 244

గీ. దీర్ఘసత్రమునకు దీక్షఁ గావించి వి
ఖ్యాతుఁ డైనయట్టిసూతువలనఁ
బుణ్యకరము లైనపూర్వేతిహాసముల్
విమలచిత్తు లగుచు వినుచు నుండి. 245

సూతునకును శౌనకాది మహామునులకును నడుమ జరగిన సంభాషణము

క. ఒకనాఁ డి ట్లని రందఱు
నకలంకచరిత్రుఁ డైనయమ్మునితోడన్
వికసితవదనాంబుజరుచి
యకలుషకరుణామృతోద్యమాకృతి మీఱన్. 246

క. మునివర! నీవదనాబ్జం
బున జనితం బైనపూర్వపుణ్యకథానా
మనవమరందముఁ గ్రోలియుఁ
దనియవు మత్కర్ణషట్పదంబు లనయమున్. 247

ఉ. వింటిమి పూర్వరాజులపవిత్రచరిత్రము దేవదేవతా
కంటకసంగరంబులప్రకార మెఱింగితి మార్యధర్మముల్
గంటిమి యేయుంటి మందఱ మకల్మషపుణ్యఫలంబు గాఁగఁ గై
కొంటిమి నీకృపామహిమఁ గొన్నిదినంబులు సౌఖ్యసంగతిన్. 248

క. ఇం కొకసంశయ మడిగెద
మంతుఁ దత్కృపావశమున నది మా కురుని
శ్శంకముగ నాన తీఁదగుఁ
బంకేజప్రభవతుల్యభాషానిపుణా! 249

సీ. సభ్యకర్ణపుటీరసాయనకల్పంబు
లత్యంత సత్యసమాశ్రయంబు
లంగీకృతస్వరూపాంతరనిగమంబు
లనఘశాస్త్రాశ్రయవ్యంజకములు
నిఖిలధర్మాధర్మనిర్ణయహేతువుల్
పాతకాంభోరాశిబాడబములు
చిత్తసంశయలవచ్ఛేదప్రవీణముల్
ప్రత్యగ్రసుకృతోపపాదకములు

వర్ణ్యమై భవభవదీయవదనకమల
గదితపూర్వకథాసుధాకల్పభణితు
లనఘ! మీవంటి పుణ్యవర్తనులతో స
మాగమముకన్న మిపుల భాగ్యంబు కలదె? 250

గీ. సజ్జనసమాగంబుతో సాటి సేయఁ
దగవు జగములలోపల దానధర్మ
సత్యవచనతపోయాగశతము లైన
నవియ నిశ్శ్రేయసనిదాన మగుటఁ జేసి. 251

గీ. అనుడు ననఘులార! యఖిలలోకముల మీ
రెఱుఁగ రానియర్థ మెందుఁ గలదె?
మీయనుగ్రహంబు నాయందుఁ గల్గుట
దెలుపుకొఱకు నడుగ వలసెఁ గాక. 252

క. పెంచినశుక మేక్రియ భా
షించిన నది వానిచెవుల కింపగుక్రియ నా

హించిన మత్కథనము లో
క్కించుక ప్రమదం బొనర్చు హృదయంబులకున్. 253

క. ఏ రేడి యడుగ నది నా
నేరుపుకొలఁదిన్ వచింతు నిరవద్యకృపా
వారాశి యనఁగఁ జాలిన
పారాశర్యుని మహాప్రభావముచేతన్. 254

గీ. అనినసూతుఁ జూచి యఖిలమునీంద్రులు
ముదితహర్షవార్ధి నోలలాడి
హృదయములు చెలంగ ని ట్లని పలికి ర
పూర్వవినయభక్తిపూర్వకముగ. 255

సీ. జగముల సృజియింప సంరక్షణము సేయ
విలయ మొందింప నేవిభుఁ డొనర్చె
నీనికిఁ గర్తలు వేఱ్వేర నున్నారొ?
యన్నికార్యములకు నాథుఁ డొకఁడొ?
యనలభూసలిల సూర్యాచంద్రమఃపవ
నాదు లేదేవునియాజ్ఞచేతఁ
దమతమమర్యాదఁ దప్పక వర్తింతు
రేమహాత్మునిమాయ లెఱుఁగ లేరు

బ్రహ్మశక్రాది దివిజు, లేపరమపురుషు
మహిమ వర్ణింపఁ జాల రామ్నాయగణము
నతనిచరితంబుఁ దత్ప్రధానాంశములును
మాకుఁ దెలియంగఁ బల్కు మోమౌనితిలక! 246

శా. మేధావంతులు మౌను లిట్లడుగ నమ్మౌళిన్మనఃపద్ముఁ డై
యాధీరాగ్రణి పల్కె నోయనఘులారా! యేతదర్థంబు దు
ర్బోధం బెవ్వనికిం భవద్విపులకారుణ్యైకపాత్రంబనై
సాధుప్రజ్ఞత నే వచింతు వినుఁడీ సమ్యక్ప్రకారంబునన్. 257

జగదుత్పత్తిప్రకారము

సీ. సకలప్రపంచభూజాతాంకురమునకుఁ
గారణం బైనట్టికంద మనఁగ
నిపుణధీగిరిరాజనిర్మథితామ్నాయ
వారాశిభవసుధాసార మనఁగ
నవిరళావిద్యాఖ్యయవనికాపటతిరో
ధానచరద్వేషధారి యనఁగ
శక్రాదిసర్వనిర్జరమృగవంచనా
చతురవర్తనవనేచరుఁ డనంగఁ

గమలభవకమలామనఃకాంతనీల
కంఠనామత్రిమూర్తిశాఖాప్రకాండ
మనఁగ నొకదివ్యపూరుషుఁ డలరు నతఁ డ
మందతేజోమయుఁడు చిదానందమూర్తి. 258

సీ. ఉదబిందుసందోహ ముదధియందు జనించి
యందు నిమగ్న మైనట్టిభంగి
నతితీవ్రతరకీల లగ్నియం దుదయించి
యంద యదృశ్యంబు లైనకరణి
వసుధయందుఁ బరాగవిసర ముత్పన్న మై
యంద యేకీభావ మందుభాతి
రవిబింబమునఁ బ్రభానివహంబు గనుపట్టి
యంద విలీనంబు నందినట్లు

యేమహాత్మునివలన ననేకరూప
నామధేయంబులను దేవతామనుష్య
తిర్యగాదులు ప్రభవించి తిరుగ నతని
యంద యైక్యంబు నందు బ్రహ్మం బతండు. 259

సీ. తనమూర్తి లోకముల్ గన లేక వెరఁ గంద
నఖిలలోకద్రష్ట యైనవాఁడు
తా నెన్నఁడును జన్మదశ వహించుట లేక
విశ్వైకజనకుఁ డై వెలయువాఁడు
తనకన్న నన్యు లుత్తము లెక్కఁడను లేక
సర్వోత్తమఖ్యాతి జరగువాఁడు
తను నియమింపఁ గర్తలు మ ఱెవ్వరు లేక
సకలంబు నియమింపఁ జాలువాఁడు

తాతలకు నెల్లఁ దాత యై తనరువాఁడు
వేలుపుల కెల్ల వేలు పై వెలయువాఁడు
నంతకునకును నంతకుఁ డైనవాఁడు
దివ్యపూరుషుఁ డొక్కఁడు తేజరిల్లు. 260

క. శ్రుతులు నిషేధముఖంబున
నతనిఁ వినుతించుఁ గాని యభిధావృత్తిం
జతురత వచింప నేరక
సతతంబును జిక్కువడును సన్మునులారా! 261

చ. అనలునియందు నుష్ణగుణ మర్కునియందుఁ దగం జగత్ప్రకా
శనరుచి యిందునందు నతిశైత్యము నిత్యము గాఁగ వాయునం
దును బల ముర్వియం దరయ ధూర్వహనోన్నతశక్తి యే మహా
త్మునికళ లయ్యె నయ్యనుపముం బరమేశ్వరుఁ డంద్రు పండితుల్. 262

గీ. కృతులచేత యథారుచికృతము లైన
యాగమంబు లభిన్నంబు లగు ననేక
పథము లన్నియుఁ జెందు నాపరమపురుషు
నఖిలసలిలౌఘములు వార్ధి నంటుకరణి. 263

క. మౌనివరులార! దేహ
ప్రాణమనోబుద్ధులకును బరతముఁ డౌన

య్యానందమయుని బ్రహ్మము గా
నిపుణులు చెప్పుదురు ప్రకాశముతోడన్. 264

ఉ. ఒక్కరుఁ డై నభఃపదవి నుండెడుసూర్యుఁ డనేకమూర్తు లై
పెక్కుఘటంబులందుఁ గనుపించినభంగి ననంగుఁ డీశ్వరుం
డొక్కరుఁ డయ్యుఁ బెక్కెడల నుండును జంతుహృదంతరంబులన్.
నిక్కము గాఁగ నప్పరమునిన్ మునిభావ్యు నెఱుంగ శక్యమే? 265

గీ. ఉరుజపాప్రసవాదిసంయుక్తిచేత
నిందుకాంతంబు నానాత్వ మందినట్లు
ప్రకృతిసంయోగమునఁజేసి బహువిధములఁ
గాన నగుఁ గాని యాద్యుఁ డొక్కరుఁడు తలఁప. 266

సీ. అణువుకన్నను దాను నణుతరుం డయ్యును
హత్తుకన్న మహత్త్వ మందువాఁడు
గుణహీనుఁ డయ్యు షడ్గుణమహితైశ్వర్య
విఖ్యాతిచేఁ గడు వెలయువాఁడు
నామరూపంబు లెన్నఁడు లేక యుండియు
బహునామరూపుఁ డై పరఁగువాఁడు
సకలజంతుస్వాంతసంవాసి యయ్యు లో
కజ్ఞానవిషయుండు గానివాఁడు

పరముఁ డాద్యుండు పూర్ణుఁ డుద్భవవినాశ
విరహితుఁడు వేదవేద్యుండు విశ్వమయుఁడు
ప్రాజ్ఞుఁడును సర్వసాక్షి సర్వజ్ఞుఁ డనఁగ
నమ్మహాపురుషోత్తంస మలరుచుండు. 267

చ. కనకము హేమకారుఁ డతికౌశలయుక్తి ననేకభంగులం
గన నగుకాంచికాపదకకంకణకుండలనూపురాదు లేఁ
పున నొనరింప భిన్నగతిఁ బొందినరీతిని బ్రహ్మ మొక్కఁ డ
య్యును గనుపట్టుఁ దత్ప్రకృతియోగముచేత ననేకమూర్తులన్. 268

క. గురులఘుపీఠీభిన్నత
శరనిధిసలిలంబు వెక్కుచందంబులచే
నెఱుఁగ నగురీతిఁ బరుఁ డొ
క్కరుఁడు దయ్యుం బహువిధములఁ గనఁబడుచుండున్. 269

సీ. భూజలాదికమహాభూతపంచకసమా
హార మీస్థూలదేహంబు దీని
యందుఁ బ్రాణము మొద లయినసమీరంబు
లైదును గర్మేంద్రియంబు లైదు
నన్నియు జ్ఞానేంద్రియములు మనోబుద్ధ్య
హంకారచిత్తంబు లనఁగ నాల్గు
నివి సూక్ష్మదేహ మై యొనఁగు దీనినె శాస్త్ర
కారులు లింగశరీర మంద్రు

సకలలోకవిమోహనచతుర యైన
విద్య కారణదేహంబు విబుధులార!
యేతదన్యతురీయుఁడే యీశ్వరుండు
సాక్షి చైతన్య మతఁడు నిస్సంగుఁ డరయ. 270

ఆ.వె. శక్తిబ్రహ్మము మని నెఱుఁగమియే బంధ
మెఱిఁగినదియె మోక్ష మెంచి చూడ
బంధమోక్షములకుఁ బరఁగ సహాయముల్
వేఱ తెలియ లేవు విబుధులార! 271

వ. అది గావున. 272

మ. మహితాధ్యాత్మశిరోవివేచనమనోమార్గానురోధాదులా
బహుయత్నంబులచే ముముక్షులు పరబ్రహ్మైక్యసంప్రాపితా
విహితానందమయామృతాంబుధిమహావీచీకృతస్నాను లై
స్పృహ గావింపరు పద్మజాదిపదలక్ష్మీప్రాప్తి కెల్లప్పుడున్. 273

క. మౌనివరులార! యిఁక బ్ర
హ్మానందముకన్న నతిశయము లే దెందున్
గాన దదాప్తివిధానా
నూనజ్ఞానైకయత్న మొనరింపఁ దగున్. 274

క. బలకులరూపారోగ్యం
బులు తారుణ్యమును గల్గుపురుషుఁడు ధాత్రీ
తల మంతయు నేలిన న
య్యలఘుచరిత్రునకు మానుషానంద మగున్. 275

సీ. దానికి శతగుణోత్తర మైనగాంధర్వ
మైనట్టియానంద మవ్విధమునఁ
బితృదేవతాబృందబృందారకాధీశ
కమలజానందముల్ క్రమముచేతఁ
జాల నొండొంటికి శతగుణాతిశయంబు
లై యుండు సర్వాతిశాయి యగుచు
నమరు బ్రహ్మానంద మది గానఁ దత్ప్రాప్తి
కొఱకు నై సివుఁబు లకుంఠతీవ్ర

చిరతపోయోగనిర్మలచిత్తు లగుచు
నవ్యవైరాగ్య మనుపేరినౌకచేత
విషయవిషరాశిఁ దరియించి వెలయుచుందు
రలఘులపరతత్త్వవిజ్ఞానకలనఁ గాంచి. 276

శా. జ్యోతిష్టోమచయంబు లా మఘము లస్తోకంబుగాఁజేసి త
జ్జాతం బౌసుకృతంబుచేఁ బరిమితస్వర్గాదిభోగం బతి
ప్రీతిం గాంచి తదంతవేళను నివర్తింపంగ లే కాత్మవి
ద్యాతాత్పర్యముచేతఁ గాంతు రనఘుల్ తచ్ఛాశ్వతానందమున్, 277

మ. విమలానంతసుఖంబుఁ గోరెడుమహావిద్వాంసు లెం దైనను
త్తమబుద్ధి న్నిగమాంతవాక్యములతాత్పర్యంబు భావించివి

శ్యము(దద్బ్రహ్మమయంబు గా(గనక తుచ్ఛస్వేచ్ఛ నాయాససా
ధ్యమఖాదిక్రియ లెన్ని చేసినను వాంఛార్థంబు చేకూరునే. 278

ఉ. మౌనివరేణ్యులార! నిజమానస మన్భవనంబులో నవి
జ్ఞానసమాఖ్యదీప మిది చక్క(గ(దత్త్వథచే(బురాతనా
జ్ఞానతమంబు(బాపి యతిచాతురి బ్రహ్మమహానిధానముం
గానక కల్గ నేర్చునె? యకల్మషనిత్యమహాసుఖోన్నతుల్. 279

క. వదలక యరిషడ్వర్గము
మొద లడ(చి గురూపదేశమున విమలం బౌ
హృదయమున(ద్రిమూర్త్యాత్మకు
వెదకుదురు వివేకు లయినవిబుధప్రవరుల్. 280

క. అనవుడు ముని లా బ్రహ్మము
ననుపమమరి(దెలియ నెవ్వ(డధికారి యగున్
వినుపింపు మనిన వారల
కనియెన్ సూతుండు వినయహర్షాన్వితు(డై. 281

సూతు(డు పరబ్రహ్మము నెఱు(గ(గల యధికారినిగూర్చి తెలుపుట.

సీ. భూలోకమున(బూర్వపుణ్యవశంబుచే
భూసురోత్తమవంశమున జనించి
యాజననంబు దయాసదాచార స
ద్వర్తనప్రియసత్యవాక్యశాంతి
వృద్ధసేవాసాధువిబుధానుసరణసౌ
శీల్యవివేకదాక్షిణ్యవినయ
వాఙ్మనస్థైర్యాదివరగుణంబులకు నా
శ్రయభూమి యగుచు నాచార్యుచేత(
దగ నుపనీతు(డై తదుపదేశ మొకింత
తప్పక సాంగవేదములు నదివి

యాయన యనుజ్ఞ ధర్మజాయావరిగ్రగ
హంబుఁ గావించి గృహమునం దధివసించి
యందు నాసక్తి లేక ధర్మావిరోధు
లైనకామోపభోగంబు లనుభవించి. 282

క. కోరిక లేమియుఁ గోరక
యారూఢమనీష భగవదర్పితముగ వి
స్ఫారాన్నపానదానను
రారాధనవేదవిహితయాగాదికముల్. 283

క. కావించుచుఁ దత్సుకృతము
చే విమలం బైనయట్టి చిత్తమునందున్
భావింప వలయు నాత్మకు
భావాప్తినిదాన మైన యత్నము సేయన్. 284

గీ. సార్వభౌమాదిభూతలైశ్వర్యములును
శక్రరాజ్యాదికస్వర్గసౌఖ్యములును
నరయఁ బరిమితసమయభోగ్యములు గాని
నిత్యములు గా వనుచు నాత్మ నిశ్చయించి. 285

గీ. ఐహికాముష్మికము లయినయట్టి విపుల
భోగములయందు విగళితరాగుఁ డగుచు
దళితసంశయ మైనచిత్తంబునందు
సంభృతం బైనబ్రహ్మజిజ్ఞాసచేత. 286

చ. పరమదయాసముద్రుఁ డగుబ్రహ్మవిదున్ గురువర్యు నీశ్వరా
పరతనుఁ జేరి తత్పదము ఫాలము సోఁకఁగ మ్రొక్కి భక్తిసం
భరితమనోజ్ఞవాక్యవరిపాటిఁ బ్రసన్నునిఁ జేసియాత్మసం
సరణభయంబు వాపు మని సమ్మతిఁ బ్రార్థన సల్పి యంతటన్, 287

గీ. అతనిముఖమున సకలవేదాంతములును
శ్రవణ మొనరించి మననంబు సలిపి నిపుణ
తను నిధిధ్యాసన మొనర్చి తత్త్వదృష్టి
నెఱయ సర్వేంద్రియంబులు నిగ్రహించి. 288

సీ. కామనామకమత్తగజమును వైరాగ్య
మనుపేరి యంకుశంబున మరల్చి
సంకలితక్రోధచటులార్చికీలలు
శమనజలాభిషేకమున నార్చి
యతిలోకసంజ్ఞామహాధరణీధ్రంబు
నిరపేక్షతావజ్రనిహతిఁ ద్రుంచి
మహనీయతరమోహమయపాశబంధంబు
నంగరాహిత్యశస్త్రమునఁ గోసి

మేదురంబైనమదమహోన్మాదగదము
యుక్తధైర్యాగదంకారయుక్తి నణఁచి
చక్షురంధకరణకుమత్సరతమంబు
భాసురాద్వైతమిహిరప్రభఁ దెరల్చి. 289

క. వర్తించుచుఁ గాపథముల
వర్తింపఁగఁ బోవునక్షవాజుల ధైర్య
స్ఫూర్తి యనుకశను వేయుచు
ధూర్తత యెడలించి నిఖిలదోషరహితుఁడై. 290

క. వాసిగ హృత్కమలము న
భ్యాసవశముచేతఁ జలన మందక యుండం
జేసి తనదృష్టి మెల్లన
నాసాగ్రమునందు నిల్పి నైపుణి మీఱన్. 291

క. మాయాతీతుండై నిర
పాయుండగునంతరాత్మ భావింపంగా

నాయన కానందశ్రీ
భూయిష్ఠం బైనబ్రహ్మభూయము గల్గున్. 292

ఉ. ఇన్నియు లేక యున్నఁ దగ నెవ్వని కిప్పుడు చిత్తశుద్ధి య
భ్యున్నతనిర్మలత్వము ననూనవిరాగితయున్ లభించు నా
యన్నియు బ్రహ్మభావము నకర్హుఁ డటంచును గొంద ఱందు రిం
క న్నరులందు నన్యుఁ డధికారి లభించునె? యొక్కఁ డేనియున్. 293

గీ. అనుచు నీరీతి బ్రహ్మవిద్యాధికారి
మునుల కెఱిఁగింప నింకఁ ద్రిమూర్తిమయుని
ఘనవిరాడ్రూప మేరీతి దనఘ! మాకు
నాన తియ్యంగఁదగు నని యడుగుటయును. 294

మ. కరుణాపూర్ణకటాక్ష యక్షయమహాకల్యాణవిశ్రాణనా
దరపాత్రీకృత యోగిరాజహృదయాంతర్నిత్యసంవాసవా
సరకృత్కోటిసహస్రసన్నిభవిభాసందర్భవిభ్రాజిసుం
దరలీలాన్వితకాయకాయతవచోనైపుణ్యగణ్యోదయా! 295

క. గోత్రాపాలనచతురా
గోత్రాహితదివిజముఖ్యకోటిప్రణుతా
గోత్రాసకరబలోన్నత
గోత్రాపతిరూపదనుజకులసంహారా! 296

మాలిని. సజలజలదనీలా! సర్వలోకైకపాలా!
విజితదనుజజాలా! విశ్వరక్షైకలీలా
ప్రజజనసురవృక్షా! వారిజాతాయతాక్షా!
భుజదళితవిపక్షా! భూరికారుణ్యవీక్షా! 297

గద్యము

ఇది శ్రీమదనగోపాలకృపాప్రసాదలబ్ధకవిత్వచాతుర్య దంతులూరివంశ్యవర్య ధనంజయగోత్రపవిత్ర వేంకటరాజపుత్ర సకలసుకవిగణగేయ బాపక్షమానాథ నామధేయప్రణీతం బైనమూర్తిత్రయోపాఖ్యానంబనుమహాప్రబంధంబునందుఁ బ్రథమాశ్వాసము.

మూర్తిత్రయోపాఖ్యానము
ద్వితీయాశ్వాసము

క. శ్రీకాంతా! శ్రీకాంతా
నేకాలోకావశీచ్ఛలేందిందిరబృం
దాకీర్ణవదనకమల! వ
శీకృతమాయేంద్రజాల! శ్రీగోపాలా! 1

వ. అవధరింపుము. 2

గీ. అనఘు లగుశౌనకాదిసన్మునులతోడ
సూతుఁ డి ట్లను నధికవినీతుఁ డగుచు
నాపరమపూరుషుని విరాడ్రూపమహిమ
వినుఁడు వివరింతు మీకును వేడు కలర. 3

విరాట్స్వరూప వర్ణనము

క. బ్రహ్మముఖాంతర్గళిత
బ్రహ్మశిరోవర్ణితప్రభావయుతపర
బ్రహ్మవిరాడ్రూపం బీ
బ్రహ్మాండము దానిఁ దెలియఁ బల్కెద మీకున్. 4

సీ. బలిముఖ్యు లైనపుణ్యులకు శేషాదిభు
జంగవర్యులకు నాశ్రయము లగుచుఁ
గర మొప్పుక్రిందిలోకము లైదురెండును
బ్రవ్యక్తముగఁ బరబ్రహ్మమునకుఁ
బాదమూలపదాగ్రపార్ష్ణిగుల్ఫంబులు
చారుజంఘలును జానూరుయుగము

[illegible]ప్రవసంయుతం బై నట్టి
[illegible]భాగంబు కటితలంబు

[illegible]కాంచితవిమాన
[illegible]ప్రదేశంబు నాభితలము
[illegible]దైవతప్ర
[illegible] మైన యట్టిస్వర్లోక మురము. 5

[illegible]లోకములు త
[illegible]స్తకలీలా
[illegible]
[illegible] లయ్యె వర్ణించినచోన్. 6

[illegible] త
[illegible] మరని చూడ శబ్దము నాసా
[illegible]
[illegible] పావకుం డయ్యెన్. 7

[illegible] నేత్రములు నిమేషంబు
[illegible] రాత్రియుం దివంబు
[illegible]లు ప్రతుల్
[illegible]ంబులు దండధరుఁడు
[illegible]బంధముల్
[illegible]విశేషంబు నగవు
[illegible] లజ్జయు లోభంబు
[illegible]ంబు నరులు

[illegible] రోమముల్ వారిదములు
[illegible] మైన
[illegible]గము
[illegible]సాగరములు. 8

ఉ. ధీపటిమం బ్రదిమూర్తిమయదేవుని యద్భుత మైన యా విరా
డ్రూపము యెవ్వ రేని నెపుడు న్మదిలోనఁ దలంతు రట్టిని
ష్ఠాపరు లమ్మహాత్మునివిశాలదయాపరిపూర్ణదృష్టిచేఁ
బ్రాపితసర్వవాంఛితఫలాన్వితు లై సుఖియింతు రెప్పుడున్ 9

ఉ. నిర్గుణుఁ డైనయీశ్వరుని నిత్యము నాత్మ భజింప నేరికిన్
దుర్గమ మంచుఁ గొందఱు మనోజలజాంతరజాయమానసై
సర్గికశక్తిచేత గుణసంయుతుఁ గా వివరించుచుందు రా
భర్గవిరించివిష్ణుమయ భాసురమూర్తి నుతింపఁగాఁ దగున్ 10

గీ. ఆ సగుణుఁ డైనపరమాత్ము నాత్మఁ దలఁచి
పరమశివమూర్తియం దుండుపాశుపతులు
శంఖచక్రాదిహరిచిహ్నసహితవిష్ణు
దేవభక్తులు పరవాసుదేవుఁ డండ్రు. 11

క. నావుడు సగుణబ్రహ్మం
బేవిధమున నేనెలవున నెట్టిమహిమచేఁ
దా వెలుఁగు నమ్మహాత్మప్ర
భావము వివరించి తెలియఁ బలుకుము మాకున్. 12

గీ. అనుచు నడుగ శౌనకాదిసన్మునులకు
సూతుఁ డనియె నతివినీతుఁ డగుచు
సగుణుఁ డైనయట్టిసర్వేశుమహిమంబు
విస్తరింతు మీకు విబుధులార! 13

సీ. కల దొకదివ్యలోకం బనేకసహస్ర
యోజనవిస్తీర్ణతోజ్జ్వలంబు
జనిజరామృత్యుతృష్ణాలోభమోహాది
వివిధదుఃఖవ్రాతవిరహితంబు
బహుళకర్మవాసనాబద్ధశుద్ధజ్ఞాన
దూరమానవవర్గదుర్గమంబు

త్రిదశనాయకముఖత్రిదివాలయాశాన్య
మానసౌఖ్యశ్రీసమంజసంబు

కరతలామలకీభూతపరమతత్త్వ
నిత్యనిరతిశయానందనిశ్చలాను
భవమహావైభవాన్వితప్రథితముక్త
పరమయోగీంద్రనిలయవిభ్రాజితంబు. 14

సీ. మరలి రా రెచ్చోటు మరఁగినయోగీంద్రు
లతిశయసుఖవార్ధియందుఁ దేలి
కమలభూదివసాంతకల్పమహాకల్ప
గతవిపద్గంధంబు గలుగ దెచట
నతిచంద్రసూర్యసహస్రసమై కనుపట్టు
దివ్యప్రకాశ మేదిశఁ జెలంగుఁ
గలుగ దేలోకంబుకన్న నున్నత మైన
పదము వే ఱొకటి ప్రపంచమునకు

మానవాసురముఖ్యులమానసముల
కోరికల కెల్ల నెల్ల యై మీఱు నెద్ది
యది సమస్తజగద్భర్త యైనయట్టి
దేవతావర్యుఁ డుండెడుదివ్యపదము. 15

ఉ. ఆరయ నమ్మహాస్థలమునందు నమందసురద్రుమంబు లే
కోరిక లైన నర్థులకు గొబ్బున నిచ్చెద మంచు నుండ న
ద్భూరుహవాంఛ యెన్నటికిఁ బూర్తి వహింపక యుండునచ్చటన్
దూరితకాము లైనవిబుధు ల్మది నేమియుఁ గోరకుండఁగన్. 16

గీ. అచటి రా ళ్లెల్ల దివ్యరత్నాంకురంబు
లచటి నదు లెల్ల నమృతరసాన్వితంబు
లచటి తరు లెల్లఁ గల్పవృక్షాగ్రిమంబు
లచటి మహిమంబు వర్ణింప నలవి యగునె? 17

శా. ఆసర్వోన్నతదివ్యలోకమున వాచాగోచరానూక్ష్మల
క్ష్మీసౌభాగ్యము జన్మభూమి యగుచున్ సిద్ధవ్రజావాసమై
భాసిల్లుం బురరాజ మొక్కటి మణిప్రాసాదసందర్భతే
జోసంధారణతాతిరస్కృతసహస్రార్కప్రభాపుంజ మై. 18

సీ. ద్వారదేశస్ఫారహీరవేదీసము
ద్యత్ప్రభాయాతమాయాతపంబు
జలజరాగోపలస్తంభకుంభప్రభా
కపటసంధ్యారాగకల్పనంబు
గోపురాగ్రసమగ్రగుంభితహరినీల
కాంతిమిథ్యాతమఃకాండవృతము
మౌక్తికమయకాయమానాగ్ర్యనుషమాని
కాయకృత్రిమకౌముదీయుతంబు

నగుచుఁ ద్రైలోక్యపురలక్ష్మి నగుచు నతివ
తంగకుముదాప్తగోచరస్థలమునందుఁ
దనరుఁ దనరుచి నుతి సేయఁ దరము గాక
పరమపూరుషుఁ డుండునప్పట్టణంబు. 19

సీ. నశ్వరస్థానార్థనాసమర్థతయాగ
మనుజచేతోజడిమంబుఁ గనియె
నాత్మప్రవేశనిరాశధూతోన్ముక్త
మాయాబలాపటిమంబుఁ గనియె
....
....
....
....

నవ్వనవ్వరపుటభేదనము సమున్న
తాభ్రపదచుంబివిపులసౌధాగ్రఘటిత

[illegible]కేతనాంచలసముదిత
[illegible]చక్రౌతవము చేత. 20

చ. కనకమహేంద్రనీలశశికాంతమహోన్నతసౌధపంక్తులా
ఘననగరోత్తమంబునను గన్పడు బ్రహ్మముకుందశంకరుల్
[illegible] తా రనేకములు దాలిచి యప్పరమాత్మఁగొల్వవ
[illegible] నెన్నఁజూపరులచిత్తము లద్భుతవార్ధి నీదఁగన్. 21

గీ. అమృతపద మైనయప్పురోత్తమమునందు
[illegible]మూర్తులు శాశ్వతసుఖ
ము[illegible]ముదితహృత్స
[illegible] సద్దివ్యపూరుషులు గలరు. 22

సీ. అతిహేయముగఁ జూతు రాచక్రవాళాద్రి
మేదినీరాజ్యలక్ష్మీసుఖంబు
[illegible] త్రిదశకాంతాకాంత
[illegible]కుచకుంభోపగూహనంబు
[illegible] గాంచిన [illegible]భోగయోగవి
[illegible]వైభవంబు
[illegible]జసంభవ
[illegible]రాజనగణంబు

[illegible]పాకపాటవమున
[illegible]
[illegible]
[illegible] ముదిగి యుండి. 23

[illegible]గృహం బగునప్పురంబునన్.
[illegible] త్రిలోకరాజ్యము వెల్తి యనం దగునట్టిరత్నవం
[illegible] వైనగృహంబునందు స[illegible]
[illegible]మూర్తులుఁ బావనభూత్మకుఁ డుండు నెప్పుడున్. 24

సీ. ఉదితభానుసహస్ర మొకటి యై దలఁచిన
గురుతేజమున కింత కొదవ గాఁగ
ననమాత్రలక్షసమాహార మైనట్టి
విలసితాకృతి కింత వెలితి గాఁగ
రాకేందుశతకోటు లేకీభవించినఁ
గాంతిసంతతి కింతకడమ గాఁగ
సంఖ్యాతిగబ్రహ్మసంయోగ మైనవా
జ్ఞైపుణి కింత యూనంబు గాఁగ

ననదృశాశ్చర్యకరవిగ్రహము ధరించి
శ్రుతిశతంబున కైన సంస్తుతి యొనర్ప
నలవి గానిమహత్త్వంబు గలిగి వెలయు
నఖిలజగదీశుఁ డాత్రిమూర్త్యాత్మకుండు. 25

సీ. అఖిలవేదములు సంధ్యాకారములు దాల్చెఁ
జతురవాక్యముల సంస్తుతులు సేయఁ
గమలజుఁ డాత్మాధికారకృత్యవిశేష
మభ్యాశదిశఁ జేరి యడుగుచుండ
గిరిభేది యానమద్గీర్వాణవితతుల
వీరు వీ రనుచు వేఱ్వేఱ తెలుప
సనకాదియోగీంద్రు లనుపమభక్తిచే
ముకుళితహస్తు లై మ్రోల నిలువ

సిద్ధగంధర్వసాధ్యప్రసిద్ధభుజగ
రుద్రవిద్యాధరవరాప్సరోనికాయ
యక్షరాక్షసకింపురుషాదు లెల్ల
ద్వారమునఁ జేరి తనసేవఁ గోరుచుండ. 26

క. కొందఱు భక్తజనుల్ తన
ముందఱఁ బరిచర్య సేయ మోదంబున న

య్యుండఁగ గరుణారసభర
సుందరనేత్రాంచలములఁ జూచుచు మఱియున్. 27

మత్తకోకిల:

ఆమ్మహాత్మకుఁ డాత్మకింకరి యైనయట్టియవిద్యచే
నెమ్మి నమ్మనుజామరాదుల నిత్యముం భ్రమియించిమో
హమ్ముఁ జెందఁగఁ జేయు లేఁడు తదన్యుఁ డొక్కఁడు లోకజా
లమ్ము లేలెడువాఁడు నన్మనులార! తథ్యముఁ బల్కితిన్ 28

శా. ఆద్యంతంబులు లేక సర్వమయుఁడై యాస్వామి స్వేచ్ఛాకృతిన్
విద్యాయోగముచే గుణత్రయము నావేశించి తేజోమయ
ప్రోద్యద్ధాత్మముకుందశర్వతనుఁడై పొల్పొంది సృష్ట్యాదికా
ర్యోద్యోగంబులు సేయుచుండును సమగ్రోత్సాహసంయుక్తుఁడై. 29

చ. ప్రకటరజోగుణంబునను బద్మజుఁడై సృజియించు సత్వనా
మకగుణయుక్తి విష్ణుఁడయి మన్చుఁ దమంబున నుగ్రమూర్తియై
సకలజగంబులుం దుదను సంహరణం బొనరించునాద్యుఁడౌ
నొకపురుషుండు తత్త్వకృతియోగముచే బహువేషధారియై 30

చ. అనవుడు మౌనులో యనఘ! యాపరమాత్మకుఁ డేగుణత్రయం
బున రుచిరంబులై యలరుమూర్తుల మూఁటి ధరించుచున్ జగ
జ్జనము పాలనక్రియయు సంహరణంబు నొనర్చు నంటి వో
వినుతగుణా! త్రిమూర్తికథ విస్తరవైఖరి నాన తీయవే. 31

త్రిమూర్తుల కథ

శా. వైరించాకృతిఁ జేసె సేవనులు దేవస్తుత్యలక్ష్మీధవా
కారం బొప్ప ధరించి యేక్రియలు సంకల్పించె గౌరీశుఁడై
యేరూపంబున సంచరించె భువనాధీశుండు తత్తత్కథా
సారోదారసుధాప్రదానసుకృతాసక్తిన్ వినోదింపవే. 32

చ. అనవుడు రోమహర్షణసుతాగ్రణి యగ్రియవాగ్విలాసనం
జనితయశోధనుండు మఱి సాత్యవతేయు గురుం దలంచి య
మ్మునులకు నిట్లు వల్కెను బ్రమోదభరంబున మీఱుమీర లే
వున వినఁ గోరునిక్కథ యపూర్వము సర్వశుభైక మూలమున్. 33

గీ. తార లైనను బహువర్షధార లైన
నిద్ధరారేణుగణ మైన నెన్న వచ్చు
నాదిపురుషుని మూర్తిత్రయంబునందుఁ
గలుగుచెయ్వులు వివరించి తెలుప వశమె? 34

క. నుతచరితులార! మామక
మతిగోచర మైనయంతమాత్రము మీకుం
జతురత మీఱ వచించెద
నతితాత్పర్యమున వినుఁడు హర్షాన్వితు లై. 35

బ్రహ్మచరితము

మ. పరిపూర్ణుం డఖిలాంతరాత్మ నిగమప్రఖ్యాతచారిత్రుఁ డీ
శ్వరుఁ డానందమయుం డశేషజనతావాఙ్మానసామేయని
ర్భరసర్వాతిగ నిర్వికారమహిమాపారప్రథాశాలి యా
పురుషగ్రామణి యొక్కవేళఁ బ్రకృతిం బొందు న్నిజేచ్ఛారతిన్. 36

గీ. మాయ యనఁగ నవిద్య నా మఱి ప్రధాన
మనఁగ నాహ్వయములు గల వాప్రకృతికి
నదియ బ్రహ్మాండ మంతయు నావరించి
యఖిలజనముల మోహంబు నందఁ జేయు. 37

గీ. అట్టిప్రకృతిని గూడి యనాదిపురుషుఁ
డాదికాలంబునందు గుణాన్వితుఁ డయి
సకలతత్త్వచరాచరసహితభువన
వర్గ మొనరింప నాత్మ నుత్సాహి యైన. 38

సీ. అమ్మాయవలన మహత్తత్త్వ ముత్పన్న
మైన నహంకార మందుఁ గలిగెఁ
గ్రమమున నది సాత్త్వికము రాజసము తామ
సము నన మూఁడుభేదముల నొందెఁ
దగ నయ్యహంకారతత్త్వంబువలనను
హృదయముఖ్యైకాదశేంద్రియములు
శబ్దాదు లైదును సరవి నాకాశాది
భూతపంచకము నుద్భూత మయ్యె

నిట్టితత్త్వంబులను జనియింపఁ జేసె
నంత నప్పరమాత్ముఁ డాద్యంతరహితుఁ
డమితజలములయందు నారాయణాఖ్య
యోగనిద్రానమాసక్తి నొందఁ దలఁచి. 39

చ. మలకలమేనిచాయలు సమస్తదిగంతములందు నచ్చవె
న్నెల వెదఁజల్ల నుల్లసదనేకసహస్రఫణాగ్రభోగభా
గలఘుమణిద్యుతుల్ యుగపదభ్యుదితార్కసహస్రకోటితోఁ
జెలిమి యొనర్ప నబ్బురపుశేషశరీరముఁ దాల్చి దానిపైన్. 40

క. పవళించి నిద్రఁ జెందిన
భువనేశుని నాభియందుఁ బూర్వాకృతి ను
ద్భవ మయ్యె నొక్కకమలం
బవిరళతరపత్రకర్ణికాన్విత మగుచున్. 41

సీ. బ్రహ్మాండభవననిర్మాణమూలస్తంభ
గతి నొప్పుకాండప్రకాండకంబు
వైరించదివసదేవయుగసంఖ్యాసూచి
యన మీఱుపత్రసహస్రకంబు
ధాతఁ జెందంగ మూర్తం బయి నిలిచిన
యలరజోగుణ మన నలరురజము

నజునిత్రైలోక్యరాజ్యశ్రీకి నెల వైన
కనకపీఠికఁ బోలుకర్ణికయును

తే. వెలయునతులితవిపులతాకలిత మైన
యట్టితనమీఁద నభము మత్తాలికలభ
భాతి విలసిల్లుచుండ నప్పరమపురుషు
నాభికాబిలసంజాతనలిన మొప్పు. 42

మ. దళముల్ చుట్టును మధ్య కర్ణికయు నందంబొందఁ దన్నాభికా
జలజాతంబు ప్రకాశ మయ్యెను భవిష్యద్బ్రహ్మకున్మధ్యగో
జ్వలజాంబూనదధారుణీధరనివాసం బైనసర్వంసహా
తల మేతత్పరిణామ మిట్టి దనుచుం దాఁ దెల్పుచందంబునన్. 43

సీ. పరిపూర్ణపూర్ణిమాప్రాలేయభానువి
డంబకాననచతుష్కంబుతోడ
సంతప్తకాంచనచ్ఛాయాతిశయరుచిర
స్ఫార యానెమ్మేనికాంతితోడ
సురశైలనిర్గళన్నిర్ఝరలీల హసియించు
ధవళయజ్ఞోపవీతములతోడఁ
గరపంకజోదీర్ణకర్ణికారూపంబు
దలఁపించుమణికమండలువుతోడ

తే. ప్రకృతిసంయుక్తుఁ డై నయప్పరమపురుషు
నంచితరజోగుణప్రధానాంశమునను
సకలభువనప్రజాసృష్టి సలుపుకొఱకు
ఘనమహిమ మించి జనన మయ్యెను విరించి. 44

క. జనితుం డై చతురాస్యుఁడు
తనుఁ దనజనిహేతు వైనతత్కమలంబుం
గనుఁగొని తదన్యవస్తువుఁ
గన నేరక విస్మయానుగతమానసుఁ డై. 45

క. అంత నలుదెసలు చూచి య
నంతం బైనట్టిసలిల మంతయుఁ గని లోఁ
దలఁచుచుఁ గొంతసమయము
భ్రాంతునిక్రియ నుండి యిట్లు భావించె మదిన్. 46

సీ. ఏ నెవ్వఁడను? పద్మ మిది యెక్కడ జనించె?
దీని కాధారంబు తెలియ నేది?
జనకుఁ డెవ్వఁడు నాకు? జనియించుటకు నేది
యాదికారణ మయ్యె నరసి చూడ?
యుదకంబుకన్న వే ఱొక్కపదార్థంబు
నలుదిక్కులందుఁ గానంగ రాదు
కర్తవ్య మేది? యేకార్య మే నొనరింప
నాచిత్తమునకు నానంద మమరు

ననుచుఁ దలపోసి తలపోసి యబ్జసూతి
నాళితం బైనయబ్జనాళంబువెంట
జరిగి యపరిమితం బైనజలముఁ జొచ్చి
తిరిగె నొక వేయిదివ్యవత్సరము లందు. 47

క. జీవనముకన్న నితరము
గావనరుహసూతి గనక యంత మగిడి త
త్పావనజలజముపై వి
ద్యావిభవము మెఱయుచుండ నాసీనుం డై. 48

ఉ. ఆనిఖిలాంతరాత్మ పరమేశ్వరుఁ డాద్యుఁడు శాశ్వతుండువి
జ్ఞానవిశారదుం డఖిలసాక్షి వశీకృతమాయుఁ డుల్లస
న్మౌనిజనావళీవిమలమానసమానసహంస మంచిత
శ్రీనిధి యమ్మహాత్ము నిగుడించి విరించి యనేకవర్షముల్. 49

మ. ఏవ మారూఢమనీషచేఁ దలఁప నంతం దివ్యతేజఃకదం
బవరాభూతసహస్రకోటిరవిబింబం బైనతేజంబుతో

నుపమానాతిగసుందరావయవుఁ డై యోగీంద్రచేతస్సరో
జపదుం డై విలసిల్లునీశ్వరుఁడు సాక్షాత్కారమై యిట్లనున్. 50

పంచచామరము:

అజా! నిజంబుగా నెఱుంగు మప్రమేయమాయ మ
ద్రజోగుణప్రధానరూపతం జనించినాఁడ వీ
ప్రజానికాయమున్ సృజించి ప్రౌఢి నెల్లలోకముల్
భజింప సత్యలోకవాసిభాసి వై చెలంగుమా? 51

గీ. అని ప్రజావర్గసర్గసామర్థ్య మొసఁగి
యప్పరముఁ డంత నంతర్హితాత్ముఁ డైన
సారమతిచేతఁ ద్రైలోక్యసర్గచతుర
తామహుం డైనయట్టిపితామహుండు. 52

వ. నియమంబున నాసీనుం డై. 53

గీ. కనియె నిజమానసాంబుజంబున సనకస
నందనసనత్కుమారసనత్సుజాతు
లనఁ బ్రసిద్ధసమాఖ్యు లై నట్టివారి
సుతుల నలువుర యోగనిస్తుల్యమతుల. 54

క. జనియించినవారలతో
ననియెన్ జలజాతసూతి యాత్మజులారా!
తనయులఁ బుట్టింపుఁడు మీ
రనయంబు మదాజ్ఞచేత హర్షం బమరన్. 55

వ. అనిన నతనికి వార లి ట్లనిరి. 56

చ. జనకుఁడ వైన నేమి? యిటు చాల వివేకము లేని వాక్యముల్
వినియు సహింపఁ జాల మొకవిన్నప మున్నది యాలకింపుమీ
తనయుల కెందు నైనను హితం బగుకార్యము పల్క నర్హమో?
యనుపమపాపకారణభవాంబుధి ముంపఁ దలంప నర్హమో? 57

సీ. నవసుధారసము పానమ్ము సేయుట మాని
గరళపూరముఁ ద్రావఁ గడఁగినట్లు
కల్పకద్రుమసమాగమ సౌఖ్యమును మాని
కంటకవృక్షంబుఁ గదిసినట్లు
యకలంకరాకాశశాంకచంద్రిక మాని
తిమిరంబునకుఁ బోవఁ దివిరినట్లు
విమలభాగీరథీకమలసేకము మాని
తనుకూపజలములో మునిఁగినట్లు

యోగమార్గైకసుగమసాయుజ్యముక్తి
శాశ్వతానంద మది మాని సకలదురిత
కారణం బైనయట్టిసంసారమునకు
యత్న మొనరించునే విమూఢాత్ముఁ డైన. 58

సీ. మృగతృష్ణవెంబడి మిన్నులఁ బర్వులు వెట్టి
నచట నిర్మలవారి యబ్బె నేని
వితర వించుక లేనివిభుని వేఁడినవాని
కభిమతం బగునర్థ మబ్బెనేని
పృథుసికతారేణుపేషణం బొనరింప
నందుఁ దైల మొకింత యబ్బె నేని
జగతిపై ననిశంబు శశమువెంటఁ జరింప
నల విషాణము వాని కబ్బె నేని

నపరిమితఘోరతరరౌరవాదినరక
లోకదుస్సహదుర్వ్యథోద్రేకహేతు
సకలకలుషాశ్రయోగ్రసంసారసరణి
నముచితం బైనసౌఖ్యలేశంబు గలుగు. 59

వ. అని మఱియును. 60

సీ. పూతిగంధసమేతమాతృదుర్భరగర్భ
గోళవాసంబుచేఁ గొన్నినాళ్ళు

సకలవిద్యాభ్యాససమయసమాయాత
గురుశిక్షణములచేఁ గొన్నినాళ్ళు
చంచలాక్షీకటాక్షాంచలస్మరశర
క్రూరఘాతములచేఁ గొన్నినాళ్లు
కఫవాతశైత్యసంకరనిరంతరసము
త్పన్నరోగములచేఁ గొన్నినాళ్లు

శమనకింకరనికరనిశ్శంకచటుల
కుటిలతరతర్జనములచేఁ గొన్నినాళ్లు
బహుళతరక్లేశములకుఁ బాల్పడుచు నున్న
దేహధారికి సౌఖ్య మేవేళ లభించు? 61

వ. అది గావున. 62

క. సారవిదూరం బగుసం
సారము మే మొల్ల మాత్మసంజనితమహా
వైరాగ్యముచే ముక్తి
ద్వారముఁ జేరెద మటంచు వారలు పలుకన్. 63

ఉ. నాలుగుమోములన్ భ్రుకుటివర్తనముల్ పొడసూపఁ బావకా
లోకవిశాలకీలలల లోచనజాలమునం జనింపఁగా
ఫాలతలానలాంబకునిభాతిఁ బయోరుహసూతి యెంతయున్
బాలకులై నవారిపయిఁ బర్వినకోపభరంబుఁ బూనినన్. 64

క. హరులు సదాశివాజ్ఞా
కారు లపాకృతమనోవికారులు డమరు
స్ఫారత్రిశూలధారులు
ధీరులు వర్తించి రపుడు దిక్పాలకులై. 65

క. రుద్రు లటు చన్న వెనుకన్
భద్రగుణోన్నతులు సుతులు పదుగురు సర్గో

స్నిగ్ధప్రమతులు గలిగిరి ప్రమ
దోద్రేకముచేత నజునియుల్లము వెలుఁగన్. 66

సీ. ఊరుభాగంబున నారదుఁ డుద్భవిం
చెను దక్షుఁ డంగుష్ఠమున జనించెఁ
పులహుండు నాభి నుజ్జ్వలమూర్తి యక్కర్ణ
మునఁ బులస్త్యుఁడు చర్మమునను భృగువు
కరములఁ గ్రతువు ముఖంబున నంగీర
సుఁడు ప్రాణమున వశిష్ఠుండు మఱియు
మనమునందు మరీచి కనుదోయి నత్రియు
ననఁ బదువురుపుత్త్రు లాఢ్యు లైరి

ధర్మ ముదయించె దక్షిణస్తనమునందు
వెండియు నధర్మమృత్యువుల్ వెన్నునందుఁ
జిత్తమున మన్మథుండు నుద్వృత్తి లగుడు
భ్రూయుగాంతరమునఁ గోపమును జనించె. 67

వ. మఱియు నధరంబున లోభంబు వదనంబునఁ గలవాగ్రూపిణి యైనవాణియు నిటలంబునం బయోధులు నపానంబున నిర్ఋతియు ఛాయవలనం గర్దముం డును బుట్టి రంత. 68

క. ఆననమున జనియించిన
యానందన నిందుసుందరాననఁ గని య
త్యానంద మంది యజుఁ డన
మానప్రసవాస్త్రచలితమానసుఁ డయ్యెన్. 69

గీ. కూఁతుచక్కఁదనముఁ గోరికతోఁ జూచి
వావి యెఱుఁగఁ డయ్యె వనజసూతి
యెంతవార లైన నింతులఁ జూచిన
మనసు నిలుపఁ గలరె మానులార! 70

గీ. కఠినరూపలోహఖండంబు లగ్నిలోఁ
బడి కరంగుభాతిఁ బరమమునుల
గట్టిమనసులైనఁ గరఁగక యుండునే?
సుందరాంగిమేను చూచినపుడు. 71

క. గజరాజయానఁ గనుఁగొని
నిజముగ మరుచేత బాధ నిలుపక విపులం
గజిబిజి నొందుచు నవ్వా
రిజసంభవుఁ డిట్లు తలఁచె హృదయములోనన్. 72

చ. ఈలలితాంగి యీయబల యీచపలాయతనేత్ర యీవినీ
లాలక యీసరోజరుచిరానన యీగజయాన యీకళా
శాలిని యీవిలాసవతి సర్వజగజ్జనమోహనక్రియా
శీలతచేత నీశ్వరుఁడు చేసినమాయ నిజంబు చూడఁగన్ 73

గీ. మగువకొప్పుకప్పు మత్తాలిరుచిఁ గప్పు
నింతిసోఁగకన్ను లెంత లేసి
కలికిమోముతళుకు పలుకంగ వశ మౌనె?
రమణిమాట యమృతరసముతేట. 74

ఉ. చుక్కలరేనితున్కలను జు క్కనుఁ జక్కనిచెక్కుటద్దముల్
నిక్కువ మొప్ప జక్కవలనిక్కు హసించు సురోజవైభవం
బెక్కువతక్కువల్ గనియు నెక్కువ చూపు నితంబమధ్య మా
దిక్కరిరాజతుండముల ధిక్కరణం బొనరించు నూరువుల్. 75

క. ఆరట యహిగర్వంబున
కూరట సౌందర్యలక్ష్మి కూరట త్రివళుల్
వారటకే తనభృత్యులు
వారట యెవ్వారుగనిరి వారిజనేత్రన్. 76

క. తమ్ములకుం దమ్ములచం
ద మ్మవునందమ్ము లగుపదమ్ములు సితవం

తమ్ము లురుసైకతమ్ముల
తమ్ము లన నీ్మెఱు సళినితంబము లరయన్. 77

వ. అని వర్ణించుచు.

ఉ. తిన్ననిమేను చూచి కచదీధితిలోఁ గలమేలు సూచి వా
ల్గన్నులతీరుఁ జూచి ముఖకంజముమంజిమ చూచి మొల్కలేఁ
జన్నులచెన్నుఁ జూచి కటిశైలవిలాసముఁ జూచి మిక్కిలిన్
సన్నపుఁగౌనుఁ జూచి జఘనంబుఘనత్వముఁ జూచి చూచియున్. 79

సీ. కచభారమోహాంధకారమధ్యమునందుఁ
దెరవు గానక తప్పి తిరిగె నేమొ
యురరోమలతికాహి కోసరెల్లుచుఁ బోయి
వడి నాభిబిలములోఁ బడియె నేమొ
గౌనబు మీఱినఘనస్తనశైలశిఖరంబు
లెక్కఁ గ్రమ్మఱ లేక గ్రుక్కె నేమొ
కటిభాగసైకతాగ్రస్థలి విహరింపఁ
జేరి కాల్ జాఱినఁ జిక్కె నేమొ

లేనిమధ్యంబునందు గా లూన లేక
కఠినకటిపాతమున నొప్పిఁ గాంచె నేమొ
కాక యున్నను మగుడవే కమలభవుని
చూపు లావల్కుఁజవరాలిఁ జూచునపుడు. 80

క. ఇప్పుడు నేత్రము లెనిమిది
తప్పక యొనరించెఁ గాని దైవము నాకున్
ముప్పదిరెండైనను సఖి
ముప్పదిరెం డవయవములు ముదమునఁ జూతున్. 81

వ. అని తలపోయుచు. 82

ఉ. అక్కట మిక్కుటం బయినయక్కమలాయతనేత్రమేనిమే
ల్చక్కదనంబుఁ జూచి జలజాతభవుండు ప్రసూనబాణుచేఁ
జిక్కుచు నోపఁ డయ్యెఁ దనచిత్తము నాఁపలలాటలోచనుం
డొక్కఁడు దక్క నన్యులకు నోర్వ వశంబె? ప్రసూనబాణునిన్. 83

మ. తగవున్ ధర్మము మాని యాక్రమముచేతం ధాత యప్పుత్త్రికన్
మిగులన్ మోహభరంబుచేఁ గవయఁ గామింపంగ వీక్షించి యా
భృగుదక్షక్రతునారదాదితనయుల్ ప్రేంఖజ్జుగుప్సామతిన్
నగి యీరీతినిఁ బల్కి రజ్జనకునిన్ న్యాయార్థవాక్యంబులన్. 84

క. ఓహో! పద్మజ! దురిత
వ్యూహంబున కింత యైన నోడక సుతపై
మోహముఁ గావించెదు నీ
సాహసకృత్యము వచింప శక్యం బగునే? 85

క. గురుధర్మపథస్థాపన
పరతం జరియించునీవ పాతకి వైనం
దెలుపింపఁ బోయి వెఱచిన
కరణిన్ లెన్సయ్యెఁ దగవు కమలప్రభవా! 86

ఉ. నిందకు నేకభాజన మనీతికి హేతువు పాపవల్లికా
కందము ధర్మనిర్మథనకారణ మాయతివాఃకిరాశికిన్
మందరశైల మాయురపమార్జక మూర్జపవర్జనీయ మ
న్యేందుముఖీసుఖంబు మతిహీనులు గాక మతిం దలంతురే. 87

సీ. అతిశీతభరముచే నంగంబు గంపింప
ఘనతీర్థములలోన మునిఁగె నేమొ
యుదరానలంబుచే నొడ లెల్లఁ గృశియింప
నుపవాసములు పెక్కు లుండె నేమొ

యానయానమున కోర్చి యతిదూర మేఁగి వి
శ్రుతపుణ్యభూములు చూచె నేమొ
పశుహింస కోడక బహుళవిత్తవ్యయ
సాధ్యయాగము లెన్నొ జరిపె నేమొ

చపలనయనావిలోచనాంచలచలత్ప్ర
సూనశరజాతముల కింత స్రుక్క నేని
నతఁడు గావించునట్టిపుణ్యంబు లెల్ల
నూసరక్షేత్రబీజంబు లో మహాత్మ! 88

సీ. గురుసమ్ముఖమున సుస్థిరరీతి వసియించి
సకలశాస్త్రంబులు చదువ వచ్చుఁ
బరఁగ గృహస్థుఁ డై పరతోషణార్థంబు
నిత్యాదికర్మము ల్నెఱప వచ్చుఁ
గందమూలఫలాదిఖాదనంబులచేత
జటిలుఁ డై వనవృత్తి జరుప వచ్చుఁ
గాషాయదండాదివేషముల్ ధరియించి
ధరణి సన్న్యాసి యై తిరుగ వచ్చుఁ

గాని యత్యంతయౌవనాక్రాంతదేహ
కాంతకాంతానికాయదృగంతమదన
కుంతనిశితాంతఘాతముల్ కొంత యైన
నోర్వఁగా రాదు పురుషున కుర్వియందు. 89

క. వావి దలంపదు నిందల
కై వెఱవదు ప్రాణహాని కైనఁ జకితుఁ డై
పోవఁడు కాముకుఁ డెందును
భావజు ప్రసూనబాణం బెట్టిదియో? 90

క. ఒరులకు ధర్మము లన్నియు
నెఱిఁగింపఁగ వచ్చుఁ గాని యేకాంతమునం

దరుణిపయిఁ గాంక్ష సేయని
వెర వేమియుఁ దెలియ రాదు విద్వాంసులకున్. 91

క. పరదారాసక్తుం డగు
నరుఁ డే క్రియ నెన్ని నిత్యనైమిత్తికముల్
జరిగించె నేని నన్నియు
ద్విరదస్నానోపమానవిఫలతఁ గాంచున్. 92

మ. చరణక్లేశము తీర్థయాత్ర విమలాచారంబు దంభంబు త
త్పరత న్నేర్చిననైగమాదిబహువిద్యల్ కేవలార్థార్జనా
కరముల్ విత్తవినాశహేతువులు యాగంబుల్ వివేకింపఁగాఁ
బరకాంతాస్మరకేళిలాలసమనఃపంకేజుఁ డౌవానికిన్. 93

చ. గురుల భజింప నేల శ్రుతిగూఢతరార్థ మసంశయంబుగా
నెఱుఁగఁగ నేల కానలకు నేఁగఁగ నేల మహాతపస్వి యై
తిరుగఁగ నేల భక్తి బహుదేవతలన్ భజియింప నేల య
మ్మరు నొకనిం జయించినను మానవకోటికి ముక్తి గల్గదే. 94

వ. అది గావున. 95

క. మీవంటి పెద్ద లేమియు
భావింపక యర్హ మైనపని దొరకొనినన్
ద్యావాభూమ్యంతరమునఁ
గావింపరె ప్రాణు లెట్టి కర్మము లైనన్.

క. అని తనయులు వల్కిన నా
యన లజ్జావనతవదనుఁ డయ్యును వాణీ
వనితాసక్తం బగుతన
మనము నివర్తింప లేక మరుగుచు నుండెన్. 97

క. కశచే నశ్వము నిశితాం
కుశమున గజమున్ మరల్చుకొన శక్య మగున్

గృహమధ్యమీఁదిచిత్తము
వశమే మరలింప నెట్టివారికి నైనన్. 98

వ. ఇవ్విధంబున.

మ. తనయాసక్తమనోనివర్తనకు నై ధైర్యంబుప ట్టేమియున్
గనఁగా లేక పయోజసూతి యఘయోగం బింత లేకుండ న
వ్వని సాధింపఁ దలంచె నిట్లు జనకాపత్యాదిసంబంధముల్
తనుధర్మంబులు గాని యాత్మకును భేదం బింతయుం గల్గునే? 100

క. కావున నే నీ దేహము
వేవేగను విడిచి పెట్టి వే ఱొకమేనం
గావించెద నీసతితో
భావభవోన్నతసుఖానుభవ మనిశంబున్. 101

గీ. అనుచు నిశ్చయించి యంభోజసూతి య
త్తనువు విడిచి వేఱుతనువుఁ దాల్చి
వాగ్వధూటిఁ గలిసి వర్తించి సుఖియించె
సంతసించి రపుడు సకలమునులు. 102

క. వనజభవత్యక్తాంగము
గని దిశలు పరిగ్రహింపఁగాఁ బాతకభా
జన మైనదానివలనన్
ఘననీహారంబు నంధకారము గల్గెన్. 103

చ. సలలితతేజు లౌసుతుల సమ్మతితో సృజియించి యంతటన్
జలరుహసంభవుండు పరిసర్గ మొనర్పఁగ నే ర్పొకింతయుఁ
దెలియఁగ లేక చింతిలఁ దదీయచతుర్వదనాంబుజంబులం
గలిగెను నాల్గువేదము లఖండితధర్మనియామకంబులై. 104

గీ. మఱియు బహువిధయాగకర్మములు నాశ్ర
మములు నాయాయివ్రతవిశేషములు సకల

మంత్రములుఁ బ్రణవంబు సమగ్ర మగుచు
ఛందములును సృజించె నాజలజభవుఁడు. 105

క. ఆదిస్వరవర్గంబును
నాదిస్పర్శములు నాదికాంతస్థములున్
శాది యగునూష్మవర్గము
నాదేవునివలనఁ గలిగినంతటిమీఁదన్. 106

గీ. అపుడు తనకు నైనయాత్మసంభవులకుఁ
గలుగునట్టిపుత్త్రిగణముచేత
సర్గమునకుఁ గడువిశాలత లే దని
మఱియు సృష్టి సేయ మదిఁ దలంప. 107

గీ. మనువు శతరూప యనెడునామముల నలరు
మగఁడు మగువయుఁ గలిగి రమ్మహానివలన
లాలితం బైనవర్షకాలంబువలన
జలదసౌదామినీలతల్ గలిగినట్లు. 108

సీ. అమ్మనువునకుఁ బ్రియవ్రతుం డుత్తాన
పాదుండు ననుతనూభవయుగంబు
శ్రీవర్ధితాకూతిదేవహూతిప్రసూ
తు లనంగ ముగురు కన్యలు గలిగిరి
తగ వారి రుచికకర్దమదక్షులకుఁ గ్రమం
బున నిచ్చి ధర్మవర్తనముచేత
ధర యెల్లఁ బాలించెఁ దత్సంతతులన లో
కత్రితయంబు నాక్రాంత మయ్యె

ననుచు సూతుండు పలికిన నఖిలమునులు
నాపెరాజన్యుఁ డైనస్వాయంభువుండు
బహుజలాక్రాంత మైనయమ్మహితలంబు
నెట్లు పాలించెఁ జెప్పవే యిద్ధచరిత! 109

[illegible] వారల కి ట్టనియె. 110

[illegible]

[illegible] శతరూపానం

[illegible] కా

[illegible] పత్నిఁ వినయనైపుణి మీఱన్. 111

[illegible] యేను లోకసర్గవిసర్గానర్గళప్రభావసంపన్నుండ వైననీచేత [illegible] నాకు నేఁడె కర్తవ్యం బాన తీయ వలయును, [illegible] బగుభద్రం బెయ్యది యనిన నతం డి [illegible] 112

[illegible] జేయం దలం
[illegible] లోకంబునం
[illegible] ప్రియతమార్థంబుల్ ఘటింపం గదా
[illegible] గలదె సత్కర్మ మూహింపఁగన్. 113

[illegible]
[illegible] వాలున్
[illegible]
[illegible]. 114

[illegible]
[illegible] తనయులకును
[illegible]
[illegible] తనయులకును
[illegible]
[illegible] పాత్రులకుఁ

గానఁ బితృభక్తి గలయట్టి మానవులకు
నఖిలధర్మంబు సమకూరు నతఁడు సేయు
పనులు కల్యాణయుతము లై పరఁగుచుండు
నమరపదసౌఖ్య మతనికి హస్తగతము. 115

గీ. బలకలిత మయ్యు ఘనరోగచలిత మయ్యు
మివుల సుఖదుఃఖములు తెచ్చుమేనిరీతి
సుతుఁడు గుణి యైన నన్వయోన్నతి యొనర్చు
నతఁడు ఖలుఁ డైనఁ గులము దూషితము సేయు. 116

క. అది గావునను సుపుత్రుం
డుదయించి కులంబు సద్గుణోన్నతిచేతన్
విదితముఁ జేసినఁ దండ్రికి
నది పుణ్యవిపాకయోగ మనఘచరిత్రా! 117

గీ. కాన భవదీయసద్గుణగౌరవంబు
చేత నాచిత్త మతిశయప్రీతిఁ గాంచె
నీవు తనయులతో ధరణీతలంబు
పాలనము సేయు మిఁక ధర్మపథముచేత. 118

క. పెక్కుమఖంబులు సేయుచుఁ
జక్కనిభక్తిం భజింపు సర్వేశు సతం
బొక్కఁడు సంతోషించిన
నిక్కముగాఁ దృప్తి నొందు నిఖిలజగంబుల్. 119

క. అని యానతి యిచ్చిన న
మ్మను వి ట్లను నజునితోడ మహి యెల్ల జలం
బున మునిఁగి యుండ నెక్కడఁ
దనయులతోడన్ వసింతు దైవతవంద్యా! 120

క. ధర యుద్ధరించుటకు నై
యురుబుద్ధిం జూచి తెలియ మొక్కి యుపాయం
బరవిందసంభవా! యన
నెఱిఁగి యతం డాత్మలోన నీశ్వరుఁ బరమున్. 121

యజ్ఞవరాహావతరణము

క. భావింపఁగ హరికళచే
నావిర్భావంబు నొందె యజ్ఞవరాహం
బావనజసంభవునినా
సావివరమువలన మౌనిజనవినుతం బై. 122

గీ. అంత నఖిలమునులు నాశ్చర్యవంతు లై
చూచుచుండ యజ్ఞసూకరంబు
గడియలోన మత్తగజతుల్యదేహ మై
మఱియు నతులితప్రమాణ మగుచు, 123

క. బ్రహ్మాండము నిండి పర
బ్రహ్మముక్రియ నపరిమేయభావముతోడన్
బ్రహ్మపదస్ఫూర్త్యం బై
బ్రహ్మకు నధికప్రమోదభరము నెలంగన్. 124

క. ఆతతముగ నిజవిగ్రహ
భాతి చరత్తుహినశైలపటిమ వహింపం
బాతాళమునకుఁ జని వసు
ధాతల మంతయును నెత్తి దంతాగ్రమునన్. 125

సీ. అటు లుద్ధృతం బైనయద్ధాత్రిఁ బెరుగ న
క్షతమధ్యమున బిగంబడక యుండ
నాక్రిందఁ గూర్మరాజాకృతి హరి నిల్చె
నతనిపై ఫణిగేంద్రుడు నలసటపడ

గిరులు దిక్కరులును గీల్కొల్పి లిరము గా
　　వించి విరించి యావిపులవిపుల
సారంబు మీఱఁ గుమారులతో నీవు
　　పాలింపు కావింపు బహుముఖంబు

లాదిరాజవు నీవు స్వాయంభువ! యన
నతఁడుఁ దన్నిర్మితప్రజాయుతసమస్త
భూమిచక్రంబు నతిధర్మబుద్ధిచే న
నేకవర్షసహస్రంబు లేలుచుండి. 126

క. ప్రభుతైశ్వర్యముచే ని
ర్గుణుఁ దగునయ్యాదిపురుషుఁ గూర్చి యధికద
క్షిణ లిచ్చి మునులసన్నిధి
గణనాతీతంబు లైనక్రతువులు చేసెన్. 127

వ. అంతఁ గొంతకాలంబున కమ్మహీకాంతాసంభోగపరిశ్రాంతుం డై శాంతి
వహింపం దలంచి. 128

క. అగ్రకుమారుఁ బ్రియవ్రతు
నగ్రియబలశాలిఁ బిలిచి యాత్మజ! యిఁక నీ
యుగ్రభుజాబలమున రా
జాగ్రణి వై యేలుమీ సమస్తావనియున్: 129

మానిని.
ఆ సమయంబున నంబుజసూతియు హంసతురంగమయానముచే
భాసిలుచున్ దనపార్శ్వముల న్నిజభామిని యై తగుభారతియున్
వాసిగ నందనవర్గము గొల్వఁగ భవ్యమహావిభవంబున వేం
చేసిన రాజును జిత్తములోపలఁ జెంచెనభక్తిని జేసె నతుల్. 130

పంచచామరము.
అనంతరంబునన్ వినమ్రముం డైనయాప్రియవ్రతున్
ఘనావనీతలాదిరాజ్యకామనావిదూరన

స్మరసుపయోజు యోగిరాజు మాననీయనంబుజా
సనుండు చూచి యిట్లు పల్కె సాధుభాషణంబులన్. 131

ఆ.వె. వత్స! నీవు ముక్తివాత్సల్యమునఁజేసి
రాజ్యలక్ష్మిపై విరాగి వైన
బుద్ధి లెన్న గాని పోల దనంగ రా
దైన వినఁగఁ దగు రహస్యమొకటి. 132

మ. వనవాసిత్వము మోక్షహేతువు గృహావాసంబు సంసారబం
ధనమూలం బనునట్టిమాట పరమార్థం బంచు భాషింపఁగాఁ
జన దెట్లన్నను గామసంయుతము వాంఛాదూరమై యున్నయీ
మనమే బంధము మోక్షముం గొలుపు ధీమంతుల్ వివేకించినన్. 133

సీ. నిలయంబు విడిచి కానల కేఁగినంతనే
చెడదు కామంబు నిశ్శేష మగుచు
గురుజరాభారంబు ధరియించినంతనే
యుడిగి పోవదు క్రోధ మూన మగుచుఁ
గందమూలాదిభక్షకుఁ డైనయంతనే
చనదు లోభంబు నిస్సార మగుచు
సంతతవ్రతజపాసక్తి నున్నంతనే
విడువదు మోహంబు విరళ మగుచు

నజినవల్కలములు గట్టినంతమాత్ర
మదము చెదరదు మత్సరం బెదుగ కుండ
దనఘ! యటు గాన వనవాసి యైనయంత
భూరినిర్వాణసౌఖ్యంబుఁ బొంద వశమె? 134

గీ. మనసు నిలుప లేనిమనుజుండు వనములో
నున్నయంత మోక్షయుక్తి లేదు
వహ్నిలోన నెన్నివారముల్ వైచినం
గుప్యమునకు హేమగుణము గల్గదె, 135

గీ. చిత్తశుద్ధి గన్నయుత్తమచరితుండు
నిలయమున వసింపఁ గలుగు ముక్తి
హీర మెన్నిచోట్ల నేరీతి నున్న నా
కింత యైన వికృతి నేల గాంచు? 136

సీ. అది గాన నీవు మదాజ్ఞచే గృహసీమ
వసియించి నిస్సంగవర్తనమున
నఖిలభోగంబులు ననుభవించుచుఁ బ్రజా
పరిపాలనము సేయు పరమనియతి
జన్మము ల్గావింపు సకలసద్గుణసము
న్నతిని విశ్రుతు లైనసుతులఁ గాంచు
చక్రవాళాంతరసర్వసర్వంసహా
తలము నేకాతపత్రముగ నేలు

మని ప్రియవ్రతునకుఁ జెప్పి యజ్ఞసూతి
యంత నంతర్హితుం డైన నమ్మహుండు
మనునృపాలకదత్తసమస్తరాజ్య
భారము వహించె నిజభుజాబలముచేత. 137

క. స్వాయంభువమను వపవ
గ్గాయత్తతచేతఁ గాననాంతరమునకున్
బోయినఁ బ్రియవ్రతుఁడు ధ
ర్మాయతమతి నేలుచుండె నఖిలజగంబున్. 138

గీ. విశ్వకర్మతనయ విమలసరోజాక్షి
నిందుసుందరాస్యఁ గుందరదన
భద్రచరిత యైనబర్హిష్మతీకన్యఁ
బెండ్లి యాడె నతఁడు ప్రియముతోడ. 139

వ. ఆసతియందు నాగ్ని యింద్రజిహ్వ యజ్ఞబాహు ప్రవహర హిరణ్యరోమ
ఘృతపృష్ఠ సవన మేధాతిథి వీతిహోత్ర కవి నామంబులం గల పదు

గురు తనయులం గనియె నందు సవన, కవి, ప్రహరు లనుమువ్వురు నాశాపాశంబులు వైరాగ్యలవిత్రంబులచేఁ దెగం గోసి పరమహంస మార్గంబునం జని రంత నొక్కనాఁడు ప్రియవ్రతుండు. 140

సీ. ఉత్సాహభరముచే నుల్లంబు విలసిల్ల
నంబుజాప్తప్రతిబింబ మగుచు
సుందరమణిమయస్యందనారూఢుఁ డై
యమరాద్రికిఁ బ్రదక్షిణంబు సేయఁ
దద్రథనేమిపథంబు లంబుధు లయ్యెఁ
దెలియఁ దత్సంధులు దీవు లయ్యె
నవి యాది గాఁగ సప్తాంబురాసులును స
ప్తద్వీపములుఁ బ్రశస్తంబు లయ్యె

నిట్టిమహిమంబు గావించినట్టినృపతి
యశ మవధిశైలగహ్వరాయతనసిద్ధ
కిన్నరామరసుందరీగీయమాన
మగుచుఁ జతురాస్యకల్పపర్యంత మమరు. 141

వ. ఆసముద్రంబులు లవణేక్షుసురాజ్యదధిక్షీరశుద్ధోదకంబులం బూరితంబులై విలసిల్లె తదంతరద్వీపంబులు క్రమంబున జంబూప్లక్షకుశక్రౌంచశాకశాల్మలీపుష్కరసంజ్ఞలం దలిర్చియుండె. తన్మధ్యద్వీపంబులందు జంబూద్వీపంబు లక్షయోజనాయతంబు. తదితరద్వీపంబు లుత్తరోత్తరద్విగుణంబు లై యుండు. ఆప్రియవ్రతుండు నాగ్నీధ్రముఖ్యులైనకుమారుల జంబూప్రముఖద్వీపంబులకు నధిపతులంజేసె. మధ్యద్వీపాధీశ్వరుం డైనాగ్నీంధ్రుండును భరతహరీలావృతరమ్యకహిరణ్మయోత్తరకురుభద్రాశ్వకేతుమాలసంజ్ఞలం గలకుమారులం గని యీద్వీపంబు నవఖండంబులు గావించి పుత్త్రనవకంబుల కొసంగె. వారిపేరుల నవవర్షంబు లనం బ్రసిద్ధంబు లయ్యె. ఇది భరతుని పేర భరతవర్షం బనం బరఁగె. ఇది యొక్కటియ కర్మభూమి యనం దగు. ఇతరవర్షంబులు నితర ద్వీపంబులును దేవతావిహారయోగ్యంబు లై భూలోక

స్వర్గంబు లనం దగు. ఆప్రియవ్రతపుత్త్రి పౌత్రనప్తృప్రభృతులచేత నీసకలభూతలంబును బరిపూర్ణం బయ్యె ఇది బ్రహ్మదేవుని భూలోకసృష్టి ప్రకారంబు. మీకు సంక్షేపరూపంబునం దెలియఁ జెప్పితి. సవిస్తరంబుగాఁ బలుక నెవ్వరికి నలవి గాదు. ఇంక నేమి విన వలయు ననిన సూతుని కమ్మును లి ట్లనిరి. 142

ఉ. ధాతకు నందనుల్ పదు రుదారులు గల్గిరి వారివంశ మే
ఖాతిఁ దనర్చె నమ్మనునృపాలునిపుత్త్రికిఁ గర్దమప్రజా
నేతకు నేయపత్యము జనించెను వారిచరిత్ర మంతయున్
సూత! దయాసమేత! మృదుసూక్తులచేత నెఱుంగఁబల్కవే. 143

వ. అనిన వారలకు సూతుం డి ట్లనియె. 144

క. స్వాయంభువసుత కర్దమ
జాయామణి దేవహూతి సర్వసుజనతా
గేయ సమంచితసుగుణని
కాయాంచిత కాంచెఁ గన్యకానవకంబున్. 145

వ. కళ, అనసూయ, శ్రద్ధ, హవిర్భుజ, గతి, క్రియ, ఖ్యాతి, అరుంధతి, శాంతి యనం బ్రసిద్ధంబు లైననామంబులు గలవారలం గ్రమంబున మరీచికి, అత్రికి, అంగిరసునకుఁ, బులస్త్యునకుఁ, బులహునకుఁ గ్రతువునకు, భృగునకు, వసిష్ఠునకు, అథర్వునకు నొసంగె. వారలలో మరీచికిం గళ యనుకన్యకకుం గశ్యపప్రజాపతి జనియించె. నతనికి స్వాయంభువజామాత యైనదక్షునిదుహితలు అదితి, దితి, దనువు, కాల, ఆయువు, సింహిక, మను, సురభి, వినత, కద్రువయనం బదుపురు భార్య లై రందు. 146

క. ద్వాదశసూర్యులు పర్వత
భేదనముఖు లైనయట్టిబృందారకులున్
మేదురవిక్రమయుతు లు
త్పాదితు లై రదితి యనెడుభామినియందున్. 147

క. దితికిని హిరణ్యకశిపుం
డతులితతేజుండు గలిగె నతనికి విమల
వ్రతుఁడు గలిగెఁ బ్రహ్లాదుం
డతనివలన దైత్యవంశ మధికం బయ్యెన్. 148

గీ. దనుసమాఖ్యాకకశ్యపవనజముఖికి
విప్రచిత్త్యాదిదానవుల్ విపులబలులు
గలిగి రేఁబండ్రు వారిచేఁ గడుఁ బ్రవృద్ధ
మయ్యె దానవకులము సమగ్ర మగుచు. 149

సీ. కాలాఖ్య కెనమండ్రు ఘనులు వినాశాదు
లాత్మజు లాయువు నజితవీర
వృత్రులఁ గనియె దోర్వీర్యసంపన్నులై
యందఱు దైత్యసహాయులైరి
ఘనబలాఢ్యుండు సింహికకు రాహువు జనించె
మను వనుదానికి మహితశక్తి
గలభీమసేనాదిగంధర్వవరులు ప
దార్వురు జనియించి రాసురభికి
వరగోగణములు నప్సరసలు గలిగిరి
వినత కనూరుండు విహగపతియుఁ

గ్రోధవశుఁడు గణుఁడు కోమలి యనుగయు
సిద్ధపతులు కద్రువ కిద్ధబలులు
శేషముఖ్యు లగునశేషసర్పాధిశు
లాత్మభవులు పుట్టి రనఘులార! 150

గీ. అమ్మరీచికి నందనుఁడైనయట్టి
కశ్యపమునీంద్రుసంతానగౌరవమునఁ
ద్రిభువనంబును బూర్ణమై తేజరిల్లె
నతఁడు సూవె ప్రజాకర్తలందు ఘనుఁడు. 151

వ. మఱియు బ్రహ్మమానసపుత్త్రుఁ డైనయత్రికి ననసూయాదేవియందు బ్రహ్మవిష్ణుమహేశ్వరాంశంబులఁ జంద్రదత్తాత్రేయదూర్వాసు లన ముగ్గురు కుమారులు గలిగిరి. అంగీరసునకు శ్రద్ధ యనుకన్యయందు నుచర్థ్యుండు బృహస్పతియుం గలిగిరి. పులస్త్యునకు హవిర్భుజ యనునంగనామణియందు నగస్త్యుండు గలిగి మహాప్రభావసంపన్నుం డయ్యె. అనంతరంబ విశ్రవ స్సనుతనయుండు పుట్టె ఆవిశ్రవస్సునకు నిలబిల యను భార్య వలనఁ గుబేరుండును, గైకసి యనుదానివలన రావణకుంభకర్ణ విభీషణులును బుట్టిరి. పులహునకు గతి యనుసతియందుఁ గర్మశ్రేష్ఠాది పుత్త్రత్రయంబును భార్యాంతరంబున నఱువదివేవురు వాలఖిల్యులుం గలిగిరి వసిష్ఠుఁడరుంధతియందు శక్తిప్రముఖులం గనె. భృగునకుఁ బుత్త్రపౌత్రాదులచేత జగత్త్రియంబు వ్యాప్తం బయ్యె. ఇట్లు బ్రహ్మదేవుండు సకలప్రజాసర్గములఁ గావించి భూర్భువస్స్వర్మహర్జనస్తపోలోకంబుల కంటె నుపరిభాగంబునఁ బ్రకాశమానం బగు సత్యలోకంబునందు దురవలోకం బైనతేజంబునం బ్రకాశించుననేక సహస్రయోజనవిస్తీర్ణం బైన సభామంటపంబున నాసీనుం డై. 152

సీ. తమచేత నైనయుత్తమచేతనగుణంబు
చతురతచేఁ బ్రజాపతులు దెల్ప
హితవృత్తి బృందారకేంద్రాదిదిక్పతుల్
ముకుళితహస్తు లై మ్రోల నిల్వ
నఖిలవేదాంతసిద్ధాంతప్రకారంబు
సనకాదియోగీంద్రజనము లడుగ
వదనాంబుజమనోజ్ఞసదనంబున వసించి
భారతి నవనవప్రౌఢి నూవ

సురయువతు లాడ గంధర్వవరులు పాడ
సిద్ధగంధర్వఖేచరాశేషదివిజ
ముఖ్యు లందఱు భజియింప ముజ్జగంబు
లేలుచుండు మహైశ్వర్యశాలి యగుచు. 153

సీ. గానం నకార్య మిదానీం సుఖేన వి
శ్రమ్యతాం గంధర్వసముదయేన
నాట్యప్రసంగాయ న హి సమయౌచితీ
ప్రోచ్చల్యతా మప్సరోగణేన
పాపఠ్యతాం నైవ పరమార్థజిజ్ఞాస
యాద్య వేదాంతిసమాజకేన
పరిచితాన్యోన్యజల్పై రలం స్థీయతాం
మౌనేన దేవతామండలేన

భారతీరమణో ఽధునా పరమపురుష
భావనాపావనసుధానుభవవశేన
చిర మనుక్రీడతే యంచుఁ దిరుగుచుందు
రజునిసభయందు వేత్రహస్తాగ్రసరులు. 154

సీ. భవసుఖంబులు రోసి పరిమితస్వర్గాది
భోగంబులందు విరాగి యగుచు
నఖిలవేదాంతవాక్యగతతాత్పర్యప
ర్యాలోచనము చేసినట్టిమౌని
యగ్న్యహస్సుక్లోత్తరాయణాధ్వంబుల
వెంబడిఁ జని చని విపుల మైన
కమలసంభవునిలోకంబు ప్రవేశించి
కల్పక్షయావధికముగ నచట

ధాతయుపదేశ మొనరింపఁ దత్త్వసరణిఁ
గరతలామలకము గాఁగఁ గాంచి యంత
నతనితోఁ గూడఁ జెందు మహాత్ములార!
యుత్తమోత్తమ మైనసాయుజ్యముక్తి. 155

వ. అట్టిచతురాస్యునకు నాయుష్కాలంబు నిజమానంబున శతవర్షపరిమాణం
బట్టి యెట్టు లంటి రేని. 156

సీ. లఘువర్ణపాతకాలము నిమేషం బగు
నదియు మాత్రాసంఖ్య నతిశయిల్లుఁ
బరఁగ నిమేషముల్ పదియు నెన్మిది యైనఁ
గాష్ఠ ముప్పది యవి కళ యనఁ దగుఁ
గళలు ముప్పది యైనఁ గలుగు క్షణం బన
నవి యాఱు ఘటికాసమాఖ్యఁ గాంచుఁ
దద్యుగళము ముహూర్తం బవి ముప్పది
యొకయహోరాత్ర మై యొనరి యుండు

నవి పదేను గ నొకపక్ష మవియ రెండు
మాస మమ్మాసములు రెండు మఱియ ఋతువు
మూఁడుఋతువుల నయనంబు మొనసి యుండు
నయనములు రెండు సౌరాబ్ద మనఁగ నుండు. 157

గీ. అట్టిసౌరాబ్ద మొక టైన నమరుల కొక
దివస మావెంబడిన వచ్చుదివ్యవత్స
రములు పం డ్రెండువే లైన రమణ నదియు
దేవతాయుగసంజ్ఞ యై తేజరిల్లు. 158

గీ. అమరయుగములు వేయింట నజుని కొక్క
పగలు చను శర్వరియు నట్లు పరఁగుచుండు
నట్టిదినములచే నై నయబ్దశతము
వనజసూతికిఁ బరమాయు వనఁగ నొప్పు. 159

క. ఈతెఱఁగున దీర్ఘాయువు
చేతన్ విలసిల్లునట్టిసృష్టికరుండున్
జేతోవీథిని గర్వస
మేతుఁడు గాఁ డిది యసత్య మెంతయు ననుచున్. 160

క. కాన నత్యల్పతర మైనకాలమునను
సిరులు దొరకిన గరువంపుజీఁకటిఁ బడి

కన్నుఁ గాననిరాజ్యాంగణముఁ జూచి
యపహసింతురు ధీమంతు లైనవారు. 161

మ. నరవిన్ బ్రహ్మచరిత్ర మీకరణి నే సంక్షేపరూపంబుగా
నిరవొందన్ వచియించితిం ధరణిలో నెవ్వారు కీర్తించినన్
స్థిరదీర్ఘాయువు పుత్త్రపౌత్త్రు లధికశ్రేయోవిశేషంబు భా
స్వరసామ్రాజ్యము గల్గి వర్ధిలుదు రాచంద్రార్కతారంబుగన్. 162

శా. సత్ప్రాభానిలపూతనాస్తనరసాస్వాదైకపాండిత్య! స
త్యప్రేమాన్వితభాషఘోషవనితోద్యత్కామకేళీవిలా
సప్రావీణ్య! కథాభిధామరనదీసంక్షాళితాశేషలో
కప్రాప్తాఖిలపంక! పంకరుహవీక్షా! మోక్షలక్ష్మీప్రదా! 163

క. సంసారమానసాంతర
సంసారవిమోహతిమిరసముదాయభిదా
హంసా మునిహృదయసరో
హంసా కంసారి చిత్సుఖైకరిరంసా! 164

పంచచామరము:

వికస్వరారవిందకాంతివిభ్రమాన్వితాంఘ్రికా
బకాసురానుహృత్ప్రతాపభవ్యకాంచనాంశుకా
శుకాదియోగిగీయమానశుద్ధచిద్విలాసకా
నకామకోపలోపకృత్ప్రసన్నచిత్తతోషకా. 165

గద్యము

ఇది శ్రీమదనగోపాలకృపాప్రసాదలబ్ధకవిత్వచాతుర్య దంతులూరివంశ్యవర్య
ధనంజయగోత్రపవిత్ర వేంకటరాజపుత్ర సకలకవిగణగేయ
బాపక్షమాపాలనామధేయప్రణీతం బైనమూర్తిత్రయోపా
ఖ్యానంబనుమహాప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము

మూర్తిత్రయోపాఖ్యానము
తృతీయాశ్వాసము

శ్రీసత్యాకారధర!
శ్రీసత్యానందజనక! చిద్యోగమహో
ల్లాసత్యాజనభవగద!
నాసత్యోన్నామవార నందకుమారా! 1

వ. అవధరింపుము. 2

గీ. అనఘు లగుశౌనకాదిసన్మునులతోడ
సూతుఁ డి ట్లను నధికవినీతుఁ డగుచుఁ
బరమపురుష! రజోగుణప్రథిత మైన
మూర్తి వివరించితిని మీకు ముదముతోడ.

గీ. అనిన వారలు సంతోష మావహిలఁగ
సూతుతో నిట్టు లనిరి ప్రస్ఫుటము గాఁగఁ
బూర్ణసత్వాఢ్యుఁ డై యాదిపురుషుఁ డెట్లు
జగము లన్నియు రక్షించెఁ జక్రి యగుచు. 4

విష్ణుచరిత్రము

ఉ. నావుడు రోమహర్షణునినందనుఁ డప్పుడు మోద మందుచున్
శ్రీవనితామనోహరునిఁ జిత్తమునం దగ నిల్పి మ్రొక్కి వి
ద్యావిభవాఢ్యులార! సుమహత్తరవిష్ణుచరిత్ర మంతయున్
ధీవినుతప్రభావుఁ డగుదేవగురుండు నుతింప శక్తుఁడే? 5

క. కావున నానేర్చినగతి
తో విశదము గాఁగ మీకుఁ దొడరి వచింతున్

పావనులారా! వినుఁ డని
యావేదవ్యాసశిష్యుఁ డనియెం బ్రీతిన్. 6

సీ. మంజుతేజఃపుంజమణికిరీటముతోడఁ
గమలారిమిత్రనేత్రములతోడఁ
గనకమయోల్లసత్కంకణంబులతోడ
వర్ణనీయోర్మికావళులతోడ
గండమండలనటత్కుండలంబులతోడఁ
గౌస్తుభగ్రైవేయకంబుతోడ
శ్రీవత్సవత్సరాజితలాంఛనముతోడఁ
గలుము లిచ్చుచు నుండుగరితతోడఁ

జారుశింజానవేదమంజీరయుగళ
ఘనఝళంఝళరావసంక్రాంతదశది
శాంతరాళసముజ్జ్వలత్కాండకాంతి
విదితుఁ డై యాదిపురుషుండు విష్ణుఁ డయ్యె. 7

క. ఈరీతితోడఁ దనరుచు
నారాయణుఁ డనఁగఁ బరఁగి నారములందుం
ధీరతతోఁ గల్పాది ను
దారతఁ బవళించె శేషతల్పమునందున్. 8

గీ. అప్పతీయ మైనయాయుదకమునందు
యోగనిద్రఁ జెంది యున్నయట్టి
కమలనయనునాభిఁ గమలంబు జనియించె
సురతరప్రమాణయుక్త మగుచు. 9

గీ. అట్టిజలరుహంబునందు సముద్భవం
బయ్యె ముఖచతుష్టయంబుతోడఁ
గమలజుం డటంచు గణుతింప సర్గని
ర్మాణకౌశలప్రవీణుఁడై. 10

క. జనియించి పద్మజుం డా
య్యన వసియింపంగ నంత హరికర్ణమలం
బున మధుకైటభనామక
మనుజాశనయుగము గల్గె మదయుక్తం బై. 11

సీ. ఘనతరాంజనగిరిగైరికఝరిఁ బోల్చు
చరు లన రక్తలోచనము లమరఁ
గాలమేఘోద్భూతగర్జితధ్వను లన
స్ఫారతరాట్టహాసంబు లలరఁ
బ్రళయకాలాంతకప్రకటవక్త్రాకృతిఁ
గనుపట్టునాస్యయుగ్మంబు వెలయఁ
బాతాళగహ్వరబహిరాగతాహిద్వ
యము లన దంష్ట్రాయుగములు మెఱయఁ

బంకజాసనుఁ గనుఁగొని పలుకరించి
యతులితం బైనజఠరాగ్ని నణఁప నేఁడు
సురుచిరం బైనభోజ్యంబు దొరకె ననుచుఁ
దీవ్రగతిఁ బట్టె నసురులు దివురుటయును. 12

సీ. జలజభవుఁడు వారలఁ జూచి భయముచేఁ
బలుమఱు బ్రహ్మణ్యభాషి యగుచుఁ
గనదుత్తరీయశిఖాబంధములు జాఱఁ
బఱచి పంకజదళాంతరములందు
డాఁగి యాగోవిందు యోగనిద్రాసక్తుఁ
దెలుపుప్రావీణ్యంబుఁ దెలియ లేక
యొప్పగా హరిఁ బొంది యున్నట్టియాయోగ
నిద్రను సంస్తుతి నియతిఁ జేసి

మేలుకొలుపెద ననుచు గంభీరమృదుల
ఘుమఘుమారావవాక్యనిర్ఘోష మమర

భక్తి మీఱంగ నామ్నాయసూక్తిరచన
వెలయ ముకుళితహస్తుఁడై వినుతిఁ జేసె. 13

గీ. యోగనిద్రాస్వరూపిణి! యోభగవతి!
సకలలోకైకమాత! యోచంద్రవదన!
చారుకిసలయపాణి! లోచనజితైణి!
రుచిరపికవాణి! పరమపూరుషునిరాణి! 14

గీ. తపనునం దున్నయట్టిప్రతాపశక్తి
దహనునందుఁ దిరంబైనదాహశక్తి
చందురునియందుఁ గనఁబట్టుశైత్యశక్తి
యీశ్వరునిపందుఁ జిచ్ఛక్తి వీవ కావె? 15

ఉ. అంబువు లిచ్చు నాకస మహర్నిశముం బవనుండు వీచు ని
త్యంబును దారకల్ వెలుఁగు ధాత్రి వహించు నహీశ్వరుండు శీ
ర్షంబుల వీతిహోత్రుఁడు ప్రశంసకు నెక్కు నముద్గతార్చి యై
యంబ! దయావలంబ! నయనాంచలతాపకశాసనంబునన్. 16

గీ. అజ్జభవుఁ డిట్లు వినుతింప హర్ష మొంది
యంబుజోదరునేత్రహృదంతరాస్య
వివరములనుండి యాయింతి వెడలునపుడ
మిహిరశశిలోచనుఁడు హరి మేలుకొనుచు. 17

మధుకైటభులవధ

గీ. లేచి కూర్చుండి యంత నల్దెసలు చూచి
యుద్ధసన్నద్ధులై నమహోన్నతాళి
విపులదేహుల రాక్షసవీరవరులఁ
గట్టెదుర నున్నయామధుకైటభులను. 18

క. కనుఁగొని ఘనతరరోషము
మున జనితము గాఁగఁ జక్రమున వేయుటయుం

దనుజాధీశునిదేహము
తునియఁగఁ జేయంగ లేక దూఁదియపోలెన్. 19

శా. వ మ్మైనం గని వీరి కీయసమదుర్వారప్రతాపాన్వయం
బెమ్మైఁ బుట్టిన దేమహత్త్వ మని తా నెంతే ఘనాశ్చర్యరో
షమ్ముల్ మానసవీథిఁ బర్వఁ బ్రబలోత్సాహప్రభాశాలి యై
రమ్మోరీ! యని కైటభుం గదిసె శౌర్యస్ఫూర్తి శోభిల్లఁగన్. 20

వ. కదిసిన నదరిపడి యుదుటుమదంబునం గొదమసింగంబుపగిదిం బొదలుచు శిరం బదిలి కదల గదల నదరంట వ్రేసిన మఱిం గడఱినకోపంబున మదనగురుండును బదములు నేలకుఁ గుదుర నమిమి శిరంబున మెదడు చిదుర్పలు వెదజల్లం బొడిచిన నొడిచిపట్టి జలంబులం బుడబుడధ్వానంబు వెలయం బడవైచిన నడుగుపట్టి కడిమి మెఱయఁ బొడచూపి మడమలం బిడికిళ్ళఁ గడఁవడి నొడలు వడవడ వడంకఁ గడింపరోసంబునం బడ నడచి నడుముం గడకాళ్ళ నొడిసి పట్టి పొడవెత్తి విసరి వైచిన వాఁడు నవుడుఁ గఱచి పిడుగుంబోని కరతలంబున నడనెత్తి యురువడిం జఱచినం గట్టిల్కి దీపింప బెట్టిదంబుగాఁ బుట్టచెండుపోలిక నెట్టన నెగర వైచిన బిట్టెగసి గుట్టు చెడక తొట్టినతమకంబునఁ జుట్టువాగ్గలజగజెట్టిం జుట్టుముట్టి పట్టెసంబునం జట్టుపలమీఁదం బిట్టు కొట్టిన నంతరిక్షంబున కెగసి రమాకాంతుండు నత్యంతామర్షంబునం గొంతతడవు చింతాక్రాంతుం డై దంతపీడనంబుఁ జేసి యుగాంతకాలుండునుంబోలె నత్యంతక్రోధాగ్నికీలాసంతతు లుప్పతిల్లఁ గాలదండంబుంబోని భిండివాలంబునం బొడిచి యుద్దండప్రచండనందకమండలాగ్రంబున నద్దనుజవీరు భుజమధ్యంబున నేసిన ఖండనాంగణంబునం గొండపగిదిం బడి కొండొకసేపు మూర్ఛిల్లి తెండఁపడి యుండి వెండియు నఖండితప్రతాపంబునఁ గుండలీకృతకోదండుం డై యద్దనుజుండు శరాసారంబు పరఁగించునప్పుడు పరివేషమధ్యంబున మరీచికాజాలంబుల నిగుడించుమార్తాండు ననుకరించుచుఁ బుండరీకాననుగుండియ లవియ నట్టహాసం బొనర్చి యార్చుచు గ్రొచ్చుచు నిట్లన్యోన్యధనుర్దళనంబుల మిథఃకచాకర్షణంబుల నానావిధరణవిహరణంబులఁ బోరుచుండ యుద్ధసన్నద్ధుం డై వాఙ్మనసాగణ్యప్రథనసైపుణ్యంబునం బ్రథితుం డైన

మధువుం బై వచ్చి పెచ్చినపరాక్రమంబునం బెచ్చు పెరిగి కచ్చుకొన్న
మచ్చరంబున నచ్యుతుం బొదివినం బెన్నుద్దులైనయయ్యిద్దరితో గద్దరితనం
బునం బోరాడి పంచసహస్రదివ్యవర్షంబులు చనినం దనబలంబుకన్న
వారలబలంబు ఘనం బగుట నిశ్చయించి వంచనంబునం గాని వీరలం
బంచత్వంబు నొందింప రా దని యెంచి మతివిశేషంబున నప్పంచశర
గురుండు పంచాస్యడింభకంబుల కైన యయి మించునక్తంచరవీరుల కి
ట్లనియె. 21

గీ. దానవాధిపులార! యుద్ధామమైన
మీబలప్రౌఢి కే మది మెచ్చి యిపుడ
తావకాభీష్టము లొసంగఁ దలచినాఁడ
వెఱ పుడిగినాఁడ వరములు వేఁడుఁ డనిన. 22

గీ. అట్టిమాటకు మదిలోన నట్టు కినిసి
నీకు నే మేమిటను వెత్తి మాకుఁ జెపుమ
లజ్జ యంతయు మదిలోన నుజ్జగించి
యేల పలికితి వీ విట్టిజేలపలుకు? 23

మ. ఒకయింతైనబలంబున న్మహిమ నత్యుగ్రప్రభావంబునం
బ్రకటీభూతపరాక్రమస్ఫురణసంభద్వైభవస్ఫూర్తిఁ దా
వకదౌర్బల్యము మాకు నీఁ దగునె యీవా నేమియుంగాన కూ
రక య ట్లుండి వరంబు లిత్తు నని దుష్ప్రజ్ఞావిశేషంబునన్ 24

మ. ధను వైనం దగఁ బూని కాని గదచేతం బట్టియే కాని ము
ఖ్యనిజాస్త్రప్రకరంబులో నొకటి చక్రం దాల్చియే కాని మిం
చినశౌర్యంబున మమ్ము గెల్చి విజయశ్రీఁ బొంది యి ట్లంటివో
యెన మై యోహఁసాహసం బెనఁగి మ మ్మి ట్లంటివో యోహరీ!. 25

క. పలుకనిశౌర్యమువాఁడం
బలహీనుఁడ విడువుఁ దనుచు బ్రతిమాలక యీ

పలుకులు పలుకం దగునే?
వలసిన నిచ్చెదము కొనుము వరములు నీకున్. 26

చ. అన విని విష్ణుఁ డిట్టు లను నాదనుజేంద్రులతోడ ధీరుఁ డై
ఘనతరశౌర్యవంతులు ప్రకాశితసత్త్వవచోగరిష్ఠులుం
గనుక వరంబు మీవలుకుఁ గైకొని వేఁడెద వీఁగి పోక మీ
తనువు లొనంగ నిప్పుడ వధం బొనరించి ప్రియంబు నందెదన్. 27

గీ. ఇట్టు లభియాతి వేఁడిన నెలమిఁ బొంది
ఘనతరస్ఫూర్తి నామధుకైటభాఖ్య
రాక్షసులు నీవు కోరువరంబు లొసఁగి
తిమి బలంబులు వెలి గా వధింపు మనిన. 28

చ. ముదము వహించి విష్ణుఁడు సముద్భటవృత్తిని వారి నిద్దఱం
జెదరఁగఁ బట్టి యూరువులఁ జేర్చి శిరంబులు రెండు వాలుచే
నదయతఁ ద్రుంచె నంతన మహాద్భుతవృత్తిని మస్తకోత్థ మై
మెదడు జలంబుపై నిగుడ మేదిని నాఁ బ్రభవించె నత్తఱిన్. 29

గీ. ఘనతరం బైనమేదంబు వనములందుఁ
గడలుకొని పూతిగంధంబు విడువకున్న
నతి సుగంధంబుఁ గావించె నచ్యుతుండు
నాఁడు మొదలుగఁ బృథివి గంధవతి యయ్యె. 30

వ. అట్టినారాయణుండు నిజనాభికమలసముద్భూతచతురాననవిరచితలోకంబుల యందు దుష్టనిగ్రహశిష్టపరిపాలనంబు సేయుటకై మత్స్యాద్యవతారంబు లనేకంబులు ధరియించె నని చెప్పిన నత్యంతహర్షంబున మనంబు లుప్పొంగ సూతునకు శౌనకాదు లి ట్లనిరి. 31

గీ. సూతనన్ను నిజనకృతస్తుతినమేత
భవదుదీరితహరికథాభవ్యతరసు

[illegible]ఖ్యానము మాకుఁ దనివి దీర
[illegible] గాఁపున వేఁడెద మవధరింపు 32

మత్స్యావతారకథనము

[illegible] విష్ణుఁ డెట్టివేళ విహరించె మీనమై
[illegible]ని యెన్ని రూపములు ధరించె?
[illegible] దైన[illegible]యవతారభేదంబు
[illegible] వచింపు మనుట కలరె. 33

[illegible] [illegible]కుం డి ట్లనియె. 34

[illegible] [illegible]సంప్రశ్నం
[illegible]నన కైన నలవియె పొగడన్
[illegible]త్రై[illegible]వచే
[illegible] నిపుడు సురుచిరఫణితిన్. 35

[illegible] [illegible]ని యి ట్లనియె. 36

[illegible] [illegible]వాకీశ్వరుఁ డొక్కరుండు ఘనుఁ డుద్యత్కీర్తి సత్యవ్రతుం
[illegible]ధర్మవర్తనుఁడు విష్ణుంగూర్చి నిష్ఠం దపం
[illegible] లెల్ల నప్పు నౌ నంచున్ మునిన్ మెచ్చ ని
[illegible] మొప్పఁ జేసెఁ దగ విద్యాయోగసంపన్నుఁడై. 37

[illegible] [illegible] డొక్కనాఁ డధికభక్తి
[illegible] [illegible] హరి గుఱించి
[illegible] నుండంగఁ దవిలి యొక్క
[illegible] [illegible] గానుపింప. 38

[illegible] [illegible]బకంబు నవలికిం ద్రోచిన నది మనుష్య
[illegible] మహారాజ! నీవజ్ఞం బ్రతికెద నని వచ్చితి నన్నుం దిగఁ

[redacted]

ద్రోయం దగునే యానీరు గలంచి దాశజాలంబులు జాలంబులం బట్టుదు రనియు బలవంతంబు లైనపాఠీనంబులు భక్షించు ననియుఁ బాపవర్తనంబు లై జనంబు లెర చూపి మత్స్యబంధనాదికంబులం బట్టుదు రనియు నిన్నుఁ జేర వచ్చితి నీవు కృపానిధివి నన్ను రక్షింపు మనిన నాన్నృపా లుండు దయాళుం డగుచు జలకుండికయందు జలచరశాబకంబు నిడి నిజ గృహంబునకుంగొనిచని విజనప్రదేశంబున నునిచిన నచిరకాలంబున కుండిక నిండిననద్దయాపరుండు వే యొకగొప్పకొప్పెరయందు నుంచె నంత నది యునుంగొంత సమయంబునకు నిండి యమ్మండలేశ్వరున కిట్లనియె. 39

గీ. రాజ! నీచేత నేను సంరక్షఁ జెంది
యుండుటను జేసి యుండ నిక్కుండ చాల
దొక్కసలిలాశయమున నన్నుంచు మనిన
నట్లనే యని యొకతటాకాంతరమున. 40

క. ఉనిచిన నమ్మఱునాఁటికి
ననిమిష మనిమిషుల కైన నాశ్చర్యముగా
ఘనమహిమాన్విత మగుచున్
దనతను వమ్మడుఁగు నిండఁ దాఁ బెరుఁగుటయున్. 41

క. సత్యవ్రతుఁ డందులకై
యత్యద్భుతరసముఁ గాంచి యత్తఱి మీనా
పత్యము నంబుధిఁ జేర్చిన
నత్యాయతభీతిఁ బల్కె నది యాతనితోన్. 42

గీ. రాజ! నన్నేల యీయంబురాశిలోన
వైచెదు జలగ్రహంబులు వచ్చి మ్రింగు
జాలికులు పట్టుదురు కృపాశాలి పీవు
నన్ను విడనాడఁ దగునె యనాదరమున. 43

ఆ.వె. అనిన నృపవరుండు సత్యవ్రతమ్మునీ
చరిత ని న్నెఱుంగఁ జాల నేను
న న్నలంప నేల? నాయందుఁ గృపఁ జేసి
తెలుపు నీస్వరూప మలఘుచరిత! 44

ఆ.వె. అనిన ద్రవిడనాథు నధికదయార్ద్రమౌ
వీక్షణమునఁ జూచి యాక్షణంబ
యలఘులక్షయోజనాయతదేహ మై
యనియె మీనరాజ మతనితోడ. 45

మత్తకోకిలము.

ఓనరేంద్ర! యనాదిశూన్యుఁడ నొప్పువిష్ణుఁడఁ గాని నే
మీనమాత్రము గాను ని న్మది మెచ్చి దర్శన మిచ్చితిన్
గాన లే రితరుల్ మదాకృతిఁ గాన సర్వజగంబులన్
మాననీయుఁడ వౌదు వీ వసమానసత్యదయానిధీ! 46

వ. అని మఱియు నొక్కవిశేషంబు సెప్పెద నాకర్ణింపు మని యి ట్లనియె 47

సీ. ఈదినం బాదిగా నే డహోరాత్రముల్
సనఁ బద్మజునకు వాసరము నిండు
వేలలు గడచి యవ్వేళ నంభోరాసు
లేడును భూచక్ర మెల్ల ముంచు
సకలౌషధీబీజసహిత మై యొకనౌక
గనవచ్చు దానిపైఁ గడఁక నీవు
సప్తమహర్షీంద్రసహితంబుగా నుండ
నగపడు నొక్కపా మందుచేతఁ

గట్టుఁ డాతరి నాదుశృంగంబునందుఁ
బ్రళయసమయసముద్భూతపవనవేగ
చలితజలరాశికల్లోలసముదయములఁ
జలన మందక యుండు నోజనవరేణ్య! 48

క. ఆవిలయాంబుధియందు న
నావిలకేవలచిదాత్మకానందముతో
నే విహరించుచు నుండెద
వావిరె వాక్పతికిఁ దెల్లవాఱినదాఁకన్. 49

వ. అంత. 50

గీ. భావికల్పప్రతాప యీభావికల్ప
వేళ నీ కిచ్చువాఁడ నుద్వేలభూతి
నమరుచున్నట్టిమన్వంతరాధిపత్య
మమరులకు నీవు మాన్యుఁడ వై చెలంగ. 51

క. అని కైతవరాజీవం
బనుపమదేహంబుతోడ నంబుధిఁ జెందన్
మనుజేశుఁడు కల్పావధి
దినము ప్రతీక్షించుచుండ వి గ్గన నంతన్. 52

క. వారిజభవునకు దివసము
పూరిత మై రజని యైన భూరితరంగో
ద్గారము లై వారాసులు
ధారుణితల మాక్రమించెఁ దత్సమయమునన్. 53

గీ. సాధ్వసాఖ్యాకసంతమసంబు వాసి
రాజుహృదయారవిందంబు తేజరిల్ల
నార్యమునివర్యసంసేవ్య మగుచు నొక్క
తరణి చేరువఁ గన నయ్యెఁ దరణివోలె. 54

సీ. సప్తమహాఋషిసకలౌషధీబీజ
యుత మైననావలో నతఁడు నెక్కి
యున్నచో నొకమహాపన్నగం బగపడ
నది రజ్జువుగఁ జేసి యక్కలంబుఁ

గవటవాశ్చరముశృంగమున నంటఁగఁ గట్టి
యారాత్రి గడపుచున్నంతలోన
సత్యలోకావాససకిలసద్ధమునీంద్ర
సముదాయయోగిసంఘములతోడ

నధికనిద్రాపరుండైన యబ్జసూతి
యాననంబున వెడలునమస్తవేద
సమితి హరియించి సోమకసంజ్ఞదనుజుఁ
డంబునిధిఁ జొచ్చె నధికదర్పంబుతోడ. 55

క. చొచ్చిన సోమకుఁ గనుఁగొని
మచ్చరమునఁ బెచ్చుపెరిగి మత్స్యకులేంద్రుం
డచ్చపుభిరుసున నుదరము
వ్రచ్చి శ్రుతులు మగుడఁ దెచ్చి వర్ణితయశుఁ డై. 56

గీ. విలయరాత్ర్యంతమున నిద్రఁ దెలిసినట్టి
పద్మభవునకు నొసఁగె నాపరమపురుషుఁ
డపుడు హర్షించి చతురాస్యుఁ డంబుజాక్షు
నతులవాక్ప్రౌఢి మెఱయ సంస్తుతులు చేసె. 57

వ. అంత. 58

క. ఓడపయి ఋషియుతంబుగ
వేడుకతో నున్నద్రవిడవిభుఁ డతిసుకృత
క్రీడన్ వైవస్వతుఁ డన
నేడవమన్వంతరంబు నేలుచు నుండెన్. 59

క. అని మఱియును సూతుం డ
మ్మునిముఖ్యులఁ జూచి యింక మురదానవమ
ర్దనుఁ డురుకమఠాకృతిఁ దా
ల్చినకథ వినిపింతు నని వచింపఁ దొడంగెన్. 60

కూర్మావతారకథనము

సీ. మున్ను వృత్రారాతిముఖ్యులై నిర్జరుల్
జలజాక్షభారతీశ్వరులఁ గూడి
యేయుపాయంబుచే నెల్లదేవతలకు
జరయు నంతము లేనిసౌఖ్య మమరు
నని విచారము చేసి యైకమత్యంబుచే
బలవంతు లైనదైత్యులను గూర్చి
క్షీరాబ్ధి మథియింప సిద్ధాంత మొనరింప
నప్పుడు సర్వజ్ఞుఁ డైనయట్టి

చక్రపాణి దివిజచక్రంబుఁ గనుఁగొని
పలికె మందరాఖ్యపర్వతంబుఁ
గవ్వముగ నొనర్చి కడిఁదిశేషునిఁ దఱి
త్రాడు చేసి యబ్ధిఁ దఱువ వలయు. 61

క. అని పల్కినహరిమాటలు
విని వినయసమేతు లగుచు విబుధప్రవరుల్
చని రందఱు కుధరోత్పా
టనయత్నంబునకు నుద్భటత్వము మీఱన్. 62

వ. అంత. 63

సీ. అలఘుదిగ్గజకుంభములు చురుక్కన శాత
శూలాయుధాగ్రముల్ కొనిపి కొనిపి
శేషచూడామణిశ్రేణికల్ చెదరంగ
విపులకుద్దాలముల్ వేసి వేసి
భుజగాంగనాగర్భపుటవిభేదనము గాఁ
దతఖనిత్రములచేఁ ద్రవ్వి ద్రవ్వి
యతలవాసులగుండియలు ప్రీల నాభీల
కులిశకోణములచే గ్రుచ్చి గ్రుచ్చి

పటుతరాన్యోన్యసంబంధభయదదీర్ఘ
భుజలతాపాశములఁ జుట్టి పొదవి పొదవి
దోర్విభవులగర్వయుతులై సువర్వవర్యు
లందఱుఁ బెకల్చి రమ్మందరాచలంబు.

మానిని.

బాహుపరాక్రమబలాధికుల్ బలభంజనాదిసురాసురుల్
సాహసంబున నల్ల మందరశైల మట్లు పెకల్చి సో
త్సాహులై యమృతాంబురాశి విశాలవేలకుఁ దెచ్చి శే
షాహివల్లభుఁ బిల్చి సానునయాంచితోక్తులు మీఱఁగన్.

వ. ప్రసన్నుం జేసి.

క. తఱిత్రాడుఁ జేసి యందఱు
మఱిమఱి యుత్సాహభరము మనములఁ బెరుఁగం
దఱువఁగఁ జొచ్చిరి జలనిధి
నెఱయన్ బలవంతులై నిర్జరదైత్యుల్.

వ. అనసమయంబున.

ఉ. పట్టుఁడు పట్టుఁ డంచు సురపంక్తులు పల్కఁగ దైత్యపుంగవుల్
వట్టిగ మా కశక్య మలిభార మటంచు వచించుచుండఁగాఁ
బట్టియునట్టిశేషఫణిపాశముతోన మునింగె నంత నే
వట్టున నిల్వ లేక గిరి భవ్యసుధాబ్ధిజలాంతరంబునన్.

క. గిరి యనుపతంగబింబము
శరనిధిమధ్యమున మునుఁగుసమయంబున ను
ద్ధుర మగువియోగకలనన్
సురచక్రము లాత్మలందు క్రుస్కుచు నంతన్.

గీ. ఏల యాలోచనము సేయ? నేల విపుల
శైల ముత్పాటితము చేసి జలధి వైవ?
నేల శేషున కాయాన మింత సలుప?
యత్న మంతయు వైఫల్య మందె నిట్లు.

వ. అని వితర్కించుచు.

సీ. ఎవ్వనియాజ్ఞచే నెల్లలోకములును
సంరక్ష నొందు శాశ్వతము గాఁగ
నార్తులమొఱ యెవ్వఁ డాలించి నిర్హేతు
కరుణాసముద్రుఁ డై కాచుచుండుఁ
దనపదాబ్జములె నమ్మినవారి కెవ్వాఁడు
కోరిక లెల్ల నీడేఱఁ జేయు
నాత్తచక్రాయుధుం డై నయెవ్వని కసా
ధ్యంబు లే దీజగత్త్రియమునందు

నట్టిలక్ష్మీమనోనాథుఁ డాదిపురుషుఁ
డంబుజవిలోచనుండు నిత్యంబు మాకు
రక్షకుఁడు గల్గ నీవిచారంబు లేల?
యఖిలకార్యంబులను శుభం బావహిల్లు

క. అని సురలు పల్కుచుండఁగ
ననుకంపాశాలి యగుచు నగ్గిరి యెత్తన్
మనమునఁ దలంచి విష్ణుఁడు
ఘనదేహముతోడ నొక్కకమఠం బయ్యెన్.

గీ. భూమితలచక్ర మంత యబ్బురపుమేను
కఠినకులశైలనిభ మైనకర్పరంబు
కమలజాండోపమం బైనగర్భపుటము
నమరఁ గూర్మావతార మై యచ్యుతుండు.

బృందారకసందోహము
నందముగా నాశ్చర్య మంద నంబుధినడుమన్
గ్రిందగ వసియించి లీలన్
మందరగిరి యెత్తె నప్రమాణబలుం డై. 76

మఱి గురుతరమహిపృష్ఠమై హత్తుకొన్న
మకరకేతన పుత్రికయ నుండె మందరాద్రి
ఘనతరోన్నత్యవిస్తారకలిత మైన
కమఠకమఠేంద్రుకర్పరాగ్రంబునందు. 77

గిరి యెత్తె మఱటి నమరీ
కరపల్లవగలితమధుసుగంధయుతమరు
త్తరువరకుసుమాసారము
గురిసె న్నీరంధ్ర మగుచుఁ గూర్మేంద్రుపయిన్. 78

తెలియంగను మునివరులకు
నాకుం దెలిగించి యింక సూకరతనుఁ డై
భూతం బె త్తినహరివి
ఖ్యాతి వినుం డనుచుఁ బలికెఁ గౌతుక మొప్పన్.. 79

వరాహావతారవర్ణనము

మును కల్పాదిఁ బితామహుండు భువనంబుల్ సేయ నూహించి సం
జనితం గాంచి మహాంబురాశిని నిమగ్నం బై నభూభాగ మె
త్తి నుపాయంబుఁ గనంగ లేక మదిఁ జింతంబొంద విష్ణుండు దా
నుదయించెం గిటిమూర్తి యై యతనినాసారంధ్రమధ్యంబునన్. 80

అంగుష్ఠమాత్ర మై మొద
లం గనుఁబడి యాక్షణం బలక్షితపదమా
తంగోత్కటదేహ మై మఱి
యుం గొండకు నీడ వచ్చునురుకాయముతోన్ 81

క. కనుపట్టునవ్వరాహముఁ
గని యజుఁ డిద్ధాత్రి యెత్తఁ గమలాపతి యీ
తనువు ధరించినవాఁ డని
తనమది ముద మందుచుండఁ దత్సమయమునన్. 82

సీ. నిశ్వాసరయదీర్ఘనీరవారాశిలోఁ
బాతాళలోకంబు బైలు పడఁగఁ
జటులవాలక్షేపజాతకల్లోలముల్
సత్యలోకముదాఁక సంక్రమింప
నిశ్శంకఘూంకారనినదంబుచేఁ బద్మ
భవునికర్ణంబులు చెవుడుపడఁగ
నెమ్మేను జాడించునిడుదగాడుపు సోఁకి
ధర్మాచలేంద్రంబు పాఁతు గదల

నవశిమం బైననిజదేహధవళిమంబు
దిశల శతకోటికోటి చంద్రికల నీనఁ
బ్రళయజలధిఁ బ్రవేశించె భక్తహృదయ
గేహసంవర్తి యజ్ఞవరాహమూర్తి. 83

చ. ఇటులు మహాంబురాశిజల మేఁపునఁ జొచ్చి విశంకచిత్తుఁ డై
కిటివిభుఁ డాత్మకాంతఁ దమకించుచు నారయువల్లభుండు నా
నటు నిటు భూసతిన్ వెదకునంతటిలోఁ గన నయ్యె నుత్కటో
ద్భటరవజాతదిక్తటవిపాటనుఁ డై కనకాక్షుఁ డచ్చటన్. 84

గీ. ధరణికాంతాపరీరంభపరమసౌఖ్య
రసవిలోలతఁ జనుకిటిరాజుఁ గాంచి
యట్టహాసంబు చేసి యి ట్లనియెఁ గార్య
దక్షుఁ డై నహిరణ్యాక్షరాక్షసుండు. 85

ఉ. ఎక్కడిఘోణి వీవు? తను వెల్లను దెల్లన యాఁట యేల నీ
వెక్కడి కైనఁ గానలకు నేఁగక యీవిలయాబ్ధి దూఱఁగా

నక్కఱ యేమి గల్గెను యథార్థము పల్కుము పల్కకున్న నిన్
వ్రక్కలు సేసెదం జగదవార్యమదీయభుజాబలంబునన్. 86

క. వనరాశి గాన నిదియున్
వనరాశి యటంచు భ్రమసి వచ్చితివా? నీ
పని యెల్లఁ గల్ల లాడక
వినిపింపుము విన్నమీఁద విడిచెద నిన్నున్. 87

వ. అనినం గపటకిటిశేఖరుండు మొగంబునం జిఱునగవు జిగిమిగులంగ
నెగడ వెగడుడిగి నుడుగునసురున కిట్లనియె. 88

క. దేవారి! మిమ్ము బోఁటిమ
దావారితదనుజకోటి హరియించి దయన్
మావారిం బ్రోచుటకై
యీవారిం దిరుగుచుంటి హేలారతిచేన్. 89

వ. అని పల్కిన. 90

క. నవ జగదాభీలబలా
న్వితుఁడై దనుజుఁడు వరాహపతి వ్రేసె నతం
డది తప్పి యుఱికి కంపై
వెదకక లంఘించునట్టిసింహముపోలెన్. 91

క. దానం బడి దంష్ట్రించే
నానఖముల నయురము చించి యజ్ఞభవమరు
న్నాయకముఖ్యుల కెల్ల మ
హానందకృపచేత నిర్భయముఁ గావించెన్. 92

ఉ. అంతట నవ్వరాహ ముదకాంతరసీమ నడంగి యున్నభూ
కాంతను నెత్తి కొమ్ముతుద గౌరవ మొప్ప సమస్తదేవతా
సంతతు లెంతయుం బ్రమదసంగతిచే జయశబ్దవాదు లై
సంతతపుష్పవర్షములు చల్లఁగ నుల్లసితప్రభావుఁ డై. 93

సీ. శిశిరాచలోత్తుంగశృంగాంచలంబుపైఁ
గనుపట్టునీలాభ్రఖండ మనఁగ
నభ్రమాతంగకుంభాగ్రకల్పిత మైన
సుందరమృగనాభిబిందు వనఁగఁ
బరిపూర్ణనీహారభానుబింబముపైఁ బ్ర
కాశ మందుకళంకలేశ మనఁగఁ
గల్పభూజాతశాఖాశిరోభాగంబుఁ
గదిసి కన్పడుభృంగకలభ మనఁగ

జలజసంభవముఖసురాశ్చర్యజనక
నిరుపమోన్నతకాయవిస్ఫురణ మీఱు
యజ్ఞకిటిమూర్తినిశితదంష్ట్రాంచలమున
దీపితం బయ్యెఁ సర్వధాత్రీతలంబు. 94

ఉ. ఆతతిఁ బద్మజాదిసుర లందఱు నప్రతిమప్రభావ మౌ
శ్వేతవరాహమున్ వినుతిఁ జేసి రతండు కృపాసమేతదృ
గ్జాతముచేత వారిఁ గని చక్క నదృశ్యతఁ గాంచె సిద్ధసం
ఘాతజయప్రణాదములు గాఢము లై దివిఁ బొందుఁ బర్వఁగన్. 95

నృసింహావతారవర్ణనము

క. అని సూతుఁడు మునివరులకు
వినిపించి నృసింహరూపవిష్ణుకథాక
ర్ణనలాలసు లగువారల
కనియెన్ వినయంబు మీఱ నతిచాతురిచేన్. 96

మ. అనుజున్ హేమవిలోచనున్ హరి వరాహం బై విదారింప నా
యన సాధించుటకై హిరణ్యకశిపుం డారూఢిగాఁ బంకజా
సనుసింగూర్చి తపంబు తీవ్రతరనిష్ఠం జేయ నద్దేవుఁడుం
దనుజాధీశ్వరుఁ జూచి యిట్లను దయార్ద్రం బైనచిత్తంబునన్. 97

శా. వత్సా! యేం ప్రయాస మొందెదవు? నీవాంఛార్థ మే మైన నే
వాత్సల్యంబున నిచ్చువాఁడఁ గరుణాసన్మానసాబ్జంబుచే
సత్యాహస్స్థిత మైనతావకతపోయోగాన కే మెచ్చితిన్
మత్సందర్శన మెల్లవారికి సమానశ్రీనిదానం బగున్. 98

గీ. అన హిరణ్యకశిపుఁ డంభోజభవునకుఁ
బ్రణతి సేసి భక్తిభరముచేతఁ
బులకితాంగుఁ డగుచుఁ బలికెను నిజపాణి
వనజయుగము నిటలమున ఘటించి. 99

క. అంతర్యామిత్వంబున
నింతయు వర్తింపనీకు నెఱుఁగఁ బడని దొ
క్కింతయు లేదైనను మ
త్స్వాంతిత మెఱిఁగింతు దివిజశేఖర! నీకున్. 100

క. సురసిద్ధసాధ్యనరకి
న్నరఖేచరయక్షదైత్యనాథాదులలో
రణమున నాకు నెదుర్కొను
మరణముఁ గానట్టిబల మీ వలయున్. 101

క. ప్రాణిసమితంబులచే న
ప్రాణంబులచేత దివసరాత్రులయందుం
బ్రాణక్షయ ముందకుండన్
వాణీశ్వర! నాకు నిపుడు వర మీ వలయున్. 102

క. [illegible] లోకముఁ జీకటి
[illegible] ఘటి నాకసమున విష్ణశస్త్రజలా
[illegible]
[illegible] దయ సేయఁ దగున్. 103

చ. కలుములు గర్వమూలములు గర్వముచేఁ జెడు బుద్ధి దానిచేఁ
దెలియక సేయుఁ బాప మతితీవ్రపుఁబాపవిపాకలబ్ధిచేఁ
జలనము నందుఁ గాన ఘనసంపద గల్గిన ధర్మబుద్ధిచేఁ
దెలివి వహించువార లతిధీరశిఖామణు లెంచి చూచినన్.

గీ. కాన దుర్లభవరములు గన్ననీవు
సాధుగోవిప్రగురుదీనజనులయందుఁ
గరుణ సేయుము వేదోక్తసరణి నున్న
మనఁ గలవు శాశ్వతంబుగా దనుజనాథ!

గీ. అని హితోపదేశ మాచరించి పయోరు
హాసనుం డదృశ్యుఁ డైనవెనుక
దితిసుతుండు వచ్చె నతివేలమానసో
ల్లాసుఁ డగుచు నిజనివాసమునకు.

మత్తకోకిల.

వచ్చి యచ్చపుసాహసంబున వైరినిర్జరకోటికై
మచ్చరంబునఁ బెచ్చు పెరిగి ప్రమత్తదైత్యసహాయుఁడై
హెచ్చి తచ్చరరాజ్యభాగము లెల్లఁ గైకొని యెంతయుం
గుచ్చితుం డయి నాఁడునాఁటికి గ్రాలెఁ గావరకర్తనన్.

సీ. అవమాన మొనరించె నాత్మలేఖాహారి
కని వజ్రపాణిపై నలిగి పలుకఁ
దనయాన లేక కొల్వునకు వచ్చె నటంచు
భానునందనునిపైఁ బండ్లు గీటుఁ
దలఁచినయమ్మహార్తమున రాఁ డనుచు వా
రీశునిమీఁదఁ గన్నెఱ్ఱఁ జేయు
నాన వెట్టినిధులందుఁ దా వ్యయ మేమి
నలిపినాఁ డని ధనస్వామిఁ దిట్టు

మఱియు గంధర్వకిన్నరామరభుజంగ
గరుడఖేచరసాధ్యకింపురుషవరుల
మనుజభోజనవర్యుండు మాటమాట
తప్పుగాఁ జేసి దండించు దయఁ దొఱంగి. 108

క. అదియును గాక నిజానుజు
విదళించినవాఁ డటంచు విష్ణునిమీఁదన్
మదిఁ బుట్టినక్రోధరసం
బెదుగన్ విహరించె వాఁడు హింసాపరుఁ డై 109

సీ. విష్ణుఁ జూపుఁ డటంచు విష్ణుభక్తుల నెల్లఁ
బట్టితెచ్చి దురంతబాధ పెట్టి
మునిమనోఽబ్జవిహారి మురవైరి యని పల్కు
వారి దండించు దుర్వారుఁ డగుచు
హరి వేదమయుఁ డన్న యఖిలవేదాఖ్యాన
శీలుర నెల్ల హింసింపఁ బంపు
యజ్ఞస్వరూపుఁ డౌనబ్జలోచనుఁ డన్నఁ
గ్రతువు లన్నియును విఘ్నంబు సేయు

మఱియు వైకుంఠదుగ్ధాబ్ధిమధ్యములను
వెదకుఁ దెలిదీవి శోధించు విశ్వమయుఁడు
శ్రీధవుఁ డటన్న జగ మెల్ల మ్రింగఁ జూచు
మదము దొట్టినదైతేయుఁ డెదురు లేక. 110

వ. అప్పుడు. 111

క. సమయము గూడక వీనిన్
సమయించుట గా దటంచుఁ జక్రధరుండున్
సముదితగర్వాఖ్యు మన
స్తిమితుం డగుదానవున కదృశ్యుం డయ్యెన్. 112

ఉ. అంతట మాన కెల్లహరిదంతములుం బరికించి దైత్యిలో
కాంతకుఁ గాన లేక దనుజాధిపుఁ డీభువనంబులన్రమా
కాంతుఁడు లేఁడు సత్య మని గర్వము దుర్వహ మై తనర్ప ని
శ్చింతమనస్కుఁ డై తనరి చెందెను రాజ్యమహాసుఖోన్నతుల్. 113

క. పోతకవర్తనుఁ డగుచను
జాతున కీర్తిఁ గొంతసమయం బరుగన్
ఖ్యాతిపరుల్ నలువురు తను
జాతులు గల్గిరి సమగ్రశౌర్యసమేతుల్. 114

క. వారలలోఁ బ్రహ్లాదుఁ డ
వారితసద్ధర్మనీతివర్తనుఁ డగుచున్
నారాయణపదచింతా
పారాయణుఁ డయ్యె బాలభావమునందున్. 115

సీ. నవసుధారసముకన్నను విష్ణునామంబు
తనరసజ్ఞకుఁ బ్రియతరము గాఁగ
మణికిరీటముకన్న మస్తంబునకు విష్ణు
చరణసన్నతి విభూషణము గాఁగ
గంధర్వగానంబుకన్నఁ గర్ణములకుఁ
గంజాక్షుకథ సౌఖ్యకరము గాఁగ
సౌధయానముకన్న మాధవుగృహయాత్ర
పదముల కామోదపదము గాఁగ

జనకబంధుసహోదరజనులతోడఁ
గలసి వర్తించుకన్న భాగవతపరుల
మైత్రి సేయుట హృదయసమ్మతము గాఁగ
నసురబాలకుఁ డభివృద్ధి నందుచుండె. 116

వ. మఱియు నతఁడు. 117

మఱియు గంధర్వకిన్నరామరభుజంగ
గరుడఖేచరసాధ్యకింపురుషవరుల
మనుజభోజనవర్యుండు మాటమాట
తప్పుగాఁ జేసి దండించు దయఁ దొఱంగి. 108

క. అదియును గాక నిజానుజు
విదళించినవాఁ డటంచు విష్ణునిమీఁదన్
మదిఁ బుట్టినక్రోధరసం
బెదుగన్ విహరించె వాఁడు హింసాపరుఁ డై 109

సీ. విష్ణుఁ జూపుఁ డటంచు విష్ణుభక్తుల నెల్లఁ
బట్టితెచ్చి దురంతబాధ పెట్టి
మునిమనోఽబ్జవిహారి మురవైరి యని పల్కు
వారి దండించు దుర్వారుఁ డగుచు
హరి వేదమయుఁ డన్న యఖిలవేదాఖ్యాన
శీలుర నెల్ల హింసింపఁ బంపు
యజ్ఞస్వరూపుఁ డౌనబ్జలోచనుఁ డన్నఁ
గ్రతువు లన్నియును విఘ్నంబు సేయు

మఱియు వైకుంఠదుగ్ధాబ్ధిమధ్యములను
వెదకుఁ దెలిదీవి శోధించు విశ్వమయుఁడు
శ్రీధవుఁ డటన్న జగ మెల్ల మ్రింగఁ జూచు
మదము దొట్టినదైతేయుఁ డెదురు లేక. 110

వ. అప్పుడు. 111

క. సమయము గూడక వీనిన్
సమయించుట గా దటంచుఁ జక్రధరుండున్
సముచితగర్వాఖ్య మన
స్తిమిరుం డగుదానవున కదృశ్యుం డయ్యెన్. 112

తృతీయాశ్వాసము

ఉ. అంతట మాన కెల్లహరిదంతములుం బరికించి మైత్రితో
కాంతకుఁ గాన లేక దనుజాధిపుఁ డీభువనంబులన్ రమా
కాంతుఁడు లేఁడు సత్య మని గర్వము దుర్గ్రహమై [illegible]
శ్చింతమనస్కుఁడై తనరి చెందెను రాజ్యమహాసుఖోన్నతుల్. 113

క. పోతకవర్తనుఁ డగుదను
జాతున కీర్తిఁ గొంతసమయం బరుగన్
ఖ్యాతిపరుల్ నలువురు తను
జాతులు గల్గిరి సమగ్రశౌర్యసమేతుల్. 114

క. వారలలోఁ బ్రహ్లాదుఁ డ
వారితసద్ధర్మనీతివర్తనుఁ డగుచున్
నారాయణపదచింతా
పారాయణుఁ డయ్యె బాలభావమునందున్. 115

సీ. నవసుధారసముకన్నను విష్ణునామంబు
తనరసజ్ఞకుఁ బ్రియతరము గాఁగ
మణికిరీటముకన్న మస్తంబునకు విష్ణు
చరణసన్నతి విభూషణము గాఁగ
గంధర్వగానంబుకన్నఁ గర్ణములకుఁ
గంజాక్షుకథ సౌఖ్యకరము గాఁగ
సౌధయానముకన్న మాధవుగృహయాత్ర
పదముల కామోదపదము గాఁగ

జనకబంధుసహోదరజనులతోడఁ
గలసి వర్తించుకన్న భాగవతవరుల
మైత్రి సేయుట హృదయసమ్మతము గాఁగ
నసురబాలకుఁ డభివృద్ధి నందుచుండె.

వ. మఱియు నతఁడు.

ఉ. భార్గవనందనుల్ దనకుఁ బ్రౌఢిమతో నెఱిఁగించుశాస్త్రముల్
దుర్గమముక్తిసంగతికి దూరము లంచు గ్రహింప మాని నై
సర్గికభక్తి యోగమున శాంతి వహించి పురాణయోగిరా
డ్వర్గము చన్నమార్గమున వత్సలుఁ డై విహరించుచుండఁగన్. 118

గీ. శత్రుఁ డైనట్టిలక్ష్మీకళత్రునందు
మైత్రి వాటించె వీఁడు ప్రమాద మయ్యె
ననుచుఁ బుత్రునిఁ బిలిపించి యసురవిభుఁడు
బుద్ధిఁ జెప్పిన నతఁడు ప్రబుద్ధుఁ డగుచు. 119

క. సహజజ్ఞానము మానక
యహిశయనపదాంబుజద్వయధ్యానకళా
మహనీయమానసుం డై
యహములు గడుపంగ నాతఁ డతికోపమునన్. 120

సీ. దట్టించెఁ బలుమాఱు గొట్టించెఁ గశలచే
మట్టించె మత్తసామజముచేత
వ్రేయించె రాలపైఁ ద్రోయించె గుహలలోఁ
జేయించె నభిచారచేష్టితంబు
నొప్పించెఁ బిడికిళ్ళ రుప్పించె శిలలచేఁ
దప్పించె నన్నంబు దయఁ దొఱంగి
(మొత్తించె గదలచే హత్తించెఁ జెఱసాల
నెత్తించెఁ బెనురాల నెత్తిమీఁద)

నహులఁ గఱపించె వెఱపించె బహువిధముల
నుక్కుఁ గట్టించెఁ దిట్టించెఁ బెక్కుమార్లు
చాల వేధించె బాధించె బాలుఁ డైన
భాగవతశేఖరుని దైత్యపాలకుండు. 121

క. ఈగతి బహుళవిధబాధల
నాగుణనిధి యైనపుత్త్రు నలయింపఁగ లే
కాగతభీతి ప్రతిమా
యోగంబున నిట్లు పలికె నుగ్రుం డగుచున్. 122

శా. ముల్లోకంబుల లేనివిష్ణునిఁ గటా! మూఢాగ్రగణ్యుండవై
యెల్లందుం గలఁ డంచుఁ బల్కెదవు నీ వీస్తంభమం జూపించినం
దెల్లం బౌ నని చేత వ్రేసెను మహాధిక్కారవాక్యోద్ధృతిచే
నుల్లోల న్నవరత్నకంకణముగా నుద్యత్సభాస్తంభమున్. 123

ఉ. వ్రేసినవ్రేటుతోడన ప్రవిస్ఫుటితాబ్జభవాండకోటిశం
కాసకృదాహవచ్ఛటఛటాయతనాదము లుప్పతిల్ల ను
ద్భాసితసమ్మిళత్త్రిశయభానుసహస్రసమానతీవ్రతే
జోసమమూర్తి యై జనన మందె నృసింహుఁ డవార్యశౌర్యుఁ డై. 124

ఆ.వె. విలయసమయరుద్రతులితమహారుద్ర
రసము మీఱ నార్తరక్షకుండు
దనుజబాలుఁ గావఁ దా నరసింహుఁ డై
యద్భుతంబు గాఁగ నవతరించె. 125

క. పక్షిపతి భుజగలోకా
ధ్యక్షుని విదలించురీతి దక్షత మీఱన్
రాక్షసవల్లభువక్షం
బాక్షణమునఁ జించె శితనఖాగ్రంబులచే. 126

సీ. దనుజేంద్రుఁ గూల్చి తత్తనురక్తసంసిక్త
కాయుఁ డై భీకరాకారలీల
నున్నయానరసింహునన్నిధి డాయంగ
బ్రహ్మాదిసుర లెల్ల భయముఁ జెంది
ప్రహ్లాదు నంప నాబాలకుఁ దతిభక్తి
శీలుఁ డై యాదేవుఁ జేరి మ్రొక్కఁ

గరుణార్ద్రచిత్తుఁ డై కనుఁగొని యతనికి
రాక్షసాధీశ్వరరాజ్య మొసఁగి

కంజభవముఖ్యదేవతాగణము లెల్లఁ
జేరి ప్రణతులు గావింప వారి వారి
నాదరించుచు విచ్చేసె నాదిదేవ
చక్రవర్తి నిజోన్నతస్థానమునకు. 127

వామనావతార కథనము

క. అని యీక్రమమున సూతుఁడు
మునులకు నెఱిఁగించి యింక మురమర్దనువా
మనరూపకథాసూచన
మొనరించెద ననుచుఁ బలికె నుచితమృదూక్తిన్. 128

చ. బలి భువనత్రయంబు నిజబాహుబలంబున నాక్రమించినన్
బలిమిఁ దొఱంగి యున్నసురపాలునిపైఁ గృపఁ జేసె విష్ణుఁ డ
బ్బలియుఁడు ధార్మికుం డగుట ఖండన మొప్ప దటంచు వచ్చినన్
గెలుచుతలంపుచే నదితికిం జనియించెను వామనాకృతిన్. 129

వ. ఇట్లు జనియించి కశ్యపప్రజాప(తి)చేత యథోక్తక్రమంబున నుపనీతుం
డై మూర్తీభవించినబ్రహ్మవర్చసంబునుం బోలి ప్రకాశించుచు. 130

క. లోకముల వేదశాస్త్రము
లేకీభావంబు నొంది యిటు నిల్చె ననం
గాకోదరశయనుం డా
లోకేశ్వరుఁ డలరె సర్వలోకులు పొగడన్. 131

క. మాయావటు వంతటను స
మాయాతమహీసురోత్తమార్థివరులచే
శ్రీయుతుఁ డగుబలిదానవ
నాయకుఁ డొనరించువితరణము విని వేడ్కన్. 132

గీ. విమలనిజపదాబ్జవిన్యాసములచేత
భూతలంబు పరమపుణ్యములకు
సదన మగుచు వెలుఁగఁ గదలెను బలిక్రతు
సదనశాల కవ్విచక్షణుండు. 133

వ. ఇట్లు కదలి చని చని బలియాగశాలం బ్రవేశించుసమయంబున. 134

క. కమలాప్తనికటతారా
సముదాయమురీతి సభ్యసంఘం బెల్లం
దమతేజముఁ దొరఁగి మహో
త్తమవర్ణం జూచి రద్భుతస్థితి మీఱన్. 135

గీ. వచ్చినమహీసురోత్తమువార్త యెఱిఁగి
బలి యెదుట వచ్చి హెచ్చినభక్తితోడ
నర్ఘ్యపాద్యము లిచ్చి యర్హాసనమున
నుండ నియమించి యిటు పల్కె నుత్సహించి. 136

వనమయూరము

మీ రిచటు వచ్చుటను మేలు లభియించెన్
మీఱెను మఖంబును సమృద్ధఫలదం బై
భూరికరుణారసవిభూతి విలసిల్లన్
గోరికల నేమయినఁ గోరుము మహాత్మా! 137

పంచచామరము.

ప్రియోక్తి మీఱి నిన్ను వేఁడఁ బెక్కుకోర్కె లేటికిన్
దయాపరుండ వౌదు వయ్య ధర్మబుద్ధి వై పద
త్రయప్రమాణ మైనభూమిఁ దప్ప కిచ్చినన్ జగ
త్త్రియంబు నాకు నిచ్చినట్లు దానవాన్వయాగ్రణీ! 138

ఆ.వె. అనిన దైత్యనాథుఁ డల్పసంతోషి యీ
యవనిసురకుమారుఁ డనుచు నవ్వి
యాదరంబు మీఱ నర్పించుచో నీతి
వరుఁడు దైత్యలోకగురుఁడు వచ్చి. 139

ఉ. ఈతఁడు వర్ణి గాఁడు నిను నీక్రియ వంచనఁ జేసి స్వర్గధా
త్రీతలరాజ్య మంతయును దేవవరేణ్యున కీఁ దలంచె మా
యాతనుధారి యై హరి యథార్థము దానము మాను మన్న నా
నీతిహితోక్తముల్ వినక నిశ్చలసత్యమహావ్రతంబునన్. 140

క. ఆరాక్షసనాథుఁడు జల
ధారార్పణపూర్వకముగ దత్తము చేసెం
గోరినచరణత్రయమిత
ధారుణి వటుశేఖరున కుదారుం డగుచున్. 141

సీ. అంత మాయావర్ణి యాక్షణంబునఁ జూడ
మహనీయతాళప్రమాణుఁ డగుచు
మేఘమండల మంటి మిహిరలోకము దాఁటి
కుముదబాంధవుమీఁదఁ గొంత పెరిఁగి
తారాపథంబుపై మీఱి యవ్వలఁ జని
ధ్రువునిపై నొకకొంత దూర మరిగి
భువనాదు లగులోకములు క్రిందుఁ గావించి
సత్యలోకోపరిసరణి ముట్టి

నీరజభవాండ మంతయు నిండఁ బెరిఁగి
దేవగురుఁ డైనఁ దుద మొదల్ దెలియ లేక
చిక్కు వడునట్లుగా దిశదిక్కులందు
నంతరిక్షంబుగతిఁ దాన యగుచు నుండె. 142

ఆ.వె. సురలు నసురవరులుఁ జూచి యబ్బుర మంద
నవని యెల్ల నొక్కయడుగుఁ జేసి

స్వర్గలోక మేకచరణంబుచేఁ గొల్చి
దానశేష మైనధరణితలము. 143

క. నెమ్మిని దా బలిదైత్యుని
నిమ్మని బంధించి వైచి యింద్రాదిమరు
త్సమ్మతముగ నాతనికీ
ర్షమ్మునఁ జరణంబు నిల్పి సత్కృపతుఁ డై. 144

క. విలసిల్లునతనిఁ బన్నగ
నిలయంబున నుండు మనుచు నియమించి రమా
లలనాహృదయాధీశుఁడు
బలభేది కొసంగెఁ ద్రిదివపదరాజ్యంబున్. 145

పరశురామావతారవర్ణనము

ఆ.వె. అనుచుఁ బలికి సూతుఁ డమ్మునివరులతోఁ
బరశురామమూర్తిఁ బరఁగినట్టి
విష్ణుచరిత మీకు వివరింతు సంక్షేప
గతి నటంచుఁ బలికెఁ జతురఫణితి. 146

సీ. జమదగ్ని యనఁగ నుత్తమమౌని గలఁడు ద
త్కాంత రేణుక మహీకాంతకన్య
వార లిద్దఱకు నవ్వారిజాతాక్షుండు
పరశురామాఖ్య నుద్భవము నొంది
తనతండ్రి కపరాధ మొనరించినట్టియ
ప్రతిమసారసహస్రబాహుఁడంత
శాలి దత్తాత్రేయసత్కృపాసంలబ్ధ
పరమయోగైశ్వర్యభానమానుఁ

గార్తవీర్యార్జునుఁ గుఠారకరేనధారఁ
దునిమి తత్పుత్రపౌత్రాదిజనుల నెల్ల

నంత మొందించి మఱియును శాంతి లేక
రాజవంశ్యులపై మత్సరము వహించి. 147

గీ. ఏకవింశతివారంబు లెల్ల భూమి
పతులఁ దునుదుమత్తారంబు పాలు సేసి
రణము చాలించి తత్తనూరక్తనదులఁ
దర్పణము చేసెఁ బితృదేవతార్పణంబు. 148

వ. అంత. 149

గీ. అఖిలసర్వంసహాచక్ర మాఘనుండు
యాగదక్షిణ గాఁగఁ గశ్యపున కిచ్చి
ధరణిసురదత్త మైనట్టిధరణి నుండ
ననుచితం బని యమ్మహేంద్రాద్రి కరిగి. 150

గీ. శాంతి వహియించి తపము నిశ్చింతరీతిఁ
జేయుచున్నాఁడు చిరకాలజీవి యగుచు
నని పలికి యింక రామభద్రావతార
చరిత వినుఁ డని యమ్మౌనివరులతోడ. 151

వ. సూతుం డి ట్లనియె. 152

రామావతారవర్ణనము

క. నిరతము దశరథరాముని
చరితము పఠియించునట్టినజ్జనుచెంతన్
దురితములు నిలువ నేరవు
తరణికద న్నిలువ లేనితమములకరణిన్. 153

క. ఏమహామునియందు యోగి
స్తోమము క్రీడించుచుండు సుజనులచేరన్

రామపదవాచ్యుఁ డతఁ డై
భూమిన్ నుతి కెక్కె మౌనిపుంగవులారా! 154

ఉ. కోసలనామదేశమునకున్ విదితం బగు రాజధాని యై
వాసవపట్టణంబుప్రతి వచ్చునచంచలభాగ్యలక్ష్మియు
ల్లాసముచే సురద్రుచిరలాభమహాగృహమేధిసేవ్య మై
భాసుర మౌనయోధ్య యనుపట్టణరాజము భూస్థలంబునన్. 155

క. ఆరాజధాని నేలును
దారాచారుండు ఖడ్గధారాదళితో
గ్రారాతివీరభటజన
తారుద్ధ్రతిదశరథుఁడు దశరథుఁ డనఁగన్. 156

గీ. సమరహితధర్మవృత్తివిచక్షణుండు
సమరహితధర్మవృత్తి యాజనవరేణ్యుఁ
డతనుభవభూరి యగుచు సౌఖ్యంబు గనియు
నతనుభవభూతి నానంద మంద కుండె. 157

తరల. గురుమతంబున ఋశ్యశృంగు నకుంఠితవ్రతచంగు నా
దరము మీఱఁగఁ బిల్చి యాజకతంత్ర మాయన చేయఁగాఁ
దురగమేధ మొనర్చి యంత విదూరతాఖిలదోషుఁ డై
గరిమ మీఱఁగఁ బుత్త్రకామమఖంబుఁ జేయుచు నుండఁగన్. 158

ఉ. రావణకుంభకర్ణ లసురాక్షసయుగ్మము సేయుబాధ లా
దేవత లెల్ల క్షీరజలధిన్ శయనించినశేషశాయికిన్
వావిరి విన్నవించిన దివాకరకోటిసమానతేజుఁ డా
నావిభుఁ డిచ్చి వారి కభయంబు దయామతితోడ ని ట్లనున్. 159

క. నే నద్దశరథభూపతి
సూనుఁడ నై జనన మంది సురకంటకులన్
దానవులన్ వధియించెద
మానసమున నమ్ముఁ డనుచు మాధవుఁ డంతన్. 160

క. అంతర్హితుఁ డైనను సుర
సంతతు లద్దేవపతికి సాహాయ్యముకై
సంతతబాహావిక్రమ
వంతులఁ బుట్టించి రుగ్రవనచరవరులన్. 161

గీ. అంత నక్కడ నృపతి పుత్త్రార్థ మైన
యిష్టిఁ గావించుచుండె యథేష్టహవ్య
వర్షితుం డైనయగ్నిదైవతమునందుఁ
బురుషుఁ డొక్కఁడు జనియించె భూరిమహిమ. 162

ఆ.వె. కనకరచితపాత్రమున నిహితం బైన
పాయసంబు భూమిభర్త కొసఁగి
దీనిచేత నీసతీలలామములకుఁ
బుత్త్రలాభ మమరు భూతలేశ! 163

సీ. అని పల్కి యతఁ డదృశ్యత నొంద భూజాని
ప్రమదంబు గాంచి యప్పాయసంబు
ముగురుభార్యలకు నెమ్మిగఁ బంచి యిచ్చిన
నంతట వాసుదేవాంశమునను
గౌసల్య ఘనయశస్కుని రాముని
భరతునిఁ గేకయపతికుమారి
లక్షితతేజు లౌలక్ష్మణశత్రుఘ్ను
లను సుతుల సుమిత్ర గనియె సొరిది
వారు గురుకృతసంస్కారవంతు లగుచు
బాలమార్తాండసన్నిభలీలఁ గాంచి
యంతకంతకు నిజతేజ మతిశయిల్ల
వృద్ధి నొందుచు నున్నయవ్వేళయందు. 164

క. గాధేయుఁడు నిజయాగవి
రోధుల ఖండించుకొఱకు రోచిష్ణుబల

శ్రీధరు శమితారాతి
క్రోధుం దగురాముఁ దోడుకొనుచుం జనియెన్. 165

వ. అంత. 166

క. సౌమిత్రిసమేతముగా
రాముఁడు ముని వేడఁ జనుచు రయమునఁ బథిక
స్తోమగ్రసనోగ్రబలో
ద్దామత విహరించుచున్నతాటకఁ దునిమెన్. 167

గీ. అంతఁ గౌశికమౌనియాగాంతరాయ
కరు సుబాహుని ఖండించి ఘనశరముల
నీచు మారీచుఁ బడవైచె నీరరాశి
నద్భుతావహ మగుసమీరాస్త్ర మేసి. 168

పంచచామరము.

అనంతరంబునం బ్రపూర్ణయాగుఁ డైనయమ్మహా
మునీంద్రుఁ డాత్మపూర్తిప్రమోదుఁ డై విదేహభూ
జనాధినాథునింట నున్నశైవచాపముం గనుం
గొనం దలంచువారిఁ దోడుకొంచు నేఁగ సమ్మతిన్. 169

గీ. అంత నొక్కనిర్జరారణ్యమున నున్న
యక్షపాదుకాంత నధికశాంత
యగునహల్యశావ మపహరించెను రామ
చంద్రుఁ డంఘ్రిరేణుసంగమమున. 170

క. జనకన్నృపాలుం డంతట
మునియుతుఁ డగురామురాక మోదముతోడన్
విని వినయము మీఱ నెదు
ర్కొనియెన్ నిజబంధుమిత్రగురుసహితుం డై. 171

వ. అంత. 172

చ. హరిణవిలోచనల్ నిజశుభాకృతి కబ్బుర మంది చూడఁ దా
శరధి రథీశ్వరప్రకరసంకుల మైనవిదేహదేశరా
ట్పురము ప్రవేశ మై విఱిచె భూవరదుర్భరసారరూపమున్
బురహరుదివ్యచాపము నపూర్వమహోన్నతబాహుశక్తిచేన్. 173

క. విలు విఱిచినరామునకున్
లలనామణి సీత నిచ్చె లక్షణవతి నూ
ర్మిళ నిచ్చె లక్ష్మణునకున్
సంఫలితసంతోషి యగుచు జనకుం డంతన్. 174

క. అనుజుఁ డైనకుశధ్వజ
జననాథునిసుతల భరతశత్రుఘ్నులకున్
వినయమున నిచ్చి వారికిఁ
గనకాంబరరత్నసమితి కానుక లొసఁగెన్. 175

ఉ. అంత నయోధ్యఁ దోడ్కొని బలాఢ్యుఁడు రాముఁడు వచ్చుచుండ న
త్యంతపరాక్రమక్రమవిదారితరాజకులుండు దిక్తటా
క్రాంతయశోధనుండు భృగురాముఁడు శూరతఁ ద్రోవ కడ్డ మై
పంతము దక్కె నక్కఠినబాహుధనుశ్శరపాటవంబునన్. 176

ఉ. రాముఁడు భీముఁ డైనభృగురాముని గెల్చి మహోగ్రధాముఁ డై
రామయుఁ దాను నాత్మనగరంబుఁ బ్రవేశ మొనర్చె భూజన
స్తోమనిజాప్తబంధుజనతోషకసర్వగుణాభిరాముఁ డై
శ్రీమహిమంబుచేత విలసిల్లె యథేష్టసుఖంబు లందుచున్. 177

సీ. అంతట రాము రాజ్యాభిషిక్తునిఁ జేయ
సుర్వీతలేశుఁ డుద్యుక్తుఁ డగుచుఁ
దరళలోచన పూర్వదత్తవరద్వయ
కైకేయి దాని విఘ్నంబు సేసి
భరతుఁ బట్టముఁ గట్టఁ బదునాల్గువర్షముల్
రామభద్రు నరణ్యసీమ కనుప

నడిగిన సత్యమర్యాదఁ దప్పఁగ లేక
యంగీకరించినయధిపునాజ్ఞ

శిరమున ధరించి సౌమిత్రి సీతయుఁ దన
తోడ రాఁగ జటాజినాదులు ధరించి
వెడలి గుహుఁ జూచి జాహ్నవిఁ గడచి రామ
భద్రుఁడు వసించెఁ జిత్రకూటాద్రియందు. 178

చ. అపుడు కుమారుఁ బాసినమహార్తిని రాజవరుండు దేవలో
కపదముఁ జెంద నాభరము కైకకుమారుఁడు దాల్ప నొల్ల కా
యపగతకల్మషం డయినయన్నసమీపముఁ జేరి నమ్రుఁ డై
నృపవిధంబు చెప్పి ధరణీతలరాజ్యము సేయు మన్నచోన్. 179

గీ. జనకువాక్యంబుఁ దప్పింపఁ జన దటంచు
భరతుఁ బలుమాఱు బోధించి పురికి ననిపి
దండకారణ్యమునకుఁ గోదండపాణి
యరుగుచు సీతామనోహరుఁ డరిగి యచట. 180

క. సాధువిరోధు విరాధు బ
లాధికుని దునిమి మునుల కభయ మొసఁగి మో
క్షాధీనతపోజనితయ
శోధను శరభంగమౌనిఁ జూచినమీదఁన్. 181

గీ. ఘను సుతీక్ష్ణుఁ గాంచి కలశసంభవుపావ
నాశ్రమంబు చేరి యతనివలన
దూణయుగధనుఃకృపాణోత్తమములు గ్ర
హించి పంచవటి వసించునపుడు. 182

క. భాసురమదనాశుగకల
నాసీదన్మతిని శూర్పణఖ వచ్చినఁ ద

న్నాసాశ్రవములు గోసి ఘ
నాసాధారణబలాఢ్యుఁ డై యున్నంతన్. 183

ఉ. దానికి నై ఖరుం డధికదారుణుఁ డై పదునాల్గువేల దు
ర్దానవులం గదల్చుకొని తా సమరం బొనరింప వచ్చి య
య్మానవరాడ్ధనుర్గళితమార్గణవర్గనిరర్గళాగ్నికీ
లానివహంబులన్ శలభలక్షణ మందెను మందదర్పుఁ డై. 184

ఉ. ఆ పగకై దశాస్యుఁడు దురాపగరిష్ఠబలాధికుండు మా
యాపరుఁ దాటకేయుని సహాయునిగాఁ గొని రామసన్నిధిం
బాపి తదీయభార్య నవపద్మనిభాననఁ గొంచు నేఁగ న
ప్పాపికి నడ్డ మై నిలిచి పక్షివిభుండు జటాయు వుగ్రతన్. 185

గీ. రణముఁ గావించి కీర్తి కారణము గాఁగ
నతనిచే నీల్గినంత మాయామృగంబుఁ
జంపి రాముఁడు సౌమిత్రిసహితుఁ డగుచు
నాశ్రమముఁ జేరె భూసుత యందు లేమి. 186

క. చిత్తము చలించి కానం
దత్తరమున వెదకి వెదకి తమ్ముఁడుఁ దానున్
మత్తదశకంఠబాణని
కృత్తాంసుని బక్షికులగరిష్ఠుం గాంచెన్. 187

క. బంధురబలసంబంధుఁ గ
బంధుని ఖండించి యతఁడు భానుజుతో సం
బంధ మొనరింపు మనిన న
మంథరగతి ఋశ్యమూకమహీధరమునకున్. 188

సీ. చని హనుమంతు వాక్చాతుర్యధీమంతుఁ
గాంచి తత్కృత మైనఘటనచేత
ననలసాక్షికముగా నాలింగితాంగుఁ డై
మార్తాండసూనుతో మైత్రి సలిపి

వాలి దోర్బలశాలి లీలచేఁ దెగటార్చి
కపిలోకరాజ్య మాఘనున కిచ్చి
సర్వదిక్కులకును శాఖామృగేంద్రుల
ననుప శౌర్యసహాయుఁ డాంజనేయుఁ

డంబునిధి దాఁటి లంకాపురంబుఁ జొచ్చి
వెదకి సీతను బొడగాంచి విభుని సేమ
మెఱుఁగ వచియించి యానవా లిచ్చి వనముఁ
బెఱికి దానవులను జంపి మఱియు నంత. 189

క. రావణ సేనానాథుల
నేవురఁ దన్మంత్రిసుతుల నేడ్వుర ఘనబా
హావీర్యదక్షు నక్షు ర
ణావని హింసించి మించి యంతటిమీఁదన్. 190

గీ. అమరనాయకజేత బ్రహ్మాస్త్ర మేసి
పట్టుకొని పోవ దశకంఠుపాలి కరిగి
వానిఁ దృణముగఁ బల్కి యవార్యమహిమ
లంక గాల్చి మరలి నిశ్శంకుఁ డగుచు. 191

గీ. వచ్చి రఘువల్లభునకు నవ్వార్తఁ దెలుప
నతఁడు సుగ్రీవసేనాసహాయుఁ డగుచు
నంబునిధిఁ జొచ్చి సేతుబంధం బొనర్చి
మించి లంకాపురము నిరోధించి యంత. 192

ఉ. రావణకుంభకర్ణసురరాజవిజేతలఁ దత్సహాయదై
త్యావళి నాజిలోనఁ దెగటార్చి నిర్మలధర్మనీతిచ
ర్యావినుతున్, విభీషణుని రాజ్యసమేతునిఁ జేసి వచ్చె నా
భూవిభుఁ డభ్రమార్గమునఁ బుష్పకయానముచే నయోధ్యకున్. 193

గీ. అంత భరతాదిసోదరుల్ సంతసిల్ల
రాజ్యపట్టాభిషిక్తుఁ డై రామవిభుఁడు

జనకరాజన్యకన్యకానహితుఁ డగుచు
బహుసహస్రాబ్దములు మహీభాగ మేలె. 194

ఆ.వె. అనుడు సూతుమాట కనుమోద మందుచు
నాదరించి శౌనకాదిమునులు
భువనభర్తయవలియవతారములకథఁ
దెలియ నానతీయ వలయు ననిన. 195

శా. భాషాధీశమరుద్గురుప్రముఖవిభ్రాజన్మనీషాబలా
నీషద్జ్ఞాననిజస్వరూప! దివిజాధీశారియోషావ్రత
ప్రేషాపాదనబుద్ధవేష! దివిషద్బృంజాధరాగర్వహృ
ద్ఘోషస్త్రీవదనామృతానుభవసంతోషాబ్ధిఖేలావరా! 196

క. వత్సాసురతనుభేద! మ
హత్సారసభవ! భవాపహరణా! కరుణా
వత్సారహృదయ కౌస్తుభ
వత్సా! రిపువారగిరిపవవత్సారభుజా! 197

స్రగ్విణి.

పుల్లపంకేరుహప్రోల్లసన్నేత్రభూ
వల్లభాకార! దుర్వారదేవారిహృ
ద్భల్లదూరీకృతాపారభక్తవ్రజా
వల్లభా! వల్లవీవల్లవాగ్రేసరా! 198

గద్యము

ఇది శ్రీమదనగోపాలకృపాప్రసాదలబ్ధకవిత్వచాతుర్య దంతులూరివంశ్యవర్య
ధనంజయగోత్రపవిత్ర వేంకటరాజపుత్ర సకలకవిగణగేయ
బాపక్షమాపాలనామధేయప్రణీతం బైనమూర్తిత్రయోపా
ఖ్యానమునందుఁ దృతీయాశ్వాసము

మూర్తిత్రయోపాఖ్యానము

చతుర్థాశ్వాసము

శ్రీరాజరాజదాన్వసు
ధారసధారానుతర్పితవ్రజయోషా
వారవిలోచనమత్తచ
కోరా! శ్రీదార! నందగోపకుమారా! 1

వ. అవధరింపుము. 2

బలరామకృష్ణావతారవర్ణనము

గీ. అనఘు లగుశౌనకాదిసన్మునులతోడ
సూతుఁ డి ట్లను సధికవినీతుఁ డగుచు
శౌరిబలరామకృష్ణావతారములను
వెలయుచరితంబు చెప్పెద వినుఁడు మీరు. 3

చ. యదు వసురాజనందనునియన్వయ మన్కులశాంబురాశిలో
సుదయముఁ జెందె శీతకరుఁడో యన సర్వకళాసమగ్రుఁ డై
మదవదరాతిగర్వపరిమార్జకుఁ డూర్జితభోగనిర్జిత
త్రిదశకులేశ్వరుండు వసుదేవుఁడు సభ్యులు సంతసిల్లఁగన్. 4

ఉ. సూనృతవాక్ప్రవీణుఁడు యశోరతుఁ డార్యజనానువర్తి వి
జ్ఞానవిశారదుం డఖిలసమ్మతిచర్యుఁడు శ్రీమనోహర
ధ్యానపరాయణుండు సమదర్శనుఁ డాశ్రితపోషి బ్రాహ్మణా
ధీనధనుం డతండు వినుతింపఁగ రాజకులైకమాత్రుఁడే? 5

గీ. అట్టివసుదేవుఁ డుగ్రసేనాఖ్యుఁ డైన
రాజవరుకన్యఁ బరిపూర్ణరాజవదన

దేవకీదేవి ధారుణీదేవగదిత
ధర్మమార్గంబుచేత నుద్వాహ మయ్యె. 6

గీ. ఉగ్రసేనుండు కన్యకు నుచితము లగు
నరణము లొసంగి ప్రియునింటి కనిపినపుడు
తత్కుమారుండు కంసుఁ డుద్ధతబలాతి
రేకసంజాతగర్వదుర్వినయవృత్తి. 7

క. మఱఁదిం జెలియలి వేడుక
నరదముపై నుంచి వినయి యై పగ్గంబుల్
కరమున వహించి మెల్లన
హరులన్ నడపించుచున్నయానమయమునన్. 8

గీ. కంసుగుండియ ఝల్లని కలఁత నొంద
దేవకీదేవిహృదయంబు దిగ్గనంగ
యదుకులోత్తముఁ డాశ్చర్య మంది చూడ
నొక్కవాక్యంబు వినువీథి నుద్భవించె. 9

మత్తకోకిల.

వచ్చు మేలును గీడు మానవవర్గముల్ గన లేరు తా
నచ్చపుంబ్రమదంబుచేత నిజానుజన్మకు నాప్తుఁడై
వచ్చి కంసుఁడు తేరు తోలెడు నాతియష్టమగర్భ మీ
కుచ్చితుం దెగటార్చు మీఁద నకుంతసత్త్వము మీఱఁగన్. 10

వ. అప్పు డప్పలుకుల కులికిపడి కంసుఁడు భయక్రోధావేశశరీరుం డగుచు నుగ్రం బైన మండలాగ్రంబుఁ బెఱికి చెలియలి నఱుకుదు నని డాయం బడిన. 11

సీ. శీతాంశురోధకోత్సేధమై ధుంతుదు
చ్ఛాయ నా వేణి యాస్యమున జాఱ

శ్యేనపాతవిభీతలీనజీవంజీవ
యుగము నాఁ గనుదోయి బెగడు నొంద
జాతఝంఝూవాతధూతవల్లికరీతి
మేను మిక్కిలి వేపమానతఁ గనఁ
గల్లోలసంఘట్టనోల్లోలతరచక్ర
ములరీతిఁ గుచకుంభములు వడంక

నిర్దయాభీలశార్దూలనికటచటుల
తరకురంగిక పోలె నాతలిరుఁబోఁడి
చలన మంద నమందవాత్సల్యశాలి
యగుచు వసుదేవుఁ డవ్వేళ నతని డాసి. 12

పంచచామరము.

వికోచచండమండలాగ్రవేగచాలనక్రియా
వికీర్ణకాంతిధాగధగ్యవిభ్రమోపగూహిత
ప్రకాశకంకణోపనద్ధరత్నజాత మైన త
త్ప్రకోష్ఠముం గ్రహించి పల్కె భవ్యనీతియుక్తి చేన్. 13

క. బావా! మహానుభావా!
యీవాంజనేత్రమీఁద నేఁటికిఁ గోపం
బావిర్భావముఁ జెందెను
నావచనము వినుము నీవు న్యాయము మీఱన్. 14

క. మగవారల కెంతైనను
బగవా రెవ రైన నలుక వచరింపఁ దగున్
మగువయెడ నలుకఁ జేయుట
తెగఁ జూచుట పౌరుషంబుతెఱఁగే తలఁపన్. 15

బగు లాడినమాటలకై
భగు మంచి మృగాక్షిఁ జంపఁ బాడియె నీకున్?

దయ లేనివాని కెందుం
జయ మగునే? కంస విపులశౌర్యరంహా! 16

గీ. మేలు కీడును నిజకర్మమే యొసంగ
నొరునిచే వచ్చు నంచుఁ బామరుఁడు వల్కు
నెవ్వనికి నెద్ది ప్రాప్తవ్య మెంచి చూడ
దానిఁ దప్పింప వశ మౌనె ధాత కైన. 17

గీ. తనదుసుఖదుఃఖములకును దాన ప్రాప
కుండు గాని తలంప నన్యుండు గాఁడు
దుష్కృతములు సేయువాఁ డాత్మదూషకుండు
పుణ్య మొనరించువాఁ డాత్మపోషకుండు. 18

క. అది గావున నీ భామిని
యుదరోదితసుతునిచేత నొదవును మృతి యం
చు దయారాహిత్యముచే
సుదతిన్ వధియింప రాదు సుమ్ము మహాత్మా! 19

గీ. చిగురుఁబోఁడి బాల చెల్లెలు ముద్దరాల్
క్రొత్తపెండ్లికూఁతు రుత్తమాంగ
దీనిమీఁద నింత తెగువఁ గావింపఁగఁ
గరము లాడె నెట్లు కరుణ లేక. 20

వ. అని యథోచితం బగునీతివాక్యంబు లాడిన నతండు వినక సక్రోధుం డై
యున్న వసుదేవుం డి ట్లనియె. 21

క. ఏటికి భయ మందెద వీ
బోటికి జనియించినట్టిపుత్త్రికులను మో
మాటపడ కిత్తు నీ కి
మ్మాట యథార్థంబు నమ్ముమా యన్నంతన్. 22

క. అవ్వాక్యమునకుఁ గంసుఁడు
నివ్వెఱపడి సంతసిల్లి నీరజముఖిపై
మవ్వపుఁగృపఁ గావించిన
నవ్వసుదేవుండు నిజగృహంబున కఱిగెన్. 23

గీ. అంతఁ గొంతకాల మఱిగిన దేవకీ
తరుణి సుతునిఁ గనఁగఁ దనదుపలుకు
తప్పకుండఁ గంసధరణీశ్వరున కిచ్చె
శిశువుఁ దెచ్చి శూరసేనసుతుఁడు. 24

క. దానికిఁ గంసుఁడు మదిలో
నానందము నొంది తావకాష్టమసుతుచేఁ
గాని మృతి లేదు నా కీ
సూనునిఁ గొని పొ మ్మటన్న సుస్మితముఖుఁ డై. 25

క. ఆనకదుంధుభి వచ్చిన
మానిని యేపేట నొకకుమారునిఁ గా న
త్సూనుల నాఱ్వురఁ గనియెన్
భానుప్రతిమానతనువిభాశోభితులన్. 26

ఉ. నారదుఁ డొక్కనాఁడు జననాథునిఁ గంసునిఁ జేరి దేవతా
వైరివి నీవు నీకొఱకు వారిజనేత్రుఁడు దేవకీసుతుం
డై రహిఁ జెందెడున్ సకలయాదవనందముఖాఖిలవ్రజా
భీరులు దేవతాంశములఁ జేర్చినవారలు సత్య మారయన్. 27

గీ. అనిన భయ మంది దేవకి గనినయట్టి
సుతులఁ గంసుఁడు దోడ్తోన హతులఁ జేసి
చెల్లెలి మఱంది బద్ధులఁ జేసి సకల
యాదవుల కెల్ల నలజడి యాచరించె, 28

యోగమాయజననము

గీ. అంత శేషాఖ్య విలసిల్లునచ్యుతుకళ
కంసుచెలియలిసప్తమగర్భ మగుచు
నమరుచుండంగ హరిశాసనమున వచ్చి
యోగిజనతామనోమేయ యోగమాయ. 29

గీ. దేవకీగర్భగత మైనదేవదేవు
నవ్యతేజంబు గొనుచు నందవ్రజమునఁ
దేజరిల్లెడురోహిణీదేవియుదర
గోళమున నుంచి చనియె నకుంఠలీల. 30

క. శేషకళాఢ్యుం డయ్యెవి
శేషకళాశాలి యగుచుఁ జె న్నగుసుతు న
య్యోషాలలామ కనియెన్
భాషాధీశాదిసురలు ప్రమదము నొందన్. 31

వ. అంత నిక్కడ. 32

గీ. దానవోద్భవజాతవిదారణంబు
నలువఁగ మహాపునర్భవసాధనప్రవ
శస్తి మీఱెడుహరి ప్రవేశంబు సేసెఁ
గడఁకతో దేవకీగర్భగహ్వరంబు. 33

గీ. ఉదరగోళమునందు నభ్యుదయ మందు
నామహితమూర్తి సద్ధర్మభీమవిజయ
పాటవముఁ గాంచఁ గలఘనుఁ డౌట నేమొ
యబ్జముఖి పాండుతన్వంగి యై చెలంగె. 34

గీ. విష్ణుపద మైనగర్భము వృద్ధి నొంద
విష్ణుపదతుల్య మగుకొను వృద్ధిఁ గాంచె

గరిమచే మున్ను తనుఁ గ్రిందుపఱచినట్టి
కుచముఖంబుల నతినైల్యగుణముఁ జెంద. 35

గీ. తరుణికుచములు నవపయోధరము లగుచు
మెఱుఁగు నైల్యంబును వహించి మెఱయుచుండ
దనుజవరులకు వింగుల దుర్దినము లయ్యె
భాసురము లైనతద్గర్భవాసరములు. 36

గీ. అంత గర్భస్థుఁ డైనమురాసురారి
నఖిలదేవగణంబులు నభినుతించి
దేవకీదేవి నద్దేవదేవుఁ డుదయ
మందఁ గలవార్త యెఱిఁగించి వార్ష మమర. 37

వ. చని యనంతరంబున. 38

శ్రీకృష్ణజననము

క. ఆతతశుభగ్రహైక్యస
మేత మగునభోసితాష్టమీనిశ యందున్
జాతుం డయ్యెను శ్రుతివా
గ్జాతనుతుం డమ్మృగాక్షిజఠరమునందున్. 39

సీ. శంఖచక్రగదాసిసాధనంబుల మించి
కనుపట్టుభుజచతుష్కంబుతోఁడ
నీలాంబుదచ్ఛాయ నెఱపునెమ్మేనిపై
రహిఁ జెందుపీతాంబరంబుతోడఁ
జారుదోరంతరస్థలి కలంకార మై
తేజరిల్లెడురమాదేవితోడ
బాలమార్తాండబింబవిడంబనం బైన
కౌస్తుభగ్రైవేయకంబుతోడఁ

గాంచనకిరీటకంకణాంగదమనోజ్ఞ
వలయనూపురహారమేఖలలతోడ
నుదయ మందినయింపిరాహ్వదయభర్తఁ
జూచి వసుదేవుఁ డానందసుఖము నొందె. 40

ఆ.వె. పులకితాంగుఁ డగుచుఁ బురుషోత్తమునిఁ జాల
సంస్తుతించి యతనిశాసనమున
నుపరికృత్య మెల్ల నుల్లంబున గ్రహించి
నియత మైనకంసుభయము విడిచి. 41

ఉ. సద్వినుతప్రభావు ధృతశైశవు నాహరిఁ దోడుకొంచుగు
ల్భద్వయసాంబుపూర యగభానుకుమారిక నిస్తరించి యా
విద్వదుపాస్యుఁ డైనయదువీరుఁడు చేరెఁ బరాక్రమప్రభా
వద్విబుధోత్తమానుగతవల్లవవేషము నందఘోషమున్. 42

గీ. చేరి నందగోపనారితల్పమునందుఁ
జిన్నికొమరు నునిచి యన్నతాంగి
కన్యఁ దోడుకొనుచు ఘనరయంబున వచ్చి
మధురఁ జొచ్చి యాత్మమందిరమున. 43

చ. ఒనరఁగ నొగ్రసేనికడ నుంచినఁ గన్నియ యంత నావు ర
న్నను భటవర్గముల్ తెలిపినన్ విని కంసుఁడు వచ్చి తత్తరం
బున దయ లేక యాశిశువుఁ బుచ్చి శిలోపరిసీమ నెత్తి వై
చిన నది పాటు నొంద కెగసెం దివి కాదిమశక్తి గావునన్. 44

ఆ.వె. గగనమార్గమునకు నెగసి పోవుచు యోగ
శక్తి యిట్లు పల్కెఁ శంక లేక
యోరి! నిన్ను నంత మొందింపఁ గలఘనుఁ
డొకఁడు వృద్ధిఁ బొందుచున్నవాఁడు. 45

వ. అని పల్కి యోగమాయ యంతర్హితం బైన నక్కంసుండు మిక్కిలి
భయాశ్చర్య(ర)సంబులు మంది బెనంగొన దేవకీవసుదేవుల రావించి

ద్రొక్కి యక్కారాగారనిరవేశంబు మాన్పి యథాపూర్వసుఖనివృత్తి నుండ నియమించి యోగమాయాదేవిపలుకులు దలంచి చాంచల్యంబు నొందు చిత్తంబున నిజాప్తమంత్రివర్గంబు రావించి తదనుమతంబున సాధువ్రజన హింసాపరాయణుం డై యుండ నంత. 46

క. నందుఁడు యశోద యనుతన
సుందరి సుతుఁ గనినవార్త శ్రుతిసుఖదము గాఁ
గం దనియక విని పరమా
నందాంభోరాశిఁ దేలె నవ్యోత్సవుఁడై. 47

శా. గోదానంబులు పెక్కు చేసె విహితాగోదానవ్రాతని
ర్భేదోద్యోగము సేయుపుత్త్రునకు సల్పెన్ జాతకర్మంబు దా
భూదేవప్రవరాననోదితమహాపుణ్యాహపూర్వక
శ్రీదాసాదమనఃప్రమోదరచితాశీర్వాదయుక్తంబుగన్. 48

వ. మఱియు యథోచితసమయంబున. 49

గీ. నామకరణంబు సేయుచు నందగోపుఁ
డతని కొనరించెఁ గృష్ణసమాఖ్య మిగులఁ
బగతనంబునఁ దద్ధ్యానపరత నున్న
యట్టికంసాదిరిపులకు నవియ కలుగ. 50

పూతనాసంహరణము

గీ. అంత నొకనాఁడు పూతన యనునిశాటి
కంసుపంపున విషరసకలితము లగు
పాలు కుచముల నమర నబ్బాలు డాసి
ప్రాణపవనంబు లాతనిపాలు చేసె. 51

శకటాసురభంజనము

క. శకటాకృతి వహియించిన
వికటామరవైరి యొకఁడు వెన్నుఁడు తన్నన్

వికలాంగుం డై పడియెం
బ్రకటాశ్చర్యమున గోపభామలు చూడన్. 52

క. సుడిగాలిరీతి నొకదను
జుఁడు దను నెత్తికొని పోవ బ్రుక్కుక కృష్ణుం
డుడువీధి నుండి ధరణిం
బడ ద్రేసి తదీయదేహబంధము మాన్పెన్. 53

వ. ఈకొమరున నక్కుమరుండు బాల్యంబునఁ బెక్కురక్కసుల సుక్కడఁ
గించుచు శ్రీరామనామాంకితుం డై నరోహిణీకుమారుండుం దానును గవ
గూడి యాడుచు నభివృద్ధిఁ బొంది రంత. 54

శ్రీకృష్ణుని బాల్యక్రీడలు

సీ. ఒకచోట నవనీతనికరంబు భుజియించుఁ
బ్రౌఢిచే నొకచోటఁ బాలు ద్రావు
దధిభాండ మొకచోట దళితంబుఁ గావించు
మీఁగడ లొకచోట మెక్కుచుండు
దొంతు లొక్కొకచోట దొర్లించి పరికించు
నొకచోట మెట్లపై నుట్లి కెక్కు
మఱియు నొక్కొకచోట మౌగ్ధ్యంబుఁ గావించు
నొకచోట మాయావియోజఁ దిరుగు

నాడుగు నొకచోటఁ గికురించు నొక్కచోటఁ
జిక్కు నొకచోటఁ బర్వాడు నొక్కచోటఁ
బెక్కుముచ్చట లాడు మఱొక్కచోట
వల్లవార్భకమౌళి ద్రేపల్లెయందు. 55

క. ఈగతిచేత ననేకము
లాగడములు సేయుచున్ మహాత్ముఁడు తిరిగెన్

యోగిజనమానసాంత
ర్భాగచరుం డొక్కగొల్లపల్లియయందున్. 56

మ. ఒకనాఁ డాసుతుఁ జేరి తల్లి యకటా! యోయన్న! నీ వేల మృ
త్తిక భక్షించెద వన్న లే దని సుయుక్తిన్ వక్త్రగోళంబునన్
వికచాబ్జాస్యకుఁ జూప నాపె గనియెన్ విష్ణ్వీశవాణీసతీ
శకులాగాబ్ధిముఖాన్వితం బగుప్రపంచంబమ్మహాస్యంబునన్. 57

మ. కని యాతండు జగద్గురుం డయినయాకంజాక్షుఁ డౌ నంచు నం
త నిజాత్మన్ సతి నిశ్చయించియును దన్మాయావిమూఢాత్మ యై
తనయుం డంచు మదిం దలంచె భ్రమితత్రైలోక్యుఁ డౌనమ్మహా
త్మునకున్ జిత్రమె? వల్లవాంగనకు సమ్మోహంబుఁ గావింపఁగన్. 58

యమళార్జునభంజనము

సీ. దధిభాండ మొకనాఁడు దళితంబుఁ గావింపఁ
గోపించి మివుల సగ్గోపవనిత
యాత్మజుఁ దవిలి మహాయాసమునఁ బట్టి
గట్టిగాఁ బెనుఱోటఁ గట్టి వైవ
నది యీడ్చుకొని యమళార్జునసాలమ
ధ్యమున నడ్డము చూప నవియుఁ బెకలి
తమపూర్వజన్మకథాసూచనము చేసి
గుహ్యకాకృతులు గైకొనుచు నరిగె

నిట్టిమహిమంబు లేమియు నెఱుఁగ లేక
భయదవికృతు లటంచు వ్రేపల్లెజనుఁ
దలఁచి యక్కడ విడిచి బృందావనః
కరిగి రందఱు నుత్సాహభరితు లగుః

క. బృందారకేంద్రవంద్యుఁడు
బృందావనిగోపతనయబృందసహితుఁ

హొందుగఁ జరించె మచ్చిక
కందువలన్ వత్సపాలకత్వము మీఱన్. 60

వత్సాసురభంజనము

లయగ్రాహి.

అత్తఱిని గంసుఁ డనివృత్తభయుఁ డై హరినిమిత్తముగ నన్పు
నొకమత్తదనుజుం డా
యత్తుఁ డయి వత్సతనువృత్తి ధరియించి బలవత్తరుని సర్వభువ
నోత్తరుని డాయన్
జిత్తమునఁ దాఁ దెలిసి తత్తరము మాని యిది క్రొత్త యగు వేఁగ
కడు నుత్తమ మటంచున్
హత్తి వడిఁ బట్టుకొని నెత్తివయి గ్రుద్దుడును గుత్తుక వగుల్చుచును
దత్తనువుఁ బాఁపెన్. 61

బకాసురవధ

మ. బకవేషం డగునొక్కదైత్యుఁడు సదర్పక్రోధుఁ డై నందబా
లకుని న్మ్రింగిన నమ్మహాండు నవలీలన్ దగ్ధకాకాశవూ
రక మౌదేహముఁ బెంచి వేగఁ జలితప్రాణానిలుం జేయ వాఁ
డకలంకోన్నతనిత్యమోక్షపదసౌఖ్యశ్రీ వహించెందగన్. 62

అఘాసురమర్దనము

పంచచామరము.

అఘాసురుండు ఘోరపన్నగాయతాంగధారి యై
జిఘాంసచేత వచ్చి శౌరిఁ జేరి మ్రింగఁ దత్ప్రచం
డఘోరకుక్షి వృద్ధి నొంది నాశ మొందఁ జేసె న
య్యఘాత్మకున్ సమస్తదివ్యు లద్భుతాత్ములై కనన్. 63

క. త్రిజగత్ప్రసిద్ధుఁ డా
యజగరదానవునిఁ ద్రుంచి యంచితమతు లై
గజిబిజి యెఱుంగనివయ
స్యజనంబులు వెంట నడువఁ జని చని యంతన్. 64

మ. కనియెన్ వల్లవవల్లభుండు వికళత్కంజాతజాతాంతరా
శనవోద్గీర్ణమరందపానమదలీలాతుందిలేందిందిర
స్వననిస్సంశయపంచసాయకధనుర్జ్యాటంక్రియాకర్ణనా
జనితాశేషవియోగినేత్రయుగకాసారంబుఁ గాసారమున్. 65

క. కని యేకనియతి ప్రమదముఁ
గని యాయాభీరకులశిఖామణి తనచెం
తన యున్నయొకవయస్యునిఁ
గనియెన్ ఘననాదమేదురాంచద్ధ్వనితో. 66

గీ. బహువిధప్రసవపరాగభరిత యైన
యీసరోవారి పుష్పబాణాసనధరు
చిత్రితాస్తరణము నా విచిత్రలీల
వెలయుచున్నది కనుఁగొంటివే కుమార! 67

గీ. మధువుఁ గ్రోలి యెఱుంగక మధుకరంబు
కర్ణికాకైతమునఁ బ్రవేశ మందు
నట్టివలరాజహేమసింహాసనంబు
నందు వసియించినవి కంటె యాదరమున. 68

గీ. పద్మవనలక్ష్మితో రమాభర్త వచ్చి
క్రీడఁ గావించుచున్నాఁడు కేవలంబు
చక్రవనమాలికాజలజంబు లిచటఁ
గదలకున్నవి చూచితే కౌతుకమున. 69

ఉ. అర్యముఁ డెప్డు గ్రుంకు నని యావత మాత్మలఁ గోరుచుండఁగా
సూర్యున కింత వేగగతి చొప్పడ నేల శనైరతుండు గాఁ

గార్యము లెన్న యంచు మదిఁ గౌతుక మందెడుఁ జక్రవాకి యో
నార్యులు సర్వసత్త్వహిత మాచరణీయ మటంచుఁ బల్కరే? 70

వ. అని మఱియు నాసరోవరంబుఁ గొనియాడుచు నాడుచుం దిరిగి యంతఁ బూర్వానీతంబు లగుచల్దులు చిక్కంబులు విప్పి తీరసికతాప్రదేశంబుల డించి తత్తద్రససౌష్ఠవంబు లన్యోన్యంబు నుతించుచు భుజియించుచున్న యవసరంబున. 71

బ్రహ్మగర్వభంగము

క. చతురాస్యుఁడు హరిమాయా
చతురతఁ గన లేక భువనసర్గకళాసం
భృతగర్వభరాలసుఁ డై
యతనిన్ మోహింపఁ జేతు నని యుత్సుకుఁ డై. 72

ఉ. దూరము చన్నవత్సముల దొంగిలి యొక్కగుహాంతరంబునన్
నేరుపుతోడ దాఁచి చని నీరజనేత్రుఁడు తత్పథంబుదా
నారయుచున్నబాలకుల నందఱినిం గొని పోయెఁ గ్రమ్మఱం
జేరి యఘారి పద్మభవుచేష్టిత మంచుఁ దలంచి నెమ్మదిన్. 73

గీ. దరహసితచారువదనుఁ డై తానె వత్స
వత్సపాలాకృతులు దాల్చె వాసుదేవుఁ
డద్భుతచరిత్రుఁ డై యొక్కహాయనంబు
చనినవిమ్మట నాపద్మసంభవుండు. 74

క. బృందావనభూస్థలికి న
మందరయంబునను వచ్చి మాయాచణు గో
విందు నిజవత్సవత్సప
సందర్భసమేతుఁ గాంచెఁ జకితుం డగుచున్. 75

గీ. వచ్చె నెచ్చోట నుండియో వత్సవత్స
పాలకౌఘంబు దాన యుద్భవముఁ జెందె
నే నొనర్పనిసృష్టి యెం దైనఁ గలదె?
యనుచుఁ దలపోసి తలపోసి యబ్జసూతి. 76

సీ. ఋజుయుక్తి లేక ఋగ్యజుషాదివేదవా
క్యములు వ్యత్యస్తంబు గాఁ బఠించు
నికటస్థితాచమనీయాంబుపాత్రంబు
గనక వే ఱొకచోటఁ గరము సాఁచు
హంససంగత మైనయరదంబు చూచియు
యాన మేది నున్న దనుచు నొడువు
ననుచరసిద్ధసాధ్యామరవ్రాతంబుఁ
గనుఁగొని తపఁబాటు గాఁగఁ బిలుచు

ధర్మపథ మంచు బ్రహ్మతత్త్వంబు నుడువు
బ్రహ్మతత్త్వం బనుచు ధర్మపథముఁ బలుకు
వేధ వెఱపింపఁ బోయి తా వెఱపుఁ గొన్న
పోలికను జాల విభ్రాంతబుద్ధి యగుచు 77

గీ. మఱియుఁ జూచిన నందఱు మణికిరీట
కౌస్తుభాంగదకేయూరకలితు లగుచు
విష్ణురూపసమేతు లై వెలయుచున్న
వెఱఁగుపడి ధాత సాష్టాంగవినతిఁ జేసి. 78

వ. ముకుళితకరుం డై యి ట్లనియె. 79

సీ. జయ శుభాకార! సజ్జనసేవకాధార!
ధారాధరశ్యామతరశరీర!
జయ దేవదేవ! నిశ్చలకృపాస్వితభావ!
భావ్యకామేయశుంభత్ప్రభావ!

జయ పూతనామ! యాచరితదైత్యవిరామ!
రామాజనమనోభిరామ! రామ!
జయ విశ్వరూప! సచ్ఛార్ఙ్గనామకచాప!
చాపలాన్వితమనోజనదురాప!

జయ చిదానందరససుధామయపవరస్త
రంగడోలావిలోలమరాళరాజి!
రాజసూర్యసమేతవిరాజమాన
లోచనాంభోజ! జనదురాలోకతేజ! 80

క. వందే కరుణాన్వితభా
వం దేవారాతిభయదవరశంఖారా
వం దేవకీతనుప్రభ
వం దేవం త్వం మనోజ్ఞవనజదళాక్షా! 81

సీ. వనమాలినే నతావనదయాశాలినే
దానవోన్మూలినే తే నమోఽస్తు
ఖగసాదినే భక్తకలుషవిచ్ఛేదినే
త్రిగుణవినోదినే తే నమోఽస్తు
వ్రజచారిణే సురవ్రజసౌఖ్యకారిణే
ధృతభయదారిణే తే నమోఽస్తు
దరహాసినే మునీశ్వరమనోవాసినే
దివ్యవిలాసినే తే నమోఽస్తు

త్రిభువనామేయమాయినే తే నమోఽస్తు
దీప్తభుజగేంద్రశాయినే తే నమోఽస్తు
దీనరక్షానురాగిణే తే నమోఽస్తు
శ్రీనిరంతరయోగినే తే నమోఽస్తు 82

సీ. శ్రీమనోనాథ! నీనామసంకీర్తన
మేనఃపయోధి కౌర్వానలంబు

దనుజారి! నీపదధ్యానయోగంబు భా
సురముక్తికన్యకాశుల్కధనము
కమలేశ! నీచరిత్రము పుణ్యభూరుహ
వ్యూహవిలాసకృద్దోహదంబు
తామరసాక్ష! నీదాస్యంబు సురపుర
ద్వారకవాటవిదారణంబు

తావకీనమహత్త్వ మంతయును దెలిసి
వర్ణనము సేయ నే నేర వాసుదేవ!
దేవతాసార్వభౌమ! భూదేవలోక
మానసాంభోజభృంగాయమానచరణ! 83

క. నీమహిమ యెఱుఁగ నేరక
శ్రీమహిళానాథ! తప్పు చేసితిఁ గరుణా
సామగ్రి నన్నుఁ బ్రోవుము
పామరుఁడను బ్రహ్మరాజ్యపదగర్వితుఁడన్. 84

గీ. అని నుతించి గుహానిహితార్భకులను
వత్సములఁ దెచ్చి యర్పింప వనజభవుని
యందుఁ గృపఁ జేసి విపులమాయాశ్రయుండు
ప్రాకృతాభీరవేషి యై పరఁగుచుండె. 85

వ. మఱియును. 86

కాళియమర్దనము

మ. యమునామధ్యమునందుఁ గాళియసమాఖ్యం బైననాగంబు ని
త్యము కాంతాయుత మై వసించుకతనన్ దద్వారి యగ్రాహ్యభా
వముచే నుండ నఘారిపీరరసదుర్వారాకృతిన్ వానిశీ
ర్షములన్ నాట్యము చేసి వెళ్ళ నడఁచెం బ్రాణంబు రక్షించుచున్. 87

దవానలముఁ ద్రావి నందాదుల రక్షించుట

శా. నందుం డాదిగ వల్లవుల్ వనములోనన్ రాత్రి నిద్రింప సా
మందజ్వాలదవానలం బొకటి ఝంఝలీలచేఁ జుట్ట నా
క్రందధ్వానము చేయువారలభయగ్లానిన్ నివారించి గో
విందుం డవ్వనవహ్ని యంతయును ద్రావెన్ లోకచిత్రంబుగన్. 88

ఆ.వె. హాలహాలముఁ ద్రావి యఖిలలోకంబుల
లీలఁ దొల్లి గాచె శూలపాణి
దావపావకంబుఁ ద్రావె మురారాతి
యతని కతఁడె సాటి యగుఁ దలప. 89

వ. ఇ ట్లతిమానుషంబు లగుపరాక్రమంబులు చక్రధరుండు సల్పుచు సకలలో
కాశ్చర్యకరుం డై విహరించుచుండ నొక్కనాఁడు. 90

ప్రలంబాసురవధము

సీ. బలరామకృష్ణులు ప్రభువులగతి నుండ
వల్లవసుతు లెల్ల వారిఁ గొల్చు
వార మంచును రెండుబారు లై విహరింప
నతిబలాఢ్యుఁడు ప్రలంబాసురుండు
వారలలోన నాభీరకుమారవే
షమున వర్తించుచు నమితబాహు
సత్వాఢ్యుఁ డైనట్టిసంకర్షణుని మోద
దొరకొన్న నాదైత్యుఁ దొంగతనముఁ

గని యతండు ముష్టిఘాతంబుచే వానిఁ
జదిపి దివిజలోకపదవి కనిపె
సకలదేవవరులు సంతోషభరితు లై
కుసుమవిసరవృష్టిఁ గురిసి రంత. 91

సీ. చాతకద్విజచిరాచరితనిశ్చలవిపా
సాబ్రవతోద్యాపనాసాధనంబు
నిరుపమానోత్కంఠనీలకంఠోగ్రకే
కాశబ్దవిద్యోపదేశకంబు
కలహంసోత్సుకక్షమాలలనశాసనచల
త్సైన్యకోద్యోగసంస్తంభనంబు
తపమహాతపసంభృతగ్లానినామగ
దాసంగదళనదివ్యౌషధంబు

పంచశరగుణాకృతక్షేత్రభాగభావి
సైనికవ్రాతమానసాశాలతావి
కానకృద్దోహదంబు నై కాన నయ్యె
నద్భుతం బై నయంబుధరాగమంబు. 92

క. ధరణీగతోష్ణహరిణం
బురువారిదసమయమృగయుఁ డుగ్రతఁ దవులన్
విరహస్త్రీపుంసమనో
గిరిగహ్వరముల వసించెఁ గేవలభీతిన్. 93

ఉ. అత్తటి నుత్తమప్రమద మబ్బఁగఁ జేసె జనాళి కెంతయున్
నృత్తసరోజినీవిహృతివిస్మృతికారమరందపారణో
న్మత్తమిళిందబృందచలమంజురజస్స్రుతిహేతుమంజరీ
నృత్తలసత్కదంబకవనీకధునీకమనీయవారముల్. 94

గీ. సమయ మనునాట్యకారకజనుఁడు మేఘ
యవనికాంతర్థిఁ జపలామృగాక్షిలాస్య
మునకు ననురూపముగ నొనర్చినమృదంగ
శబ్దములరీతి గర్జితస్వనము లొప్పె. 95

గీ. నియతమర్యాద దిగనాడి ప్రియునిఁ గవయ
నరుగునున్నతగుణ లైనతరుణులగతి
చక్రయుగళాన్వితంబు లై సకలనదులు
దరులు లంఘించి కూడె సాగరములందు. 96

చ. సమయవణిగ్వరుం డధికచాతురి మీఁఖ వియోగు లెల్ల దై
ర్యము వెల గాఁగ వీటిఁ గొనుఁ డంచు దలంచి వలాశవర్ణచే
లమువయిఁ బద్మరాగశకలవ్రతతుల్ వచరించె నా నవో
ద్గమపవసాంకభూములను గన్పడియెం బ్రకటేంద్రగోపముల్. 97

మత్తకోకిల.

ఆసమయంబున నంబుజలోచనుఁ డర్జునపూరసమ్రగము లై
భాసిలుభూముల భవ్యనగోపరిభాగములం బశుపాలకుఁ డై
వాసిఁ జెలంగెడువల్లవనందనవర్గముతో నలివత్సలుఁ డై
యాసురకోటి భయంబు వహింప సురావళితోషకుఁ డై తిరిగెన్. 98

క. శరదాగమంబు చనినన్
శరదాగమ మంత నయ్యె సమదమనోభూ
శరదారితకుందనకా
శరదానముదావహహృదయజలజాతం బై. 99

సీ. కమలవనీగతగ్లాని వియోగికాం
తాహృదయారవిందములఁ జెందె
సలిలధారాపాతములు రణాంగణభీత
పతివధూలోచనస్థితి వహించె
యాధికార్జునవనీయుక్తవికాసంబు
విరళవారిదసముత్కరముఁ జెందె
భుజగభోజనకులంబులప్రమోదంబు మ
రాళజాలంబులపాలు నుండె

శారదాగమచరిత మై జలదసమయ
మరుగఁ దద్గతధర్మంబు లన్నియు నిటు
చెదరి యొక్కొకచో నుండెఁ గదనభీత
రాజపాంసనకుభటవర్గమ్ము రీతి. 100

గీ. రాజు మివులఁ బ్రసన్నుఁడై తేజరిల్ల
వాహినులు చాల నిర్మలత్వము వహించె
క్షితిని ధర్మంబు రాజానుగత మటంచు
నాద్యు లాడినమాట యథార్థ మరయ. 101

గీ. కుముదయుతవిమలాప మౌకొలను క్రిందఁ
దారకాయుక్తనభము మీఁదను వెలయఁగ
దాని ప్రతిబింబమో యిది దీని దదియొ
యన్న సంశయ ముత్పన్న మయ్యె నపుడు. 102

వ. అట్టిశరత్సమయంబున. 103

క. వనుల న్మేపుచుఁ గృష్ణుఁడు
రసికవధూమణుల కమృతరసకల్పముగా
నసమాస్త్రాకర్షణమం
త్రసమానం బైనవేణునాదము చేసెన్. 104

క. ఆనాదము విని వల్లవ
మానవతీమణులు మివుల మదనాతురతన్
నానాగృహకృత్యంబులు
మానసముల మఱచి కృష్ణమతసంయుతు లై 105

ఉ. ఎప్పుడు కందు నమ్మ తరలేక్షణ! కృష్ణముఖారవిందమే
నెప్పుడు విందు నమ్మ తరుణీ! హరిమంజుల భాషణంబు నా
కెప్పుడు గల్గు నమ్మ కమలేశునితోఁ జెలికార మంచుఁ దా
రప్పడఁతుల్ పరస్పరము నాడుచుఁ దచ్చరితంబుఁ బాడుచున్. 106

క. మోక్షవాంఛ చేత మునులు పరబ్రహ్మ
భావనాప్తి నుండుభాతి మెఱయ
సురతకాంక్ష చేత సుదతు లాహరియందు
నిశ్చలముగ మనసు నిల్పి రంత. 107

క. హేమంత మఖిల ఋతుగణ
సామంతము జాతశీతసంచరితమన
శ్యామాకుచదుర్గాశ్రిత
ధీమంతము మెఱసె సకలదిక్కులయందున్. 108

శా. ఆమధ్యాహ్నవిలీనభానుకిరణచ్ఛాయాసకార్యోదకా
చామం బాయతయామరాత్రిక మహస్సంప్రాప్తకార్శ్యంబతి
ప్రేమాలోకితవహ్నిలీల మహితాభీలాకృతిజ్యోత్స్నమా
హేమంతం బలరెన్ వియోగిజనతాహృద్భేదకృత్కుంత మై. 109

వ. అట్టిసమయంబున. 110

గోపికావస్త్రాపహరణము

సీ. హరిపరాయణ లైనయాభీరకాంతలు
నందనందనుఁ డాత్మనాథుఁడుగను
వాంఛించి యంబికావ్రతము సంకల్పించి
చలికి నోడక నుషస్సమయములను
దీర్ఘంబు లాడి త న్నర్థించువారల
చిత్తంబుఁ గని యదుశేఖరుండు
నర్మిలి వారితో నర్మవాక్యము లాడి
క్రీడ వావఁ దలంచి వేడు కలరఁ

దాను గోపాలకులఁ గూడి తత్సమీప
వనమునకుఁ జని యొక్కచో వారి నెల్ల

నిలువ నియమించి చనియె నత్యలసచరస
మీర మైనకళిందజాతీరమునకు. 111

సుగంధి.

వంచనాప్రవీణుఁ డైనవాసుదేవుఁ డంతటన్
బొంచి బొంచి భూజకుంజపుంజకోటి మాటు గా
వించుకొంచు డాసి డాసి వ్రేత లాడువాక్యముల్
వించు వారికోర్కె పల్లవింపఁ జేయుబుద్ధిచేన్. 112

క. సలలితయమునాతటినీ
పులినంబున నిడినయట్టిపొలఁతులవస్త్రం
బులు హరియించెను గౌతూ
హలమునఁ దన్మానసములు హరియించుగతిన్. 113

క. ఆపటములు దొంగిలి యొక
నీపద్రుమ మెక్కి శౌరి నిల్చిన నంతం
గోపికలు కొంత సమయం
బేపలుకును బలుక కుండి రేఁచినలజ్జన్. 114

క. వెలుపలఁ జలి మనములలో
వలరాజుం గలఁక నేయ వనితలు విపులం
జలియించుచు బహువిధముల
జలజాక్షునిఁ బ్రార్థనంబు సలిపిన నంతన్. 115

గీ. అవధూటుల మర్మంబు లంటఁ బలికి
జలము వెడలించి లజ్జయు నన్నువఱచి
యాత్మవాంఛిత మీడేరు ననుచుఁ దెలిపి
మగుడ వస్త్రంబు లిచ్చి యామాధవుండు. 116

క. మును నియతిన్ సంకల్పిం
చినవ్రత మంతయును బూర్తి చేసి మనములం

దనుఁ గాని యితర మెఱుఁగని
వనజాక్షుం కోర్కెఁ దీర్చువాఁ డై యుండెన్. 117

గీ. అంత నొకనాఁడు హరి వయస్యాన్వితముగ
వనవిహారక్షుధాయాసవంతుఁ డగుచు
భక్తివశ లైనభూసురభార్య లిడిన
యన్నము భుజించి వారల నాదరించి. 118

గోవర్ధనోద్ధరణము

గీ. నందుఁ డంతట నేటేట నగవిభేది
కొనఁగుపూజ యొనర్ప నుద్యోగి యైన
నది నివారించి గోవర్ధనాద్రి కొనఁగు
మన్న హరిమాట విని యతం డట్లు సేయ. 119

వ. అది యెఱింగి యాఖండలుండు ప్రచండక్రోధుం డై నందవ్రజంబుమీఁద
శిలావర్షంబుఁ గురియు మని బలాహకసమూహంబులకు ననుజ్ఞ యిచ్చి
నంత. 120

క. మాఘవునాజ్ఞన్ వచ్చి ఘ
నాఘనములు వాన గురిసె నందవ్రజగో
పౌఘసమజవశుభయదమ
హాఘోర స్తనితపూర్ణహరిదంతముగన్. 121

క. ఆరాలవానచే నా
భీరులు భీరు లయి పాఱ బృందారకలో
కారాధ్యుం డగుయాదవ
వీరుఁడు వారలను జూచి వెఱవకుఁ డనుచున్. 122

గీ. నికటగోవర్ధనాద్రి యున్నిద్రసార
యుతుఁ డతం డెత్తె గొడుగుఁ గా నొక్కవ్రేల

గొలన విహరించుచును వీలఁ గుంజరంబు
కరముచేఁ దమ్మిపూ నెత్తుకరణి మీఱ. 123

శా. గోత్రారాతియు నట్టివాన విపులక్రోధంబుగా నే దహో
గ్రాత్రంబుల్ గురియించి యాదవకుమారశ్రీకరై కాంగుళ
చ్ఛత్రీభూతనగంబుక్రింద సుతగోజాయానమేతంబుగా
విత్రాసంబున నున్నగోపగణమున్ వీక్షించి లజ్జాళుఁ డై. 124

గీ. వాన మానిచి నమ్రుఁ డై వచ్చి కృష్ణు
చరణపద్మంబులకు మ్రొక్కి సంస్తుతించి
యతనిదయఁ గాంచి చనియె సురాలయమున
కందఱును దొంటిక్రియ సౌఖ్య మంది రంత. 125

నందోద్ధరణము

క. నందుఁ డొకనాఁడు రవితన
యం దీర్థము లాడ నొక్కయసురుఁ డతని వే
గం దోడ్కొని యవ్వరుణుని
మందిరమున కరుగ యదుకుమారుం డంతన్. 126

క. యాదఃపతిగేహమున క
సాధమహాయోగశక్తిఁ జని యచ్చటఁ ద
త్సాదరపూజలు గొని ధా
త్రీదివిజులు మెచ్చ మగుడఁ దెచ్చెన్ నందున్. 127

గీ. తనవిచిత్రచరిత్రముల్ గని యితండు
పరమపూరుషుఁ డని చూచుబంధుజనులఁ
గాంచి యాత్మప్రహదంబున ముంచి వారి
కద్భుతం బైననిజలోక మతఁడు చూపె. 128

వ. తదనంతరంబ. 129

సీ. తపనకన్యాతటీవిపులసైకతవిని
ర్మలవేదికోపవిష్ఠులయందు
భృంగికలానంగసంగతరుచిరవి
భ్రమలతాకుంజపుంజములయందు
నవపుష్పభారసన్నతశాఖపున్నాగ
సహకారముఖతరుచ్ఛాయలందు
గోవర్ధనాతనుశ్రీవర్ధనకరసుం
దరదరీమందిరాంతరములందు

మదనకోటిప్రకాశకమంజులస్వ
రూపలావణ్యశాలి యై రుచిరలీలఁ
జాల విహరించె గోపాలచక్రవర్తి
తరుణపల్లవపల్లవాధరలఁ గూడి. 130

వ. అంత నొక్కనాఁడు. 131

మత్తకోకిల.

అంబికావనియందు నందు మహాభుజంగము పట్టి కో
పంబుతో నలయించుచుండఁగఁ బాదపద్మముచేత న
య్యంబుజాక్షుఁడు తన్ని పూర్వభవాప్తశాపము బాప నం
దంబు మీఱఁగ దివ్యరూపముఁ దాల్చి యేఁగెను మింటికిన్. 132

వ. మఱియును. 133

శంఖచూడునివృత్తాంతము

ఉ. క్రూరుఁడు శంఖచూడుఁ డనుగుహ్యకుఁ డొక్కఁడు గోపకాంతలన్
ఘోరతఁ జేరి యెత్తుకొని పోవఁగ నుగ్రపరాక్రమాఢ్యుఁ డై
వారిరుహాక్షుఁ డుండు నని వాని వధించి గ్రహించెఁ దచ్ఛిరో
ధామవిప్రకీర్ణదివ్యవైభవసంయుత మైనరత్నమున్. 134

కేశి భంజనము

ఉ. అంతట నాత్మవైరి యగుయాదవబాలుఁడు మంద నున్నలా
గంతయు నౌగ్రసేని విని యత్నముచే బలయుక్తు వల్లవీ
కాంతునిఁ బిల్చి గెల్చుటకుఁ గార్ముకయాగ మటంచు నొండువ
క్రాంతము చేసి సర్వనగరంబు నలంకరణంబు సేయుచున్. 135

వ. అక్రూరుం బిలిచి. 136

గీ. మనధనుర్యాగ మీక్షింప మంద నున్న
రామకృష్ణులఁ బిలువ నుద్దామబలుల
నీవు చను మని చెప్పి మాయావి యైన
కేశిదైత్యునిఁ బంపె నాకృష్ణుకడకు. 137

వ. ఇట్లు పంపిన. 138

క. మందకు వచ్చినకేశి న
మందహయాకారుఁ దునిమి మాధవుఁడత్యా
నందము వహించె నమరీ
బృందమ్ములు పుష్పవృష్టి పెల్లుగఁ గురియన్. 139

శ్రీకృష్ణుఁడు మయాసురునిఁ జంపుట

చ. జయమునఁ గృష్ణుఁ డాత్మజనసంయుతుఁ డై తగఁ గ్రీడ సల్పఁగా
మయదనుజుండు వల్లవకుమారుల నెత్తుక పోయి డాఁచినన్
దయ యొకయింత లేక రణదక్షత వాని వధించిమేదినీ
భయము హరించె సర్వసురపంక్తులు నద్భుత మంది చూడఁగన్. 140

శ్రీకృష్ణుఁడు మధురఁ జేరుట.

సీ. అంతఁ గంసాజ్ఞచే నక్రూరుఁ డంచిత
స్యందనారూఢుఁ డై మంద చేరె
హరి వచ్చి యాతని నాదరంబున నుప

గూహనం బొనరించి కుశలమడిగి
యారాత్రి నిలిపి తదాననోదితము లౌ
మాతులవాక్యముల్ మది గ్రహించి
యతనితోఁ గూడ రథారూఢుఁ డై వేడ్క
మధురకుఁ జనుచు నమ్మార్గమునను

యముననీటిలోన నాత్మీయరూప మా
యాదవునకుఁ జూపి యాదరమున
నందముఖ్యగోపబృందసహాయుఁ డై
యంబుజాక్షుఁ డప్పురంబు సేరి. 141

వ. రామసమేతుం డై తదీయరాజమార్గంబునం జనియె నంత. 142

రజకునిఁ జంపుట

క. వసనము లడిగిన నీయక
మసలిన గర్వాంధు రజకు మర్దించుచు సా
హసమునఁ బాయక దత్తో
ల్లసితపటాభరణజాలలక్షితతనుఁ డై. 143

కుబ్జావృత్తాంతము

శా. మాలాకారుఁడు తెచ్చి నవ్యసుమదామంబుల్ సమర్పించినన్
లీలం గైకొని కుబ్జ యొక్కతె జనాళీవర్ణ్యసత్సౌరభ
శ్రీల న్మీఱెడుగంధ మిచ్చిన ఘనప్రేమంబుచేఁ బూని త
ద్బాలారత్నముదేహవక్రవితతుల్ తప్పించి యామీఁదటన్. 144

పంచచామరము.
ధనుస్సమేతశాల కేఁగి తన్మహాశరాసనం
బనూనశక్తిఁ బట్టి భంగ మందఁ జేసి యున్నయా
యనర్ఘతేజు లైనవారి నాలకించి కంసుఁడున్
మనంబునన్ భయంబుఁ జెందె మందబుద్ధిసారుఁ డై. 145

శ్రీకృష్ణుఁడు కంసుని వధించుట

సీ. అంత నారాత్రి నిశ్చింతుఁ డై వసియించి
మఱునాఁడు కంసునిమందిరమున
కరుగుచుఁ దత్ప్రతిహారధారుణి నున్న
కువలయాపీడాఖ్యకుంజరమును
ఖంజించి తత్సభాభవనంబునకుఁ జేరి
కమనీయరంగమధ్యమున నున్న
హరితోడఁ జాణూరుఁ డన్ముష్టికుఁడు వచ్చి
బలరామునితో మల్లపాటవంబు

నెఱప మల్లుర నిరువుర విఱుగఁ బొడిచి
రంతఁ గంసుఁడు హుంకార మాచరింప
మంచభాగస్థుఁ డౌవానిమ స్తకంబు
వట్టి నేలకు నీడిచి దిట్ట యగుచు. 146

క. కరికలభంబుం బట్టిన
హరి క్రియ విదళించి చంపె హరిహయముఖ్యుల్
విరులు గురియంగ హరిద
ర్పరయోద్రేవం (కాం?) బునిధికిరంసుం గంసున్. 147

గీ. అప్పు డధికపౌరయాదవాభీరాది
జనులు రామకృష్ణశౌర్యములకు
విస్మయప్రమోదవికసితవదను లై
ప్రణుతిఁ జేసి రమితభ క్తి మీఱ. 148

క. ఆవేళ న్నిజవిజయమ
హావార్తానందసాగరాప్లావితస
ద్భావు లగుదేవకీవసు
దేవులఁ బిలిపించి కృష్ణదేవుం డంతన్. 149

క. మహిరాజ్యమునకు మాతా
మహు నభిషేకంబు సేసి మధురాపురవా
సహితజనబంధువరులన్
బహుమాన మొనర్చె విపులఁ బ్రాజ్ఞుం డగుచున్. 150

క. నందాదు లైనవల్లవ
బృందంబుల నెల్లఁ బిలిచి ప్రేమాంచితసా
నందమృదుభాషణంబుల
మందకు మగుడంగ ననిపె మాధవుఁ డంతన్. 151

శ్రీకృష్ణుఁ డుపనీతుఁడగుట

క. గర్గసుబోధితవైదిక
మార్గంబున భూమిసురసమాజవిరచితా
శీర్గీయమానుఁ డగుచు న
నర్గళరుచితోఁ గృతోపనయనుం డయ్యెన్. 152

శ్రీకృష్ణుఁడు గురుపుత్రుని బ్రదికించుట

ఉ. గోపవరేణ్యుఁ డంత బుధకోటులు మెచ్చ నవంతి నున్నసాం
దీపునియొద్ద విద్య లుపదేశముఁ గాంచి యుదీర్ణవాహినీ
గావనిమగ్నుఁ డై చనినయాయనపుత్రునిఁ దెచ్చి యిచ్చె నా
గోపతిముఖ్యు లైనసురకుంజరు లెల్లఁ బ్రశంస సేయఁగన్ 153

గీ. ఉద్ధవుని మంద కనిపి కామోత్సుకలకు
గోపికల కెల్ల నాత్మీయకుశలవార్త
యెఱుక గావించి సేవించె హితులఁ గూడి
యతఁడు భక్తావనైకకార్యము వహించి. 154

మాగధుని పరాజయము

గీ. కమలనయనుఁ డిట్లు కంసు హింసించిన
నతనిభార్య లెల్ల నాత్మజనకుఁ

డైనమాగధునకు నవ్వార్త యెఱింగింప
వాఁడు విపులరోషవశత నొంది. 155

వ. అక్షోహిణీసేనాసమన్వితుం డై వచ్చి మధుర నిరోధించిన. 156

పంచచామరము.
ప్రలంబకంసవైరు లష్టు బాహుళశక్తి వానితోఁ
జలంబు మీఱి పోఁపోరి సాహసోగ్ర మైనత
ద్బలంబు నెల్లఁ ద్రుంచి వానిఁ బ్రాణమాత్రశేషుఁ గాఁ
గలంచి పొమ్మటన్నఁ బోయె గర్వహీనచిత్తుఁడై. 157

గీ. అటు పరాజితుఁ డైనజరాత్మజుండు
మానఁగా లేక పదియేడుమార్లు తిరుగ
సమర మొనరించి చలియించె శౌరి యెదుట
నిలువఁగా లేక ప్రాణముల్ నిలుపుకొనుచు. 158

కాలయవనుని వధించుట.

క. పదునెన్మిదవరణం బు
న్మదుఁ డై యొనరింప వాఁడు మదిఁ దలఁచుతఱిన్
గదనం బొనర్చుటకు నై
యదువీరునిపురికిఁ గాలయవనుఁడు వచ్చెన్. 159

క. వచ్చినయవనాధీశుని
మచ్చరమున రాఁ దలంచుమాగధు విని తా
నచ్చపునీతిపథంబున
నిచ్చం దలపోసి శౌరి యి ట్లను బలుతోన్. 160

గీ. యవనుఁ డిదె వచ్చె బహుళసేనాన్వితుఁ డయి
మాగధుఁడు రాఁగలం డింక మనకు నిచట
నిలిచి సమరంబు సేయుట నీతి గాదు
వారలకు భావికార్యంబు వేఱకలదు 161

ద్వారకాపురమును నిర్మించుట.

గీ. అనుచు నిశ్చయ మొనరించి యంబురాశి
దత్త మగునొక్కదుర్గమస్థలమునందు
విశ్వకర్మకృతం బయి వెలయుచున్న
ద్వారకాఖ్యాక మగురాజధానిఁ జేసె. 162

గీ. అచటిజను లాత్మపురికన్న నల్ప మైన
యక్షనాయకుపట్టణం బరసి చూచి
యనిశమును నలకాపురం బనుచుఁ బలుక
నమరె దానికి నలకాపురాహ్వయంబు. 163

చ. కనకధరాధరాశ్రయముఁ గైకొని మిక్కిలి నిక్క నేల? త
త్కనకధరాధరీకరణగర్వితహర్మ్యసమాశ్రయంబ నై
తనరెద నే నటంచు దివిఁ దాలక వాదము సేయఁ బిల్చుఁ దా
ననిశము నప్పురంబు గగనాగ్రచలద్ధ్వజకైతవంబునన్. 164

సీ. శతకోటిదుర్జయసాధనోన్నతిఁ గాంచి
శుచిపదఖ్యాతవిస్ఫురణ మీఱి
సమవర్తినాయకత్వమునఁ బ్రౌఢి వహించి
వితతప్రభానురస్థితిఁ జెలంగి
సర్వతోముఖరాజ్యసామగ్రి గనుపట్టి
పావనావాసవైభవము గలిగి
యనుదినధనదాశ్రయం బొటఁ దనరారి
యుగ్రభటక్రాంతియుక్తి మెఱసి

పృథివిపై నొప్పునప్పటభేదనంబు
బలభిదాదిసమస్తదిక్పాలనగర
విదితసారాంశములఁ గూర్చి విశ్వకర్మ
మించుచాతురి దీని నిర్మించె నేమొ. 165

చ. అగడతనీట హాటకకులాచలకూటతటంబునందు విం
తగఁ గనుపట్టి తత్పురవతంసలసత్ప్రతిబింబమూర్తులై
జగములయందు భోగవతి స్వర్గపురంబు ననంగఁ జాలఁ గీ
ర్తిగరిమఁ గాంచెఁ గాక మఱి క్రిందను మీఁదఁ బురంబు లున్నవే?. 166

చ. దినకరుతేరు మీఱుసముదీర్ణపురధ్వజపంక్తినీడలం
దనిమిషదంపతుల్ పురసమగ్రతఁ జూచుచు నిచ్చ నచ్చటం
జననము లేమికిం గమలసంభవు మిక్కిలి నింద సేయ ర
య్యనిమిషనేత్రముల్ తమకు నబ్బఁగఁ జేసినమేల్ దలంచుచున్. 167

చ. అలవలయాచలం బవుల యామధురాంబుపయోధి దానికి
వల వలయాద్రియుం గన నవారితకౌతుకయుక్తి నుండె నే
వలను లభించెనో వివరవర్తనమం దిటు నిల్పి యుండె నాఁ
గలిగెఁ దదీయసాలపరిఘంబులు చాల విశాలవైఖరిన్. 168

సీ. ఐరావతస్ఫూర్తి కారూఢచపలత
పుండరీకము జడప్రోద్భవంబు
వామనౌన్నత్యంబు వచియించు టనృతంబు
రహిఁ దప్పుచుండుఁ బ్రత్యహము కుముద
మంజనంబునకు నత్యంతమ్మృదుత్వంబు
పుష్పదంతం బాజిఁ బొడుచు టరుదు
సంస్తుతవత్కుజనంబు సార్వభౌమప్రౌఢి
దృశ్యమాత్రము సుప్రతీక మరయ

ననుచు హరిదంతదంతుల నపహసించు
సాంద్రతరచంద్రికాపూరసదృశవిశద
దంతయుగకాంతిసంతానదంభమునను
దత్పురావాసమత్తదంతావళములు. 169

సీ. మహనీయతరదేవమణిసమేతము లఁట
యంచితశ్రీనిధు లౌట యరుదె

యూర్మిశక్తులచేత నుద్యోతిలిము లఁట
యరయ నదీనత్వ మందు టరుదె
రమణీయధారావిరాజమానము లఁట
ఘనతఁ బ్రకాశంబుఁ గాంచు టరుదె
రోచమానావర్తరుచిరంబు లౌ నఁట
వాహినీముఖ్యత వఱలు టరుదె

నిశితఖురపుటకుద్దాలనిర్దళితధ
రాపరాగప్రకల్పితారాతినగర
భూఁభవనోత్తమప్రతిహారనవక
వాటకము లైనతత్పురఘోటకములు.

ఆ. కలితసుఖవిహారగంధర్వయోగముల్
తెలియఁ దమకు మాకుఁ గల వటంచు
నచటి హయము లమరయానముల హసింప
నవి విమానసంజ్ఞ నందె జగతి.

ఉ. ఆనగరీవతంసమున నగ్రపరాక్రమసాహసక్రియా
నూనవిహారవీరభటయూథమహోగ్రత చూచి కాదె వం
చాననముల్ భయంబున మహాటవిలోఁ బడి నోరు మూయఁ గాఁ
గానక యుండె విస్మయవికారము చిత్తములన్ జనించినన్.

మ. అమృతాత్యంతకృతానుతోషు లయి గుర్వాజ్ఞానుగాచారు లై
సుమనఃఖ్యాతినమేతు లై విపులతేజోమూర్తులై నిత్యయో
గమహానందవిలాసు లై విబుధు లై కన్పట్టునాపట్టణో
త్తమభూదేవత లెన్న దేవతల కాతిథ్యంబు చింతించినన్.

సీ. అన్యాయమున కాత్మ నలరుచు నుండియు
నన్యాయ మూహింప నట్టివారు
నీతివర్తనమహాఖ్యాతిఁ గాంచియును న
నీతిపాలనవృత్తి నెఱుపువారు

నశ్వరాజితబలు లయ్యు ననశ్వరా
జితబలోన్నతులచేఁ జెలఁగువారు
బహుతరవిషయానుభవశాలు లయ్యును
విషయజయాసక్తి వెలయువారు

నినుతు లమందభావులు ఘనులు నవన
దానకౌశలవంతు లై తనరుచున్న
యన్నగరరాజమందిరోదగ్రరాజ
తనయులచరిత్ర మధికచిత్రంబు గాదె. 174

గీ. అమరుఁ జిరకాల మాపురోత్తమమునందు
నాయతతృతీయవర్ణార్థ మగుచు నుండి
వనజగేహ తదభ్యాసవశతఁ గాదె
యాయతతృతీయవర్ణార్థ మయ్యె జగతి. 175

గీ. హలము వహియించి బలసమాఖ్యాకుఁ డగుచు
రాముఁ డెంతయు విలసిల్ల నేమి ఘనత
మేము ప్రబలసమాఖ్యచే మెఱసెద మని
యచటిశూద్రులు గర్వింతు రనుదినంబు. 176

వ. ఇట్లనన్యసామాన్యలక్ష్మీసమగ్రం బైనద్వారకాపురంబు నిర్మితంబు చేసి నిజయోగబలంబున మధురాపురనిలయుల నందఱ నప్పురంబునం బ్రవేశంబు చేయించి. 177

క. వెరవరి యగుహరి యొక్కఁడ
వెఱచినక్రియ యవనవిభుఁడు వెను దవులంగాఁ
బరుగెత్తి యొక్కగిరిగ
హ్వరముఁ బ్రవేశించి యందు నాశ్చర్యముగాన్. 178

గీ. నిద్రితుం డైనముచికుందనృపతిచేత
నతని హింసితుఁ గావించి యింత మరలి

మధుర కేతెంచి విక్రమమహిమ మీఱ
యవనసేనల నెల్లఁ జక్కడఁచి యంత. 179

వ. అవశిష్టానేకమణిసువర్ణాదిసమేతంబుగ ద్వారకకుం జనువేళ ననేకాక్షౌహిణీ సహితుం డై జరాసంధుండు వచ్చి యరికట్టినం దదీయహింసకు నిది యదను గా దని నిశ్చయించి సకలద్రవ్యంబులు విడిచి చకితునిలెఱం గున బలరామసహితుం డై వాని వంచించి ప్రవర్షణశైలం బెక్కి చని ద్వారకానగరంబున సుఖాసీనుం డయ్యె నయ్యవసరంబున. 180

రుక్మిణీ పరిణయము

గీ. కుండినపురాధిపుఁడు భీష్మకుఁ డనంగ
ధరణిపుఁ డొకండు వెలయు నద్ధార్మికునకుఁ
గమలయంశంబుచే నొకకమలనయన
జనన మయ్యెను రుక్మిణీసంజ్ఞ గలిగి. 181

సీ. అమవసమఱునాఁటియమృతాంశుకళవోలెఁ
ప్రత్యహం బభివృద్ధి పరఁగవిల్ల
నామనితొలివేళ లేమావిలతవోలెఁ
బూటపూటకుఁ గ్రొత్తనీటు వెలయ
నవక మై కనుపట్టుపవడంపుమొలక నా
దినదినం బొకవింతతేజ మమర
శరదాది నన లెత్తి పరఁగుపద్మినిమాడ్కి
ననుదినంబు వికాస మతిశయిల్ల

ననుపమం బై నజనకశుద్ధాంతమున క
పూర్వశృంగార మమర నప్పువ్వుఁబోఁడి
పురజనంబులసమ్మదాంకురముతోన
యంతకంతకు నభ్యుదయంబుఁ జెందె 182

క. మతిశాలివిద్యవై ఖరి
నతివితరణకీర్తికరణి నతులితభాగ్యో

న్నతజనునిలక్ష్మికై వడిఁ
బ్రతిదినమును వృద్ధిఁ గాంచె బాలిక యంతన్. 183

చ. చెలువము కొంత మేన మఱి సిబ్బితి కొంత కపోలపాలికం
దలతల కొంత నెమ్మొగముఁదామరపై సిరి కొంత కన్నులం
బెల కవ కొంత చిత్తభవుబీరము కొంత విలాసయాన మం
దలసత కొంత కాంత కవు డయ్యె నవాగతయౌవనంబునన్. 184

చ. కలిగె సరోజనామకళికాయుగళంబు రదచ్ఛదాఖ్యచే
నలరెఁ బ్రవాళలక్ష్మి విపులాయతకేశభరాహ్వయంబుచే
నలికులయోగ మబ్బెఁ జపలాక్షిమనోహరదేహవల్లికిం
గలితనవీనయౌవనవికాసవసంతసమాగంబునన్. 185

గీ. వనములో నున్నయపుడు గర్వంబు గాక
యది వెడలఁ గల్గునే చాపలాప్తి యేఁ
గర్జితము సేయ నని ఘనాఘనము నవ్వు
మల్లికాదామమిషముచే మగువవేణి. 186

చ. తమము మహత్తమం బగుచుఁ దద్గురుకేశభరచ్ఛలంబుచే
నమరభయంబుచేత నగ మై శశి ఫాలమిషంబునన్ సమీ
పమునకుఁ జేరె సంధి సలుపన్ ఖగణానుచరాళిఁ బంపె నాఁ
బ్రమదము గాన నయ్యెఁ గడుఁ బాపటముత్తెము లుత్తమచ్ఛవిన్. 187

చ. లలనవిలాసవద్వదనలక్ష్మికి నోడి తదేకదేశమౌ
నలికముతోడ నైనఁ దుల యబ్బెడు నంచు మనంబునం గుతూ
హలము వహించుచుండి యొకయష్టమియందు సుధాకరుండు త
త్ఫలము లభించి యుబ్బె నది పర్వసమాఖ్య వహించె మేదినిన్. 188

గీ. అతనుధర్మాభిరామంబు లయ్యు వనిత
బొమలు కుటిలస్వభావంబె పొంది యుండెఁ

దత్త్వ మూహింపఁ బంకజాతస్వరూప
సహజచపలాక్షిసంగదోషమున నేమొ? 189

ఉ. కంజదళాక్షికన్గవవికాసముతో నసిగాక యోడియా
ఖంజన మెంతయున్ విభవగౌరవయోగము మానియాదిమ
వ్యంజనహీన మై పిదప నంజనసంజ్ఞను మార్దవంబుచే
తం జని క్రింద చేరె ననుతర్కము పుట్టెడి నెల్లవారికిన్. 190

గీ. భవ్యసుమనఃపదోపలాభంబు గాంచి
యురురసజ్ఞావిహేయ మై యుండి పిదప
జలజలోచననాస యై చంపకంబు
ఘనరసజ్ఞావివర్జితాకార యయ్యె. 191

గీ. కలితనీరంధ్రభావంబు గానలేమి
నివి యనర్ఘంబు లెం తైన నువిదదంత
పంక్తితోఁ బోల్ప నని జనుల్ పట్టి విడువ
నమరె నౌ ముత్యములకు ముక్తాహ్వయంబు. 192

ఆ. సతికపోలయుగము చంద్రఖండంబులు
తుల సమప్ప యజుఁడు తూఁచువేళ
సమతఁ దూఁగ లేక యమృతాంశుఖండంబు
లమితలఘిమ గగన మంటెఁ గాదె. 193

చ. నిరతము కంతుదప్పు మగు నీరమునందుఁ దపంబు సల్పియున్
సరసిజ మివ్వధూటిముఖసామ్యముఁ గానక హేమగర్భు నా
దరమున నాశ్రయించి మఱి తచ్చరణద్యుతిఁ గాంచె దానికిం
బరఁగెను నాఁటనుండియును బద్మసమాఖ్య జగత్త్రయంబునన్. 194

చ. అమృతకరుండు కాంతవదనాకృతిఁ బూను మెఱింగి కాదె య
క్కమలగృహాధివాసినియుఁ గ్రక్కున నక్కడనే వసించు సు

త్తమసహజాతమైత్రి విడ ధర్మము గా దని నిశ్చయించి య
య్యమృతము పద్మనేత్రకుచధరాధరసీమ వసించు నెప్పుడున్. 195

చ. అమృతముకల్మి రాగకలితాత్ములకుం గడు దుర్లభంబు దు
ర్గమ మమృతానుషంగులకు రాగసమన్వితరీతి యైన ను
త్తమ మది పద్మనూతి యమృతంబును రాగముఁ గల్గఁ జేసె న
య్యమృతకరోపమాన్యయధరాధరసీమకు నద్భుతంబుగన్. 196

చ. సరసిజనూతి శంఖ మది సౌష్ఠవయుక్తము గాఁగఁ జూచి సుం
దర మనుసంజ్ఞ దాని కుచితస్థితిచే నొనరించి యంత నా
తరుణిగళంబుకన్న నిది తక్కువ గాఁ దలపోసి యాదిమా
క్షర ముడువంగ దానికిని గల్గెఁ గదా దరనామ మిద్ధరన్. 197

గీ. కమలముఖిబాహువులు కల్పకక్షితిరుహ
సరసలత లనుమాట నిస్సంశయంబు
గానిచో నిర్జరులు మెచ్చఁ గల్గు టెట్లు?
కరము లనుపేరఁ జివురు లగ్రంబులందు. 198

గీ. అంచితక్లిష్టతాలంక్రియాప్తిఁ జెంది
వితతసౌవర్ణమాధుర్యవృత్తిఁ గాంచి
యతిమహత్త్వంబుచే మీఱునబలకుచము
లకు నుచిత మయ్యె సద్వృత్తలక్షణంబు. 199

క. సద్యోనమ మనుకన్నను
సద్యోనమ మనుట మేలు నఖిమధ్యంబున్
హృద్యంబుగ భావాభా
వద్యోతితవస్తు వొకటి వసుధన్ లేమిన్. 200

సీ. లావణ్యమయసరోలఘువీచికలు వళుల్
తన్మహావర్తంబు తలఁప నాభి
నిఖిలనదీతీరనిశ్చలాసనతపః

కరణీతరూపసైకతము పిఱుఁదు
భావసంభవపురప్రవిహారధారుణి
కదళికాస్తంభయుగ్మంబు తొడలు
సకలలోకప్రావతక్షేత్రోద్యమానంగ
జయకాహళములు జంఘాయుగళ
మపగతకళంకపూర్ణశశాంకపంక్తి
యేలు గేలి యొనర్పంగఁ జాలు నఖము
లరుణవారిజములదొయి నపహసించుఁ
బద్మరేఖాంకితం బైనపాదయుగళి. 201

వ. ఈవిధమున నవయౌవనావిర్భావంబు గలయాకాంతాలలామం బంతట హరిరూపగుణంబు లభ్యాగతజనంబులచే విని యనురాగసమృద్ధి నమరు తనచిత్త మెఱింగింపు మని భూసురు నంప నతండు నవ్విభుపాలి కరిగి యట్లు విన్నవించిన సుప్రసన్నాననాబ్జుం డై యంగీకరించి రామాన్వితం బుగఁ జని యచ్చటను రాజతనయావివాహార్థసంగతచైద్యాదిసకలనృపుల గెలిచి రుక్మిబలంబుఁ జులకం జేసి రాక్షసవివాహంబునఁ బూర్ణరాజబింబ వదనం గైకొని దివిజాభివాద్యుం డగుచు మగుడ ద్వారకానగరంబునకు వచ్చి యథోక్తక్రమంబున వివాహం బై యిష్టసుఖంబుల ననుభవించు చుండె నంత. 202

ప్రద్యుమ్నజననము

క. ఆరుక్మిణీవధూటికి
నారూఢం బైనమదనునంశముచే దు
ర్వారపరాక్రమవిజితకు
మారుఁడు ప్రద్యుమ్నుఁ డనుకుమారుఁడు గలిగెన్. 203

వ. అని మఱియు సూతుం డిట్లనియె. 204

జాంబవతీసత్యభామలం బెండ్లియాడుట

సీ. మునులార! వినుఁ డలఘునుఁడు సత్రాజిత్స
మాఖ్యుండు చిరతపోమహిమయుతుఁడు
తన కబ్జహితునిచే దత్త మైనట్టిశ్య
మంతకాహ్వయ మైనమణివరంబు
హరియించినాఁ డని హరిని నిందించిన
నది నిమిత్తంబుగ నవ్విభుండు
జాంబవంతుం డున్నశైలగహ్వరమున
కేఁగి యాతనితో సమిద్ధశక్తి

మల్లయుద్ధంబుఁ గావించి మణియుఁ దత్కు-
మారి జాంబవతీనామసారసాక్షి
నరుదుగ గ్రహించి ద్వారకాపురికి వచ్చి
యతని కిచ్చి జనులచేఁ బ్రణుతిని గనిన. 205

మ. హరి నిందించినయట్టిపాపమునకై యాత్మం గృశీభూతుఁ డై
తరుణీరత్నము దివ్యరత్నమును సత్రాజిత్తుఁ డర్పించినన్
సరసీజాక్షుఁడు సత్యభామ యనునాచంచన్మృగీలోచనన్
గర మొప్పం గ్రహియించి యిచ్చె మగుడన్ రత్నంబు ధీశాలి యై 206

క. అతులితతేజుం డగుహరి
వితతమహారత్నహరణవేళాదయఖుం
డితసత్రాజిత్తుం డగు
శతధన్వు వధించె మిథిలసవిధమునందున్. 207

దుర్యోధనుని గదాభ్యాసము

గీ. అంత మిథిలకు నరిగి కృష్ణాగ్రజుండు
జనకుఁడు బహూకరింప నచ్చట సుఖించి

యున్నవేళను వచ్చిదుర్యోధనుఁడు గ
దాహవ ఖ్యాన మొనరించె నతనివలన. 208

వ. మఱియు నొక్కనాడు. 209

కాళిందీపరిణయము

క. వారణపురి నుండి మహా
వీరాగ్రేసరుఁడు శౌరి విజయునితోఁ గాం
తారమున కేఁగి యొకనది
చేరికఁ దనుఁగూర్చి తపము సేయుమృగాక్షిన్. 210

క. నీలోపలనిభకుంతలఁ
గాళిందీకన్య ద్వారకకుఁ జేర్చి శుభ
శ్రీలు వెలయంగ గౌరిం
బాలేందుధరుండుఁబోలెఁ బరిణయ మయ్యెన్. 211

మిత్రవిందావివాహము

సీ. అంత విందానువిందాఖ్యచే విలసిల్లు
మేదినీశ్వరసుతుల్ మిత్రవింద
యనుతమచెలియలి కలినీలకుంతల
వలికి వేడుక స్వయంవరము సేయ
సమకట్టి యున్నట్టిసమయంబునను యదు
వీరుండు జగదేకవిదిత మైన
విక్రమక్రీడఁ బృథ్వీనాయకుల నెల్ల
గెల్చి తోడ్తెచ్చి యాకిసలయోష్ఠిఁ

బరిణయం బయ్యె ద్వారకాపట్టణమున
సకలదేశసమాగతక్ష్మాసురేంద్ర
వృద్ధమంత్రిపురోహితవివిధబంధు
సర్వనాగరవరులు నాశీర్వదింప. 212

వ. మఱియును. 213

నాగ్నజితీపరిణయము

క. గోవృషముల నేడింటి భు
జావిక్రమలీలఁ బట్టి సకలగుణాపి
ర్భావుఁడు హరి చేకొనియెన్
శ్రీవిలసిత యైననాగ్నజితి యనుకన్యన్. 214

భద్రావివాహము

గీ. మఱియు సంతర్దనక్షోణిమండలేశు
చెలియలిని భద్ర యనుపేరిచిగురుఁబోడిఁ
బికమధురవాణి హరినీలబృందవేణిఁ
బరిణయం బయ్యె వైభవస్ఫురణ మీఱ. 521

లక్షణాపరిణయము

మత్తకోకిల.

కాద్రవేయులఁ ద్రుంచుతార్క్ష్యునికై వడిన్ నృపవీరులన్
రౌద్రలీల వధించి యాదవనాయకుండు గ్రహించెఁ దా
మద్రరాజకుమారికన్ లనమానభృంగనిభాలకన్
భద్రలక్షణ యైనలక్షణఁ బంకజాతనిభేక్షణన్. 216

వ. మఱియును. 217

నరకాసురవధ

మ. నరకాఖ్యున్ విలసిల్లుదానవుని విన్నాణంబుచే గెల్చి భా
స్వరరాకాశశిబింబతుల్యముఖులం జంచత్కురంగాక్షులం
గర మర్థిం బదియారువేల సతులం గళ్యాణసంధాయి యై
హరి పాణిగ్రహణంబు చేసెను సహస్రాక్షాదులగ్గింపఁగన్. 218

సీ. అమరావతికిఁ జని యమరేంద్రుతల్లికి
మణికుండలంబు లర్పణము చేసి
మగుడి వచ్చుచు దివ్యమందారభూజంబు
గొని వచ్చుచో నతిక్రూరు లైన
యింద్రాదిదివిజుల నెల్ల నోడించి ప
రాక్రమం బమర ద్వారకకు వచ్చి
పదియాఱువేలయమ్మదిరలోచనలకు
మహితాత్మ లౌనష్టమహిషులకును

విమలమణిసౌధములు వేఱు వేఱు చేసి
హరికిఁ దమతమయంద రాగాతిశయ మ
టంచు వారలు తలఁప నయ్యబ్జముఖుల
నందఱను గూడి విహరించె నబ్జపాణి. 219

క. ఆరమణీరత్నములు కు
మారులఁ బదురేసి గనిరి మఱి వారలకున్
ధీరమతు లట్లు గలిగిరి
ద్వారక పరిపూర్ణ మయ్యెఁ దత్సంతతిచేన్. 220

ఉషాకల్యాణము

సీ. హరిపౌత్రుఁ డనిరుద్ధుఁ డనువాఁడు బాణాసు
రునియింట నయ్యుషావనితకొఱకు
నుపరుద్ధుఁ డై యున్న నుగ్రయాదవదవరుల్
హలధరుండును వెంట నరుగుదేరఁ
జని వానిపురము నిశ్శంకత నరికట్టి
హరునితోఁ బోరి యయ్యసురవరుని
కరసహస్రంబును ఖండితంబుగఁ జేసి
గాఢశౌర్యమదాంధకార ముడిపి

యయ్యుషాకన్యతోఁ గూడ నాత్మపౌత్త్రుఁ
దోడుకొని ద్వారకకు వచ్చె దుష్టదైత్య

మర్దనుం డైనయట్టిజనార్దనుండు
సకలబాంధవవర్గముల్ సంతసిలఁగ. 221

వ. అని పలికి సూతుండు మఱియును బలరాముని పౌరుషంబు వినుమని యి
ట్లనియె. 222

బలరాముని పరాక్రమాభివర్ణనము

సీ. జలకేళి యొనరింపఁ బిలువ రాకున్నచో
యమున ద్రవ్వయ్యలు చేసె హలము చాఁచి
కురుమహీపతులపైఁ గోపంబుఁ గావించి
కరిపురం బవలీలగాఁ బెకల్చె
సుగ్రీవసచివు నత్యుగ్రవిక్రమశాలి
ద్వివిదుని మదము భేదించి త్రుంచెఁ
దనకుఁ బ్రత్యుత్థాన మొనరింప కున్నమ
న్మహంబుఁ దునుమాడి మగుడ నిలిపె

మునిసవనవిఘ్నకారి యై మొఱయుచున్న
పల్వలునిఁ బట్టి వధియించె బలముచేత
బలునిశౌర్యంబు నుతి సేయ నలవియగునె?
ఫణిపతికి నైన భారతీపతికి నైన. 223

వ. ఆబలరామునియనుజుండు మఱియును. 224

సీ. కృకలాసకం బైననృగునిశాపము మాన్చెఁ
బ్రకటగర్వాంధుఁ బౌండ్రకు వధించెఁ
గాశీశు ఖండించెఁ గడఁగి సుదక్షిణుఁ
గృత్యాయుతంబుగాఁ గీటడంచె
నాయుధిష్ఠిరురాజసూయయాగమునందు
శిశుపాలుఁ జక్రవిచ్ఛిన్నుఁ జేసెఁ
సైనికసహితుఁ డౌసాల్వునిఁ దెగటార్చె
దంతవక్త్రుఁ గృతాంతుదండ కనిపెఁ

జేద యైనకుచేలునిం బ్రియముతోడ
మన్నన యొనర్చి లక్ష్మీసమగ్రుఁ జేసి
దేవకీదేవిసుతుల భూదేవసుతులఁ
దొల్లి మృతు లైనవారలఁ దోడి తెచ్చె. 225

వ. ఇవ్విధంబున. 226

క. ధరలోపల యాదవశే
ఖరుఁ డై దుష్టారివతుల ఖండించినయా
హరిచర్య లగణ్యంబులు
నరవాంఛాదానవిదితనై పుణ్యంబుల్. 227

బుద్ధకల్క్యవతారములు

వ. ఇది బలకృష్ణావతారకథాసూచనం బిఁక బుద్ధకల్క్యవతారంబు లెట్టి వంటి
రేని. 228

మ. దితిజాతప్రవరాంగనామణులపాతివ్రత్యభంగంబున
మ్మతితోఁ జేయఁ దలంచి వేదములప్రామాణ్యం బసత్యంబు స
త్క్రతువుల్ సేయఁగ నేల లేదు పరలోకం బంచు నీరీతి దు
ర్మతమున్ వారికిఁ దెల్పె బుద్ధతనుఁ డై ప్రజ్ఞావిశేషంబునన్. 229

మ. కల్యంతంబున సర్వవర్ణములు నేకం బై తురుష్కాధిపుల్
కాల్యం బొప్ప నధర్ము లై ధరణి యేలన్ వారి నత్యున్నతా
తుల్యాభంగతురంగరాట్ఖురములం ద్రొక్కించి ధర్మంబు వై
కల్యం బొందక యుండ శౌరి నిలుపుం గల్కిస్వరూపంబునన్. 230

వ. ఈయవతరించిన పదునొకం డవతారంబులయందుఁ గృష్ణావతారంబు
నారాయణునిపూర్ణావతారంబు. ఇతరంబు లగుపదవతారంబులుం దత్కళా
సహితంబు లైనప్రధానావతారంబులు మఱియు నవతారవిశేషంబులుగలవు.
వినుండు. తొల్లి రుచిప్రజాపతికి స్వాయంభువునికూఁతు రాకూతియందు
యజ్ఞుం డన జనించి యఖిలజగదార్తి హరించుటంజేసి హరి యనఁ

ప్రసిద్ధుం డయ్యె. కర్దమప్రజాపతికి దేవహూతియందుఁ గపిలుం డనం జనించి సాంఖ్యమతంబుఁ గల్పించి తల్లికి నుపదేశించె. అత్రిమహామునికి దత్తాత్రేయుం డనం జనించి మహాయోగి యై కార్తవీర్యాదులఁ గృతార్థులం గావించె బ్రహ్మమానసంబున సనకసనందనసనత్కుమారసనత్సుజాతులన జనించి యాత్మతత్త్వంబుం బ్రకటించె. ధర్మునకు దాక్షాయణి యైన మూర్తియందు నరనారాయణరూపంబున జనియించి బదరికాశ్రమంబునఁ దపంబు సేయుచున్న నింద్రుండు తపోవిఘ్నంబు సేయుటకు వివిధవిబుధ కాంతామణుల నంపిన వారియందుఁ గ్రోధంబు సేయక నారాయణుండు తనయూరువువలన నూర్వసిం బుట్టించి వారలసౌందర్యంబు తిరస్కారంబు సేయించిన వా రిర్వురు మహాతపస్వు లై ప్రసిద్ధి గాంచిరి. ఉత్తానపాదుం డనురాజునకు ధ్రువుం డన జనించి మాతృసపత్నిచేత నవమానితుం డై తపంబు చేసి సర్వోన్నతం బైనపదంబున వసించె. విప్రశాపహతుం డైన వైన్యునిదేహంబువలనఁ బృథుం డన జనించి భూమిని ధేనువుం జేసి సకలవస్తువులం బిదికె నాభి యనుఋషికి మేరుదేవియందు వృషభుం డనం బ్రభవించి పరమహంసమార్గంబునం జరించె. బ్రహ్మముఖంబున హయగ్రీవుం డై జనియించి సకలవేదంబుల నాసికారంధ్రంబులనుండి నిశ్వాసరూపంబున వెడలించె. హరిమేధునికి హరిణియందు హరి యన నుదయించి గ్రాహగ్రస్తుం బయి మొఱ యిడుగజేంద్రంబుం గాచె. మన్వవతారంబున సకలప్రజాపాలనంబు చేసె. హంసావతారం బై నారదునకు భక్తియోగం బుపన్యసించె. సుధాంబుధిమధ్యంబున ధన్వంతరి యై జనియించి యాయుర్వేదంబుఁ గల్పించె. శుభ్రుం డనువానికి వికుంఠ యనుభార్య యందు వైకుంఠుం డన జనియించి తనపేర వైకుంఠనగరంబు నిర్మించె. మోహినీరూపంబున సురాసురుల కమృతంబుఁ బంచి యిచ్చె. పరాశరునకు సత్యవతియందు వ్యాసరూపంబునఁ బ్రభవించి వేదద్రుమంబునకు శాఖ లేర్పఱచె. మఱియును. 231

క. ప్రతిమన్వంతరవేళన్
ప్రతియుగమున జనన మొంది పద్మావతి దు

ర్మతిదైత్యుల ఖండించుచుఁ
జతురతచే ధర్మపథము సంస్థాపించెన్. 232

గీ. సకలలోకములను సంరక్షణ మొనర్ప
విష్ణుమూర్తి యైనవేదవేద్యుఁ
డాదిపురుషుఁ డాత్మ నంగీకరించిన
జన్మకర్మములకు సంఖ్య కలదె? 233

గీ. అనుచుఁ బలుక రోమహర్షణసుతునివా
క్యముల కలరి శౌనకాదిమునులు
పావనాత్మ! మఱియుఁ బరమపూరుషప్రభా
వంబుఁ దెలియఁ బలుక వలయు ననిన. 234

ఉ. చక్రమహాయుధాన్వితభుజాబలవైభవరక్షితావనీ
చక్రసమస్తసాధుజనచక్రనిపీడనకృత్త్రపతావనీ
చక్రమకంసభూరమణశాసనకృద్బలగర్వసంభ్రమ
చ్చక్రసమీరదైత్యమహిజాతనిపాతనకృత్ప్రభంజనా! 235

క. నిందాకరశిశుపాలా
మందాత్మకయోగిదుర్గమమహామోక్షా
నందప్రదాన! లీలా
నందర్శితనిజవిచిత్రచరిత! మహాత్మా! 236

పంచచామరము.

దురాపకాళియాహిదోషదూరయామునాతిమే
దురావఖేలనాకృతానుతోష! వేదవర్ణిత
స్వరూప! మానగర్వపూర్ణశత్రుగోత్రభేదనా
స్వరూపమానబాహుసార! సారసాయతేక్షణా! 237

గద్యము

ఇది శ్రీమదనగోపాలకృపాప్రసాదలబ్ధకవిత్వచాతుర్య దంతులూరివంశవర్య ధనంజయగోత్రపవిత్ర వేంకటరాజపుత్ర సకలకవిగణగేయ బాపక్షమాపాలనామధేయప్రణీతం బైనమూర్తిత్రయోపాఖ్యానంబనుమహాప్రబంధంబునందుఁ చతుర్థాశ్వాసము

మూర్తిత్రయోపాఖ్యానము

పంచమాశ్వాసము

శ్రీయుతనిజయోగబలో
పాయరచితవత్స వత్సపాలగణమహా
మాయావంచితపద్మజ!
శ్రేయోదానైకశీల! శ్రీగోపాలా! 1

వ. అవధరింపుము. 2

గీ. అనఘు లగుశౌనకాదిసన్మునులతోడ
సూతుఁ డిట్లను నధికవినీతుఁ డగుచు
నాదిపురుషునినత్త్వయుక్తాంశ మైన
హరిచరిత వల్కితిని సుగుణాఢ్యులార! 3

క. ఈమీఁద నేమి వినుటకు
నామోదం బయ్యె మీకు నన్నను మౌని
గ్రామణులు కథకలోకశి
ఖామణితో నిట్టు లనిరి కౌతుక మొప్పన్. 4

క. అజుఁ డై సృజించి గరుడ
ధ్వజుఁ డై రక్షించినట్టిదైవతపతి దా
నిజముగ హరుఁ డై యేక్రియఁ
ద్రిజగంబును సంహరించెఁ దెలుపఁగ వలయున్ 5

గీ. అనఘ! సకలప్రపంచసంహారమునకు
ఫాలలోచనుఁ డై పరబ్రహ్మ మెట్టి
చరిత మొనరించె నిశ్శేషదురితహరము
లైనతత్కథ లెల్ల మా కాన తిమ్ము. 6

గీ. ఒనరఁ గై వల్యలక్ష్మీసహోదర మగు
శంకరకథామృతంబు నిశ్శంకవృత్తిఁ
దనరఁ గర్ణాంజలులఁ జవిఁ గొనఁగ లేని
జనునిజన్మంబు కలుషభాజనము గాదె? 7

సీ. దారిద్ర్యకాననదావపావకకీల
దురితాంధకారభాస్కరమరీచి
చిత్తజాడ్యాచలచ్ఛేదనదంభోళి
జనిజరాపరిమేయజలధితరణి
బహుళపుణ్యాంకురప్రాపకాంబుదవేళ
మానితైశ్వర్యసంధానకరణి
చిరతరశ్రీవశీకరణమహావిద్య
బంధురస్వర్గసోపానసరణి

సకలకల్యాణనిచయవాంఛాప్రదాన
కరగ్రహారామసంజాతకల్పవల్లి
పార్వతీభర్తచరిత యఖర్వ మైన
భక్తియోగంబుచే వినుపావనులకు. 8

క. సత్యంబు ముక్తికాంతా
సత్యంకారంబు గాదె సకలకవీంద్ర
స్తుత్యం బై తగుశివకథ
నిత్యంబు పఠించునట్టినియతాత్ములకున్. 9

క. కావున నతినిర్మలతర
శైవకథాగాంగవీచిసంప్లవనముచేఁ
బావనతరజీవనులన్
గావింపుము మమ్ము నిపుడు కారుణ్యనిధి! 10

శివపారమ్యకథనము

మ. అనినం జంద్రకళాకిరీటుకథ యాద్యంతంబు వేర్పాటుగా
వినిపింపన్ ఫణిభర్తకైన వశమే విశ్వైకకళ్యాణభా
జన మై యొప్పెడుతన్మహత్త్వ మొకలేశం బైన వర్ణించి స
న్మునులారా! భవదీయచిత్తముల కామోదంబుఁ గావించెదన్. 11

గీ. అఖిలజగదంతరాత్మ యైనట్టిపరమ
పురుషుఁ డేరీతి భువనసంహరణకరణ
యుక్తిచేతఁ దమోగుణయుక్తుఁ డగుచు
శ్రుతులు నుతి సేయ నీశ్వరాకృతి వహించె. 12

సీ. ధరియించె జడలందుఁ దరుణేందుకళ దండ
మేలువేలుపుటేటిపూలదండ
పూనె భూరికృతత్రిపుండ్రంబునకుఁ దోడు
నొసటిపై సెకలఁ బెం పెసఁగుచూపు
కీలించె హాలహాలజ్వాలనీలిమచెంత
నఱుతఁ జిల్వలజేనిచిఱుతపేరు
ఘటియించె నహికాంచికాసహాయంబుగ
గటిని దిక్తటముపేరిటిపటంబుఁ

దాల్చెఁ గరములహరిణపోతత్రిశూల
పరశుఖట్వాంగడమరుచాపంబు లభవు
దివ్యరూపంబు మదిని జింతించి పొగడ
వశమె యెవ్వారి కైన ధీవర్యులార! 13

సీ. అరుణజటాధారి యయ్యు భక్తులకు సు
జ్జ్వలహేమమకుటముల్ గలుగఁ జేయు
నాశాంబరుం డయ్యు నాశ్రితశ్రేణికిఁ
బట్టాంబరంబులు కట్ట నిచ్చు
భసితలేపనుఁ డయ్యుఁ బాదసేవకులకు

ఘనసారసార చందనము లొసఁగు
వృషభవాహనుఁ డయ్యు వినమజ్జనుల కెల్లఁ
గరితురగాందోళికలు ఘటించు

గరళధరుఁ డయ్యు నాత్మైకశరణదీన
జనుల నందఱ నమృతభోజనులఁ జేయు
శంకరునికన్న నమితవాంఛాప్రదాత
యైనదేవుండు భువనంబులందుఁ గలఁడె? 14

కైలాసవర్ణనము

శా. ఫాలాక్షుండు సదా సదావళిమనఃపద్మంబులన్ నిల్చియున్
లీలార్థంబు సమస్తదేవగణముల్ నిత్యంబు సేవింపఁగాఁ
గైలాసాద్రిపయిం ద్రిలోకశుభదాకారంబుతో నుంతుఁ ద
చ్ఛైలోత్తంసముభాగ్యలక్ష్మి తరమే చర్చింప నెవ్వారికిన్. 15

శా. ప్రత్యంతాచలకోటిసంభృతహార్ద్యాకాంత మై యప్రమే
యాత్యౌన్నత్యసమేతకూటసముదాయాక్రామితాభ్రంబు నై
నిత్యంబున్ విలసిల్లునగ్గిరి భవానీనాథులోకైకసం
స్తుత్యాకారఘనీభవత్సితయశస్ స్తోమంబుచందంబునన్. 16

వ. మఱియు నవ్వెండికొండ మార్తాండమండలాతిక్రమణరమణీయతరాగ్రశిఖరములనుండి ముఖరంబు లై వచ్చునిర్ఝరంబులశరంబుల నెగయుతుంపురులపరంపరలలోనఁ దడంబడునుడుగణంబులు గలనభోంగణంబు ముక్తాఫలకీలితకాయమానంబుగ మాధురీధురీణంబు లైనగానంబులు గావించుమహాగుహామందిరకిన్నరీసుందరీబృందంబు మందమందంబుగ మంగళగీతంబులు సలుపుసువాసినీసముదాయంబుగ మారుతపూరితానేకగహ్వరముఖజాయమానఘుమఘుమధ్వానంబు లనూనంబు లైనడిండిమాదివాద్యఘోషంబులు గాఁగ నసమసముదితప్రభాసద్మపద్మరాగమణిపుంజసంజాతమరీచికావికాసంబు నీరాజనదీపకళికానికాయంబుగ, సానుగతకాదంబినీసంబంధిబంధురవిద్యుల్లతాశతంబులు నాట్యప్రసంగసంగతసుమనఃకురంగనయనానికురుం

బంబులుగ, నాత్మీయసౌభాగ్యలీలానిర్జితసురసాలసురసాలఫలకీసలయాస్వా దనఖాదనచుంచుచంచూపుటస్ఫుటరావకకపికకలకలంబులు సప్తమహర్షి ప్రవరాచరితపుణ్యాహవాచననిస్వనంబులుగ, శాంకరీశశాంకశేఖరులకళ్యాణ వేది ననుకరించుచు సకలకులగిరిత్రపాదంబు లైననిజపాదంబులపరిసరం బున సాదరంబునం జరియించిసిద్ధసాధ్యచారణగంధర్వప్రముఖదేవతావిశే షంబు లధిగతధవళిమాభిరామంబు లై యుండ నఖండసారూప్యముక్తి మహైశ్వర్యంబు ననుభవించుభక్తజనంబుచేతం బరివృతం బైనసదాశివుని విగ్రహంబుం దలపించుచు నమృతరసకుల్యాతటకళ్యాణసమాశ్రయపారి జాతమహీజాతంబుల శీతలంబు లైననీడలం బ్రోడ లగునచ్చరచేడియలతోం గూడం బథపరిశ్రాంతి శాంతి నొందించుటకై నిలిచి తదీయసమీపగత కోకిలకుటుంబినీనికురుంబసముచ్చార్యమాణ పంచాక్షరీ ప్రముఖమహాశైవ మంత్రంబు లాలకించి కించిత్కంపితముకుటోపరిభాగంబులు శంపాలతలు సంపాదింప నాశ్చర్యభరితు లై యిది పునర్భవపదగిరివిలాసంబు దర్శ నీయం బగుచున్న దని నులికి యక్కలుకులు పయ్యెదలు సవరింప నగుపథికవైమానికనికరంబునకు సుఖకరం బగుచు సంచరత్కస్తూరీమృగ నాభికానికామనిస్సరత్సౌరభానుభవపారవశ్యంబునబోలె నలసయానంబున మలయమలయపవనంబుచేతం బర్యస్తంబు లైనప్రసవపరాగంబులతోడ మరందబిందుపానప్రభూతానందనిష్పందంబు లైనమిళిందబృందంబులతోడ జాయమానకలికాంకురంబులతోడం జూపట్టుచుం బ్రతినిశాసమయంబునం దమశిరోభాగంబులం జంద్రుం డంటనిరీతి భసితంబు లలంది రుద్రాక్షమాలి కలు ధరియించి భక్తివశంబునం బులకంబు లెగయం దపంబులు చేయువార లిచ్చటి కచిరకాలంబున వచ్చి చంద్రచూడత్వంబున వసియింతు రని తెలుపుకరణి నమరునధిత్యకావనవృక్షములకు నాశ్రయం బగుచు భవైక నివాసం బయ్యు విభవైకనివాసం బై పుంగవేంద్రంబురీతి నుత్తుంగశృంగ సంగతం బైనపార్వతీగృహంబుచందంబున గుహాభిరామం బై యక్షవల్లభు సల్లాసం బన సాసచరకిన్నరం బై తరుణీవదనంబుచందంబున నలకా శ్రయం బై ప్రావృడారంభంబుకరణి మహాతపగ్లానినివారణకారణకాసార పరివృతం బై కైటభారాతిశరీరంబుభాతి నువకంఠవనమాలికాసుందరం బై మార్తాండమండలంబుపోలికం బాదసహస్రసమాక్రాంతసర్వంసహాచక్రకం బై

కలశాంబురాశివిశంబంబున నమందరాగకృతయత్నసుమనోనుభవయోగా
మృతస్థానం బై యొప్పునప్పర్వతేంద్రంబునందు. 17

గీ. పరమయోగీంద్రమానసాబ్జములయందు
ధరణిధరకన్యకాభుజాంతరమునందుఁ
గ్రీడ గావించుకరణి నంగీకరించె
శాశ్వతం బై నవసతి యాచంద్రమౌళి. 18

శా. కైలాసాద్రిపయిన్ వసించి కమలాకాంతామరేంద్రాదిది
క్పాలవ్రాతకిరీటకాంతిరచితప్రవ్యక్తనీరాజన
శ్రీలాలిత్యపదారవిందుఁ డగుచున్ సేవించులోకంబులం
బాలించున్ శితికంధరుండు సదయభ్రాజత్కటాక్షంబులన్. 19

గీ. కరము లెన్ని యైన గ్రహియించి మెచ్చని
రాజుఁ గొల్వ నేల భూజనులకుఁ
గరయుగం బొకింత ఘటియించినంతనే
మే లొసంగురాజమౌళి గలుగ. 20

సతీదేవిజననము

గీ. అమ్మహాదేవుఁ డీరీతి నలరుచుండ
నాదిపురుషునిచిచ్ఛక్తియంశమునను
బ్రభవ మందెను దక్షునిభామయందు
దేవవర్ణితగుణ సతీదేవి యనఁగ 21

ఆ. తనయ వినయశీల దాక్షిణ్యవతి సతీ
మాననీయ సర్వమంగళాఖ్య
శీతకరనిభాస్య శివున కీఁ దగు నంచు
నాత్మఁ దలఁచి దక్షుఁ డట్లు చేసె 22

వ. అప్పుడు. 23

సీ. వికచాంబుజసమానవిపులలోచన గాన
నబ్జమౌళికిఁ గాంత యై చెలంగె
నీలోత్పలాళివినీలకుంతల గాన
నీలకంధరునకు నెలఁత యయ్యె
నాగోపమానయానవిలాస గావున
నాగకంకణునకు నాతి యయ్యె
సన్నుతత్రిశితభూతిసందాత్రి గావున
భూతిభూషణునకుఁ బొలఁతి యయ్యె

నమరలోకాభివినుతశివాఖ్య గాన
శివున కనురూపపత్ని యై చెలఁగుచుండె
నౌర! యనురూపదాంపత్య మయ్యె ననుచు
జగము నుతియించెఁ దత్సతీశంకరులను.

ఉ. అట్టిసతీమహేశుల ననారతమున్ హృదయాంబుజంబులన్
గట్టిగ నిల్పఁ గల్గి యతికౌశలవర్తను లైనవార లే
పట్టునఁ జింత లేక గతపాతకు లై రజతాచలాధిరా
ట్పట్టణహట్టసంచరణభాగ్యమహోన్నతిఁ గాంతు రెంతయున్. 25

ఆ. వేదవేద్యు లైనయాదంపతులకు స
మస్తభక్తకామితార్థదాన
చాతురీధురీణతాతిశయితలాల
సానిరూఢి కొంత సమయ మరుగ. 26

శివుఁడు కొలువు దీర్చి యుండుట

శా. కైలాసాచలభర్త యార్తజనరక్షాదీక్షితుం డీశ్వరుం
డాలీలావతితోడఁ గూడ నొకనాఁ డానందవారాశిక
ల్లోలాప్లావితచిత్తుఁ డై భువనముల్ గొల్వంగఁ దత్తద్దిగీ
శాశీదత్తకృపాసమగ్రనయనుం డై కొల్వు గూర్చుండఁగన్. 27

సీ. దేవేంద్రముఖు లైనదిక్పాలకులు వీరు
బ్రహ్మాదు లగుప్రజాపతులు వారు
శుకసనకాదియోగికులాగ్రణులు వీరు
హాహాహూదివ్యగాయకులు వారు
రంభాముఖస్వర్గరమణీమణులు వీరు
ఘనులు వశిష్ఠాదిమునులు వారు
కమలాప్తముఖు లైనగ్రహనాయకులు వీరు
నాగాధిపాదిపన్నగులు వారు

వీరు సాధ్యులు గంధర్వవిభులు వారు
వీరు సిద్ధులు చారణుల్ వార లంచుఁ
గదిసి పొడగాంచువారిఁ బుంగవవిభుండు
వేత్రధరుఁ డయి చూపి వేర్వేఱ తెలుప. 28

వ. అయ్యవసరంబున. 29

దక్షుఁడు శివునికొలువుఁ బ్రవేశించుట

గీ. అమ్మహాదేవునకు మామ నన్నయట్టి
గర్వ మొక్కింత యాత్మలోఁ గడలుకొనఁగ
బ్రహ్మతేజంబు దిక్కులఁ బర్వుచుండ
దక్షుఁ డేతెంచె హరునియాస్థానమునకు. 30

గీ. ఆదక్షుఁ గ్రియాదక్షున్
మోదంబున నమ్మరీచిముఖ్యులలోనన్
భేదము లేకుండఁగ న
త్యాదరమునఁ జూచెఁ గాని యందఱికన్నన్. 31

ఉ. మామ యటంచుఁ జూచి బహుమానవిశేష మొనర్పఁ డయ్యె నా
సోమకిరీటి దానికయి స్రుక్కుచుఁ జిత్తములోనఁ బొక్కుచున్
మో మఱ వాంచి నిర్జరసమూహము చూచుచు నుండఁ దత్సభా
భూమి రయంబునన్ వెడలి పోయెను గర్వతమోంధనేత్రుఁ డై. 32

గర్వితుఁడయినదక్షుఁడు శివునిసభ వీడిపోవుట

శా. జామాతృశ్వశురాదికం బగుతనూసంబంధ మత్యంతమా
యామూఢాత్ముల కింతె కాని పరిభూతావిద్యుఁ డౌపార్వతీ
భామాభర్తకు నెట్లు గల్గెడుఁ దలంపన్ బాంధవాబంధుమి
త్రామిత్రాదివిభేదదర్శనము సేయం జూతురే పండితుల్. 33

గీ. సర్వసమవర్తనుం డైనశంకరునకు
భేద మెక్కింత యైనను లేదు గాక
బ్రహ్మతేజోమహీగర్వభరితుఁ డైన
దక్షునకు శాంతి గల్గునే తపసులార! 34

చ. అనలముకన్న వేఁడి విశిఖాగ్రముకన్నను వాఁడి సత్కృశా
హననముకన్నఁ బెద్ద భయదాశనికన్నను బెట్టిదంబు నై
మనము తపింపఁ జేయు నపమానమె కావున నెట్టివారికిన్
వినయవివేకసేతువులు నిల్వ వనూక్షణవార్ఝరంబులన్. 35

దక్షుఁడవమానభరమునఁ బరితపించుట.

క. కావున దక్షుఁడు మదిలో
నావిర్భావంబుఁ జెందునవమానశిఖిన్
దా విమలజ్ఞానాంబుమ
హావర్షముచేత నార్ప నలసుం డయ్యెన్. 36

సీ. అధికలజ్జావారినిధి మునింగినమాడ్కి-
దిట లేక మిన్నులఁ బిమ్మట వహించు
నమితకోపదవానలము చుట్టుకొనినట్లు
తెరవు గానక చాలఁ బరితపించు
తీరంధ్రమత్సరానిలము సోకినమాడ్కి-
నతిమాత్రవిచలితుం డగుచు బెగడు

దర్పసంతమసమధ్యమునఁ జిక్కినఖాతిఁ
గ్రిందు మీఁ దెఱుఁగక కుందుచుండు

బహుళచింతాదురంతసోపానసరణిఁ
బరువు లెత్తినక్రియ దీనభావ మందు
హరునిచే నైనయవమానభరముచేత
మరుగు దక్షప్రజాపతిమానసంబు. 37

సీ. సమవర్తనుం డైనచంద్రమౌళి కపక్ష
సలుపు టెట్లన్నవిచార ముడిగి
వేదాంతవేద్యుఁడు విశ్వేశుఁ డాదిదై
వత మన్నయాస్తికత్వంబు విడిచి
సద్గుణోన్నతుఁ డైనజామాత బాంధవ
శేఖరుం డన్నదక్షిణత మాని
బలవంతుతో నైనకలహంబుచే నాత్మ
పరిభవంబే యన్నభయము వోయి

మద మెదుగఁ జేసి క్రోధంబు మట్టుపఱచి
మత్సరము పెచ్చు పెరఁగించి కుత్సితుఁ డయి
కలహ మొనరించుటకు నీలకంఠుతోడ
నిజమనోవీథి దక్షుండు నిశ్చయించె. 38

దక్షునియాగసంకల్పము

గీ. విశ్వవల్లభుఁ డైన యావిభున కేయు
పాయమున నైన నపకృతి సేయ లేక
యతఁడు వెలి గాఁగ సకలవతలఁగూర్చి
యొక్కయాగంబుఁ గావింప నూహ చేసె. 39

మ. భృగుముఖ్యుల్ మతిమంతు లయ్యును మహిం జేర్కొన్నగర్వోన్నతిన్
భగవంతుం దగుచంద్రమౌళి వెలిగాఁ బాటించుయాగక్రియల్

తగ వంచున్ వివరింప లేక తమరున్ దక్షానుసారంబుగా
మిగులన్ యత్నము చేసి రప్పుడు సమున్మీలన్మహోత్సాహులై 40

క. ఆపెద్ద లెవ్వరును నిది
కాపథ మని తెలియ రైరి గద శత మంధాః
కూపం ప్రవిశంతి యనుచు
నై పుణ్యాధికులు పలుకున్యాయము వినరే? 41

వ. ఈచందంబున నమందం బైనగర్వంబునఁ గన్ను గానక కానకగిరీంద్ర పార్శ్వంబున సకలవస్తుసంపన్నం బైనజన్నంబు సేయ నమకట్టి బెట్టిదం బగునమ్మహోత్సాహంబు చూచుటకు సకలదేవతాగణంబులం బిలువం బంచిన. 42

సకలదివిజులు దక్షునియాగమున కేఁగుట.

సీ. రవితుల్యచామీకరవిమానరాజముల్
చపలాలతాకోటిశతము లీన
మణిభూషణశ్రేణిఝుణఝుణత్కారంబు
సత్యలోకముదాఁక సంక్రమింప
ముఖవాసనాలోభమున వియద్వాహినీ
వనజాతభృంగముల్ వెనుకఁ దవుల
ధమ్మిల్లనిహితమందారసౌరభలీల
కకుబంతములయందుఁ గలయఁ బర్వ

లాలితాన్యోన్యసరససల్లాపభణితి
పథికకర్ణంబులను సుధాప్రౌఢి నెఱప
జనకుయాగంబునకుఁ బోవుసకలదివిజ
దంపతులఁ జూచి ముదముతో దక్షకన్య. 43

ఆ. జనకభవనజాతసవనమహోత్సవ
వార్త లెల్లవారివలనఁ దెలిసి

తానుఁ దనవిభుండుఁ దగ వారితోఁ గూడఁ
గదలి పోవఁ గౌతుకము వహించి. 44

ఉ. శంకరుతోడ ని ట్లనియె సర్వసురోత్తమ! దక్షునింటని
శ్శంకము గాఁగ నధ్వరము సాఁగెను నిర్జరదంపతుల్ నవా
లంకరణంబు దాల్చి శుభలక్షణు లై చనుచున్నవారు త
త్కంకణకింకిణీనిచయఘర్షణరావము మీరు వింటిరే. 45

క. కనకక్ష్మాధరవిశిఖా
సన! మీరు న్నేను దక్షుసవనక్రియఁ గ
న్గొనఁ బోవుట యుచితం బగు
ననఘాత్మక! ప్రమథగణము లందఱుఁ గొలువన్. 46

ఉ. అక్కడ నొక్కచోటన సమాగమ మొంది చెలంగుచున్నమా
యక్కల బంధువర్గముల నక్కునఁ జిక్కఁగఁ జేర్చి తల్లికిన్
మ్రొక్కిడి దీవనల్ గని ప్రమోదభరంబు వహింపఁ గల్గెడుం
గ్రక్కునఁ బుంగవోత్తమతురంగము నెక్కుఁడు మీరు నావుడున్. 47

శివుఁడు సతీదేవిని వారించుట

ఉ. వేలవు గాన నీవు శశిబింబనిభానన! యిట్లు పల్కెదీ
వేళ మఖోత్సవంబునకు వెళ్ళుట కార్యము గాదు దక్షుఁ డా
భీలదురూహచేత ననుఁ బిల్వక యాగము సేయుచున్నవాఁ
డేల విలోలభావము వహించెదు సర్వము భద్ర మయ్యెడున్. 48

గీ. అహితనిహితాస్త్రములచేత నైనయట్టి
వ్రణము మాన్పంగ నౌషధావలులు గలవు
బంధుదుర్వాక్యవిశిఖసంబంధిని యగు
బాధ మాన్పంగఁ దర మౌనె వేధ కయిన. 49

ఉ. కావున నార్యధిక్కరణగర్వయుతుం డగుదక్షునింటికిన్
బోవుట నీతి గా దనుచు బుద్ధియుతంబుగఁ బల్కె నమ్మహా
దేవి తదీయవాక్యము మదిన్ గ్రహియింపక యిట్లు పల్కె నో
దేవవరేణ్య! మీకు సమదృష్టి చరాచరభూతకోటిపైన్. 51

క. నిందించినవారల నభి
నందించినవారలను మనంబున సమవృ
త్తిం దలఁచుమహాత్ములు మీ
కుం దగునే దక్షుమీఁదఁ గోపము సేయన్. 51

ఉ. ఉత్తమపుణ్యవర్తనుల నొక్కఁ డెఱుకగక నింద చేసినం
దత్తర మంది యుత్తములు తత్ప్రతికారము సేయఁ బూన ర
మ్మత్తులకల్మషం బవరమాణదవాగ్నివిశాలకీల యై
హత్తి తదీయవంశము సమస్త మపాస్తము సేయుఁ గావుతన్. 52

మత్తకోకిల.

స్వామి! దక్షుఁడు మీమహత్త్వముఁ జక్కఁగా నెఱుఁగంగ లే
కేమి పల్కెనొ వానికై మది నెగ్గు సేయక నేఁడు మీ
మామయాగముఁ జూడఁ బోవుట మంచి దంచు భవాని తా
సోమజూటుపదంబు ఫాలము సోఁక మ్రొక్కిన నీశుఁడున్. 53

సతీదేవి దక్షయాగమున కేఁగ శివుఁడంగీకరించుట.

క. బాలా! యీలాగున మతి
యేలా జనియించె? నచటి కిప్పుడు చనినన్
మేలా! లోలాక్షీ! విను
వాలాయము నీ కవజ్ఞ వచ్చుం జుమ్మీ. 54

గీ. అయిన భవదీయవాంఛ గా దనఁగ నేల?
నీవు చెలులను నీగణానీకములను

గూడి చను మిప్డు నారాక గూడ దనిన
నరియు నంగీకరించె నాచందమునకు. 55

సీ. ఆభీలనానావిధాయుధంబులు దాల్చి
యగణేయగణసమూహంబు నడువ
నంది యానందియై ముందర వేత్రంబు
ధరియించి జనవిమర్దంబు మాన్ప
వీటికాలంకారపేటికాముఖవరి
చ్ఛదపాణులై సఖీజనులు గొల్వ
బథికవైహానికప్రకరంబు
గగనభాగమునఁ గేల్మోగిచి నిల్వఁ

త్రిభువనావనకరుణావితీర్ణపూర్ణ
వైభవసమగ్రభాగ్యదేవత యనంగఁ
గదలెఁ గొదలేనియట్టియుత్కంఠతోడ
దైవతవ్రాతసమ్మాన్య దక్షకన్య. 56

వ. అంత. 57

దక్షుని యజ్ఞవాటిక

చ. చని చని కాంచె నమ్మృగుద సర్వదిశాంతనిశాంతదేవతా
జనమునిదంపతిప్రకరసంతతయానవిశీర్ణదివ్యభూ
గణవిగళన్మణీనిచయసంభవచారుమరీచికోటికన్
జనకునియాగవాటికను సర్వమహావిభవైకపేటికన్. 58

వ. మఱియు నయ్యజ్ఞవాటంబు భృగ్వంగిరోవశిష్ఠప్రముఖదేవర్షిబ్రహ్మర్షిజనవద
నారవిందనిరర్గళనిర్గళదృగ్యజుస్సామాదిమంత్రఘోషంబు జాయమానకల్లోరి
విశాలనిస్వనంబుగ, దర్శనకుతూహలసమాయాతగగనాంగణసంగతవైమా
నికమానవతీవారంబులహారంబులవలన జాఱి ధరణిం బడి మరల నెగయు
మౌక్తికంబు లుత్పద్యమానశీకరనికాయంబులుగ, నదన్యగణాచరితవివిధ

శాస్త్రప్రసంగసంగతపరస్పరధిక్కారవిశునంబు లైనహసనంబులు ఫే
లుగ, ప్రతిహారధారుణీసంచరత్పురగరుడగంధర్వకిన్నరకింపురుషాది
నీస్తోమంబులు సంభవదప్సరస్సరోజవదనాకదంబంబుగ; సజ్జం బైనసౌ
నంబు సుధారనంబుగ నమందమందాచలమథ్యమానక్షీరపారావారంబు
కరింప నాలోకించి కించిద్దూరంబున నొసరిలి దౌవారికులు ప్రణామం
నలుప రత్నమయశిబికారోహణంబు చేసి జననీభవనంబుం బ్రవేశించి
వదనకుటుంబిని యంత.

సీ. వృద్ధాంగనలఁ జూచి వినతిఁ గావించిన
దీవించి రత్యంతదీనఫణితి
నాళీజనముల గాఢాలింగన మొనర్పఁ
జేసిరి విశ్లథాశ్లేషణంబు
తనకన్నపిన్నలఁ గని డాయఁ బోయిన
నెడగేలు మొగియించి రించుకంత
గురుబంధుజనములఁ గుశలంబు లడిగిన
బలుక రై రొక రైనఁ బ్రతివచనము

దక్షుభయమునఁ గొందఱు దదనురాగ
పరతఁ గొందఱు నిటు లనాదరము సేయ
వారివారినిఁ జూచునవ్వారిజాక్షి
యాత్మఁ బొడసూపెఁ గోపపుటంకురంబు.

వ. ఆసమయంబున.

క. తల్లియుఁ దనతోఁబుట్టిన
పల్లవపాణులును నర్ఘ్యపాద్యాదికముల్
సల్లలితభక్తిఁ దెచ్చిన
నొల్లక యాబ్రహ్మసుతుని కున్ముఖి యైనన్.

సతీదేవి యవమానిత యై తండ్రిని తూలనాడుట.

గీ. అతఁడు సూచియుఁ జూడనియట్లు
యాగకర్మసమాసక్తుఁ డగుచు నున్న

నన్నలినగంధి మపిలోన నాఁప రాని
యున్నతామర్షమునఁ బల్కె నుగ్ర యగుచు. 63

ఉ. ఒచ్చెము లేనియట్టిభువనోత్తరు నీశు నవజ్ఞచేసి నీ
యిచ్చకొలంది గాఁగ మఖ మిట్లొనరింపఁగఁగాదు నాక యే
మచ్చిక మీఱ వచ్చినను మన్నన సేయుట కూడ కుండినన్
వచ్చితివే సతీ! యనెడువార్తకునుం గఱ వేల వచ్చెనో? 64

క. శివరహిత మైనయాగము
శివరహితము గాఁగ నీవు సేయుచు నుండన్
భవదాస్యము నూచిన నే
భవదాస్యానర్హ నైతిఁ బాపైకనిధీ! 65

ఉ. నిర్గతపుణ్యశీలములు నీతిపరత్వము దుష్టమార్గసం
సర్గము గల్గునీ విటులు సల్పుమఖంబున హవ్యముల్ గొనన్
స్వర్గచరావళీమకులుసంఘటితాంఘ్రిసరోజుఁ డైనయా
భర్గుఁడు వచ్చునట్టియతిభాగ్యవిశేషము గల్గ నేర్చునే? 66

సీ. వేదపారగుఁ డైనవిప్రుతో యోగంబు
చండాలునకు నేల సంభవించు?
మానసకాసారమత్తహంసముచెల్మి
కాకంబునకు నేల గల్గ నేర్చు?
మహితరూపామూల్యమాణిక్యసంపర్క
మారకూటమున కేలా లభించుఁ
గరివటలగ్రాసకరమృగేంద్రునిమైత్రి
హీనమర్కటమున కేల దొరకుఁ

గాన విశ్వైకదేవుండు కాలకంఠుఁ
డంధకారాతి యగుదేవబాంధవంబు
జనవినిందితనీచవర్తనుఁడ వైన
నీకు నేల లభించును నిశ్చయింప. 67

గీ. ఏమహాత్మునికరుణ దేవేంద్రముఖుల
పదములు రమాస్పదంబు లై పరఁగుచుండు
బ్రమథసంయుతుఁ డై నయ్యభవుఁడు తగఁడె
వచ్చి కూర్చుండ నీదుప్రాగ్వంశసీమ?

క. దాక్షాయణి యిటు పల్కఁగ
దాక్షిణ్య మొకింత లేక తామసయుతుఁ డా
దక్షుఁడు ముపశరరుణీభవ
దక్షుఁడు నై పలికె నమ్మృగాక్షీమణితోన్.

క. సతీ! నీపతిగుణగణములు
నుతి సేయఁగ నిచటఁ దగదు నోటికొలఁదిగా
నతనికి నెవ్వరు కూర్చన
హితులో తగ వారియెదుట నెన్నుము తన్వీ!

సీ. భసితంబు గజచర్మవసనంబు సూచింప
నతనివిత్తముకల్మి నడుగ నేల?
విషమంబు లైనట్టివీక్షణంబులె తెల్ప
నతనిరూపవిలాస మడుగ నేల?
జనకు నెచ్చో నైనఁ గన రామి విచరింప
నతనికులీనత్వ మడుగ నేల?
సహచరపై శాచసంఘంబు లెఱిఁగింప
నతనిసద్వర్తనం బడుగ నేల?

యహహా! ప్రత్యక్షముగఁ గన్నయట్టివార
కతనిచారిత్ర మెల్ల హస్తామలకము
గాని యన్యులు తలపోసి కన వశంబె?
యంబుజాక్షి! తదీయయథార్థవృత్తి?

సీ. గుణహీనుఁ డని శ్రుతుల్ ఘోషించుచుండంగ
గుణవంతుఁ డనుమాట కొదువ గాదె?

యద్వితీయుం డని యార్యులు వివరింప
భువనాధిపతి యంట బొంకు గాదె?
యణువులకన్న నత్యణుతరుం డై యుండ
విశ్వోన్నతుం డంట వెట్టి గాదె?
రూపవర్జితుఁ డంచు ధీవరుల్ వివరింపఁ
దన రూప మారోపితంబు గాదె?

పశుపతి యటంచు లోకముల్ పలుకుచుండ
నధికవిజ్ఞాని యనుట సత్యంబు గాదె?
హరునిచరితంబు లెవ్వరు నరయ లేక
ప్రణుతిఁ గావింతు రూరక పంకజాక్షి! 72

గీ. ఎన్నఁడును గర్మలేశంబు లెఱుఁగనట్టి
వా రతనితోడ వర్తింప వచ్చుఁ గాని
వివిధకర్మపరాధీనవృత్తి నున్న
నాకు సంబంధి యనుకొంట నవ్వు గాదె? 73

సీ. తురగ మొక్కఁటి యైన దొరకొన కున్నదే
యీపెద్దయె ద్దేల యెక్కి తిరుగ?
వసియించుటకు నింత వసుధ లే దయ్యెనే
శవయోగ్య మగుమహీస్థల మ దేల?
సురసిద్ధసాధ్యులు కఱవయి పోయిరే
పొందు సేయఁ బిశాచబృంద మేల?
చిఱుతముత్తెపుఁజేరు చేకూర దయ్యెనే
యస్థిమాలిక లేల యమరఁ దాల్ప

నెన్ని యని వివరింతు నే నిందువదన!
యతనిలక్షణమునకు మర్యాద గలదె?
మొదలు తుదయు నెఱుంగక మోసపోయి
నిన్ను నిచ్చుట నాయందు నేర మొకటి. 74

గీ. జనకుఁ డీరీతిఁ బాతకజనకుఁ డగుచుఁ
బలుకఁ గలికికిఁ జెవులకు ములుకు లగుట
హరహర! యటంచుఁ గర్ణంబు లటుల మూసి
శివునిఁ దనచిత్తమునఁ గొంతసేపు నిలిపి. 75

సీ. ఉదయాచలంబుపై నున్నపున్నమనాఁటి
జాబిల్లి యన మోము జాదుకొనఁగ
నహివిషాన్వితచందనాద్రిమారుతము నా
వెచ్చనిట్టూరుపుల్ వెడలుచుండ
మందానిలోద్ధూయమానాగ్రపల్లవ
సమవృత్తి నధరాధరము వడంక
నిగళత్సుధాబిందుఁ డగునవేందునిరీతి
నొదవినచెమట నెన్నొసటఁ దనర

శంకరద్రోహి యగువీనిసమ్ముఖమున
దర్శనము సేఁప రా దంచుఁ దా నొకతృణ
శకల మడ్డముగాఁ బట్టి సకలనాద
మేదురంబుగఁ బల్కె నమ్మీననేత్ర. 76

ఉ. చాలు మ తేమి నీ కొదవె జన్మఫలంబు శివు న్నుతింపఁగాఁ
జాలక వేదముల్ మివుల సందియ మందఁ దదీయనిందకున్
బా లయి కూలెదే భయదభావవిశంకకృతాంతకింకరా
భీలకశాంకుశాచరితపీడల నొందుచు రౌరవంబునన్. 77

సీ. సకలలోకానీసర్గసామర్థ్యంబు
జలజాతభవున కేస్వామి యొసఁగె
శ్రీమహితత్రిలోకీమహీరాజ్యంబు
దేవతావిభున కేదేవుఁ డిచ్చె
నవధిశైలాంతరానర్గళతేజంబు
పద్మబాంధవున కేప్రభుఁడు గూర్చె

సకలధాత్రీచక్రసంభరణప్రజ్ఞ
భుజగరాజున కేవిభుండు నేర్పె

నట్టిసర్వేశు సర్వజ్ఞు నాదిమధ్య
విలయదూరుని నహహ! నీవెట్టి గాక
యధనుఁ డకులీనుఁ డసమర్థుఁ డశివుఁ డనుచుఁ
బలుకఁ జూతురె దుర్మతైకఫలము గాక. 78

గీ. శివపరాధీన మైనయీజీవ మట్లు
భవదుదరజాత మగుకళేబరమునందు
నుండు టెల్లను విమలగంగోదకంబు
ఘనసురాభాండమున నున్నకరణి గాదె? 79

గీ. కాన భవదీయసంబంధగర్హిత మగు
నట్టిదేహంబు విడిచి నే నన్యదేహ
కలనఁ జలనంబు నొందనికాలగళుని
భూరికారుణ్యలీలావిభూతిఁ గాంతు. 80

సతీదేవి యోగాగ్నిదగ్ధ యగుట

గీ. అనుచు సకలజనులు నాశ్చర్యభరితు లై
చూచుచుండ నిందుసుందరాస్య
యాత్మయోగవహ్ని కాహుతిఁ గావించె
విగ్రహించి తనదువిగ్రహంబు 81

గీ. శంకరునియంకపీఠ మలంకరించు
తనువు తృణముగ విడిచె నాతలిరుఁబోఁడి
జగతి మానైకధన లైనచంద్రవదన
లేపదార్థంబు విడువ లే రెంచి చూడ. 82

వ. అప్పుడు. 83

సీ. దక్షుఁ డీవికచాంబుజాక్షి నేటికి నుపే
క్షించెనో యంచు నిందించువారు
నెంత సాహసకృత్య మీజాల చేసె నా
హా! యంచు నాశ్చర్య మందువారు
దైవకృత్యం జేల తప్పింప వశ మని
మానసంబునఁ జాల మఱుఁగువారు
శివార్త విన్న ఫాలేక్షణుం డెంత కో
పించునో యని కడుం బెదగువారు

భూరికరుణారసంబునఁ బొక్కువారు
శోకభరమున మిక్కిలి స్రుక్కువారు
నమితభయవిహ్వలాత్ములై భ్రమయువారు
నైరి సుర లెల్ల యాగశాలాంతరమున. 84

క. అంత టశివానుచరు లసి
కుంతగదాముసలపరశుగురుశరవర్షా
క్రాంతదిగంతనిరంతర
సంతమసము గాఁగఁ దుములసమరం బయ్యెన్. 85

క. బృందారకబృందంబు
చిందరవంద రయి కాంచెశీకతఁ బఱవన్
గందర్పహరునియనుచరు
లందఱుఁం దఱిమి చదుపునంతటిలోనన్. 86

సీ. అనదృశబ్రహ్మవర్చసనమగ్రుం డైన
భృగుమహామౌని యాబెగడు చూచి
తనతపశ్శక్తిచేతను గణంబులఁ గూర్చె
యపుడు మారణకర్మ మాచరింప
ఋభునామదేవత ప్రభవించి యప్పంచ
వదనానుచరులగర్వం బడంప

భయవిహ్వలాత్ము లై పఱచిరి వారలు
కైలాసశైలమార్గంబు పట్టి
యట్టివృత్తాంత మంతయు నపుడ తెలిసి
పోయి విన్నప మొనరించె భూతపతికి
రసికజనకర్ణశుభకరోల్లసితగాన
నవసుధాపూరదుం డైననారదుండు. 87

క. ఆవార్త వినినయంతన
భావప్రభవాంతకుండు ప్రళయసమయలో
కావళినిశ్శేషీకర
ణావిర్భవదనలసన్నిభాకారుం డై. 88

సీ. కడకంటిమంటవెక్కసపుటుక్కకు స్రుక్కి
కర్ణకుండలిరాజు కదలఁ బాఱ
సకుటిలాకృతికృతభ్రుకుటివై ఖరి చూచి
శిరసుచందురుఁ డింత చిన్నవోవ
దంతఘట్టనసముత్కటరవం బాలించి
హస్తాగ్రసారంగ మదరి పడఁగ
హృదయకోపానలాభ్యుదితకీలలు సోఁకి
బ్రహ్మకపాలముల్ పగులు నూప
నలికఫలకప్రభూతఘర్మాంబుఝరము
గదిసి మిక్కిలికనుకీల లొదుగుచుండఁ
జూపరుల కెవ్వరికిఁ దేఱి చూడ రాని
రౌద్రరసము వహించె నారాజమౌళి. 89

సీ. కమలజుశీర్ష ముత్కటచపేటంబుచేఁ
జెదర వ్రేసిననాఁటిచేష్టకన్న
నంధకాసురునిఁ బ్రత్యగ్రత్రిశూలాగ్ర
ధార నెత్తిననాఁటితీరుకన్న

నలగజాసురచర్మ మొలిచి పైచీరగా
విప్పి కప్పెడునాఁటియొప్పుకన్నఁ
బురదానవులను భీకరవిష్ణుబాణంబు
చేతఁ గూల్చిననాఁటియొప్పుకన్న

నొక్క_వేఁడిమి యొకవింత యొక్క_బిరుసు
నొక్క_తీవ్రత యొకి పెంపు మిక్కుటముగ
ఫాలతలపావకాక్షుఁ డుద్వేల మైన
వీరరసము వహించె నవ్వేళయందు. 90

క. ఈపగిది నధికకోపం
బాపరమేశుఁడు వహించి యలికభవన్వే
దాపముఁ దాప ముగ్రప్రతి
రూపముగా నవనియందు రూక్షము లై నన్. 92

వ. అప్పుడు. 93

వీరభద్రునిజననము

సీ. సంవర్తసమయసంజాతసలతమసమూ
_ర్తీభావమున నీలదేహ మమర
ఖండితయమదండపాండిత్యఖండనో
ద్దండదోర్దండశతంబు లొప్ప
దళితలోకాలోకబిలతమస్సముదాయ
భయదదంష్ట్రాంకురప్రభలు నిగుడఁ
భరశుత్రిశూలముద్గరభిండివాలచా
పముఖోగ్రతరసాధనములు మెఱయ

సర్వభయదమహాట్టహాసమునఁ గల్గు
కహకహారావములచేతఁ గమలభవుని

చెవులు చిల్లులు వోవ నుద్భవముఁ జెందెఁ
బ్రాభవోన్నిద్రుఁడై వీరభద్రుఁ డపుడు. 93

క. ఈరీతి నుద్భవించుచుఁ
పౌరుషఖని యైనవీరభద్రుం డంతన్
గౌరీవల్లభుపాదాం
భోరుహముల కెఱఁగి పల్కె భూరిధ్వనితోన్. 94

క. నా కేమి యాన తిచ్చెదు
నాకౌకోనికరకలితనగభేదిశతా
నీకముల నైన నోర్చెద
లోకేశ్వర! నీయనుజ్ఞ లోకులు మెచ్చన్. 95

సీ. ఎగయంగ వైతునే యిపుడు బంతులరీతిఁ
బట్టి బ్రహ్మాండముల్ పదియు నైన
జలరాసు లేడును గలఁచి కైకొందునే
పుడిసింటఁ బట్టి యాపోశనంబు
సప్తభూధరములఁ జమరి చూర్ణము చేసి
చల్లుదునే చక్రశైల మవల
నట్టహాసము చేసి యవిసి పోఁ జేతునే
కాలమృత్యువుగుండె గడియలోన

నేమి గావింతు నా కాన తీయ వలయు
శక్రుఁ డైన కరన్యస్తచక్రుఁ డైన
ధాత యైనను మఱి వానితాత యైన
నాకు నెదు రెవ్వరును లేరు లోకనాథ! 96

దక్షాధ్వరధ్వంసము

క. అని వీరభద్రుఁ డాడిన
విని సర్వేశ్వరుఁడు గర్వవివశుం డగుద

ష్ఠుఁ యాగకర్మ మంతయుఁ
జని విఘ్నము చేసి రమ్ము శౌర్యనిధానా! 97

ఆ. అనుచు నాన తిచ్చి యతనికిఁ దోడుగాఁ
బ్రమథవరుల విపులబాహుబలుల
ననుప ననుపమానఘనవిక్రమోన్నిద్ర
ముద్రఁ గదలె వీరభద్రుఁ డపుడు. 98

గీ. అంత నక్కడ భృగ్వాదు లైనమునులు
శౌర్యఘను లైనశివపారిషదులఁ దలఁచి
చింత సేయక యాయుపక్రాంత మైన
యధ్వరము పూ_ర్తి గావించునట్టివేళ. 99

గీ. దుర్నిమి_త్తంబు లెన్నేనిఁ దోఁప వేఁడి
యానదస్యులు నలుదెసలందుఁ జూచి
కని రుదగ్దిశయందు భాస్కరవిధాన
దక్షభూరేణుజాతసంతమస మొకటి. 100

వ. ఇవ్విధంబున. 101

చ. కని కని భీతిచే నుపరికర్మ మొనర్పఁగ బుద్ధి గూడక
మ్మునులును నిర్జరో_త్తములు మూఁకలు గట్టుక చూచుచుండఁగా
సునిశితశూలఖడ్గపరశుక్షురికాముసలాదిచండభం
డనముఖసాధనోగ్రు లయి డాసిరి పావకనేత్రభృత్యులన్. 102

లయగ్రాహి.

అట్టియెడఁ బాదహతిఁ బుట్టినమహారజము పట్ట మయి సూర్యురుచిఁ బట్టి కబళింపన్
బె ట్టయినచీఁకటులు నెట్టుకొనినన్ బ్రమసి గట్టి యగుధీరతకుఁ బ ట్టయి నవారుం

గుట్టు చెడిపోక సమకట్టి శివకింకరులు దిట్ట లయి యుద్దవడినట్టి క్రతుశాలఁ
చుట్టుకొని మిట్టిపడి యిట్టు నటు పోక పడి రట్టిగతచేతనులఁ జుట్టుముట్టిరంత్. 103

క. ఇటు వీరభద్రునానతి
భటు లాక్రతుశాలఁ జుట్టి పటుహుంకారో
ద్భటలీలాకుటిలభ్రూ
కుటిలక్షితవదను లగుచుఁ గ్రూరత డాయన్. 104

వ. అనసమయంబున. 105

సీ. అలికాక్షభటవికటాకారములు చూచి
వెఱచి నల్దిక్కులఁ బఱచువారు
హరకింకరులభయంకరహుంకృతులచేత
నాక్షణంబున గుండె లవియువారు
నుగ్రసేవకులమహోగ్రతర్జనలచే
నపవర్జితప్రాణు లైనవారు
నభవానుచరులఘోరాట్టహాసములచేఁ
బోవఁ గాళ్లాడక పోవువారు

గాని యవ్వేళ వేలాతిగప్రవృద్ధ
వలయజలరాశి కెన యన వెలయునట్టి
యమరసేనలలో నొక్కఁ డైనఁ గాని
మాఱు సేయఁగ లేఁ డయ్యె మౌనులార! 106

క. హరదివ్యశక్తి ముందరఁ
గురకురవేలుపులబిరుసు కొనసాఁగునె! యా
గరుడోగ్రతుండనిహతికిఁ
గరకరితో నిలువఁ గలవె కలవింకంబుల్. 107

క. అతిసాహసవంతుల ను
గ్రతఁ గొందఱఁ జుట్టు నునిచి గతశంకాలే
శత మీఱి వీరభద్రుఁడు
క్రతుశాలాభ్యంతరంబు కడువడిఁ జొచ్చెన్. 108

క. అప్పుడు విచ్చలవిడిగా
నప్పరమేశ్వరునిభృత్యు లత్యుత్సుకు లై
తప్పక కదిసిరి మోముల
నిప్పలు రాలంగ నిఖిలనిర్జరవరులన్. 109

సీ. నడునెత్తు లవియంగఁ బిడుగులు వడిఁ దాఁకు
బెడిదంపుఁబిడికళ్ళఁ బొడుచువారు
పదును లై దుసు రొక్కగుదిగాఁగ నతిశితా
కుంతశూలములచేఁ గ్రుచ్చువారు
పంక్తు లై కూర్చున్నపట్ల దామనియట్ల
నెఱిఁ గరాసులచేత నఱుకువారు
తడగాళ్లు వడి నేలఁ బడియున్నవారల
పదములఁ బిండిగాఁ ద్రొముపారు

పఱచునహితులతల లూడఁ బట్టి తెచ్చి
యనలమధ్యంబునను వైచి యార్చువారు
నెఱి గడిసినవారలఁ జిదుమువారు
నైరి యవ్వీరభద్రునిపారిషదులు. 110

సీ. విద్యాధరుల మేము వినుఁ డేల తర్జింప
నీచు లవిద్యచే నెఱయ మీరు
సాధ్యుల మేము హింసాయోగ్యులము గాము
సాధ్యులు గాక మీశక్తి యెంత?
కింపురుషుల మేము కృప సేయఁగా రాదె?
కుత్సితపురుషు లౌకుమతులార!

గుహ్యకులము మేము కోపార్హులము గాము
తప్పనే శిరములు దాఁచుకొన్న

ననుచుఁ దమప్రాణభీతిచే నాడుచున్న
వారి నీరీతి వక్రోక్తివాదు లగుచు
సమయఁ జేసిరి పశుపతిశాసనమున
నసమబలు లైనవీరభద్రానుచరులు. 111

మ. పతిదానం బొనరింపుఁ డంచు వనితల్ పాదంబులం బడ్డచోఁ
బతిదానం బిది గాదె యంచు నిశితప్రపక్షిప్తకౌక్షేయకా
హతిచేఁ ద్రెవ్వఁగ నేసి రయ్యభవభృత్యాగ్రేసరుల్ పార్వతీ
పతి కాగస్కరు లైనవారలు కృపాపాత్రంబులే వారికిన్. 112

చ. తరుణతరామృతాంధసులఁ దన్నికటస్థలి నున్నయప్సర
స్తరుణులతోడఁ బాశములఁ దద్దయు నంటఁగఁ గట్టి వైవఁ ద
ద్గురుకరికుంభజృంభకుచకుంభయుగీపరిరంభజాతసౌ
ఖ్యరసపయోధిలో మునిఁగెఁ దత్పటుబంధన పీడ యెంతయున్. 113

క. యూపముల మున్న గట్టిన
యాపశువుల విడిచి యవి సహర్షతఁ జూడన్
వాపోయెడుఋత్విక్కుల
కాపథవర్తను లటంచుఁ గట్టిరి వారల్. 114

క. మూత్రములు సోమరసయుత
పాత్రంబుల విడిచి యవి యుపానత్కృతికిం
బాత్రము లనుచుఁ బవిత్రధ
విత్రంబులు గోసి రురులవిత్రంబులచేన్. 115

వ. ఇవ్విధంబున విశంకటసమరసముత్సాహంబున బెట్టిదం బగుకట్టడితనంబు డింపక దర్పంబుల మించుసర్పంబులశీర్షంబు లమర్షంబున ఖండించు

ప్రచండతరవల్లభులయుల్లాసంబును ననివారణంబు లైనవారణంబులకుం గవిసి కుంభంబులు సంరంభంబులు నిక్క వ్రక్కలు సేయునవార్యహర్యక్షంబులలక్షణంబును, సారంగంబులయంగంబుల భంగంబు లగుకోపంబుల రూపంబులు చెడం గబళింప నుపక్రమించి విక్రమించుబెబ్బులులనిబ్బరంబును, గొండలవలె నుండునుద్దండజీమూతంబులజాతంబుల విఱియించు విలయపవనుజవసత్త్వంబును, నపక్షంబు లయి రూక్షంబు లయినధరంబుల భూమేదురం బైనశతధారావిపాటవంబున విపాటితంబులు సేయుదంభోళిశతసహస్రంబులవిజృంభంబును వెలయ నలయక కంఠంబు లకుంఠంబు లొనరించి పంతంబులు మెఱయ దంతంబులు రాల్చియుఁ బ్రాణంబులు విద్రాణంబులుగ నాభీలంబు లయినశూలంబులు గ్రుచ్చియు, తలంబుల చలంబులు మెఱయ నురంబులు పగిలించియుఁ గఠినతావిహసితాచలసానువు లైనజానువులఁ బొడిచి వలగ్నంబులు భగ్నంబులు చేసియు ధిక్కృతాశనివిహారంబు లయినముష్టిప్రహారంబుల రుధిరపూరంబులు వెడలించియు నురియలఁ జేరియుఁ ముద్గరంబుల వ్రేసియు. ముసలంబుల మోఁదియు గదల మొత్తియుఁ బరశువుల నఱికియు శక్తులశక్తు లెడలించియుఁ దోమరుజల నొవ్వించియుఁ, గుంతంబులఁ బొడిచియు, శరంబుల భేదించియు వీరరసనదనం బైనకదనంబు సలుప సంజనితమహాత్రాసం బైనయట్టహాసంబు విని గుండియ లవిసి మూర్ఛాలసు లై యుండి మగుడం దెప్పరికనువిచ్చి విచ్చలవిడిం జొచ్చి సమయించుశంకరకింకరులం గని మగుడం గనుమూఁత లిడి కదలక యుండుకిన్నరులును, గదాఘాతంబులచేతం బగిలినమస్తకంబులవలనం గురియురుధిరంబులఝురంబులచేతం గన్నులఁ దెఱచి చూడ రాక ధిక్కారనాదంబు లైన దిక్కులకుం. జేతులు చాఁచి రక్షరక్షేతినాదంబుల మ్రొక్కుగంధర్వులును క్రూరంబు లైనపాదప్రహారంబుల బీరంబులు దక్కి ప్రాణంబులు కంఠనాళంబులం జిక్కి హస్తపాదాదిచలనంబున సజీవత్వంబు దెలుపుసాధ్యులును శంకరప్రియంకరులు శంకారహితంబు లైనహుంకారంబుల భీకరంబు లైనకరంబులవేఁడిమి తఱిగి చిత్రలిఖితాకారంబుల నున్నయాదిత్యులును దోషంబులు చూడక యోషావేషంబులు పూని పుషితప్రాణు లైనతుషితులును నతిజవబలాస్పందంబు లైనపదంబుల మట్టినం దొట్టినయాయాసంబున నిట్టట్టు గదల లేనిమహారాజి

(యాజ?) కులును గలిగి యయ్యజ్ఞశాల శంకితవిలయసమయలీల యయ్యె
నంత. 116

క. లోకత్రయము జయింపఁగ
నీకరణిన్ మొనల మూఁటి నిది తాల్చె ననన్
భీకర మైనత్రిశూలము
ప్రాకటముగఁ దాల్చె వీరభద్రుం డంతన్. 117

క. పరిచితశచీకుచద్వయ
పరిరంభం బయినయింద్రుబాహామధ్యం
బరచేత వ్రేసి మివులన్
వెర వేదినమదికి నిదియ నిష్కృతి యనుచున్. 118

గీ. హరవిహీనయాగహవ్యముల్ కొను నిది
మీఁఱియనుచు నగ్ని నోరు గట్టి
శిరము వ్రేసి రెండుచెక్కలు చేసె నా
తనికి దానఁ గావె తలలు రెండు. 119

ఆ. దండధరునికాలదండంబు విఱిచి యు
ద్దండలీలఁ బొడిచెఁ జండముష్టి
నతనిచేతఁ దీవ్రయాతనలను బొందు
నారకులు ప్రమోదపూరితులుగ. 120

క. కోణపునిఁ బట్టి యేత
త్ప్రాణంబులు గొందు నంచుఁ బదమునఁ దన్నన్
బోణిమి చెడి కంఠగత
ప్రాణుం డై యొక్కభంగి బ్రతికె నతండున్. 121

క. జీవనపతి ననుగర్వము
చే వఱలెడు నిపుడ వీనిజీవనముఁ గొనం

గా వలయు ననుచు వరుణు భ
యావహగతిఁ బొడిచెఁ గూర్పరాగ్రమునందున్. 122

గీ. అనిలు నుగ్రదృష్టి నతఁడు వీక్షింపఁగఁ
జలన మంది యచట నిలువ లేక
యమితజంతుహృదయకమలదుర్గములు ప్ర
ణాపదేశయుక్తి నాశ్రయించె. 123

క. తొమ్మిదినిధులు నొసంగెద
నమ్మినచెలి శివుని కేను న్యాయం బగునా
యిమ్మూర్ఖవృత్తి యనఁగను
బిమ్మటఁ గొన యక్షనాథుఁ బెలుచన్ బొడిచెన్. 124

క. రోషమున దక్షుఁ డభవుని
దూషింపఁగ నవ్వినట్టిదుర్వర్తనుఁడా
పూషుని రదములు డుల్చి కు
వేషునిఁ గావించెఁ గోపవివశుం డగుచున్. 125

గీ. దక్షుఁ డభవుని నిందింపఁ దగదు నాక
యక్షసంజ్ఞ యొనర్చినయట్టిభగుని
తల యొడిసి పట్టి దండించి యలుక మీఱ
గ్రుడ్లు వెకలించి వైచె నాఘోరబలుఁడు. 126

శా. అక్కంజోద్భవుఁ జేసి పేరలుకచే హస్తంబుచేతన్ శిఖల్
చిక్కంబట్టి విభీతిచేత నతఁ డాశీర్వాదముల్ సేయుచున్.
మ్రొక్కన్ దక్కక గ్రుద్దె హవ్యనిచయంబుల్ మ్రోల నల్కోముల
గ్రక్కన్ లెక్కయొకింత సేయక మహోగ్రస్ఫారహుంకారుఁడై. 127

క. ఈక్రమమున సురవర్యుల
విక్రమమున నాక్రమించి విజయాన్వితుఁడై
సక్రోధావేశమహో
గ్రక్రీడన్ దక్షుఁ జేరి కడు దుస్సహుఁడై. 128

ఉ. రుద్రవిహీనయాగము విరుద్ధతఁ జేసిన నీకు నోరి! యే
భద్రము గల్గు నంచుఁ బరభద్రహరుం డగువీరభద్రుఁ డు
న్నిద్రతఁ ద్రొక్కి బొమ్మ వయి నిల్చి యదల్చుచుఁ గంఠనాళ మ
క్షుద్రనఖాగ్రధారఁ దెగఁ గోసె సురల్ భయ మంది చూడఁగన్. 129

ఆ.వె. అపుడు విబుధవరుల యాశ్చర్యరవములు
పరమమౌనివరులభయరవములు
శంకరానుచరులజయరవంబులు నేక
మగుచు నుండెఁ ద్రిభువనాంతరముల. 130

క. అంతట విమానచరసుర
కాంతాకరపల్లవపుటగళదలఘుతరో
ద్వాంతమధుబిందుకుసుమని
రంతరవర్షంబు గురెసె నభవభటులపైన్. 131

మ. నిశితావక్రపరాక్రమక్రమసమున్నిద్రాద్రిభిన్ముఖ్యులన్
మశకప్రాయులఁ జేసి దక్షుమఖమున్ మర్దించియుద్దామతన్
శశిచూడామణిభృత్యకోటులు ప్రశంసల్ సేయ దుస్తర్కక
ర్కశశౌర్యాఢ్యుఁడు వీరభద్రుఁ డరిగెన్ గైలాసమార్గంబునన్. 132

లయగ్రాహి.

అంతట నొకింత యిసుమంత లయి యున్నసురసంతతులు సర్వహరదంత
పులు లజ్జా
క్రాంతు లయి యాగభవనాంతరమునందుఁ దమవంతములు దక్కఁ గడుఁ
జింతిలురమావా
క్కాంతలను గూడికొని కొంత వగ నొంది హరుఁ డెంత పని చేసె బల
వంతుఁ డయి యింకన్
గాంతము సదాశివుని వింతమతి యేల యని మంతనము లాడి ధృతిమంత
లయి వారల్. 133

ఇంద్రాదులు కైలాసమున కేఁగుట.

మ. హరియుం బద్మభవుండు నింద్రముఖసర్వాశాతలాధీశని
ర్జరరాట్కిన్నరసిద్ధసాధ్యవరనాసత్యానిలాదిత్యకిం
పురుషోత్తంసులు మూఁక గూడి చని రాభూతేశుఁ జంద్రార్ధశే
ఖరుఁ గారుణ్యసుధాపయోధిఁ గన వేడ్కల్ మీఱ రౌప్యాద్రికిన్. 134

మ. చని వీక్షించిరి పద్మజాదిదివిజుల్ సంతానభూజాతజా
తనవీనప్రసవోత్కరచ్యుతమరందస్వచ్ఛకుల్యాతలా
వనిచింతామణిరత్ననూత్నరచనాసద్వేదికాజాలఖే
లనకౌతూహలకిన్నరామరవధూల్లాసంబు కైలాసమున్. 135

సీ. దర్పితవృషనిశాతవిషాణకోణగ
తమణీనిచయధగద్ధగలు చూచి
హరసతీకుచయుగాంతరమృగనాభిపం
కిలవారిపూరదీర్ఘికలు చూచి
సరసకిన్నరవధూసురతాంతవిశ్రాంతి
హరమృదుకిసలశయ్యాళి చూచి
కుసుమాపచయజాతకుతుకరుద్రాంగనా
నమితకల్పలతాంచలములఁ జూచి

హరపదార్పణపరమపుణ్యైకనిలయ
సంభృతపరాగయోగభూస్థలులు చూచి
వార లవ్వీరభద్రహుంకారజనిత
దరపరిత్యాగవిముక్తచేతస్కులైరి. 136

వ. మఱియును. 137

సీ. అంచితత్రైయక్షపంచాక్షరీమంత్ర
జపము సల్పుచు నున్న శారికలును
హర్షంబు మెఱయ రుద్రాధ్యాయపఠనంబు

గావించునట్టిశుకప్రకరము
శైవాగమములయాశయము లన్యోన్యంబు
నూహించుచున్నమయూరచయము
నేప్రొద్దు శివ ఏక ఏవ దైవత మంచు
భాషించుచున్నటిపరభృతములు

గలిగి బహువిధవాసనోద్గారిసకల
ఋతునవీనప్రసూనసన్నతలతావి
తానవపరిరంభసుఖితమందానిలోప
వనవిలాసంబు చూచుచు వార లంత. 138

గీ. పరమశివుఁ డున్నరత్నమందిరముఁ జేరి
ద్వారమున నున్నతత్ప్రతిహారవరుల
చేతఁ దమరాక యెఱిఁగించి భీతి మాని
ప్రమదశతకోటియుతుఁ డైనభర్గుఁ గాంచి. 139

చ. హరిసరసీజసంభవబలాంతకపాశధరాదిసర్వని
ర్జరులు కిరీటకోటిమణిజాలవిశాలమరీచికావళీ
విరచితపుష్పదామముల వేమఱుఁ బూజ యొనర్చి రమ్మహే
శ్వరునిపదారవిందము లవారితవిశ్రుతభక్తి మీఱఁగన్. 140

ఇంద్రాదులు శివుని స్తుతించుట

గీ. ఇట్లు ప్రణమిల్లి నిలిచి బాలేందుధరుని
యెదుట నుదుటఁ గరాంజలుల్ కదియఁ జేసి
యందఱు నమందభక్తియోగాఢ్యు లగుచుఁ
బ్రణతిఁ గావించి రంచితఫణితి మీఱ. 141

సీ. జయ సదాశివ! శివాసంయుతవామాంగ!
మాంగళ్యకరకృపాపాంగవిభవ!
జయ సురోత్తమ! తమశ్చరితదైత్యవిదార!

దారసక్తామేయతత్త్వరూప!
జయ నిరంజనజనాసంఖ్యేయగుణవార!
వారణాజినకృతోదారవసన!
జయ శుభాకర! కరాబ్జాతచారుకురంగ!
రంగద్గవేంద్రతురంగరాజ!

జయ మహోన్నత! నతజనస్వాంతనిలయ!
లయవివర్జిత! జితమనోలభ్యమాన!
జయ ధృతాశేషశేషభూషాప్రసంగ!
సంగరాజిత! రాజతశైలవాస! 142

క భవతే భవ! శైలపతే
భవతే భవవిలయతిమిరపటలపతంగీ
భవతే నమోస్తు విజయీ
భవ తే మునిహృదయపద్మభవనవిభవ తే. 143

క. గాత్రీభవదావ్నాయా!
గాత్రీభవదఖిలలోకగణ! ఫాలతటీ
నేత్రీభవదనల! స్వా
నేత్రీభవదార్యభక్తనికర! మహాత్మా! 144

లయగ్రాహి.

ఎన్న నమితంబు లగుచున్నకలుషౌఘములకు న్నిలయ మైనభవ మన్న జలరాశిన్
విన్నక మునింగి యతిఖిన్నత వహించినవిపన్ను లౌకనో అయిన నిన్ను మదిలోనన్
సన్నతి యొనర్చినను దన్నిబిడపాతకములన్నియును ద్రుంతువు ప్రసన్న తరుఁ డౌనిన్
గన్నులనె కన్న సుకృతోన్నతుల కేకొదవ యున్న దిఁక నోయభవ! పన్నగవిభూషా! 145

సీ. కార్యాంతరాసక్తిగౌరవంబున నైనఁ
జక్క నీగుడికిఁ ద్రోవఁ ద్రొక్క నేని
పరిహాసరసవృథాభాషణంబుల నైనఁ
జెలఁగి నీపేరు భాషించె నేని
సాదరానాదరవ్యావృత్తులం దైన
నినుఁ బూజ సేయంగ నేర్చె నేనిఁ
గైతవంబున నైన భూతిరుద్రాక్షముల్
తన కలంకృతులుగాఁ దాల్చె నేనిఁ

బరులపరితోషమున కైన భవదుదార
చరణదాస్యైకయత్నంబు సలిపె నేని
నతనికెలఁకుల వసియింప వశుచయంబు
లతఁడు సుకృతంబులకు నెల్ల నాశ్రయంబు. 146

గీ. నీమహత్త్వంబు గన లేక నిజము గాఁగ
దక్షుఁ డొనరించినట్టియధ్వరమునందు
నిన్ను వెలిఁ జేసి హవ్యముల్ గొన్నయట్టి
తప్పు సైరింప వలయు నోదైవతేశ! 147

గీ. జనులు గావించుపాతకసముదయంబు
నిన్నుఁ బొడగన్నయామీఁద నిలువఁ గలదె?
యంబురుహబాంధవోదయం బైనవెనుక
గాఢతిమిరప్రసారంబు గలుగు నెట్టు? 148

ఉ. తప్పులు వేయి చేసి యనుతాపసమేతమనస్కుఁ డై నరుం
డెప్పుడు మిమ్ముఁ జేరి భజియించు నచంచలభక్తియుక్తిచే
నప్పుడ కావఁగా వలయు నాతనియం దపరాధలేశ మే
చొప్పున లేనివేళఁ గృపఁ జూచుట చిత్రమె పార్వతీపతీ! 149

ఆ.వె. అనుచుఁ బ్రణతు లైనయమరుల వీక్షించి
యాదరించెఁ గాని యలుగఁ డయ్యెఁ

జంప్రపక్షపాతుండు శరణాగతులయందు
ఘనులు కోపయుక్తిఁ గాంతు రేల? 150

శివుఁడు దేవతల ననుగ్రహించుట

మత్తకోకిల.

అంత నెంతయు శాంతమానసుఁ డైనయప్పరమేశ్వరుం
డంతరంగమునన్ జనించినయట్టిసత్కృపచే భయ
భ్రాంతతన్ నవి సేయునిర్జరపంక్తులం గని పల్కె మీ
వంత యంతయు మాని యుండుఁ డవారితప్రమదంబునన్. 151

ఉ. దర్పభరంబుచే మిముల దక్షుఁడు కన్నులఁ గాన రాక తా
సర్పము పక్షిరాజనితచంచుగతం బయి పోవులీల నం
సర్పివిశాలకీలయుతచండతరానలకుండమధ్యభా
గార్పితశీర్షుఁ డై సమసె నందఱుఁ జూడఁగ వీరభద్రుచేన్. 152

గీ. మఱియు దక్షానువర్తు లౌ మత్తుల కను
రూపదండంబు గలిగె నీరూపమునను
వారియఘమును దొలఁగె విచార మేల
చనుఁడు సురలార! యాత్మీయసదనములకు. 153

దేవతలు దక్షుని బ్రతికింపఁగోరుట

ఉ. నాపుడు చంద్రచూడ! కరుణారసపూర్ణనిజాంతరంగ యో
దేవ! మహానుభావ! భవదీయమహత్త్వ మెఱుంగ లేక దు
ర్భావము పూనినట్టియతిబాలిశవర్తను దక్షునిం బున
ర్జీవితుఁ జేయఁగా వలయు శ్రీకర మైనవిలోకనంబునన్. 154

గీ. బ్రహ్మనందను లవ్ప్రజాపతులు సృష్టి
కార్యమునకు నియోగంబు గన్నవారు

చిరతరాయుష్కు లని తొల్లి కరుణతోడ
మీరు చేసినమర్యాద మీఱఁ దగునె? 155

ఉ. కావున దక్షుప్రాణములు గల్గఁ దదీయమఘంబు పూరితం
బై వెలయన్ విలూనవికలాంగులు పూషభగాదు లైనయా
దేవత లెల్లఁ దొంటివగిదిన్ విలసిల్ల ననుగ్రహింపుమీ.
దేవ! సమస్తసేవకవిధేయ! యమేయదయాపయోనిధీ! 156

వ. అనవుడుఁ గందళితమందస్మితవదనారవిందుం డై యయ్యిందుశేఖరుం డి
ట్లనియె. 157

సీ. సురలార! దక్షునిశిర మగ్నిలో వైచె
వీరభద్రుఁడు క్రోధవివశుఁ డగుచు
నిపుణతచే నాతనికి మేషశీర్షంబు
హత్తింపుఁ డయ్యాననాంబుజమున
సకలవేదార్థ్యంగనకలాప్రవీణుఁ డై
యాగశేషము పూర్తి నందఁ జేయు
మఱియు గతప్రాణమారుతు లగువారు
నత్యంతవికలాంగు లైనవారు

నాశ్వినేయులదివ్యసామర్థ్యమునను
లోకనుత మైనమత్కృపాలోకమునను
బ్రాప్తజీవులు పూరితభవ్యతనులు
నగుదు రని యాన తిచ్చిన నమరు లంత. 158

క. మేషముశీర్షం బొకటి ని
మేషములోఁ దెచ్చి దక్షునిమెడ నదికిరి త
ద్వేషమునకు మందస్మిత
భూషితవదనాబ్జు లగుచుఁ బురుహూతాదుల్. 159

వ. అప్పుడు. 160

క. ఈఁదక్షుఁడు మాసంగతి
కాదరమున వచ్చినప్పు డధరామృత మా
స్వాదించు టెట్టు లని రం
భాదులు వీక్షించి నవ్వి రవ్వేషంబున్. 161

క. మఱియుఁ బరమేశభృత్యులు
నఱికినశీర్షములు యుద్ధనైపుణి చూపన్
విఱిగినకరచరణాదులు
నెఱయన్ హత్తించి రశ్వినీసుతు లంతన్. 162

ఉ. మేషశిరంబు దక్షునకు మేలుగఁ గూర్చినఁ బూర్వకాలదు
ర్దోషము వాసి నిద్రితనరుండునుబోలెను లేచి గర్వమున్
ద్వేషము లేక చిత్తమున విశ్రుత మైనవివేకలక్ష్మిచే
శేషవిభూషణుం బ్రణుతిఁ జేసె నుదంచితదాస్యపద్ధతిన్. 163

గీ. అతనియాజ్ఞచేత యాగంబు నిండించి
సవనభాగ మిచ్చి శంక లేక
తత్కటాక్షదృష్టిఁ దద్దయు సుఖియించె
దక్షుఁ డఖిలకార్యదక్షుఁ డగుచు. 164

క. అని సూతుఁడు పల్కిన న
మ్మును లత్యంతప్రమోదమున నాయనఁ గ
న్గొని మఱియు శివచరిత్రము
వినుపింపఁగ వలయు మాకు వేడుక నన్నన్. 165

మ. పదపద్మానతరక్షికాకరణ! శుంభద్గర్వలీలాన్విత
త్రిదశారాతివిభేదకృన్నిశితహేతీ! నిత్యసాత్రాజితీ
సుదతీసుందరదృక్సరోజయుగళాస్తోకాత్మసంతోషకా!
వదనేందూదితచంద్రికా! నిఖిలదేవవ్రాతచూడామణీ! 166

క. మధ్యేహృదయమునిస్తో
మధ్యేయపదారవింద! మతిమద్విబుధా
రాధ్యా! పదసేవకవా
రాధ్యాఘనివారణక్రియాచాతుర్యా!. 167

మాలిని. వనజసుఖసుతాంతర్వారిసందర్శితశ్రీ
వినుతవిభవతేజోవిగ్రహాక్రూరచేతో
వినయరచితవాచావిభ్రమస్తుత్యరూపా!
ఘనదితిసుతసేవాఖండనోగ్రప్రతాపా! 168

గద్యము

ఇది శ్రీమదనగోపాలకృపాప్రసాదలబ్ధకవిత్వచాతుర్య దంతులూరివంశవర్య
ధనంజయగోత్రపవిత్ర వేంకటరాజపుత్ర సకలసుకవిగణగేయ
బాపక్షమాపాలనామధేయప్రణీతంబైనమూర్తిత్రయోపా
ఖ్యానంబనుమహాప్రబంధంబునందుఁ బంచమాశ్వాసము

మూర్తిత్రయోపాఖ్యానము

షష్ఠాశ్వాసము

శ్రీమధురావాసజన
ప్రేమధురాలోకనీయ పృథుమాగధసే
నామితజలనిధిమందర
భూమీధరరాజతులితభుజ! గోపాలా! 1

వ. అవధరింపుము. 2

గీ. అనఘు లగుశౌనకాదిసన్మునులతోడ
సూతుఁ డి ట్లను నధికవినీతుఁ డగుచుఁ
జంద్రరేఖాశిఖామణిచరిత మఱియుఁ
దెలియ వివరించెదను మీకు ధీరులార! 3

పార్వతీజననము

ఆ.వె. జనకుమీఁది యలుక తనువుతోఁ బాసిన
సతి సతీలలామ చంద్రవదన
యఖిలసుగుణమణుల కాశ్రయఖని యని
యాహిమాచలేంద్రు నూహ చేసి. 4

ఉ. ఆనగరాజుభార్య సుగుణైకనిశాంతము మేనకాఖ్యచం
ద్రాననయందు సంజనన మర్హ మటంచు లలాటనేత్రుసా
మేన వసించుభామిని సమృద్ధవివేకమునీంద్రమానసా
ధీన ప్రవేశ మయ్యెను దదీయసమంచితగర్భపేటికన్. 5

గీ. లాలితశమీగతానలకీలగతి ని
లాతలవిలీనరత్నశలాకపగిది

బాలచంద్రకిరీటాంకపాళిఁ గన్న
బాల వసియించెఁ దద్గర్భగోళసీమ. 6

సీ. తలఁచు నొక్కొకవేళఁ ద్రైలోక్యవర్గ హే
తువు లైనకమలజాదుల సృజింప
భావించు నొకవేళఁ బ్రబలదానవకోటిఁ
జదిపి ప్రపంచరక్షణము సేయ
నూహించు నొకవేళ నుగ్రవేషంబున
సకలప్రపంచంబు సంహరింపఁ
జింతించు నొకవేళ సేవకాశ్రితులకుఁ
దుది లేనియైశ్వర్యపద మొసంగ

సర్గరక్షణవిలయనిసర్గసేవ
కావనైకప్రవీణ యై యాదిశక్తి
యంశ మగుచంద్రధరురాణి యాత్మగర్భ
సీమ విహరింప భూధరస్వామికాంత. 7

గీ. అంతఁ గొంత సమయ మరుగ నుచ్చస్థాన
గతము లగుచు గ్రహము లతులభాగ్య
మహిమఁ దెలుపుచుండ మహీధరవరురాణి
కుద్భవించె నప్పయోజగంధి. 8

క. జనిరహితశివమనోరం
జని కంజనిభాస్య యిటులు శైలవనితకున్
జనియించినయవ్వేళన్
జనియించెను హర్షభరము జగముల కెల్లన్. 9

పార్వతి బాల్యము

గీ. బాలచంద్రరేఖపోలిక నభినవాం
కురితకల్పలతికకరణిఁ జైత్ర

మానజనితపుష్పమంజరిగతి బాల
యనుదినంబు వృద్ధి నందుచుండె 10

సీ. చికురాంధకారలక్ష్మికిఁ గృష్ణపక్ష మా
స్యపయోజనవశారదాగమంబు
పటుకటాక్షస్మరబాణశాణక్రియ
వికచస్మితాఖ్యచంద్రికకు రాక
తనులతికావసంతము నవీనపయోధ
రాంకురంబులకు వర్షాగమంబు
మన్మథావాహనమంత్రంబు రోమాళి
కానిలభుజగి కాకర్షవిద్య

యువమనోధైర్యకుధరదర్పోపశమన
పాటవాన్వితశితశతకోటిధార
యనఁగఁ గన నయ్యె నవయౌవనాగమంబు
తుహినధాత్రీధరాధీశదుహిత కంత. 11

సీ. ఘటియించెఁ గటికచీఁకటికుప్ప పయి నొప్పఁ
గ్రిందఁ బున్నమనాఁటిచందమామఁ
బ్రకటించెఁ జంపకప్రసవోత్తముచెంత
మిసిమిఁ బెం పెసఁగుతుమ్మెదలజోడు
మొలపించి చూపె నిమ్మల నురస్థలియందు
లలితరాజీవజాలకయుగంబు
గదియించె విపరీతకదళికోపరిసీమ
నవవిశాలం బైనయవనిభాగ

మారవలరాజు మెచ్చంగ యౌవనేంద్ర
జాలికుఁడు జాలికాశిరోజాతవదన
నాసికాదృక్కుచోరువిభాసురకటి
బంధమునఁ జూపరులకుఁ జిత్రంబు గాఁగ. 12

ఉ. అప్పుడునవ్యయౌవనసమాగమశాలిని యైనకన్యకం
దప్పక చూచి యావికచతామరసానన కీ లతాంగికీ
యొప్పులకుప్ప కేవరుఁడు యోగ్యుఁ డటంచు గిరీంద్రుఁ డాత్మలో
ముప్పిరిఁ గొంచు నువ్విలుమోహభరంబున నూహ సేయఁగన్. 13

నారదాగమనము

ఉ. నారదమౌని వచ్చి లలనారదనాధరకంఠనాభిమ
ధ్యోరువిలాసలక్షణసమున్నతి చూచి ఫణీంద్రహారికిన్
హారిగిరీంద్రమందిరవిహారికి హాలహలానలోజ్జ్వలా
హారికి నారి గాఁగఁ దగు నారయ నీసుత యంచుఁ బల్కెనన్. 14

గీ. అంత నాశ్చర్యభరితుఁ డై యగ్గిరీంద్రుఁ
డాత్మపరిసరభువిఁ దపం బాచరించు
పంచముఖుసమ్ముఖమున కాచంచలాక్షిఁ
దోడుకొని చని ప్రమదంబు తొంగలింప. 15

వ. సాష్టాంగప్రణామపూర్వకంబుగా నయ్యఖర్వతేజోనిధి యైనశర్వునిం గాంచి
ముకుళితకరకమలుండై యి ట్లనియె. 16

ఉ. ఈలలితాంగి యీయకలుషేందువినిందకసుందరాస్య యీ
బాలిక యీమనోజ్ఞగుణపావని తావకసేవనైకధీ
శాలిని మీకుఁ జాలఁ బరిచర్యలు సేయఁగ నర్హురా లగున్
బాలశశాంకశేఖర! కృపామతి మీర లనుగ్రహించనన్. 17

గీ. అనుచుఁ బలికిన గిరికులాధ్యక్షుమాట
కృత్తివాసుండు నాత్మ నంగీకరించె
నతివికృతిహేతుసంయోగ మైనయపుడు
చిత్తమున కన్యథాత్వంబు చెం దనుచు. 18

పార్వతి శివునకు శుశ్రూష చేయుట

సీ. కల్యాదిసమయప్రకల్పితాచమనీయ
విమలాంబుకలశార్పణముల చేత
నతలలితాగ్రాపచితవికచామ్లాన
నానాప్రసూనదానముల చేత
గురుతరశ్రమవారిపరిహారికుచతట
న్యస్తవాసోవీజనముల చేత
సంచరత్పికశాతచంచుయోగవిదూర
పల్లవతల్పకల్పనల చేత

నతిమృదులపాణిపల్లవవ్రాతయచకిత
చకితమానసవిరచితచారుచరణ
నలినసాదరసంవాహనముల చేత
శివున కుపచార మొనరించెఁ జిగురుఁబోఁడి. 19

సీ. బాలామణీవినీలాలకచ్ఛలముచే
గండుతుమ్మెదపిండు గలిగి యుండఁ
జంచలాక్షీలోచనాంచలమిషముచే
నిశితసాయకములు నిండి యుండ
నంగనామందస్మితాస్యదంభంబుచేఁ
బూర్ణేందుబింబవిస్ఫూర్తి యుండఁ
గలకంఠమధురవాక్యులకైతవంబుచే
మత్తకోకిలనాదమహిమ యుండ

మఱియుఁ దనసాధనము లెల్ల మెఱయుచుండ
ఖండపరశునిమానసాఖండధైర్య
కంచుకముఁ జించ లేఁ డయ్యెఁ బంచశరుఁడు
తెలియ నిటువంటివారె పో ధీరతములు. 20

క. శంకరునకు భక్తక్షే
మంకరునకు నిష్కలంకమానస యగుచున్
బంకజలోచన యీక్రియఁ
గైంకర్య మొనర్పఁ గొంతకాలం బరిగెన్. 21

వ. అంత. 22

తారకాసురవృత్తాంతము

ఉ. తారకుఁ డన్నదానవుఁడు దైవతమానవమౌనిగర్భని
ర్దారకుఁ డై చరింప నమితం బగుతద్విపదంబురాశికిన్
దారకు నెవ్వనిన్ గనక తామరసోద్భవుపాలి కందఱున్
జేరి వినమ్రము లై యతఁడు చేసినబాధలు విన్నవించినన్. 23

క. ఇతర మగుశూరతతిచే
మృతి వానికి లేదు గాన మృడునకు గిరిరా
ట్సుతపై రాగము గల్గఁగ
నతులితయత్నం బొనర్ప నర్హము మీకున్. 24

ఆ.వె. అనిన నతనియాజ్ఞ యమరు లెందఱలందుఁ
బోని నిజనివాసములకుఁ జనిరి
హర్షమున విరించి యాన తిచ్చినకార్య
మపుడు సేయఁ దలఁచి యగవిభేది. 25

క. కందర్పునిఁ దలఁచిన రతి
యుం దాను నమంద మైనయుత్సాహభరం
బందుచు వచ్చిన నతనిఁ బు
రందరుఁ డతిగౌరవానురాగంబులచేన్. 26

క. అర్ధాసనమున నునిచి మ
హర్ధియుతుం డైనయింద్రుఁ డంబుదనినద

స్పర్ధిగభీరధ్వనితో
వార్ధిసుతాసుతున కనియె వాక్చతురుం డై. 27

క. సూనాశుగ! మాకుం బ్రియ
మైనప్రయోజనము గలిగి యప్పని నీచే
మానుగ సాధ్యం బనుచుఁ బ్ర
ధానాప్తుఁడ వౌట నిన్నుఁ దలఁచితి మెలోన్. 28

మ. జనకుం డై నరమాధినాథుఁడు గదాచక్రాదికానేకసా
ధనముల్ దాలిచి దానవౌఘముల విధ్వంసంబుగావించు నీ
వనినం బుష్పమయాస్త్రపంచకముచే నాయాసమున్ లేక లో
కనికాయంబుల గెల్వఁ జూచి యధికఖ్యాతిన్ బ్రకాశింపవే. 29

చ. అనవుడుఁ బంచబాణుఁడు బలారికి ని ట్లను నోసురేంద్ర! యే
పని పాత మయ్య! నీ కిపుడు పంకరుహాసనునంతవాని నా
సునిశితబాణపాతమున స్రుక్కఁగఁ జేసి తలోదరీవిలో
కనవలనాఖ్యజాలములఁ గ్రక్కునఁ జిక్కువడంగఁ జేసెదన్. 30

క. వటు వైన బ్రహ్మవిద్యా
పటు వైనన్ మత్ప్రసూనబాణహతులచే
ఘటచేటీవిటవృత్తికి
ఘటియింపఁగ నాకు శక్తి గలదు మహాత్మా! 31

క. ఏసతి పాతివ్రత్యవి
లాసము దిగనాడి గళితలజ్జాభరయై
నీసురుచిరబాహాంతర
వాసిని యై యుండ నీకు వాంఛిత మయ్యెన్. 32

గీ. అనుచు ననవిలుకాఁడు శౌర్యంబు మీఱ
పలుక నతఁడు శచీకుచప్రాంతకుంకు
మాంకితం బైనయట్టిదోరంతరంబు
గడియ నాలింగనము చేసి కౌతుకమున. 33

ఇంద్రుఁడు మన్మథునిఁ బ్రార్థించుట

ఉ. తారకదుష్టదైత్యచరితం బెఱిఁగించి తదీయహింస కే
వీరులు చాల రయ్యె భవవీర్యసముద్భవుఁ డైనశౌర్యవి
స్తారుఁడు దక్క నిందులకుఁ జంద్రకిరీటికి శైలకన్యపైఁ
గూరిమి గల్గఁ జేయుటకుఁ గోరెద నే నని పల్కెఁ బల్కినన్. 34

గీ. కమలదళగతవిమలాంబుకణములీల
మనసు చలియింప నంతలో మగుడ ధైర్య
గరిమ ఘనపాశమునఁ గట్టి గట్టిపఱచి
పలికె నమరేంద్రుతోడ నప్పంచశరుఁడు. 35

క. ఈషత్కరంబు గా దిది
భాషాధీశాదిదివిజపటలదురాపా
శేషతపోనిరతుం డగు
శేషాహివిభూషునిబిడచిత్తము గెల్వన్. 36

గీ. అయిన నాశక్తికొలఁది నీయభిమతంబు
వంచనము లేక నే నొనరించువాఁడ
ననుచు మరుఁడు వసంతమందానిలేందు
పికశుకాదిసహాయుఁ డై పేర్చి వెడలె. 37

వ. ఇట్లు వెడలి గిరికాననదీనదంబులు గడచి హిమాచలప్రాంతంబునకుం జని
యచ్చట. 38

మన్మథుఁడు శివతపోభంగముఁ గావింపఁ బూనుట

సీ. హరిణపోతముల నిద్దురపుచ్చుతలఁపుచేఁ
 జర్మ జోలలు పాడుబెబ్బులులును
జలుతపాముల కెండసెక సోఁకకుండ బ
 ర్హము లడ్డముగఁ జేయునెమలిపింఛు

నెలుకలతోఁ గూడ నెరసి యన్యోన్యంబు
సరసోక్తు లాడుమార్జారములును
గరుణతో బాలెంతకరిణుల పురుడోము
జరఠకంఠీరవీసముదయంబు

గలిగి యన్యోన్యవైరవికారదూర
మగుచు నాశ్చర్యజనక మై యలరుచున్న
శంకరావాసనీహారశైలవరస
రాశ్రమము చూచె నిక్షుశరాసనుండు. 39

సీ. మృదుకరంబుల శీతవిదళనం బొనరించుఁ
గాని మిక్కిలియెండ గాయఁ డినుఁడు
లతికానికుంజంబులను డాఁగి చరియించు
నలస మై మలయశైలానిలంబు
మకరందరసపానమత్తాలినికరంబు
చెలఁగి ఝుంకారముల్ సేయ వెఱచుఁ
గిసలయఫలరసగ్రసనగర్వితము లౌ
పక్షు లన్యోన్యంబు పలుకఁ దలఁకుఁ

జంద్రరేఖాశిఖామణిశాసనమున
న్నగకోపుఁడు నంపెనాసాగ్రనిహిత
తర్జనీసంజ్ఞచేతను దర్జనంబు
లాచరింపఁగ నయ్యాశ్రమాంతరమున. 40

వ. అట్టిపుణ్యాశ్రమమధ్యప్రదేశంబున. 41

మ. ప్రకటాకారజటాకలాపధరుఁ డై పద్మాసనాసీనుఁ డై
భ్రుకుటీమధ్యగతావలోకయుతుఁ డై ప్రోన్మథ్యమానేంద్రియ
ప్రకరుం డై దళితాంతరంగరిపుఁ డై బ్రహ్మానుసంధాన ప
త్యకలంకస్థితిఁ జేయుశంభునిఁ బరిత్యక్తాఖిలారంభునిన్. 42

గీ. చూచి కదు భీతి నొంచియు సుమశరుండు
ధైర్య మవలంబముగఁ జేసి తత్సమీప
గతలతాకుంజమున నిల్చి క్షితిధరేంద్ర
తనయ పరిసరమహి నున్నయొనరు చూచి. 43

ఉ. తియ్యనివింట నంట వెనుతియ్యనిషట్పదపంక్తి నారిగా
నొయ్య నమర్చి యేచి వికచోత్పలబాణము దానఁ గూర్చి య
క్షయ్యబలాఢ్యుఁడై నిడుదగా నిజకర్ణతటంబుఁ జేర్చి యా
దయ్యముఁ ద్రిప్పినప్పరమతాపసుఁ డొహరు నంట నేసినన్. 44

గీ. అలఘువజ్రోపలోపమం బైనతనదు
చిత్త మత్తఱి నొకయింత మెత్తఁ బడిన
నీశుఁ డనిమిత్తకంబు గా దిది యటంచుఁ
దీవ్రతరదృష్టిచేత నల్దెసలు చూచె. 45

మన్మథుఁ డతనుఁ డగుట

క. అదరంట వ్రేసి భీతిన్
బొదరింట నడంగి యున్నపుష్పమయాస్త్రిం
బెదరక చూచిన సురవరుఁ
డదరి పడం దక్షణమున నతనుం డయ్యెన్. 46

ఉ. అంగజుఁ డప్పు డాత్మనయనాగ్నిశిఖాహతిచే ననంగుఁడై
నం గిరిశుండు నిర్జరగణంబు మనంబులఁ దల్లడిల్ల సా
రంగధరాదు లేగిరి పలాయన మంద నమందచాతురిన్
బుంగవరాట్తురంగుఁ డయి భోరునఁ దద్రజతాద్రిసీమకున్. 47

గీ. చనియె నంతట నీహారశైలరాజ
తనయ తనయాత్మ నెంతయుఁ దలఁకి యుచట
నిలువఁ జాలక కంపితాంగలత యగుచు
వచ్చెఁ జెచ్చెర జనకనివాసమునకు. 48

క. వచ్చినతనయం గనుఁగొని
మచ్చికతోఁ గౌఁగలించి మహీధరపతి యు
ద్యచ్చటులరుద్రకోపచ
లచ్చిత్తభయంబు వోవ లాలనఁ జేసెన్. 49

పార్వతి తపశ్చర్య

సుగంధి.

అంత నమ్మృగాయతాక్షి యర్ధచంద్రమౌళికిన్
గాంత గామి నాత్మరూపగౌరవంబు కానన
ప్రాంతసాంద్రచంద్రికానిభంబుగాఁ దలంచి లోఁ
జింత నొందుచుం దపంబు సేయ నూహచేసినన్. 50

క. దిగ్గనఁ జిత్తములోపల
భగ్గునఁ బొడసూపినట్టిభయశోకభరం
బగ్గలముగ మేనక మృదు
వాగ్గరిమఁ గుమారిఁ జూచి వచియించెఁ దగన్. 51

చ. నెలఁత! శిరీషపేశలము నీతను వెక్కడ? కాన లేడ? య
త్యలఘుతరప్రయాసపద మౌతప మెక్కడ? కూడ దమ్మ! ని
ర్మలసరసీసరోరుహసమాగతమత్తమరాళబాలకున్
వలనగునే మహార్ణవవారిధితుంగతరంగఖేలనల్. 52

సీ. ఈమృదుచరణంబు లెట్లోర్చు శితకంట
కాకీర్ణకుతలవిన్యాసములకు
నీశిరోరుహభార మెట్లోర్చు నతిశీత
సలిలగంగానదీస్నానములకు
నీరసజ్ఞాలత యెట్లోర్చుఁ గటురసా
పూరితఫలదళాహారమునకు

నీమృదులదేహలతిక దా నెట్టు లోర్చు
నతికఠినవల్కలాంశుకాయాసమునకు
బహుళకష్టంబులకు నెల్ల భాజనంబు
తపము సేయంగ వల దమ్మ తలిరుబోఁడి! 53

గీ. అనుచు జనని పల్కు ననునయవచనంబు
లాదరింప దయ్యె నంబుజాక్షి
యచలకన్యచిత్త మచలంబు గా కేల
యతివిలోలభావ మంది మరలు. 54

క. అరుగుచు నున్న సమీరము
నరికట్టినవానిరీతి నభిమతలాభ
త్వరిత మగుజనునిచిత్తముఁ
దిరుగంబడఁ జేయ వశమె దేవుని కైనన్. 55

క. తరలనేత్ర యిటులు తపము గావింపఁగ
నిజము గాఁగ నాత్మ నిశ్చయించి
శ్రీసమేతదివ్యశృంగారరచనంబు
విడిచి మౌనియోగ్యవేష యయ్యె. 56

సీ. మహనీయమందారమాలికోచితశిరో
జాతంబులను జటల్ సంగ్రహించి
దివ్యకస్తూరికాతిలకయోగ్యం బైన
ఫాలభాగంబందు భసిత మలఁది
తారముక్తాహారధారణార్హం బైన
తనువున వల్కలం బనువుపఱచి

సదృశవేషంబు గలసఖీజనులు గొలువ
లలన మూర్తీభవత్తపోలక్ష్మివోలె
నొక్కపుణ్యాశ్రమముచెంత నుగ్రతపము
సలుపుచుండె లలాటలోచనునిగూర్చి. 57

మ. ఘనవైశ్వానరపంచకాంతరమునన్ వైశాఖకాలంబు శం
బరధారాకులభూతలంబున నభోమాసంబునన్ శీతమే
దురకంతద్వయసాంబుపూరములయందున్ బౌషవేళం దురా
చరణీయోగ్రతపంబు శైలసుత యాచందంబునం జేయఁగన్. 58

వ. ఒక్కనాఁడు. 59

శివుఁడు బ్రహ్మచారివేషమునఁ బార్వతికడ కరుదెంచుట

సీ. బాలార్కబింబంబుఁ గేలి సేయఁగఁ జాలు
ననదృశబ్రహ్మవర్చసముతోడఁ
గందర్పు నిరసించు సౌందర్యమునకుఁ దో
డైన లేనిమాత్న యౌవనముతోడ
సకలంకహరిణాంకునకు వ్రీడ గావించు
దరహాసకలితవక్త్రంబుతోడ

విమలకౌపీనమౌంజికాజినపలాశ
దండజలకుండికాక్షసూత్రములతోడ
నభవుఁ డఖిలాప్రమేయమాయాప్రపంచ
నటుఁడు వటు వయి వచ్చె నానాతికడకు 60

క. తనమనసుగట్టు గన వ
చ్చినశివుఁ డని తెలియక శిశిరనగాధీ
శనిసుత సేయించె సఖీ
జనములచే నతని కతిథిసత్కారంబుల్. 61

మాయావటుఁడు శివుని దూషించుట

గీ. అటులు సత్కృతుఁ డగుచు మాయావటుండు
దంతరుచిచంద్రికలు దిశాంతములఁ బర్వఁ
బలికెఁ జతురత మీఱి యప్పలుకులతుద
మదయ మగుచు సుధారస ముట్టిపడఁగ. 62

గీ. ఈమగువయన్వయం బేమి నామ మేమి
తపము సేయుటకును నిమిత్తం బ దేమి
యధికగోప్యంబు గాకున్న నాలకింప
వలయు నిజముగఁ బల్కుఁడో వనితలార! 63

వ. అనుచుఁ బల్కుకృతకవర్ణిపలుకు లాకర్ణించి యచ్చంచరీకచికుర లి
ట్లనిరి. 64

ఉ. శైలవిభుండు తండ్రి యలచంద్రనిభానన మేన తల్లి యీ
బాలమృగాక్షిపేరు విను పార్వతి దర్పకదర్పసంహరున్
ఫాలవిలోచనుం దనకు భర్తగ నెమ్మదిఁ గోరి ధీరతా
శీలముచేత నీతపము సేయుచు నున్నది బ్రాహ్మణోత్తమా! 65

గీ. నాఁగ నవ్వర్ణి మోమున నవ్వు దేర
శైలసుతఁ జూచి యిటు పల్కెఁ జంచలాక్షి!
యీమతము నీకుఁ గఱపిరో యెవ్వ రైన
నీమనమునందె కల్గెనో నియతిచేత. 66

గీ. సుందరాంగిఁ గురూపితోఁ బొందుపఱచు
రూపవంతున కొక్కకురూపఁ గూర్చుఁ
గాని కావింపఁ డనురూపఘటన యెందు
వనజభవుని కుచేష్ట లే మనఁగ వచ్చు? 67

సీ. చెలి! నీవు వికచాబ్జదళవిలోచనవు నా
మాకారముల విరూపాక్షుఁ డతఁడు
యువమనోహరయౌవనవిలాసవతి వీవు
బుధు లెఱుంగ బురాణపురుషుఁ డతఁడు
సౌవర్ణరత్నభూషణయోగ్య వీవు క
పాలాస్థిమాలికాభరణుఁ డతఁడు
సౌరభాన్వితదివ్యచందనోచితవు నీ
వతిహేయభసితలిప్తాంగుఁ డాతఁ

డెన్ని యని వివరింతు మోనన్నుతాంగి
యొకగుణంబును నతనియం దుండ లేదు
భాగ్య మె ట్లున్నదో కాని పశుపతికిని
నీకు ననురూపయోగమా నిశ్చయింప? 68

చ. సహచరభూతకోటులు పిశాచగణంబులు పెండ్లిపెద్ద లై
మహీధరరాజునింట బహుమానవిశేషము లందుచుండఁగా
నహహా! విమానయానవిబుధాంగన లెల్ల ని దేమి శైలజో
ద్వహనమహోత్సవాభినవవైభవమే యని నవ్వకుందురే? 69

ఉ. మానవతీ! సదాశివుఁడు మంగళసూత్రము నీకుఁ గట్టుచోఁ
బూనినహస్తకంకణవిభూషణఘోరఫణిద్వయంబు నీ
వేనలిఁ జూచి బర్హ మని విస్ఫుటభీతిని బట్టు వీడి నీ
మేనఁ బెనంగుచున్న వశమే చలియింపక యుండఁ బార్వతీ! 70

గీ. త్రిభువనంబుల వెల లేని దివ్యమణులు
హరణము లొసంగి హిమవంతుఁ డనిపినపుడు
జరఠవృషభంబుపై నిన్ను సంగ్రహించి
హరుఁడు చనువేళ పరమహాస్యంబు గాదె? 71

గీ. అతనిధర్మంబు దెలియుచో నధికకఠిన
మతనిగుణ మెన్నుచోట విశ్వైకనిలయ
మతని వివరించి పలుక శ్రుతులు బెగడు
వేయు నేటికి వికచారవిందనయన! 72

గీ. కామవైరూప్యకరునందుఁ గామ మౌట
కామవైరూప్యకర మౌను కమలగంధి!
యంధకారాతిశయవాంఛ యరసి చూడ
నంధకారాతిశయవాంఛ యంబుజాక్షి! 73

క. కావున నతిసౌందర్యము
యౌవనమును గల్గునన్ను ననురాగముచే
నీవు వివాహం బైన బు
ధావళు లనురూపఘటన మందురు సుదతీ! 74

గీ. అనుచు వటు విచ్చకొలఁదిగా నాడుచున్న
నాయుమాకన్యక నమశ్శివాయ యనుచుఁ
జెవులు కన్నులు మూసి యోచెలియలార!
యీశివద్రోహి నెడలింపుఁ డిపుడ యనిన. 75

సీ. అతనిచే నున్నట్టియాషాఢదండంబు
కఱకు లాడుచుఁ బట్టి విఱిచె నొకతె
జలపూర్ణ మైనయాచమనీయపాత్రంబు
వడిఁ బుచ్చి నేలతో వైచె నొకతె
మత్సరంబున నక్షమాలిక దెగఁ దీసి
విరియుపూసలు వెడవిత్తె నొకతె
యంసోపరిన్యస్త మైనకృష్ణాజిన
వసన మంతయుఁ జీరె వైచె నొకతె

గొడుగు చెడఁ ద్రొక్కె నొక్కతె కోప మేల
విడువుఁ డని యూర్ధ్వ పుండ్రముఁ దుడిచె నొకతె
జుట్టు పెనుడ్రేలితో నులివెట్టె నొకతె
కాఁకఁ దాళక మెయి పట్టి నూకె నొకతె. 76

గీ. అపుడు చాలింప లేక యే మైనఁ బలుక
నూహ గావించి చలితాధరోష్ఠుఁ డైన
వటువుఁ గనుఁగొని కోప మాపంగ రాక
తాన ప్రేయుదు నని పూనెఁ దరళనేత్ర. 77

వ. డాయంబడి యాక్షణంబున. 78

శివుఁడు సాక్షాత్కరించుట

సీ. శంపాలతాకోటి సాటి గా దని నవ్వు
జడలలో నెలవంకముడుపుతోడఁ
జంద్రమార్తాండలోచనయుగళంబుతో
నున్న మిక్కిలి వ్రేల్మికన్నుతోడఁ
ద్రిభువనాభయదానదీక్షైకపిశున మై
యొప్పు మీఱెడుమెడకప్పుతోడఁ
ఫణిరాజకల్పితప్రకటకుండలహార
వలయమంజీరమేఖలలతోడఁ

బరిచరానేకదేవతాప్రమథసిద్ధ
సాధ్యగంధర్వయక్షఖేచరులతోడఁ
గృతకపటివేష మటు మాని కృత్తివాసుఁ
డచలకన్యక యెదుటఁ బ్రత్యక్ష మయ్యె. 79

గీ. అపుడు లజ్జాభయాశ్చర్యహర్షభరము
లాత్మఁ బెనఁగొనఁగా నుండె నద్రికన్య
యానరోజాక్షిఁ జూచెఁ గైలాసపతియు
విలసదనురాగకారుణ్యవీక్షణముల. 80

వ. అంత నక్కాంతామతల్లికతోడ నీడు లేనివేలుపులప్రోడ యి ట్లనియె. 81

క. తావకభక్తికి మెచ్చితిఁ
బావనసీవాంఛితంబు ఫలియించుఁ దగన్
వేవేగము హిమగిరిరా
జావాసంబునకుఁ జను మృగాక్షీ! యనుచున్. 82

క. హరుఁ డంతర్హితుఁ డైనన్
బరమానందంబు నొంది పార్వతియు సఖీ

పరివారంబులు గొలువన్
నిరుపమగతిఁ జనియె జనకనిలయంబునకున్. 83

వ. అంత. 84

చ. తనసుతరాకకుం బొదలి ధన్యుఁ డతం డెదు రేఁగుదెంచుచో
ననుపమహర్షభానువికచాననపద్మము మున్ను దెల్పఁగా
వనితసఖీజనంబు లనివార్యతఁ జేయఁ శివప్రసాదసూ
చన పునరుక్త మై యలర శైలవరుండు ప్రమోదమానుఁ డై. 85

క. ఆలజ్జావతి నతిగా
ఢాలింగన మాచరించి హర్షాశ్రుతతుల్
జాలుకొనం గృతనేత్రని
మీలనుఁ డై మఱచెఁ దనదుమే నవ్వేళన్. 86

ఉ. తానును మేనకాసతియుఁ దద్దయు విస్తరపూర్వకంబుగా
నానగచక్రవర్తితనయామణిఁ జూచి సదాశివుండున
న్మానము చేసె నన్నలనమానసుధారసకల్పవాక్యముల్
వీనులు చల్లఁగా వినుచు విస్మయ మందుచు నుండె నంతటన్. 87

సప్తర్షులను శివుఁడు హిమవంతునికడకుఁబంపుట

గీ. హరుఁడు సప్తర్షివరులఁ దారాధ్యచరుల
నలఘుతేజోమయాకారు లైనవారిఁ
బిలిచి సత్కార మొనరించి పేర్మితోడఁ
బలికెఁ బులకోద్గమము మేన నలముకొనఁగ. 88

గీ. దక్షపక్షంబుచేఁ జన్నతలిరుబోణి
సతి హిమాచలపుత్త్రి యై జనన మయ్యెఁ
బరిణయార్హవయస్క యాబాల నేఁడు
మగుడ ఘటియింప నుచిత మౌ మౌనులార! 89

క. అది గావున హిమవంతుని
సదనంబున కిపుడు మీరు చనఁ దగు నన్నన్
ముద మందుచు వారలు హరి
పదమార్గంబునన చని ప్రభావాన్వితు లై. 90

గీ. ఓషధీప్రస్థనగర మత్యుత్సుకు లయి
చేరి తద్భవనము ప్రవేశించువేళ
యెఱిఁగి హిమశైలవల్లభుఁ డెదురు వచ్చి
యర్ఘ్యపాద్యాదిసత్కృతు లాచరించి. 91

వ. అభ్యంతరసభామంటపంబునకుం దోడ్కొని చని యుచితాసనంబులం గూర్చుండ నియమించి తాను దత్సమీపగతసౌవర్ణపీఠంబున నాసీనుం డై యి ట్లనియె. 92

క. మీ రధిగతపరమార్థు ల
వారితకృపచేత నిటకు వచ్చిన నిత్యో
పారశుభంబుల కెల్లను
గారణ మారయఁగ నిదియ కద ఘనులారా! 93

క. తొలుజన్మముసుకృతంబులు
ఫలియించెన్ మద్గృహంబు పావన మయ్యెన్
గుల మెంతయు వెలసెను గే
వలకరుణాపరులు మీరు వచ్చుటకతనన్. 94

వ. మహాత్ములారా! భవదాగమనానుగ్రహరూపచంద్రికాపూరం బపారంబుగఁ గ్రోలి పొంగలుమదీయహృదయచకోరంబు ప్రియకార్యాజ్ఞాపనాప్రసాదం బను ప్రసాదంబుం గోరుచున్నయది యాన తీయ వలయు ననిన మహీధరసార్వభౌముం జూచి మహర్షు లి ట్లనిరి. 95

చ. నిగమగణంబు లేయబల నిక్కము గానఁగ లేక చిక్కె నా
భగవతి నీకుఁ గూఁతు రయి భాసిలెఁజంద్రకిరీటి యగ్రమే

యగుణగణుండు పెండ్లికొడు కై వరియింపఁ గలాఁడు మీఁద నో
యగకులనాథ! నీవ సుకృతాఢ్యుఁడ వీభువనత్రయంబునన్. 96

క. నీకూఁతుతపంబునకున్
లోకేశుఁడు మెచ్చి యావిలోలతరాక్షిన్
గై కొనువేడుక మమ్మున్
నీకడకున్ బంపినాఁడు నిజము మహాత్మా! 97

మ. శుభలగ్నంబున నీశ్వరుండు దివిజస్తోమంబు లగ్గింపఁగా
విభవోదారత వచ్చి నీగృహమునన్ విశ్వైకసన్మాన్యయౌ
నభిరామాంగిని పార్వతీసతిని నెయ్యం బొప్ప నుద్వాహ మౌ
లభియించున్ గుధరేంద్ర! నీకును యశోలక్ష్మిమహైశ్వర్యముల్. 98

క. కావున వివాహయత్నము
వేవేగ మొనర్పు మన్న విని నీహార
గ్రావగ్రామణి యానం
దావేశముచేతఁ బులకితాంగుం డగుచున్. 99

మత్తకోకిల.

శాంతవర్తనులార! రాజతశైలరాజనిశాంతుఁ డా
ద్యంతవర్జితుఁ డైనయీశ్వరుఁ డల్లుఁ డౌ నఁట నిర్మల
స్వాంతవృత్తిని మీరు పల్కిన శాసనం బఁట నేఁడు నా
కింతకన్నను భాగ్య మున్నదె యేజగంబులఁ జూచినన్. 100

వ. అని పల్కి యమ్మహర్షులకు యథోచితసత్కారంబు గావించి యనిచి వివాహక్రియోచితసంభారసమానయనజాగరూకమానసుం డై యుండె నంత నక్కడ. 101

గీ. అమ్మహర్షులు చని తుషారాచలేంద్రుఁ
డాత్మజను మీకు నర్పింప హర్ష మంది

యున్నవాఁ డేల యాలస్య మొకముహూర్త
మరయఁ దగు నన్న నభవుండు నట్ల యనుచు. 102

పార్వతీపరిణయము

గీ. తాను సర్వజ్ఞుఁ డయ్యు లోకానుకరణ
మతిని బద్మజుఁ బిలిచి సమ్మదము గాఁగ
నతఁడు వివరింపఁగ శుభగ్రహావలోక
పూర్ణగుణ మైనలగ్నంబు నిర్ణయించి. 103

క. ఆలగ్నమునందున్ హిమ
శైలసుతోద్వాహమునకు సప్రమథుం డై
నీలగ్రీవుఁడు హరిది
క్పాలాదికసర్వదేవగణములఁ దలఁపన్. 104

చ. ఇరవుగ వైనతేయునిపయి న్నవపల్యయనంబుఁ గూర్చి యిం
దిరయును దా నదృష్టచరదివ్యవిభూషణముల్ధరించి యా
హరిపరిచారకప్రవరు లందఱుఁ గొల్వఁగ శైలకన్యకా
హరుల వివాహవైభవసమగ్రతఁ జూడఁగ వచ్చె నంతటన్. 105

చ. హరి శిఖి సింద్రవహ్నులు కృతాంతుని శక్రకృశానుధర్ము లా
సురు, సురపాగ్నిదండిదనుజుల్ వరుణున్ బవిహస్తకీలిఖా
స్వరసుతదైత్యవారిపులు గంధవహున్ బలసూదనస్వధా
వరయమనైరృతాంబుపతివాయువు లాధననాథుఁ బిల్చుచున్. 106

గీ. సకలదిక్పాలకులు తమసతులఁ దారు
వచ్చి రమరద్రుసుమమాల్యవాసనలకు
గగనకల్లోలినీజాతకనకకమల
విచరదలికలభశ్రేణి వెంటఁ దవుల. 107

వ. మఱియును. 108

క. సురసిద్ధసాధ్యకిన్నర
గరుడోరగయక్షదైత్యగంధర్వాదుల్
హరునివివాహము చూడఁగ
వరకాంతాసహితు లగుచు వచ్చిరి వేడ్కన్. 109

ఉ. వచ్చినయట్టిసర్వసురవర్గములన్ శశిఖండశేఖరుం
డచ్చపుటాదరంబు వెలయన్ బహుమానము చేసి యాత్మలో
హెచ్చినకౌతుకంబున శచీందిర లాదిగ దేవకామినుల్
మెచ్చ వరోచితాభినవమేదురవేషముఁ దాల్చె నీక్రియన్. 110

దేవకాంతలు శివు నలంకరించుట

సీ. జడలు పొందుగఁ జుట్టి ముడిచి యప్పయి గొప్ప
మాణిక్యముకుటంబు మట్టుపఱచి
నొసటఁ బూసినయట్టి భసితరేఖలమీఁదఁ
గస్తూరికాతిలకంబుఁ దీర్చి
విసము మ్రింగినకప్పు మిసిమిఁ గప్పక యొప్పు
చిఱుతము త్తెపుఁగంఠసర మమర్చి
గజచర్మవసనంబు గా దని కాంచన
కమినీయపట్టాంశుకము ధరించి

శ్రవణగళభుజమణిబంధచరణయుగళ
కటితటాప్తితభుజగోరగముల మాని
లలితమణికుండలాదికంబులు ధరించి
చంద్రమౌళి యపూర్వవేషము వహించె. 111

సీ. నలినసంభవునికర్ణములు చీఁదరఁ గొన
మొఱయునిర్జరవాద్యములరవంబు
కుసుమాంజలిక్షేపకుశలదేవాంగనా
కంకణోచితఝణత్కారరవము
నీరాజనార్పణనిపుణవృద్ధాంగనా

మంగళసంగీతమధురరవము
నంగిరఃక్రతుపులహాత్రివసిష్ఠాది
సన్మునిస్వస్తివాచనరవంబు

సకలసురసిద్ధసాధ్యఖేచరనికాయ
జయజయేత్యాదిరచితసంజాతరవము
నేకముగ రత్నమయకింకిణీకలాప
రుచిరగోరాజవాహనారూఢుఁ డగుచు. 112

క. ఇందిరయున్ వాగ్దేవియు
ముందర జలపూర్ణకలశములు ధరియింపం
బృందారకేందువదనలు
కొందఱు కల్యాణగీతకుశలత సూపన్. 113

క. చిరకాలతపము లొక్కట్టఁ
బరిపాకము నొందె ననుచు బ్రహ్మాదిసురల్
పరిచరులు గాఁగఁ గదలెన్
హరుఁ డప్పుడు తుహినపర్వతాభిముఖుం డై. 114

వ. అంత. 115

క. అతిపవనజవనగోరా
జతురంగుం డయ్యుఁ బృథులజఘనకుచభరా
నరవిబుధప్రమదాలస
గతి గనుఁగొని మందయానకౌశల మమరన్. 116

గీ. నడచి నడచి యాత్మనగరసమీపగుఁ
డైనహరునివార్త యచలభర్త
విని వినీతవృత్తి వివిధపుణ్యవధూని
కాయభూమిసురసహాయుఁ డగుచు. 117

ఉ. మేరుముఖాచలంబు లతిమేదురదివ్యశరీరధారు లై
చేరికఁ గొల్వ నల్వకు విచిత్ర మొనర్చునమేయసంపదా
కారత మీఱుదేవగణికల్ భజియింపఁ బ్రమోదమానచే
తోరమణీయవైఖరి నెదుర్కొనియెన్ శశిఖండశేఖరున్. 118

గీ. అపుడు చండీశ్వరుఁడు మొదలైనయట్టి
మాగధశ్రేణు లంధకమర్దనాది
హరవిజయగాథలు పఠించి రభ్రసమయ
జనితగర్జారవోదితస్వనము లొప్ప. 119

ఉ. ఆడిరి దేవతాంగన లుదంచితలాస్యకళాప్రవీణ లై
పాడిరి కిన్నరోత్తములు భవ్యసుధారసకల్పకల్పనన్
వేడుక మీఱ నభ్రపదవిం జరియించుచు నున్నవేలుపుం
జేడియ లెల్ల నుల్లసిలి సేసలు చల్లిరి సంభ్రమంబునన్. 120

ఁ. సురవాద్యంబులు మొఱసెన్
హరిపాశవికృష్టమందరాచలచలితో
ద్ధురవీచీనిచయసుధా
శరధిధ్వానోపమానశబ్దము మీఱన్. 121

క. వరపక్షమువారును గిరి
వరపక్షమువారుఁ గలసి వర్తించిరి భా
సురగతిచేఁ బూర్వాపర
శరధులు తమలోనఁ గలియుచందము మీఱన్. 122

వ. ఈక్రమంబున నెదుర్కొని హిమవంతుండు సంతుష్టస్వాంతుం డై నిజ
పట్టణప్రవేశంబు సేయించి హరివిరించిపురందరప్రముఖు లైనవేలుపుదొరల
వేఱు వేఱ విడియించి యప్పెండ్లికొడుకునకు నకుంఠితరత్నమరీచికానిచయ
కిమ్మీరితదిశాంతరం బైనయుపకారికానిశాంతంబు సమర్పించిన సప్రమథ
ఘరివారుం డై యందు సుఖాసీనుం డై యుండినంత. 123

క. సుముహూర్తమునకు నెడ లే
దమరోత్తమ! మంగళక్రియానిహితస్నా
నము హరునకుఁ గావలె నని
కమలజుఁ డెఱిఁగింప నముచిగర్వహరుండున్. 124

క. పౌలోమీప్రముఖనిజ
స్త్రీలం బిలిపించి మీరు సేయింపఁ దగున్
బాలేందుకళాధరునకు
లాలితగరిమతోడ మంగళస్నానంబున్. 125

మ. అనినం గాంతలు రత్నపీఠిపయి నీహారాంశురేఖావిభూ
షణు నాసీనునిఁ జేసి తత్పటుజటాసంఘాతముల్ విప్పి యో
వనితా! యిం దొకకాంత యున్న దిదిగో వల్దమ్మ తెల్లంబు సే
యను గౌరీసతి విన్న నగ్గు నని నర్మాలాపముల్ సేయుచున్. 126

చ. కురు లలికంబుపై నెనయఁ గ్రొంజెమటల్ జనియింప ముత్తెపు
న్సరులు పెనంగు లాడఁగఁ గుచంబులు నర్తన సేయ నిద్దపు
న్మరువున నాసికాగ్రమణి మోవిని జిందులు ద్రొక్క నేర్పునన్
శిరసునఁ దైల మంటె నొకశీతకరానన చంద్రమౌళికిన్. 127

వ. అంత. 128

క. అనసూయారుంధతు లను
వనితామణు లిర్వురును సువర్ణఘటయుగం
బును గొని తోయము నించుచు
ననుపమగతిఁ జేసి రతని కభిషేకంబున్. 129

క. తడి యొత్తె నొక్కకోమలి
పడఁతి యొకతె యిచ్చె మృదులపరిధానంబుల్
మ్రుడుమేన నొక్కభామిని
కడఁకం గర్పూరయుతసుగంధం బలఁదెన్. 130

ఉ. కన్నులు రెండె కావు వెడక న్మఱి యొక్కటి యున్న దోచెలీ!
యెన్నఁడుఁ జూడ మమ్మ యిఁక నించుక కాటుకఁ దె మ్మటంచు నా
సన్నుతదేవతాళికిని జంద్రకిరీటసమేతమౌళికిన్
గన్నియ యోర్తు కన్నులను గాటుకఁ దీర్చెను సూటి మీఱఁగన్. 131

వ. మఱియు సకలాభరణధారణరక్షాబంధనాదిశుభకృత్యంబు లన్నియు నిర్వ ర్తించి యచ్చంచరీకచికురలు తోడం జనుదేర హరివిరించిపురందరాది బృందారకసందోహంబులు ప్రతిబింబితసమీపగతాశేషచేతనాచేతనజాతంబు లై యుదరగతాఖిలప్రపంచపంచవదనరూపాడంబరవిడంబకంబు లగువజ్రో పలస్తంభంబుల విజృంభంబు గలిగి తదీయమహోత్సవావలోకనలాలస పారవశ్యంబున వచ్చియున్నసతారాగ్రహం బైనగగనంబుఁ దలఁపించు ముక్తావితానంబునం జెలువు వహించి యమందానందానుభవనిష్యంద బృందారకసుందరీసందోహంబులలోనం దడంబడుకనకమయపాంచాలికల చేత విద్యోతమానం బై యుద్గతరత్నమరీచికానికాయపరాభూయమానహోమా నలప్రభవం బైనవేదికాభాగంబులచేత సాభోగం బై మణిదీపికాసముదా యంబుచేత సత్ప్రకాశం బై యధివాసధూపసంబంధముచేత ససుగంధం బై వెలయుకల్యాణమయమంటపంబు ప్రవేశంబు సేయించిన. 132

సీ. భర్మాసనముమీదఁ బరమేష్ఠి గూర్చుండి
పుణ్యాహవాచనపూర్వకముగ
సకలకర్మంబులు జరిగింప నంతట
శక్రాదిదిక్పాలజాలమకుట
సంఘర్షితము లైనచంద్రచూడామణి
చరణముల్ మేనకాకరగృహీత
కాంచనకలశనిర్గతజలధారచేఁ
గడిగి తత్తోయంబు పడఁతి తాను

మస్తకంబున ధరియించి మాకుమారి
శీతబింబాస్య నీకు నిచ్చితి మటంచు

ధార వోసెను గిరిరాజు మేరుశైల
నమనచణ మైనహరునిహస్తమున వేడ్క. 133

క. భంగముఁ జెందినయట్టియ
నంగుఁడు తనపంత మెక్కె నని మదిలో ను
ప్పొంగ గిరీశుఁడు కట్టెను
మంగళసూత్రంబు సర్వమంగళయఱుతన్. 134

చ. హరుఁ డుమమస్తకంబున నగాధిపపుత్త్రిక శూలిమౌళిపై
నరుదుగఁ బ్రాలు వోయుసమయంబున నొప్పిరి తద్వధూవరుల్
వరకలశాంబురాశిభవవాఃకణజాలవికీర్ణదివ్యదే
హరుచిసమేతనూతనసమాగమమాకమలాక్షులో యనన్. 135

గీ. అంత సుర లెల్ల నర్పించి రమితరత్న
భూరివాసోమనోహరభూషణములు
నవ్యకల్యాణసమయసానందమాన
సముల విలసిల్లుపార్వతీశంకరులకు. 137

వ. అప్పుడు. 137

క. హెచ్చినవేడుక నడుగన్
వచ్చినభూసురుల కచలవల్లభుఁ డిచ్చెన్
నిచ్చలపుటాదరంబున
నిచ్చకొలఁదిఁ గడచి చనుననేకధనంబుల్. 138

శా. సప్తద్వీపసమాగతార్థులకు సంచద్రత్నరాసుల్ ప్రమో
దాప్తిన్ శైలపుఁ డీయ వార లతిభారాక్రాంతిచే నేఁగుచో
దీప్తిన్ మీఱెడుకొన్నిరత్నములు వార్ధిం జాఱి పడ్డందుచేఁ
బ్రాప్తం బయ్యెను దానికిం బ్రచిత మై రత్నాకరత్వం బిలన్ 139

వ. ఈక్రమంబున. 140

గీ. సకలకల్యాణకృత్యంబు జరుగ నంత
రాజవదనను దోడ్కొని రజతగిరికిఁ
జనఁగ నుత్సుకుఁ డైనట్టిశంకరున క
నర్ఘ రత్నంబు లర్పించె నద్రిరాజు. 141

ఆ.వె. హరునివెంట వచ్చినట్టిముకుందాబ్జ
భవపురందరాదిదివిజులకును
వేఱు వేఱ నిచ్చె వెల లేనిమాణిక్య
రమ్యభూషణాంబరము లతండు. 142

హిమవంతుఁడు పార్వతీపరమేశ్వరుల సాఁగనంపుట.

మానిని.

అంత గిరీశ్వరుఁ డాత్మభవం బ్రమ
థాధిపునింటికి నంపుటకై
కాంతయుఁ దాను నకల్మషరాగవి
కారము లాత్మలఁ గైకొని లోఁ
జింతిలి కౌఁగిటఁ జేర్చి బుద్ధులు
సెప్పియు హర్షవిశేషమునన్
దంతితురంగమనవ్యమణీవస
నప్రతతుల్ హరణంబు లిడెన్. 143

వ. మఱియు ననేకభూషణాంగరాగామ్లానమాలికాది సమస్తవస్తువు లొసంగి కూఁతు ననిచినహిమవంతునిఁ గాంచి యాలింగనపూర్వకంబుగ బహూకరించి నిజనివాసంబున నుండుటకు నియమించి మించి నహర్షంబున నవోఢాసహితుం డై రజతాద్రిపట్టణంబునఁ బ్రవేశించి యభీష్టసుఖంబు లనుభవించుచుండె నంత. 144

కుమారోదయము

గీ. ఇట్లు గొంత సమయమేగఁగ రవ్యాది
గ్రహము లెల్ల నుచ్చగతులు గాఁగ

శుభముహూర్తవేళఁ బ్రభవించెను గుమారుఁ
డనుకుమారుఁ డమరహర్ష మమర. 145

గీ. ఆకుమారుండు దేవసేనాధినాథుఁ
డగుచు లోకైకభయదవిహారుఁ డైన
తారకాసుర విక్రమోదారుఁ ద్రుంచి
నిఖిలజగముల కొనరించె నిర్భయంబు. 146

గీ. అంబికాచంద్రధరులకల్యాణచరిత
చారుతాత్పర్యబుద్ధి నెవ్వారు వినినఁ
జదివినను వారిగృహముల నుదయ మందు
సంతతంబును గల్యాణసముదయంబు. 147

గీ. అనుచు సూతుఁడు వివరింప మునులు మఱియుఁ
జంద్ర జూట కథాసుధాస్వాదలీలఁ
దనివి గానక మఱియుఁ గందర్పహరుని
చరిత వివరింపు మనినఁ బ్రసన్నుఁ డగుచు. 148

వ. సూతుండు మునుల కిట్లనియె. 149

శివుఁడు కాలకంధరుఁ డగుట

సీ. పూర్వకాలమునందుఁ బురుహూతముఖసురల్
మహులైనహరిపితామహులతోడ
నందఱకును నేయుపాయంబుచే జరా
మరణంబు వెడలించుమందు దొరకు
నని విచారము చేసి యఖిలసమ్మతముచే
బలవంతులైనదైత్యులను గూర్చి
యందఱు నమ్మందరాగంబుఁ బెకలించి
యమృతవారాశిమధ్యమున వైచి

దర్పమున సర్పపతిఁ దఱిత్రాడుఁ జేసి
మథన మొనరింప దానవామరవరేణ్య
కరకృతావార్యపర్యాయకర్షణమున
నాభుజంగేంద్రుఁ డధిగతాయాసుఁ డైన. 150

క. ఆలోనఁ దన్ముఖంబుల
నాలోలప్రాణవదనహారిదీశమహీ
కోలాహలజనకం బై
హాలాహల ముప్పతిల్లె నద్భుతరీతిన్. 151

గీ. అమరు లెల్లఁ గూడి యమృతంబు సాధింప
నధిక మైనయత్న మాచరింప
విసము పుట్టె మొదట విశ్వైకభయద మై
దైవకృత్య మేల తప్ప నేర్చు? 152

క. పుట్టినయాక్షణమున ఫణిఁ
బట్టినదైతేయ దివిజభటులు భయముచే
నిట్టటు వోవక నిలిచిరి
మిట్టిపడి దవాగ్నిఁ గూలుమిడుతలరీతిన్. 153

గీ. మఱియు నక్కాలకూటంబు విరివి నొంది
యంతకంతకు ధర యెల్ల నాక్రమించె
విలయసమయమునందు సుద్వేల మగుచు
మించి జలరాశి లోకముల్ ముంచుకరణి 154

సీ. సంభవద్విపులసంరంభకుంభజురీతి
నాపోశనముఁ గొను నంబునిధులు
జంభారికరతీవ్రదంభోళిసమలీలఁ
బగులఁ దాఁకును మహాపర్వతములు
పటువిక్రమక్రమోద్భటమహీపతిరీతి
నఖిలదిక్కోణంబు లాక్రమించుఁ

బవనధారణకళాప్రవణయోగివిభాతి
కడు వేగ గగనమార్గమున కెగయఁ

గపటకిటిరాజుగతి విశంకటము గాఁగ
ఘోరపాతాళవివరంబు దూరఁబోవు
ననమవైఖరిచే జగద్గ్రసనఘనకు
తూహలం బైనయట్టిహలాహలంబు. 155

సీ. భువి యంతయును నిండి భూరికీలలు గ్రాల
భువ మందుకొని మహాద్భుతము గాఁగ
స్వర్లోకపదముపై సాఁగి తీఁగెలు వారి
మంట మహర్లోక మంటఁ బెరిఁగి
యవలిజనుర్లోక మవలీలచే నెక్కి
పెరిఁగి తపోలోకసరణి నిగిడి
యత్యున్నతం బైనసత్యలోకము మిట్టి
మీఱి యవ్వలి నంత దూర మరిగి

యంబుజభవాండ మంతయు నాక్రమించి
యెదురు మఱి యెవ్వరును లేక యేక మైన
విలయకాలానలమురీతి విస్తరిల్లి
కాలకూటాగ్ని యుద్ధతజ్వాల యయ్యె. 156

వ. అప్పుడు. 157

ఉ. క్రందిరి కిన్నరోత్తములు మానము దూలిరి చారణౌఘముల్
చిందరవంద రై పడిరి సిద్ధులు సాధ్యులు ప్రాణభీతిచేఁ
గుందిరి దైత్యదానవులు గొందుల దూఱిరి ఖేచరాదులున్
బొందులు వీడి రోడి మృతిఁ బొందిరి దివ్యులు తద్విషాగ్నిచేన్. 158

సీ. స్వర్గాధినాథుండు చలితస్వర్గుం డయ్యె
నాప్పువ ద్వైముఖ్యుఁ డయ్యె వహ్ని
సంప్రాపితప్రాణచలనుఁ డయ్యెఁ గృతాంతుఁ
డాసురుఁ డాప్తవలాశి యయ్యె

యాదోధిపతి జీవనై కిరక్షకుఁ డయ్యె
ఘనదూరగతుఁ డయ్యె గంధవహుఁడు
ప్రమథేశమిత్రుఁ డా ప్తమకరనిధి యయ్యె
స్థాణుభావంబు నీశానుఁ డొందె

ననవధిభ్రాంతి వహియించె నబ్జహితుఁడు
కైరవాప్తుఁడు మిక్కిలి కందు వాఱె
బహుముఖంబులఁ జరియించెఁ బద్మసూతి
దరము విడఁ గానకుండెఁ బద్మాధవుండు. 159

క. ఇటులు విషానలకీలా
చ్ఛటలం దిట దప్పి శక్రచక్రధరాదుల్
నిటలాక్షులకున్ మొఱ యిడఁ
బటురయమునఁ జనిరి రజతపర్వతమునకున్. 160

మ. అవిమిశ్రస్తశిరోజబంధములతో నశ్రాంతఘర్మాంబుసం
గతకాయంబులతో సగద్గదరవోద్గాఢక్రియాక్రందనా
న్వితభూయస్సముదీర్యమాణ హర! పాహి త్రాహి ర క్షేతిసం
తతనాదంబులతోడఁ జేరి రమరుల్ తద్రాజతాగేంద్రమున్. 161

వ. ఇట్లు చేరి బృందారకసందోహంబు లిందుధరమందిరద్వారంబున నిలిచి యి
ట్లనిరి. 162

శా. ఓకైలాసనివాస! యోపశుపతీ! యోసర్వదేవోత్తమా!
యోకామాంతక! యోత్రిలోకనిలయా! యోచంద్రచూడామణీ!
యోకాకోదరరాజకుండలధరా! యోపార్వతీవల్లభా!
యోకైవల్యఫలప్రదానచతురా! యోస్వామి! రక్షింపవే. 163

పంచచామరము.

హరా! సతీమనోహరా! పురాసురేంద్రభీకరా!
కరాంచలజ్వలత్త్రిశూల! కామకోటిసుందరా!

దరార్తదీనమానసోపతాపహృత్కృపాపరా!
పరాశయా! మహానుభావ! భావజాతభంజనా! 164

పంచచామరము

కుయో మొఱో మహేంద్రకాలకూటవహ్నియీజగ
త్త్రయంబుఁ గాల్పఁ జొచ్చి వచ్చెఁ దాళ లేము లేము మే
మయో! కటాక్షవీక్షఁ జూడు మయ్య నీవ కాని యీ
భయంబుఁ బాపువారు లేరు పార్వతీమనఃపతీ! 165

మ. అని యాక్రోశము సేయుదేవతలయత్యంతార్తసంరావముల్
విని గౌరీరమణుం డుదారకరుణావిర్భూతిచే వారికిన్
దనసందర్శన మిచ్చి యి ట్లను జగద్రక్షైకదీక్షాపరా
యణుఁడ న్నేఁ గలుగంగ నేల సురలారా! మీకుఁ జాలిం బడన్. 166

ఆ.వె. గరళ మైనఁ బ్రళయకాలానలం బైన
మ్రింగి తీర్చువాఁడ మీభయంబు
నమ్ముఁ డనుచుఁ బలికి నర్మిలి వెలయంగ
శైలకన్యఁ జూచె శంకరుండు 167

క. హరుఁడు తనమోముఁ జూచిన
గిరిరాజకుమారి యపుడు కించిద్వదనాం
కురితస్మిత యై పలికెను
బరమన్యాయార్థరుచిరపద్ధతి మీఱన్. 168

క. శరణాగతరక్షణమే
పరమవ్రత మగుట మీకు భావించినచో

సురవరుల కభయ మిచ్చుట
యరుదే జగదేకనాథ! యానందనిధీ! 169

ఉ. సంశయ మున్నదే యిచటఁ జంద్రకళాభరణా! జగత్త్రయీ
వంశవనీదవాగ్ని యన వ్రాలెడుమహోలాహలంబు నీదుతే
జోంశముచేత నార్చి యభయం బొనరింపఁగదయ్యచిత్తవి
భ్రంశముఁ బొంది యున్నసురపంక్తుల కెల్లఁ ద్రిలోకనాయకా! 170

వ. అని యివ్విధంబున.

క. ఆదేవవరుఁడు విష మా
స్వాదించుట కాత్మలోన సమ్మతిఁ జేసెం
గా దనక శైలకన్యక
యైదువతన మెంత నమ్మినదొ మదిలోన్. 172

క. ఇటులు కృతనిశ్చయుం డయి
నిటలాక్షుఁడు వచ్చి యెదుట నిలిచినయంతన్
దిట తప్పి కాలకూటము
నటు నిటు చన లేక మిపుల నల్పం బయ్యెన్. 173

గీ. సత్వ మెడలి తపంబు వర్జ్యంబు సేసి
జన మధికదూరముగ మహాసక్తి లేక
స్వర్గసంస్థితిఁ గనక సంచలన మందెఁ
గలుషవర్తనుఃరీతి నగ్గరళవహ్ని. 174

గీ. హరుఁడు ప్రత్యక్ష మై వచ్చి యాదరంబు
హెచ్చి తన కణిమైశ్వర్య మిచ్చె నాఁగ

గురుతరాకృతి మాని యగ్గరళవహ్ని
కంతకంతకు నల్పత్వ మావహించె. 175

మ. హరహుంకారతనూభవప్రసరనం బవ్వేళఁ గన్పట్టె భూ
ధర మై యల్పశిలోచ్చయప్రతిమ మై తద్గండశైలాభ మై
కరి యై కాసర మై వరాహ మయి రంగన్మృత్తి కాకుండ మై
సరవిం జూడ సుదీర్ఘతాలఫల మై జంబూఫలప్రాయ మై. 176

చ. అటులు తనూకృతం బయినయగ్గరళంబు కరాంబుజంబునం
బటుగతిఁ బట్టి హా మ్మనుచుఁ బ్రౌఢిమచేఁ గబళించి గర్భసం
పుటమున నున్నలోకములు పోడిమిఁ దక్కెడు నంచు నిల్పె ను
త్కటమహిమాఢ్యుఁ డవ్విజితకాయజుఁ డాత్మగళాంతరగంబునన్. 177

వ. ఆసమయమున.

క. కురిసెన్ బుష్పంబవానలు
మొరసెన్ సురవాద్యనమితి మోదముతోడన్
మెఱసెన్ భువనము లన్నియు
నెఱసెన్ జయజయ శివేతి నిబిడస్వనముల్. 179

వ. అని మఱియు గౌరీవల్లభకథాశ్రవణపరమహర్షు లైనమహర్షుల నాలోకించి
సూతుం డిట్లనియె. 180

త్రిపురసంహారకథనము

క. బలియుఁడు విద్యున్మాలియుఁ
గలుషాత్ములు పౌరకాక్షకమలాక్షు లనం

గలదు ముగు రసురవీరులు
చలితాఖిల భువనజాలశౌర్యవిహారుల్. 181

క. వార లయఃకలధౌతమ
హారాజతమయపురత్రయాశ్రయు లై దు
ర్వారతఁ ద్రిభువనబాధా
కారు లగుచు నున్న నీలకంధరుఁ డంతన్. 182

చ. ధరణి రథంబు సూతుఁడు పితామహుఁ డామహనీయవిశేషముల్
హరులు సువర్ణశైలము శరాసము శేషుఁడు నారి యింపెరా
వరుఁడు శరంబు గాఁగ ననివారితవిక్రమదానవాధిరా
ట్పురములు గెల్చి లోకములఁ బ్రోచె నపారకృపారసంబునన్. 183

వ. మఱియుఁ దైత్యత్రిలోక్యపీడాకరభీమప్రతాప జనిత గర్వలీలాంధకుం డగు నంధకుం బరిమార్చి సహస్రారం బైనసుదర్శనచక్రంబు నిర్మించి దానిచే నసహ్యబాహాబలదురంధరుం డైనజలంధరుం దునిమి భండనోద్దండుం డగు వేదండాసురు ఖండించి వానిచర్మంబు వసనంబుగ ధరియించె. పార్వతియుం దాను నసాధారణసౌందర్యకలితస్త్రీపుంసరూపంబులు ధరియించి దారువనంబునఁ దపంబు సేయు మునిదంపతులకు మోహంబు పుట్టించె. దండకారణ్యంబున సీతావియోగచింతాభరపరిశ్రాంతుం డైనశ్రీరామభూకాంతునకుఁ బ్రత్యక్షంబుగఁ దనరూపంబుఁ జూపి మునిముఖ్యుం డైనబ్రహ్మవిద్య నుపదేశించె. ద్వాపరాంతంబున యోధవేషంబుఁ దాల్చి వరాహరూపదానవునిమిత్తంబుగ మహారణక్రీడ నలిపి యతనిపరాక్రమంబునకు మెచ్చి యమోఘవరం బొసంగె. మఱియు ననేకభక్తజనంబులకు నభీష్టమనోరథంబు లొసంగె. అమ్మహాదేవునిచరిత్రంబు ప్రశంసింప నల్వకు నలవి గాదు. నామనికిం గోచరించినవిధంబున వివరించితి. ఈక్రమంబునఁ

బరబ్రహ్మం బవిజాతుం డై గుణత్రయంబు నావేశించి మూర్తిత్రయం బనం జరించు నని సూతుండు చెప్పిన శౌనకాదిమహర్షు లత్యంతసంతోషభరితాంతఃకరణు లై యతని నతిస్తవంబులం బ్రశంస గావించి సుఖంబున నుండి రివ్విధంబున. 184

మ. అతిసత్పుణ్యసుధారసోదయకృతం బైనట్టి నీ పేరణన్
శ్రుతివిజ్ఞాతసుతత్రిమూర్తికథచే శోభిల్లుచున్నట్టియీ
కృతి పూర్ణత్వముఁ గాంచె దీనిఁ గరుణాదృష్టిం గ్రహింపం గదే
శ్రితరక్షాచణ! దేవకీతనయ! లక్ష్మీమందిరోరస్స్థలా! 185

మ. ధవళాంభోరుహపత్రనేత్ర నవనీతక్షీరసారాశనీ
భవలీలాచరితాఖిలవ్రజకుటీప్రత్యగ్రసౌభాగ్యవై
భవవీక్షాజనితత్రపాభరయుతబ్రహ్మాదిచేతోవిమృ
గ్యవిరాజచ్చరణారవిందపరిపూర్ణానందఖేలాపరా! 186

క. వారణదురుమకరార్థిత
వారణరక్షాప్రవీణ! వాక్పతికృతసే
వా! రణపండితదానవ
వారణబాహుప్రతాప! వర్ణితరూపా! 187

పంచచామరము.

సనందగోపగోపికాత్మసమ్మదప్రదాయకా!
సనందనాదియోగిరాజిసంస్తుతిప్రభావకా!
సనందకాబ్జచక్రపాణిసత్పదారవిందగో
సనందకోదయత్కృపానిశాంతలోచనాంచలా! 188

గద్యము

ఇది శ్రీమదనగోపాలకృపాప్రసాదలబ్ధకవిత్వచాతుర్య దంతులూరివంశవర్య
ధనంజయగోత్రపవిత్ర వేంకటరాజపుత్ర సకలసుకవిగణగేయ
బాపక్ష్మానాథనామధేయప్రణీతం బైనమూర్తిత్రయోపా
ఖ్యానంబనుమహాప్రబంధంబునందుఁ షష్ఠాశ్వాసము

-(సంపూర్ణము)-